RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8106910774

కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 341 | ఎడిటర్ : బి. వెంకటేశం | మంగళవారం, మార్చి, 18, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-

### తెలంగాణ శాసనసభలో కీలక

## బిల్లులను ప్రవేశపెట్టిన ప్రభుత్వం



హైదరాబాద్, మార్చి ,17, తెలంగాణ పత్రిక: తెలంగాణ ప్రభుత్వం శాసనసభలో కీలక బిల్లులను ప్రవేశపెట్టింది. బీసీలకు విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ఒక బిల్లు, ఎస్సీ వర్గీకరణ, దేవాదాయ చట్ట సవరణపై బిల్లులను ప్రవేశపెట్టారు. బీసీ రిజర్వేషన్ బిల్లును మంత్రి పొన్నం ప్రభాకర్, ఎస్సీ వర్గీకరణ బిల్లును మంత్రి దామోదర రాజనర్సింహ, దేవాదాయ చట్ట సవరణ బిల్లును మంత్రి కొండా సురేఖ సభలో ప్రవేశపెట్టారు. అలాగే తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టే బిల్లును కూడా ప్రభుత్వం ప్రవేశపెట్టింది.

### మరికొన్ని గంటల్లో..

## భూమ్మీదకు సునీత, విల్మోర్..!

**నేటి రాత్రి 10.45 గంటలకు క్రూ డ్రాగన్ హ్యాచ్ మూసివేత ప్రక్రియ ప్రారంభం**

**రేపు సాయంత్రం 4.45 గంటలకు భూమికి పయనం**

**5.57 గంటలకు ఫ్లోరిడా తీరంలోని సముద్ర జలాల్లో ల్యాండింగ్**



న్యూఢిల్లీ,మార్చి,17: ఎనిమిది రోజుల పర్యటన కోసం అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లి 9 నెలలుగా చిక్కుకుపోయిన సునీతా విలియమ్స్, బచ్ విల్మోర్ మరికొన్ని గంటల్లో భూమిని చేరనున్నారు. అమెరికా కాలమానం ప్రకారం మంగళవారం సాయంత్రం 5.57 గంటలకు వారు భూమ్మీద ల్యాండ్ అవుతారని అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసా ప్రకటించింది. సునీత, విల్మోర్‌ను తీసుకొచ్చేందుకు రెండ్రోజుల క్రితం ప్రయోగించిన స్పేస్ఎక్స్ వ్యోమనౌక క్రూ డ్రాగన్ ఆదివారం విజయవంతంగా అంతరిక్ష కేంద్రంతో అనుసంధానమైంది.

### తెలంగాణ వచ్చాక వర్సిటీలకు

# పేర్లు మార్చుకున్నాం



**అందుకే.. తెలుగు యూనివర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరును తొలగించాం!: సీఎం**

- పాలనాపరమైన సమస్యలు ఉత్పన్నం కాకుండా పేరు మార్చినట్లు వెల్లడి
- ఐదు బిల్లులను అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ప్రభుత్వం
- తెలంగాణ ఏర్పడిన తర్వాత చాలా యూనివర్సిటీల పేర్లు మార్చుకున్నట్లు వెల్లడి
- రోశయ్య, ఆర్యవైశ్య సమాజం పట్ల ప్రభుత్వానికి గౌరవం, నమ్మకం ఉందన్న ముఖ్యమంత్రి

హైదరాబాద్, మార్చి ,17, తెలంగాణ పత్రిక: తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును తొలగించి సురవరం ప్రతాప్ రెడ్డి పేరును పెట్టడానికి గల కారణాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. తెలుగు రాష్ట్రాల్లో ఒకే పేరుపై విశ్వవిద్యాలయాలు, సంస్థలు ఉంటే పరిపాలనాపరమైన సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉందని ఆయన అన్నారు. అందుకే మన రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు, సంస్థలకు తెలంగాణకు సంబంధించిన పేర్లు పెడుతున్నట్లు చెప్పారు. శాసనసభలో ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్, తెలుగు విశ్వవిద్యాలయం పేరు మార్పు తదితర బిల్లులు ప్రవేశపెట్టిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత చాలా విశ్వవిద్యాలయాలకు పేర్లు మార్చుకున్నామని గుర్తు చేశారు. పరిపాలనా సౌలభ్యం కోసమే ప్రొఫెసర్ జయశంకర్, కొండా లక్ష్మణ్ బాపూజీ, పీవీ నరసింహారావు, కాళోజీ నారాయణరావు పేర్లు పెట్టుకున్నట్టు తెలిపారు. అలాగే పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి సురవరం ప్రతాప్ రెడ్డి పేరును పెడుతున్నట్లు చెప్పారు. సురవరం ప్రతాప్ రెడ్డి తెలంగాణ సమాజానికి ఎంతో సేవ చేశారని కొనియాడారు. నిజాంకు వ్యతిరేకంగా పోరాడారని, గోల్కొండ పత్రికను నడిపారని గుర్తు చేసుకున్నారు. పొట్టి శ్రీరాములు పేరును మార్చడం ఎవరికీ వ్యతిరేకం కాదని, కేవలం పరిపాలనా సౌలభ్యం కోసమేనని తెలిపారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి రోశయ్య, ఆర్యవైశ్య సమాజం పట్ల ప్రభుత్వానికి అపారమైన గౌరవం, నమ్మకం, విశ్వాసం ఉందని తెలిపారు. కులం, మతం పేరుతో రాజకీయ ప్రయోజనాల కోసం చూడవద్దని కోరారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్‌కు పొట్టి శ్రీరాములు పేరు పెట్టాలని కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌కి లేఖ రాస్తామన్నారు. దేశం కోసం ఆయన చేసిన త్యాగాలను గుర్తు చేసుకుందామన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి కిషన్ రెడ్డి, బండి సంజయ్ అనుమతులు తీసుకుని రావాలని విజ్ఞప్తి చేశారు. బల్కంపేటలోని నేచర్ క్యూర్ ఆసుపత్రికి కొణిజేటి రోశయ్య పేరు పెడతామని రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఆయన సుదీర్ఘ అనుభవం గల నేత అన్నారు. గవర్నర్‌గా, ముఖ్యమంత్రిగా, సుదీర్ఘ కాలం ఆర్థికమంత్రిగా సేవలు అందించారని గుర్తు చేశారు. నేచర్ క్యూర్ ఆసుపత్రికి సమీపంలో రోశయ్య విగ్రహాన్ని నెలకొల్పి అధికారికంగా జయంతి, వర్ధంతిలను నిర్వహిస్తామని తెలిపారు.

### కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పొలాలను ఎండబెట్టి

# ఇసుక వ్యాపారం చేస్తుంది




- 'ఎక్స్' వేదికగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ ధ్వజం
- నీళ్లన్నీ తరలించుకు పోయిన తర్వాత ప్రభుత్వం తీరిగ్గా టెలీమెట్రీల గురించి మాట్లాడుతుంది.. కేటీఆర్ ఎద్దేవా
- దొంగలు పడ్డ ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్లుంది ప్రభుత్వం తీరు: కేటీఆర్..

హైదరాబాద్, మార్చి ,17, తెలంగాణ పత్రిక : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ మరోసారి సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై సోషల్ మీడియా వేదికగా తీవ్ర విమర్శలు గుప్పించారు. ఇసుక మాఫీయాపై వస్తున్న వార్తల పట్ల ఆయన ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కార్‌పై ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పొలాలను ఎండబెట్టి ఇసుక వ్యాపారం చేస్తుందని దుయ్యబట్టారు. అన్నం పెట్టే అన్నదాతకు సున్నంపెట్టి... అధికారం ఇచ్చిన తెలంగాణ ప్రజలను నిలువునా మోసగించిందని కేటీఆర్ మండిపడ్డారు. దొంగలు పడ్డ ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్లు... నీళ్లన్నీ తరలించుకు పోయిన తర్వాత అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం తీరిగ్గా టెలిమెట్రీల గురించి మాట్లాడుతుందని ఎద్దేవా చేశారు. కృష్ణా, గోదావరి నదుల నుంచి వేల టీఎంసీల నీళ్లు సముద్రం పాలవుతున్నా ఒడిసిపట్టే ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదని ఫైర్ అయ్యారు. నాలుగున్నర దశాబ్దాల కాంగ్రెస్ పాలన పాపం ఫలితమే తెలంగాణకు కృష్ణా, గోదావరి నదీజలాల్లో నీటి వాటా తేలకపోవడానికి కారణమని సంచలన ఆరోపణ చేశారు. పదేళ్ల పాలనలో కేసీఆర్... కాళేశ్వరం,పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలను వడివడిగా పూర్తి చేసి వందల టీఎంసీలు ఒడిసిపట్టేందుకు రిజర్వాయర్లు నిర్మించారని కొనియాడారు. కుంగిన కాళేశ్వరం పిల్లర్లను చూపి మరమ్మతులు చేపట్టకుండా నీళ్లను కిందకు వదిలి ఇసుకను దోచుకుంటున్నారని మండిపడ్డారు.

### తాను క్రికెట్ నిపుణుడిని

## కాదన్న ప్రధాని మోదీ

**ఆటపై అవగాహన ఉన్న వారు మాత్రమే దానిని విశ్లేషించగలరని అంటూనే.. ఇటీవల జరిగిన మ్యాచ్ ఫలితమే ఏ జట్టు మెరుగైనదో తేల్చిందని వ్యాఖ్య..**



న్యూఢిల్లీ, మార్చి ,17 : పాకిస్థాన్ కంటే భారత క్రికెట్ జట్టు మెరుగైనదన్నట్లు భారత ప్రధాని నరేంద్ర మోదీ పరోక్షంగా వెల్లడించారు. అమెరికా పాడ్‌కాస్టర్ లెక్స్ ఫ్రిడ్‌మ్యాన్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని మోదీ క్రీడా సంబంధిత ప్రశ్నలకు తనదైన శైలిలో సమాధానమి చ్చారు. క్రికెట్‌లో భారత్, పాకిస్థాన్ జట్లు చిరకాల ప్రత్యర్థులు అన్న విషయం తెలిసిందే. ఈ రెండు జట్లలో ఏది ఉత్తమమైంది అన్న ప్రశ్నకు ప్రధాని మోదీ సమాధానమిస్తూ .. తాను క్రికెట్ నిపుణుడిని కాదని, ఆటలో మెళకువలు తనకు తెలియదని అన్నారు. కేవలం ఆటపై అవగాహన ఉన్న వారు మాత్రమే దానిని విశ్లేషించగలరని అభిప్రాయపడ్డారు. కొన్నిరోజుల క్రితం జరిగిన భారత్ - పాక్ మ్యాచ్ ఫలితమే ఏ జట్టు మెరుగైనదో తేల్చిందని మోదీ అభిప్రాయపడ్డారు. ఛాంపియన్ ట్రోఫీని భారత్ జట్టు గెలుచుకున్న విషయాన్ని ఉద్దేశించి ప్రధాని మోదీ ఈ విధంగా వ్యాఖ్యలు చేశారు....

### కులం గురించి మాట్లాడితే..

## సహించేది లేదు: గడ్కరీ

**కులం, మతం, భాష ఆధారంగా ఎవరూ గొప్పవారు కాలేరన్న గడ్కరీ**



నాగపూర్, మార్చి ,17: కేంద్ర మంత్రి, బీజేపీ సీనియర్ నేత నితిన్ గడ్కరీ కుల వివక్షపై కీలక వ్యాఖ్యలు చేశారు. నాగపూర్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎవరైనా కుల వివక్ష గురించి మాట్లాడితే సహించేది లేదన్నారు. కుల మతాలు, భాష తదితరాల ఆధారంగా సమాజంలో ఎవరిపైనా వివక్ష చూపరాదని అన్నారు. ఎవరైనా కులం, మతం, భాష ఆధారంగా గొప్పవారు కాలేరని, వారికి ఉన్న గుణాలతోనే గొప్ప వారు అవుతారని నితిన్ గడ్కరీ అభిప్రాయపడ్డారు. ఒక వ్యక్తి కులమతాలు, భాష, లింగ వివక్షకు అతీతంగా ఎదిగినప్పుడే గొప్ప వారు కాగలరని మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం చెప్పిన మాటలు అందరికీ స్ఫూర్తిదాయకమని గడ్కరీ పేర్కొన్నారు.

### మరోసారి భారత

## పర్యటనకు బిల్ గేట్స్..!



**భారత్‌కు మరో మారు బిల్ గేట్స్ ప్రశంసలు**

**భారత్ సరికొత్త ఆవిష్కరణలతో అద్భుతమైన పురోగతి సాధిస్తోందని వ్యాఖ్య**

**పోలియోను నిర్మూలించడంలో భారత్ విజయం సాధించిందని ప్రశంస...**

న్యూఢిల్లీ, మార్చి ,17: మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ త్వరలో భారత పర్యటనకు రానున్నారు. మరోమారు (మూడేళ్లలో మూడోసారి) భారత్ పర్యటనకు వస్తున్నట్లు బిల్‌గేట్స్ ప్రకటించారు. ఈ విషయాన్ని తనలింక్డ్ ఇన్ ఖాతా ద్వారా వెల్లడించారు. గేట్స్ ఫౌండేషన్ భారతదేశంలో రెండు దశాబ్దాలకు పైగా పని చేస్తోందన్నారు. గేట్స్ ఫౌండేషన్ 25వ వార్షికోత్సవం సందర్భంగా ట్రస్టీలబోర్డు మొదటిసారి గ్లోబల్ సౌత్‌లో సమావేశమవుతోంది. ఈ కార్యక్రమానికి భారత్ అనువైన ప్రదేశం అని బిల్ గేట్స్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో భారతదేశంపై మరోసారి ప్రశంసలు కురిపించారు. ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం, డిజిటల్ పరివర్తనలో భారత్‌కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు.సరికొత్త ఆవిష్కరణలతో అద్భుతమైన పురోగతి సాధిస్తోందని ఆయన కొనియాడారు. భారత్ చేపట్టిన ఆరోగ్య కార్యక్రమాలను, పోలియో నిర్మూలనను ప్రశంసించారు. హెచ్ఐవీనివారణకు చేపడుతున్న కార్యక్రమాలను ఆయన కొనియాడారు.



## కేటీఆర్‌తో తీన్మార్ మల్లన్న భేటీ..

**బీసీ నేతలతో కలిసి కేటీఆర్‌కు మల్లన్న మెమొరాండం..**

హైదరాబాద్, మార్చి ,17, తెలంగాణ పత్రిక : అసెంబ్లీ వేదికగా తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. కాంగ్రెస్ బహిష్కృతనేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్ కుమార్)... బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్ రావుతో భేటీ అయ్యారు. బీసీ రిజర్వేషన్ బిల్లుపై సభలో ప్రభుత్వాన్ని నిలదీయాలని బీఆర్ఎస్ నేతలను కోరారు. బీసీ నేతలతో కలిసి కేటీఆర్‌కు మల్లన్న మెమొరాండం అందించారు. అలాగే బీసీ బిల్లుకు కేంద్రం చట్టబద్ధత కల్పించేలా ఢిల్లీ వేదికగా తాము చేయబోయే ధర్నాకు మద్దతు ఇవ్వాల్సిందిగా తీన్మార్ మల్లన్న బీఆర్ఎస్ పార్టీ నేతలను కోరారు. వీరి భేటీపై సోషల్ మీడియాలో భిన్నస్వరాలు వినిపిస్తున్నాయి.

## ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించండి : జిల్లా కలెక్టర్



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 17 వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ హనుమంతరావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి తో కలసి అర్జీలను స్వీకరించారు.సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 58 అర్జీలను స్వీకరించారు. సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు.అందులో రెవిన్యూ శాఖ 34, జిల్లా పంచాయతీ శాఖ 11, మున్సిపాలిటీ 3, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ 2, సివిల్ సప్లైస్ 2,దేవాదాయ శాఖ 2, జిల్లా కో ఆపరేట్ , ఆర్ అండ్ బి , జిల్లా సంక్షేమ , లేబర్ శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయి.ప్రజా వాణి అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్టేట్ ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించి పరిష్కరించాలన్నారు.వివిధ శాఖలలో పెండింగ్ ఉన్న సంక్షేమ అభివృద్ధి పనుల పై సమీక్ష సమావేశాలు నిర్వహించచడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అల్లం బాలకిషోర్ రెడ్డి ఆర్థిక సహాయాన్ని అందించిన కాంగ్రెస్ నాయకులు..





వరంగల్ జిల్లా మార్చి 17 (తెలంగాణ పత్రిక) శాయంపేట హవేలీ గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు రైలు ప్రమాదంలో మృతి చెందిన తమ్మెడబోయిన రాజేందర్, అనారోగ్యంతో అల్లం రాజమౌళి మరణించిన విషయం తెలుసుకొని ప్రజా సేవకులు అల్లం బాలకిషోర్ రెడ్డి ఆర్థిక సహాయం రెండు కుటుంబాలకు 5000/- వేల రూపాయల చొప్పున 10000/-రూపాయలు అందించిన మండల సీనియర్ నాయకులు అల్లం మర్రెడ్డి. ఈ కార్యక్రమంలో చాపర్తి కనకయ్య, కందికొండ రాజకుమార్, మాదసి రాంబాబు, గాడుదుల బొంద్యాలు, ఏంబాడీ పరమేష్, ఓదెల సురేష్, కాయితా అశోక్, భూసాని సాంబయ్య, చాపర్తి రాజు,రసమల్ల గణేష్, చాపర్తి అశోక్, చాపర్తి కుమార్, చంద్రమోహన్, హరీష్, మహేష్, అభిరామ్, యాకంభ్రం, సుమన్, అక్తర్ పాషా మరియు తదితరులు పాల్గొన్నారు...

## భక్తుల ఇంటి వద్దకే భద్రాద్రి తలంబ్రాలు - డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మీ



నర్సంపేట మార్చి 17 (తెలంగాణ పత్రిక):టిజిఎస్ ఆర్టీసీ నర్సంపేట డిపో లాజిస్టిక్స్ ద్వార భక్తుల ఇంటి వద్దకే శ్రీ సీతారాముల కల్యాణ తలంబ్రాలు బుకింగ్ చేసుకునే అవకాశం కల్పించినట్లు డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ తెలిపారు. భక్తులు తలంబ్రాల బుకింగ్ కొరకు నర్సంపేట బస్టాండు యందు గల కార్గో, లాజిస్టిక్స్ ఆఫీస్ యందు కార్గో డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యుటివ్ నరేందర్ గారు మరియు కార్గో ఏజెంట్స్ వద్ద 151/-రూపాయలు చెల్లించి బుకింగ్ రషీదు పొందగలరని తెలిపారు. సీతా రాముల కళ్యాణం అనంతరం ఇంటి వద్దకు కార్గో ఏజెంట్స్ ద్వారా తలంబ్రాలు పంపిణి చేస్తారని తెలిపారు. భద్రాచలం లోని శ్రీ సీతా రాముల కళ్యానానికి వెళ్లలేని భక్తులు ఇట్టి సదావకాశాన్ని వినియోగించుకుని శ్రీ రాముని ఆశీస్సులు పొందగలరని తెలిపారు. తలంబ్రాల బుకింగ్ కొరకు 9154298763,9704991357నంబర్లను సప్రదించగలరు.

## వేసవిలో పండించే పంటలలో యాజమాన్య పద్ధతులు పై అవగాహన సదస్సు

మునగాల - ప్రతినిధి, మార్చి 17, (తెలంగాణ పత్రిక)వ్యవసాయ శాఖలో ప్రతీ మంగళవారం వ్యవసాయ శాస్త్రవేత్తలతో, రైతులకు జరిగే శిక్షణా కార్యక్రమంలో భాగంగా నేడు జరిగే రైతు నేస్తం (వీడియో కాన్ఫరెన్స్)లో భాగంగా మామిడి పంటలో యాజమాన్యం, వేసవిలో పండించే అన్ని పంటలలో యాజమాన్య పద్ధతులు పై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు మునగాల మండల వ్యవసాయ అధికారి బుంగ రాజు తెలిపారు. మునగాల రైతు వేదిక నందు ఉదయం 10 గంటలకు జరుగును. కావున మునగాల మండలలో ఆసక్తి గల రైతులు అందరూ హాజరు కావాల్సిందిగా తెలిపారు.



# భీంపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

## గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటా - ఒడితల ప్రణవ్



కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి ( మార్చి 17) హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల పరిధిలోని భీంపెల్లి గ్రామంలో సోమవారం రోజునా హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో గ్రామంలోని బీఆర్ఎస్ పార్టీకి చెందిన కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.మాజీ సర్పంచ్ జవ్వాజి కుమార్ మాజీ వార్డు మెంబర్లు తాళ్లపల్లి గణేష్ ఎలగం రవి రహమతుల్లా రఫీ గుంపుల జైపాల్ తో సహా యాబై మందికి పైగా కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులమై ప్రణవ్ బాబు నాయకత్వంలో పనిచేయడానికి కాంగ్రెస్ పార్టీలో చేరినామని మాజీ సర్పంచి జవ్వాజీ కుమార్ తెలిపినారు.ఈ కార్యక్రమంలో కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ టిపిసిసి సోషల్ మీడియా కార్యదర్శి వాసాల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండపు చరణ్ పటేల్ బాలసాని రమేష్ గౌడ్ పుల్లూరి శ్రీనివాసరావు పోడేటి బిక్షపతి కేత్తే రవి భీంపల్లి గ్రామ అధ్యక్షులు కుక్కల ఓదెలు మార్కెట్ డైరెక్టర్ ఆకినపల్లి బిక్షపతి పైసా శరత్ తోట శంకర్ మహమ్మద్ తాజ్ కొల్లూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల సాధనకై సిపిఎం పార్టీ పోరుబాట





మునగాల - ప్రతినిధి, మార్చి 17, (తెలంగాణ పత్రిక)ప్రజా సమస్యల సాధనకై సిపిఎం పార్టీ పోరుబాట కార్యక్రమంలో భాగంగా సోమవారం మునగాల మండల కేంద్రంలో ఇంటింటి సర్వే నిర్వహించడం జరిగింది. అనంతరం మునగాలలో అసంపూర్తిగా వదిలేసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిపిఎం పార్టీ నాయకులు దేవవరం వెంకటరెడ్డి పరిశీలించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇండ్లు లేని వారందరికీ ఇళ్ల స్థలాలు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని చెప్పి నేటికీ సంవత్సరం దాటుతున్న కూడా అతిగతి లేదని అన్నారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇస్తామని వృద్ధాప్య పెన్షన్లు లేని వారికి కొత్తగా పెన్షన్లు ఇస్తామని పెన్షన్లు పెంచుతామని భూమిలేని పేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద సంవత్సరానికి రు.12 వెలు ఇస్తామని అనేక రకమైన వాగ్దానాలు చేసి నేటికీ ఏ ఒక్క హామీ కూడా అమలు జరగలేదు అలాగే రైతు రుణమాఫీ రైతు భరోసా కూడా నేటికీ పూర్తిగా అమలు జరపలేదని అన్నారు. సమస్యలన్నింటి పరిష్కారం కొరకు మార్చి 26 న సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాలో ప్రజలందరూ పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శులు కిన్నెర వెంకన్న గడ్డం వినోద్ ఇటికాల వెంకులు నెమ్మది రాములు సిరక్పాంగి కోటయ్య మిట్టగనపుల వెంకయ్య డాకూరి బంగారమ్మ పెడమర్తి ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మరో పోరాటం తప్పదు

## -ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగ

ధర్మసాగర్ మార్చి 17 (తెలంగాణ పత్రిక):సోమవారం ధర్మసాగర్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సోంపల్లి అన్వేష్ మాదిగ ఆధ్వర్యంలో 9వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్ష కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ శాసనసభలో మాట్లాడి నేడు దాన్ని విస్మరించిన దగకోర్ ముఖ్యమంత్రిగా మాదిగ జాతిని విస్మరించి మాలలకు వత్తాసు పలికిన సందర్భంగా ఇట్లాంటి నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని రాజకీయంగా భూస్థాపితం చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తామని హెచ్చరిస్తున్నామని ఇకనైనా సోయి తెచ్చుకొని ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ కు చట్టబద్ధత కల్పించి ప్రతి ఉద్యోగంలో మాదిగలకు రిజర్వేషన్ల వాటా కల్పించాలని డిమాండ్



జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగ విచ్చేసి మాట్లాడుతూఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణ చట్టాన్ని ఆమోదించకుండా ఉన్నత ఉద్యోగాల ఫలితాలను వెల్లడించి మొదటినుండి తనకు అన్ని విధాలుగా అండగా ఉండి రాజకీయంగా ఎదగడానికి బిక్ష పెట్టిన మాదిగ జాతిని మోసం చేసిన మోసగాడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఇచ్చిన ప్రతి నోటిఫికేషన్ లో వర్గీకరణ అమలు చేసి మాదిగ జాతికి న్యాయం చేస్తానని నిండు చేస్తున్నమని లేనిపక్షంలో మాదిగల ఆగ్రాహానికి కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ మూల్యం చెల్లించుకోక తప్పదని గుర్తు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్జిల్లా నాయకులు పుట్ట ప్రశాంత్ మాదిగ ఎం ఆర్ పి ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చిలుక రాజు మాదిగ వి హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు మాచర్ల బాబు మాదిగ గంగారపు బిక్షపతి మాదిగ గంగారపు రాజేందర్ మాదిగ ఇంద కృష్ణ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ప్రకటించిన వరి క్వింటాల్ సన్న రకం ధాన్యానికి 500 రూపాయలు బోనస్ వెంటనే రైతుల ఏకౌంట్లో జమ చేయాలి

## సుజాతనగర్ తాహశీల్దార్ శిరీష గారికి మెమోరాడం ఇచ్చిన సిపిఎం నాయకులు



సుజాతనగర్ మార్చి 17 (తెలంగాణ పత్రిక) తెలంగాణ రైతు సంఘం సుజాతనగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో రైతు సంఘం ఆఫీస్ నుండి ర్యాలీగా రైతులు సుజాతనగర్ తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లారు అనంతరం తాహశీల్దార్ శిరీష గారికి మెమోరాడం ఇచ్చారు అనంతరం జరిగిన సభలో రైతు సంఘం మండల కార్యదర్శి కాట్రాల తిరుపతిరావు అధ్యక్షతన జరిగిన సభలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కున్సోత్ ధర్మ గారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు 420 హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చిందని భారతదేశం ప్రధానంగా వ్యవసాయం మీద ఆధారపడిన దేశం అని తెలంగాణ అత్యధిక శాతం రైతులు వ్యవసాయం నమ్ముకుని జీవిస్తున్నారని ఈ తరుణంలో ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం రైతు పండించిన పంటకు సన్న రకం ధాన్యానికి క్వింటాలకు 500 రూపాయలు బోనస్ ఇస్తానని చెప్పి రైతులు ఓట్లతోని గద్దెనెక్కినట్టు ప్రభుత్వం ఈ రోజున రైతుల ఖాతాలో జమ చేయకుండా మీన మేషాలు లెక్కబెడుతుందని అనేక మంది రైతులు ప్రభుత్వ నమ్మి ఓట్లు వేస్తే ఈ రోజున వరి బోనస్ వేయకుండా జాప్యం చేస్తుందని నెలలు తరబడి రైతన్నలు ఎదురుచూస్తున్న పరిస్థితి ఉందని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రైతుల ఖాతాల్లో వరి క్వింటాళ్ల 500రూ,, బోనస్ ఖాతాల్లో జమ చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా రైతాంగ ఉద్యమానికి శ్రీకారం చుడతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిఐటియ జిల్లా నాయకులు వీర్ల రమేష్ రైతు సంఘం మండల నాయకులు బాలు వెంకటేశ్వర్లు భూక్యా శంకర్ చప్పిడి వెంకటేశ్వర్లు బచ్చలికూర శ్రీనివాస్ కొంపెల్లి అయిలయ్య మురిపిటి నాగరాజు లింగయ్య శంకర్ భద్రు నవీన్ జగన్ తదితరులు పాల్గొన్నారు

# ప్రశాంతంగా పరీక్షలు రాయండి : హైమావతి

కొత్తగూడెం ఆర్ సి మార్చి 17 (తెలంగాణ పత్రిక )కొత్తగూడెం ( ) 10వ తరగతి విద్యార్థులు భయం వీడి ప్రశాంతమైన మనసుతో పరీక్షలను బాగా రాయాలని 18వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి హైమావతి సూచించారు. కొత్తగూడెం మున్సిపాలిటి మేదరబస్తి ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆమె పరీక్ష ప్యాడ్లు, జామెంట్రీ కిట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పదవ తరగతి పరీక్షలు ప్రతి విద్యార్థికి జీవితంలో ఓ మలుపు లాంటివని, పరీక్షలను విద్యార్థులు ఆత్మస్థైర్యంతో రాయాలన్నారు. పదో తరగతి పరీక్షలు చాలా విలువైనవని, ఉన్నత చదువుల కోసం పదోతరగతి ఉత్తీర్ణత అవ్వడం మొదటి మెట్టు అని, విద్యార్థులు భయాన్ని వీడి ప్రశాంతంగా, దైర్యంగా పరీక్షలు వ్రాయాలన్నారు. విద్యార్థులకు పాడ్స్, పెన్స్, పెన్సిల్స్ పంపిణీ చేసినందుకు గాను ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఫౌండర్ శ్రీకాంత్ బృందాన్ని ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ ఫౌండేషన్ గౌతమ్, ఉడే, వరుణ్, మొయిన్, శశి, పాఠశాల సిబ్బంది, మరియు తదితరులు పాల్గొన్నారు.

## స, హ చట్టం ఆధ్వర్యంలో, ఎస్ ఎస్సి విద్యార్థులకు పరీక్షల సామాగ్రి బహుకరణ చేసినజిల్లా కన్వీనర్,చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మార్చి, 17(తెలంగాణ పత్రిక): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల జడ్పిహెచ్ఎస్, పాఠశాల యందు సోమవారం రోజున, ఆర్టిఐ మండల కమిటీ ఆధ్వర్యం లో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ స్టేషనరీ పంపిణీలా చేశారు ముఖ్య అతిథిగా యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టిఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్ ఎస్, ఎస్ సి విద్యార్థులకు 35 మంది విద్యార్థులకు, పరీక్షల సామాగ్రిని బహుకరించారు .చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్ మాట్లాడుతూ. పిల్లలు చక్కగా పరీక్షలు రాసి మంచి మార్కులు సాధించి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ. పాఠశాల టాపర్ కు బహుమతిగా ? 5000/- ఇస్తానని ప్రకటించారు, అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు పింగిలి విజయపాల్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలు ధైర్యంగా పరీక్షలను రాస్తూ, మంచి మార్కులతో పాఠ శాలను జిల్లా స్థాయిలో నిలవాలని కోరడం జరిగింది.కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు పోశయ్య,ఆర్టిఐ మండల కమిటీ సభ్యులు బండారు కుమార్ యాదవ్, రమేష్,సమ్మయ్య, పాఠశాల,ఉపాధ్యాయులు. భాగ్యశ్రీ,వెంకన్న, సురేందర్ ,కళ్యాణి, అనిల్ కుమార్ , రాజు,కుమార స్వామి, ప్రవీణ్, పద్మ,లలిత, విజయభాస్కర్, రాజయ్య, శ్రీకళ, చందర్ , స్పందన, సదయ్య శ్రీనివాస్ రాజయ్య తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్ట్ లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని ఎస్ ఐ కి ఫిర్యాదు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 17 :ఆలేరు జర్నలిస్ట్ లపై ఆదివారం రోజు రాత్రి సోషల్ మీడియా లో అనుచిత వ్యాఖ్యలు చేసిన పర్శ నరేష్, భాస్వరాజు అనిల్ తదితరుల పై చర్యలు తీసుకోవాలని ఆలేరు ప్రెస్ క్లబ్ తరపున ఎస్ ఐ రజినీకర్ ను కలిసి ఫిర్యాదు చేసిన జర్నలిస్ట్ లు ఇష్టం వచ్చినట్టు సోషల్ మీడియా లో కానీ బహిరంగంగా గాని వర్కింగ్ జర్నలిస్ట్ లను అవమాన పరుస్తూ కించపరిచే వ్యాఖ్యల పై సహించేది లేదన్నారు.జర్నలిస్ట్ సంఘాలు ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను డిమాండ్ చేశారు.ఈ కార్యక్ర మంలో వివిధ సంఘాల నాయకులు మొరిగాడి మహేష్,జూకంటి అనిల్, ఎర్ర జాన్సన్,ఎండి షానూర్ బాబా,సామల సిద్ధులు,ఆరే భాను ప్రసాద్, తోట మల్లయ్య,మల్లెలకల రవి, కూళ్ల సిద్దులు,వంగరి శివకుమార్, సీసా సాయికుమార్, బైరి విశ్వనాథం గౌడ్,సిరిగిరి స్వామి, పోతుగంటి సంపత్ కుమార్, మల్లిగారి శ్రీను,శ్రీధర్,గుండు మహేందర్,గుండు మధు,చింతకింది వెంకటేశ్వర్లు, ఎలగల శ్రీను,కొంతం సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మతల్లి ఆలయ నిర్మాణానికి ఎన్ఆర్ఐ వల్లపురెడ్డి రాం రెడ్డి 20 వేల రూపాయల విరాళం



ధర్మసాగర్ మార్చి 17 (తెలంగాణ పత్రిక):ముప్పారం గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి నూతన ఆలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ వల్లపురెడ్డి రాం రెడ్డి విరాళం అందించారు. ఆలయ నిర్మాణానికి తన వంతు సాయంగా రూ. 20.000 వేల రూపాయలు సోమవారం ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు ఈ విరాళాన్ని అందజేశారు.ఈ సందర్భంగా దాతలు రామ్ రెడ్డికి ఆలయ నిర్మాణం కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం పెద్దలు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన మట్టా దయానంద్

పెనుబల్లి, మార్చి 17 (తెలంగాణ న్యూస్)పెనుబల్లి మండలం, పాత కారాయిగూడెం గ్రామానికి చెందిన యలమంచి రమేష్ - కవిత ల కుమార్తె చి. తనుశ్రీ ఓణీల వేడుక కార్యక్రమంలో సోమవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కల్లూరు ఎఎంసి వైస్ చైర్మన్ రాజబోయిన కోటేశ్వరరావు, కల్లూరు మండలం సీనియర్ కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్ రావు, పెనుబల్లి మండల కాంగ్రెస్ నాయకులు కీసర శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సంపాదకీయం

## వికసిత భారత్ పది శాతం మందికేనా?

పాలకుల మాటలకు, ప్రజల వాస్తవ జీవితాలకు పొంతనే లేదు. ప్రపంచ మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా, వికసిత భారత్‌గా ఎదిగిపోతున్నామని పాలకులు చెబుతుంటే, 140 కోట్ల మందిలో వంద కోట్ల మంది భారతీయుల దగ్గర కొనడానికి డబ్బులు లేవని, మరో 30 కోట్ల మంది ఉన్నత మధ్యతరగతి వర్గం తమ దగ్గర వున్న కొద్దిపాటి డబ్బును ఖర్చు చేయడానికి భయపడుతున్నారని బ్లూమ్ వెంచర్స్ అనే పెట్టుబడుల సంస్థ తాజా సర్వే తేల్చింది. దేశ పాలకులు అనుసరించిన నూతన ఆర్థిక విధానాల వల్ల దేశంలో వినియోగదారుల కొనుగోలు శక్తి పెరగకపోగా, అందుకు విరుద్ధంగా కొద్దిమంది సంపన్నుల వద్దే సంపద మరింతగా పోగుబడిందని ఈ అధ్యయనం చెప్పింది. 1990లో జాతీయ ఆదాయంలో 10 శాతం మంది దగ్గర దేశ సంపదలో 34 శాతం సంపద ఉండగా, ప్రస్తుతం 57.7 శాతానికి చేరుకుంది. నరేంద్ర మోడీ పాలనలో ఈ ధోరణి మరింతగా పెరిగింది. సంపద కేంద్రీకరణతో పాటు, ప్రకృతి వనరులు, ప్రభుత్వ ఆస్తులు కొద్దిమంది ఆస్తిగా మారి, అత్యధికమంది ఆస్తి లేని వారుగా దిగజారారు. అందువల్ల దేశంలో మూడు విభిన్న ఆర్థిక తరగతులు ఏర్పడ్డాయని ఈ సర్వే చెప్పింది. ఈ వాస్తవ పరిస్థితిని కప్పిపుచ్చేందుకు కోట్ల మందిని కుంభమేళాలో పుణ్యం కోసం ముంచుతున్నారు. దేశ జనాభాలో 46 శాతం మంది వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారు. అయితే జాతీయ ఆదాయంలో ఈ రంగం వాటా మాత్రం కేవలం 15 శాతం. స్వాతంత్ర్యానంతరం పాలకులు గ్రామీణ ప్రాంతంలో అత్యధికంగా వున్న సన్న, చిన్నకారు రైతులను, వ్యవసాయ కూలీలను, వృత్తిదారులను గాలికి వొదిలేసి భూస్వాముల సేవలో తరించారు. దీని ఫలితంగా 1964లో జాతీయ ఆదాయంలో వ్యవసాయం వాటా 48 శాతం వుండగా, 2024 నాటికి 15 శాతానికి పడిపోయింది. ప్రజల కొనుగోలు శక్తి పెంచడంలో భూ పంపిణీ కీలకమైంది. ఆ దిశగా పాలకుల చర్యలు నామమాత్రమే. పాలకులు అనుసరించిన విధానాల వల్ల మూడు విభిన్న ఆర్థిక తరగతులు ఏర్పడ్డాయని బ్లూమ్ వెంచర్స్ నివేదిక తెలిపింది. అవి ఒకటి, సంపన్నులుబీ ఏ సరుకునైనా ఎంతటి ఖరీదైనా కొనగలిగిన అత్యున్నత తరగతి. రెండు, ఊగిసలాటలో వున్న ఉన్నత మధ్యతరగతి. మూడు, మనుగడ కోసం పోరాడుతున్న కోట్లాది శ్రామికవర్గం. మొదటి తరగతిలో 13 లేదా 14 కోట్ల మంది సంపన్నులు. వీరిని ఒక దేశంగా పరిగణిస్తే ప్రపంచ జనాభాలో పదవ దేశంగా, తలసరి ఆదాయంలో 63వ దేశంగా వుంటారు. వీరి వద్ద మాత్రమే అత్యంత కొనుగోలు శక్తి వుంది. ఈ కొద్దిమంది కొనుగోలు పైనే కీలకమైన వ్యాపార సంస్థలు ఆధారపడి ఉన్నాయి. వీరిని ఆకర్షించగలిగే వాటినే ఉత్పత్తి చేయడం, ప్రచారం చేయడం పెరిగింది. వీరి వల్ల ఖరీదైన బ్రాండ్ల అమ్మకాలు పెరిగాయి. వీటి అమ్మకాల్లో భారీగా ఆఫర్లు ఇవ్వడం కంటే, నాణ్యమైన, ఆకర్షణీయమైన ఉత్పత్తులను మెరుగుపరిచి, సంపన్నులకు దగ్గరయ్యేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయి. దేశంలో పెరుగుతున్న అల్ట్రా లగ్జరీ గేటెడ్ హౌసింగ్, ఖరీదైన ఫోన్లు అమ్మకాలు పెరగడం, పెళ్ళిళ్లకు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం ఇందుకు నిదర్శనం. 2015లో బ్రాండెడ్ కంపెనీల ఉత్పత్తుల అమ్మకాలు, 70 శాతంగా వుంటే 2022 నాటికి 90 శాతానికి పెరగడం ఇందులో భాగమే. జనాభాలో ఈ 10 శాతంగా ఉన్న వీరు ఎలాంటి ఆలోచన లేకుండా, ఇష్టానుసారంగా ఖర్చు చేయగలిగిన వినియోగదారులు. ఇక రెండో తరగతికి చెందిన వినియోగదారులు కష్టపడి సంపాదించిన డబ్బును ఖర్చు చేయడానికి ఊగిసలాడుతున్నవారు. నూతన ఉపాధి అవకాశాల ద్వారా కొంత సొమ్ము పోగేసుకున్నప్పటికి భవిష్యత్ వారిని ఆందోళనకు గురిచేస్తున్నది. ముఖ్యంగా ఉద్యోగ భద్రత, పిల్లల చదువులు, ఆరోగ్యం, రోజువారి ఖర్చులు, నివాసం, వృద్ధాప్యం ఇలా అనేక అంశాలు వీరి కొనుగోలును తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. కోవిడ్ తర్వాతి పరిణామాలు వీరి జీవితాలను మరింత ఆందోళనకరంగా మార్చాయి. కోవిడ్ తర్వాత భారత దేశంలో ఆర్థిక పునరుత్తేజం ఆంగ్ల అక్షరం 'కె' ఆకారంలో ఉందన్న దీర్ఘకాలపు అభిప్రాయాలను ఈ నివేదిక బలపరుస్తుంది. ఈ కాలంలో ధనికులు మరింత ధనికులు అయ్యారు, పేదలు కొనుగోలు శక్తిని కోల్పోయారు. వాస్తవానికి, ఈ పరిణామం కోవిడ్ కంటే ముందే ప్రారంభం అయింది. దేశంలో ఆర్థిక అసమానతలు వేగంగా పెరుగుతూనే ఉన్నాయి. గత 11 సంవత్సరాల మోడీ పాలనలో కార్పొరేట్లకు ప్రభుత్వ రాయితీలు, సహాయం భారీగా పెరిగి, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు, ప్రజా సంక్షేమ పథకాలకు కోతలు వేయడంతో దేశంలో వినియోగం మరింతగా పడిపోయింది. కొనుగోలే లేనప్పుడు పొదుపు అనేది వుండదు. మన దేశ ప్రజల ఆర్థిక పొదుపు 2000 సంవత్సరంలో 10.1 శాతం వుండగా, 2023 నాటికి 5.1 శాతానికి పడిపోయింది. మన పొరుగు ఆసియా దేశాల ప్రజలు 30 శాతం, చైనా ప్రజలు 44 శాతం పొదుపు చేస్తున్నారు. ఈ మధ్యతరగతి తమ జీవిత అవసరాల కోసం అప్పులపై ఆధారపడుతున్నారు. విద్యార్థుల నుండి ఫించన్‌దారుల వరకు రకరకాల యాప్‌లతో రుణాలు ఇచ్చే సంస్థలు పెరిగాయి. ఆన్‌లైన్ లోనింగ్ యాప్‌లు యువతలో బలమైన పట్టును సాధించుకున్నాయి. అనేక దుష్పరిణామాలు జరుగుతున్నాయి. కోవిడ్ తర్వాత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల కోసం ఖర్చు చేయడం తగ్గించుకున్నాయి. ఇందులో భాగంగా ప్రజలకు తేలిగ్గా అందుబాటులోకి వచ్చిన జామీను అక్కరలేని రుణాల విషయంలో రిజర్వ్ బ్యాంక్ కఠినంగా వ్యవహరించింది. 2023 ఆగస్టులో ఇలాంటి రుణాల వాటా 24 శాతం వుండగా 2024 జూన్ నాటికి 15 శాతానికి తగ్గిపోయింది. దేశంలో కొత్తగా పుట్టుకొస్తున్న ఆశావహులైన వినియోగదారుల వర్గం ఇలాంటి రుణాల వల్లనే పుట్టుకొచ్చింది. ఆ రుణాలను కట్టడి చెయ్యడం వినియోగాన్ని ప్రభావితం చేసింది. భారతదేశంలో అందుబాటులో ఉన్న నివాస గృహాల మార్కెట్ ఐదేళ్ల కిందట 40 శాతం ఉండేది.భారత దేశంలో కుటుంబాల నికర పొదుపు 50 సంవత్సరాల కనిష్ట స్థాయికి చేరుకుంటోందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పదే పదే హెచ్చరిస్తూ వస్తోంది. దీని వల్ల మధ్య తరగతి ప్రజలు వినియోగిం చుకునే వస్తువులు, సేవలకు డిమాండ్ రానున్న రోజుల్లో భారీగా పడిపోతుందని" ఆ నివేదిక చెప్పింది. సేవా రంగం మన జాతీయ ఆదాయంలో కీలకంగా ఉంది. జిడిపిలో 54 శాతం వాటా కలిగి, 31 శాతం శ్రామిక శక్తికి ఉపాధి కలిపిస్తుంది. ఎ.ఐ ముప్పుతో, చాలా తక్కువ నైపుణ్యం కలిగిన ఉద్యోగాలు ఎక్కువ సంఖ్యలో కోల్పోయే అవకాశం ఉంది. భారతదేశ భవిష్యత్ అభివృద్ధికి ఇదొక సవాలుగా మారుతంది. మూడో తరగతికి చెందిన 90 శాతం మంది శ్రమజీవులను ప్రభుత్వాలు ఆచరణలో విస్మరిస్తున్నాయి. వీరు రోజువారీ పనిచేసుకుని కడుపు నింపుకునే పేదలు, ఆర్థికంగానే కాక, సామాజికంగా తరతరాలుగా అణచబడినవారు. ప్రభుత్వాలు, వ్యాపార సంస్థల దృష్టిలో వీరు వినియోగదారులు కాదు. వీరికి ఎలాంటి ఉద్యోగ భద్రత లేదా ఆరోగ్య ప్రయోజనాలు అందుబాటులో లేవు. దేశంలో విస్తరిస్తున్న గిగ్ ఆర్థిక వ్యవస్థను శక్తివంతం చేస్తున్నది వీరిలోని చదువుకున్న యువతే. న్యాయమైన వేతనాలు, కార్మిక హక్కులు లేవు.

# ఆశా వర్కర్స్ కు ఫిక్స్ వేతనం 18000 రూపాయలు ఇవ్వాలి

### కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలి-సీఐటీయూ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా , వినతి పత్రం-సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్

(తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట మార్చి17): పెరిగిన ధరలకు అనుగుణంగా ఆశా వర్కర్స్ కు ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలను ఇవ్వా లని, అనేక సంవత్సరాలు నుంచి పనిచేస్తున్న ఆశా వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని ఆశ వర్కర్ల పైన పని భారం తగ్గించాలని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఆశా వర్కర్స్ ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈరోజు రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా సదాశివపేట స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముందు ఆశా వర్కర్స్ ధర్నా నిర్వహించి తాసిల్దార్ కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఆశా వర్కర్స్ కు వేతనాలు పెంచుతామని ప్రభుత్వ ఉద్యోగుల గుర్తిస్తామని హామీ ఇచ్చి సంవత్సరం గడిచిపోయిన వారి గురించి మాట్లాడకపోవడం దుర్మార్గమన్నారు పెరిగిన ధరలకు అనుగుణంగా ఫిక్స్ వెతకం 18000 ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, చాలీచాలని జీతాలతో అధునపు పని భారంతో పని ఒత్తిడితో తీవ్రమైన సమస్యలు ఆశా వర్కర్స్ ఎదుర్కొంటున్నారు . గతంలో సమ్మె చేసినప్పుడు సమ్మె సందర్భంగా సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన అవి ఇంతవరకు పరిష్కారం చేయలేదు. పారితోషకం పేరుతో ఆశా వర్కర్లను వెట్టిచాకిరి చేయించుకుంటు



న్నారు ఆదివారంగానే పండగపూట సెలవులు ఇవ్వాలి. రాష్ట్ర ప్రభుత్వం ఈ అసెంబ్లీ సమావేశాల్లో బడ్జెట్లో ఆశా వర్కర్స్ కు ప్రత్యేక నిధులు కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేని యెడల రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు యశోద లావణ్య స్వరూప, మాధవి యాదమ్మ శ్రీవాణి స్వప్న అనసూయ బాలామణి మంజుల మల్లేశ్వరి నాగరాణి కవిత తదితరులు పాల్గొన్నారు

# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మహిళ దినోత్సవ ముగింపు వేడుకలు

కొత్తగూడెం టౌన్ మార్చి 17( తెలంగాణ పత్రిక):భారతీయ జనతా పార్టీ వారి ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం రామా టాకీస్ ఏరియా నందు 28వ వార్డులోని 168వ పోలింగ్ బూత్ యందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారోత్సవాల ముగింపు సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు జిల్లా ధార్మిక సెల్ అధ్యక్షులు గుమలాపురం సత్యనారాయణ నిర్వహించినారు. ఈ సందర్భంగా సేవాహి సంఘటన్ ద్వారా వృద్ధులకు, దివ్యాంగులకు ఉచిత పోషక ఆహార భోజన పొట్లాలు అందజేసినారు. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా గుమలాపురం సత్యనారాయణ పాల్గొని సేవా ప్రముఖుల మహిళలకు సన్మానం చేసి జ్ఞాపి కలతో పాటు, భగవద్గీత పుస్తకాలను శ్రీమతి పుష్ప (మాతృశ్రీ వ్యవస్థాపక అధ్యక్షురాలు) సేవా భారతి ఉచిత ట్యూషన్ ఉపాధ్యాయురాలు శ్రీమతి మాధురి, సేవా సేవకురాలు శ్రీమతి లావణ్య, మాజీ బీజేపీ సీనియర్ మహిళా మోర్చా నాయకురాలు శ్రీమతి



రమాదేవి, యూపీఏ. అన్నదాన సేవకురాలు శ్రీమతి మాలతి, మాజీ దిశా నాయకురాలు శ్రీమతి మాధవి తదితరులకు అందజేసినారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకురాలు శ్రీమతి అన్నపూర్ణ, శ్రీమతి ప్రశాంతి, రైనిష్,సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మరక్షణకు కరాటే ఎంతో దోహదపడుతుంది

### - దిగ్విజయంగా ముగిసిన రెండు రాష్ట్రాల కరాటే ఛాంపియన్ షిప్ పోటీలు- బహుమతుల ప్రధానోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న,టీపీసీసీ సభ్యులు నాగ సీతారాములు



కొత్తగూడెం ఆర్ సి మార్చ్ 17 (తెలంగాణ పత్రిక ) కొత్తగూడెం () సామర్థ్యంలో ఆడపిల్లలకు అత్యంత అవసరంగా మారిన కరాట వారి ఆత్మ రక్షణకు ఎంతో దోహత పడుతుందని కరాట నేర్చుకున్న వారిలో మనోధైర్యం ఎక్కువగా పెరుగుతుందని టీపీసీసీ సభ్యులు నాగ సీతారాములు తెలిపారు. ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉర్దూగర్ వేదికగా నిర్వహించిన రెండు రాష్ట్రాల కరాటే ఛాంపియన్షిప్ పోటీలు ఆదివారం అత్యంత ఘనంగా ముగిశాయి. బహుమతుల ప్రధానోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగ సీతారాములు మాట్లాడుతూ కరాటే ప్రాధాన్యత పెంచేందుకు టైక్వాండో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మొగిలి ఆధ్వర్యంలో జరుగుతున్న 15వ ద్విరాష్ట్రా కరాటే పోటీల్లో సుమారు 600 మంది విద్యార్థులు పాల్గొనడం ఎంతో శుభ పరిమాణం అన్నారు. దూర ప్రాంతానికి వచ్చిన క్రీడాకారులకు ఉచిత భోజన సదుపాయాన్ని కలగజేయటమే కాకుండా ఎలాంటి ఇబ్బంది జరగకుండా మౌలిక సదుపాయాలను సమకూర్చటం ఆనందం ఇచ్చిందన్నారు. రెండు రాష్ట్రాల నుంచి సుమారు 600 మంది క్రీడాకారులు పాల్గొని ఈ పోటీలను దిగ్విజయం చేయడం తెలంగాణ రాష్ట్రానికి వన్నెతెచ్చిందన్నారు. దూర ప్రాంతాల నుంచి క్రీడాకారులను తీసుకొచ్చేందుకు సంబంధిత కరాటే మాస్టర్లు తీసుకున్న చొరవ ఎంతో అభినందనీయమని అన్నారు. గెలుపొందిన క్రీడాకారులకు సర్టిఫికెట్లతో పాటు వ్యక్తిగత మెమొంట్స్ మెడల్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు నాగా సీతారాములు శాలువాతో సన్మానించి సత్కరించారు.

# సింగరేణి కాంటాక్ట్ కార్మికుల జీతాలు పెంచాలని కాంట్రాక్ట్ కార్మికుల ,జేఏసీ సమావేశం డిమాండ్

కొత్తగూడెం ఆర్ సి మార్చి 17 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం, మంచిక%శీ%టి భవన్,తేదీ,27/3/2025. ఈరోజు కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలని,కాంట్రాక్టు కార్మిక సంఘాలు అన్నీ కలిసి జేఏసీ ఏర్పడి కార్మిక సమస్యలు ప్రధానంగా వేతనాలు పె చాలని డిమాండ్, తో ఈ అసెంబ్లీ సమావేశాల్లోపుగా ప్రొఫెసర్ కోదండరాం ఎమ్మెల్సీ తెలంగాణ జన సమితి అధ్యక్షులు ద్వారా సింగరేణి యాజమాన్యాన్ని, బట్టి విక్రమార్క మరియు సీఎం రేవంత్ రెడ్డి ని,కలిసి సింగరేణి కాంట్రాక్టార్మికుల వేతనాలు పెంచాలని ఈ ఎస్ ఐ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని, కాంట్రాక్ట్ కార్మికులందరికీ 26రోజుల పని ధినాలని కల్పించాలి డిమాండ్తో ప్రభుత్వాన్ని కలిసి చర్చించాలని పరిష్కారం కానట్లయితే మార్చి 25న చలో ప్రజా భవన్ కార్యక్రమాన్ని నిర్వహించాలని జేఏసీ నిర్ణయించింది. ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం అధ్యక్షులు రాసూరి శంకర్, సిఐటియు



నుండి బి మధు, టి యు సి ఐ రాష్ట్ర నాయకులు యాకూబ్ సావలి, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు కదగట్ల సురేందర్, తెలంగాణ జన సమితి కార్మిక సమైక్య రాష్ట్ర కన్వీనర్ మల్లెలరామనాథం, కో కన్వీనర్ వరదబోయన బాబు, ఐ ఎన్ టి సి నుండికే ఆల్బర్ట్, హెచ్ఎంఎస్ నుండి గడిపల్లి కృష్ణ ప్రసాద్ ఐ ఎఫ్ టీ యు నాగేశ్వరావు, ఎన్ సంజవరావు, సీఐటీయూ,భూక్య రమేష్,రవి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఉద్యోగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం

### - బీటీపీయస్ చీఫ్ ఇంజనీర్ బిచ్చన్న

పినపాక మార్చి 17(తెలంగాణ పత్రిక) విద్యుత్ ఉద్యోగుల సంక్షేమానికి యాజమాన్యం అధిక ప్రాధాన్యతిస్తుందని బిటిపిఎస్ చీఫ్ ఇంజనీర్ బి.బిచ్చన్న పేర్కొన్నారు. కార్మికులు కూడా వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకుంటూ అధిక విద్యుత్పత్తికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. టీ ఎస్ పీ యు (తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ యూనియన్)-1535 వార్షికోత్సవం సందర్భంగా ఆ యూనియన్ రీజినల్ అధ్యక్షుడు వి.ప్రసాద్ అధ్యక్షతన బీటీపీయస్ లో సోమవారం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి చీఫ్ ఇంజనీర్ బిచ్చన్న ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. అనంతరం ప్రసంగించారు. కార్మికులు క్రమశిక్షణ అంకితభావంతో పని చేస్తూ కర్మాగారానికి మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు. 1998 వ సంవత్సరంలో కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయడం వెనుక టి ఎస్ పి యు -1535 కృషి ఎంతో ఉందని



కొనియాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రీజినల్ ప్రధాన కార్యదర్శి ఆర్. రామచందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ లు యం. రాజమనోహార్, ఎస్ డి. రఫీ టీ అనిల్ కుమార్, స్టేట్ కమిటీ సభ్యులు ఏ. వెంకటేశ్వర్లు, జార్జ్, నాయకులు పుల్లారావు, జి.రవికుమార్, వీరబాబు వింజఇంజనీరింగ్ చిక్కా.వెంకటరమణ,ఆర్. రవిచంద్ర, మహిళా నాయకురాలు జానీ బేగం, ఈశ్వరి,సునీత తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచే 'రాజీవ్ యువ వికాసం'కు దరఖాస్తుల స్వీకరణ



కొత్తగూడెం ఆర్ సి మార్చ్ 17 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాజీవ్ యువ వికాసం పథకం కింద ప్రభుత్వం నేటి నుంచి దరఖాస్తులను స్వీకరించనుంది. క్యాటగిరీ-1 కింద రూ.లక్ష వరకు రుణం అందించి 80 శాతం రాయితీ ఇస్తుంది. క్యాటగిరీ-2 కింద రూ.లక్ష నుంచి రూ.2 లక్షల వరకు రుణాలను మంజూరు చేసి 70 శాతం రాయితీ కల్పిస్తుంది. క్యాటగిరీ-3 కింద రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షల లోపు రుణాలను అందజేసి 60 శాతం రాయితీ ఇవ్వనుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ కార్యక్రమాన్ని మైనార్టీ యువత అర్హులైన వారందరూ వచ్చేనెల ఏప్రిల్ ఐదవ తారీకు వరకు దరఖాస్తు వెబ్సైట్:https://tgobmms.cgg.gov.in చేసుకొని మూడు లక్షల లోన్ తీసుకుని వారింట ఆనందాన్ని నింపవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షుడు కరీం పాషా, అహ్మద్, సర్దార్, సుభాని, మీరా, నసీర్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# వివోఎల, నూతన కమిటీ ఎన్నిక -ఏఐటీయూసీ



కల్లూరు మర్చి17 (తెలంగాణ పత్రిక)కల్లూరు మండలం నూతన కమిటీ ఏఐటీయూసీ ఎన్నిక సోమవారం జరిగింది .కల్లూరులో సోమవారం వివో ఏల జిల్లా కన్వీనర్ వేము నాగమణి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులుగా వేము రాంబాబు, మండల అధ్యక్షులు జొన్నలగడ్డ కుమారి ,కార్యదర్శి ఉబ్బన రమాదేవి, ఉపాధ్యక్షులుగా జి కృష్ణవేణి ,సహాయ కార్యదర్శి ఎం వెంకట్రావమ్మ కోశాధికారి ఎం జ్యోతి వారితోపాటు మరో ఐదుగురు కార్యవర్గ సభ్యులుగా ఎన్నిక జరిగింది . ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ ముఖ్యఅతిథిగా పాల్గొని వేము నాగమణి మాట్లాడుతూ వివో ఎలసమస్యలు పరిష్కారం కోసం జిల్లా మండల గ్రామస్థాయి సమస్యలు పరిష్కారం కోసం అనునిత్యం కృషి చేస్తామని స్థానిక సమస్యలు అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని పరిష్కారం కు రాజీలేదని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మండల వివోఏలు పాల్గొన్నారు.

## సుజాతనగర్ మండల అఖిల భారత యువజన సమైక్య ఏఐవై ఎఫ్ నూతన మండల అధ్యక్ష, కార్యదర్శి ఏకగ్రీవ ఎన్నిక..



సుజాత నగర్ మండలం మార్చి 17 (తెలంగాణ పత్రిక) ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడిగా అజ్మీరా పవన్ కళ్యాణ్,కార్యదర్శిగా భూక్య రాజేష్ రాజేష్ రాథోడ్, ఉపాధ్యక్షులుగా వీర్ల నరేష్, సహాయ కార్యదర్శిగా పొడియాల నవీన్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా లావుడియా జబ్బార్, బండి నాగరాజు వారితోపాటు 11 మంది మండల కౌన్సిల్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది

# ఎన్టీఆర్ నగర్ లో షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం



సత్తుపల్లి, మార్చి 17 (తెలంగాణ పత్రిక):విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధమైన సంఘటన పట్టణంలోని ఎన్టీఆర్ నగర్ లో సోమవారం ఉదయం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ చెందిన మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికురాలు తడకమళ్ళ జయమ్మ ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో దగ్ధమైంది. ఇంట్లో ఉన్న రెండు బీరువాలు, రిఫ్రిజిరేటర్, టీవీ, టైర్లు మంచం అగ్నికి ఆహుతవ్వగా, కాలనీ ఇల్లు పూర్తిగా బీటల వారింది. జయమ్మ కుటుంబ సభ్యులు సోమవారం ఉదయం మనవరాలు అన్నప్రాసన వేడుకకు స్థానిక ఆలయం వద్దకు వెళ్ళగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. చుట్టుపక్కల వారు ఇంటి లోపల నుంచి వస్తున్న మంటలు, పొగలను గుర్తించి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో స్పందించిన అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని మంటలను అదుపు చేశారు. దీంతో పెద్ద పెను ప్రమాదం తప్పింది. రూ.2 లక్షల మేర ఆస్తి నష్టం సంభవించిందని అధికారులు అంచనా వేస్తున్నారు.



## రాజీవ్ యువ వికాసం స్కీం పేరుతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అభయహస్తం (దళిత బంధు ) ఎగనామం పెట్టేందుకు కుట్ర

### పూల.రవీందర్. మాల మహానాడు జిల్లా అధ్యక్షులు



కొత్తగూడెం ఆర్సి మార్చి 17 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం నియోజకవర్గం, పరిధిలోని, సింగరేణి హెడ్ ఆఫీస్ వద్ద గల సింగరేణి ఎస్సీ,ఎస్టీ ఆఫీసు నందు మాల మహానాడు ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పూల.రవీందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రారంభించిన రాజీవ్ యువ వికాసం పథకం మరోసారి దళితులను వంచించే కుట్రలో భాగమని,రాజీవ్ యువ వికాసం పథకం కింద నిరుద్యోగులకు మూడు లక్షలు ఇస్తున్నామని చెప్పి,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అభయహస్తం పథకం కింద ఇస్తానన్న 12 లక్షలు ఎగనామం పెట్టడానికి దళితులను మోసం చేయడానికి తెలంగాణ ప్రభుత్వం కుట్ర చేస్తుందని, గత ప్రభుత్వంలో దళిత బంధు పథకం ద్వారా దళితులకు 10 లక్షలు ఇస్తే , ఎలక్షన్ హామీలలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అభయ హస్తం స్కీం కింద 12 లక్షలు ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఆ ఊసే ఎత్తట్లేదని, ఒక దిక్కు అసంబద్ధంగా అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ చట్టం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం మాల సామాజిక వర్గ ఆగ్రహానికి లోనవుతూ మరో దిక్కు అంబేద్కర్ అభయ హస్తం ఇవ్వకుండా దళితులను మోసం చేస్తూ,ఏవేవో పనికిరాని మూడు లక్షల స్కీమ్ ల ఆశ నిరుద్యోగ యువతకు చూపెడుతూ, దళితులందరినీ రాష్ట్ర ప్రభుత్వం మోసగిస్తుందని,ఇదంతా కుండలు పెట్టి బిందెలు దొబ్బే ప్రయత్నం లో భాగమేనని, దళిత సామాజిక వర్గం ఇదంతా క్షుణంగా గమనిస్తుందని రాజీవ్ యువ వికాసం వద్దు :అంబేద్కర్ అభయహస్తం ముద్దు, అని ఇప్పటికైనా దళితులకు అంబేద్కర్ అభయహస్తం స్కీంను ఇవ్వాలని లేనిపక్షంలో రానున్న కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి మాలలే తగిన గుణపాఠం చెప్తారని ఆగ్రహం వ్యక్తం చేసినారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి భద్రాచలం నియోజకవర్గ ఇంచార్జ్ అల్లాడి. పాల్రాజ్, పినపాక నియోజకవర్గం ఇన్చార్జ్ పిల్లి. రవి వర్మ, అశ్వరావుపేట బాధ్యులు చల్లా. పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ చట్టం రాకముందే గ్రూపు 1 గ్రూప్ 2 గ్రూప్ 3 పరీక్షా ఫలితాలను ప్రకటించడానికి నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ

### ఎస్సీ చట్టం వచ్చే అంతవరకు ఎలాంటి ఉద్యోగ నియమాకాలు చేయకూడదని డిమాండ్ చేస్తూ గౌరవ సీఎం రేవంత్ రెడ్డి నిండు శాసనసభలో మాదిగలకు ఇచ్చిన మాట నిలుపుకోవాలని. డిమాండ్ చేసిన. ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీనివాస్ మాదిగ.



కొత్తగూడెం ఆర్ సి మార్చ్ 17 (తెలంగాణ పత్రిక ):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని, బస్టాండ్ సెంటర్లో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు నాయకులు నిరాహార దీక్షలు గత ఏడు రోజులుగా చేయుచున్న కార్యక్రమంలో భాగంగా ఈరోజున రుద్రంపూర్ గౌతమ్ పూర్. ధన్బాద్ ఏరియాలకు సంబంధించినటువంటి మాదిగ కులస్తులు ఈ యొక్క మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపుమేరకు నిరాహార దీక్షలో కూర్చుని నిరసన కార్యక్రమాన్ని తెలియజేశారు, ఈ సందర్భంగా మాదిగలు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి మూడు దశాబ్దాలుగా చేయుచున్నటువంటి ఏబిసిడి వర్గీకరణను ఆగస్టు ఒకటో తారీకు ఆగస్టు 1వ తారీకుకోర్టు ఇచ్చిన తీర్పును అమలు పరచాలని, మాదిగలకు అన్యాయం చేయకూడదని విజ్ఞప్తి చేస్తున్నారు, మాదిగలకు అన్యాయం చేసి న్యాయపరంగా చట్టపరంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇచ్చినటువంటి రాజ్యాంగ ఫలితాలను సమన్యాయం జరగాలని 59 కులాలకు కూడా సమానంగా న్యాయం రావాలని, ఉద్దేశంతో చేయుచున్న పోరాటానికి మాదిగలంతా ఏకీభవిస్తూ జై మాదిగ అంటే జై జై మాదిగ, అంటారని మాదిగలు తలుచుకుంటే తెలంగాణ ప్రభుత్వంలో ఉన్నటువంటి రేవంత్ రెడ్డి గవర్నమెంట్ కు లక్షల డబ్బులు వేల గొంతులో సాంస్కృతిక కార్యక్రమాన్ని నిర్వహించకుండా కుట్రపూరితంగా చేసి మాదిగల సత్తాను చాటకుండా నిర్బంధంగా దాన్ని నిలుపుదల చేసి మాదిగలకు మాయమాటలు చెబుతున్నటువంటి రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పే తరుణం ఆసన్నమైందని, మాదిగలు తెలియజేస్తూ ఉన్నారు, న్యాయపరంగా చట్టపరంగా మాకు రావాల్సిన వాటా మాకు ఇచ్చినట్లయితే మంగళ హారతులు పడతామని లేని పక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బంధపెడతామని, మాదిగని ముక్తకంఠంతో తెలియజేశారుఈ యొక్క కార్యక్రమంలో సలిగంటి బాబు మాదిగ,గూడెల్లి యాకయ్య మాదిగ, కుమార్మంద సంజీవరావు మాదిగ, కనుకుంట్ల రాజు మాదిగ, తాండ్ర విజయ్ కుమార్ మాదిగ, బండ కుమార్ మాదిగ, గాలి పెల్లి స్వామి మాదిగ,కొట్టే వెంకటస్వామి మాదిగ,కొవ్వూరి రాజేశ్వరరావు మాదిగ, ముత్యాల శ్రీనివాస్ మాదిగ,మారపల్లి వెంకట్ మాదిగ, బొడ్డు ఆదాం మాదిగ, తిందుర్తి సాయి మాదిగ, బుర్ర కోటేశ్వరరావు మాదిగ, బండ వెంకటస్వామి మాదిగ, జిల్లా పెల్లి భీమరాజు మాదిగ, అల్లి వేణు మాదిగ, మారపల్లి అంకుష్ మాదిగ,,ఈ యొక్క కార్యక్రమంలో సంఘీభావం తెలియచేసిన వారు దాసరి శ్రీనివాస్ ఎంఆర్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి,,గొల్లపల్లి దయానంద్,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పి నరసింహ రావు,బీసీ సంఘం నాయకులు ఎం నరసింహ రావు, తమ తమ సంఘీభావాన్ని తెలియజేశారు సాయంత్రం నాలుగు గంటలకు కుల పెద్దలు నిమ్మరసం అందజేసి ఈరోజు దీక్షను విరమింప చేశారు

## జీవో 64 రద్దు చేయాలని లేదంటే పోరాటం ఉధృతం చేస్తాం

### - జిల్లా కలెక్టర్ కనీస వేతనాలు గెజిట్ ప్రకారం చెల్లించేంతవరకు సమ్మెను కొనసాగిస్తాం-సీపీయం మండల కార్యదర్శి రామారావు



చర్ల మార్చి 17 (తెలంగాణ పత్రిక)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కనీస వేతనాలు గెజిట్ ప్రకారం జీతాలు చెల్లించే వరకు నిరవధిక సమ్మె యదావిధిగా కొనసాగుతుందని సీపీయం మండల కార్యదర్శిమచ్చా రామారావు అన్నారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలు హాస్టల్ డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ అనుబంధం చేస్తున్న సమ్మెకు మద్ధతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జీతాలు తగ్గించే ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా డైలీ వేజ్ వర్కర్లు నిరవధిక సమ్మెను ప్రారంభించారని, ఉంజుపల్లి, పెద్దమిడిసిలేరు, సత్యనారయణపురం, చర్ల బాలికలహాస్టల్ ఎదుట సమ్మె నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం గత 25 సంవత్సరాలుగా వర్కర్ల జీతాలు పొందుతున్నారని, ఇప్పుడు అర్ధాంతరంగా జీవో నెంబర్ 64 తీసుకొచ్చి రైల్వే వర్కర్ల జీతాలు తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవటం, డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్ తీవ్రంగా ఖండించిందని, కార్మికుల వేతనాలు ఒక పైసా తగ్గినా సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. బిల్లులు ఎస్ టీ వో కార్యాలయంలో తిరస్కరించడం తోటి డైలీ వర్కర్లు సమ్మెబాట పట్టారని, సెక్షను ఐటీడీఎ అధికారులు జోక్యం చేసుకొని ఎస్ టీ వో కార్యాలయంలో బిల్లులు పాస్ చేయించాలని డిమాండ్ చేశారు. జీవో 64 అమలు చేస్తే డైలీ వేజ్ వర్కర్ల జీతం రూ 26,220 నుండి రూ 11,700లు తగ్గిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కడైనా ప్రభుత్వాలు జీతాలు పెంచాలి గాని జీతాలు తగ్గించడం ఏమిటని ప్రశ్నించారు. ఉన్న జీతాన్ని యధావిధిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. జీవో 64 రద్దు చేయాలని లేదంటే పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్మికులకు నెలనెలా వేతనాలు చెల్లించాలని, చట్టబద్ధమైన సౌకర్యాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉదయం నుండి జిల్లా వ్యాప్తంగా అనేక ఆశ్రమం పాఠశాలలో హాస్టల్స్ లో సమ్మె ఉధృతంగా సాగుతుందని, ఈ నేపథ్యంలో అధికారులు డైలీ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ నాయకులతో విడతలవారీగా చర్చలు జరుపుతున్నారని, ఎస్ టీ వో కార్యాలయంలో జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం జీతాల బిల్లు పాస్ అయితేనే సమ్మె విరమిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రమ్మ, సడాలమ్మ, రాము, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ లాజిస్టిక్స్ ద్వారా ముత్యాల తలంబ్రాలు

### - సీతారాముల కళ్యాణ ముత్యాల తలంబ్రాలు- రూ 151తో బుక్ చేసుకోండి



సత్తుపల్లి, మార్చి 17 (తెలంగాణ పత్రిక)ఆర్టీసీ లాజిస్టిక్స్ ద్వారా ఇంటి వద్దకే భద్రాచలం సీతారాముల కల్యాణ ముత్యాల తలంబ్రాలు 151 రూపాయలతో అందించడం జరుగుతుందని సత్తుపల్లి డిపో మేనేజర్ యూ రాజ్యలక్ష్మి తెలిపారు. సోమవారం కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. సీతారాములకు కళ్యాణం ముత్యాల తలంబ్రాలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేసి మొదటి బుకింగ్ ను ప్రారంభించారు. భద్రాచలం సీతారాముల కళ్యాణానికి వెళ్లలేని వారి సౌకర్యార్థం టి జి ఎస్ ఆర్ టి సి లాజిస్టిక్స్ వారి ద్వారా ఇంటి వద్ద రెండు ముత్యాలు ఉన్న తలంబ్రాల ప్యాకెట్ ను అందించనున్నట్లు ఆమె వివరించారు. రామభక్తులు ప్రతి ఒక్కరూ ఈ సదా అవకాశాన్ని ఉపయోగించుకోవా లన్నారు., ముత్యాల తలంబ్రాలు కావలసినవారు సత్తుపల్లి డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఎస్కే మునీర్ పాషా 9154298585, విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర ఆనందరావు 9866619189 లను సత్తుపల్లి 9154298594 , అశ్వరావుపేట 9494232424, కల్లూరు 8688972823, వి ఎం బంజర 7382858372, అన్నపురెడ్డిపల్లి 9701573644 సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పి విజయ శ్రీ, అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ ఎస్ సాహితి, డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఎస్ కే మునీర్ పాష ,ఆఫీసు సిబ్బంది బాబురావు, టైపిస్టు శ్రీనివాస్, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆటల పోటీల ముగింపు వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె



దమ్మపేట మండలం నెమలిపేట క్రీడామైదానం లో దమ్మపేట క్రికెట్ కమిటీ ఆధ్వర్యంలో గ్రామపెద్దల సహకారంతో నిర్వహించిన డీపీఎల్ సీజన్ 4 మరియు గుర్వాయిగూడెం గ్రామంలో కీసరి రాంబాబు మెమోరియల్ క్రీడామైదానంలో జమేదార్ బంజర గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో జమేదార్ బంజర గుర్వాయిగూడెం గోపాలపురం యువకుల సహకారంతో నిర్వహించిన అశ్వారావుపేట నియోజకవర్గ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ముగింపు వేడుకలలో స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని క్రికెట్ టోర్నమెంట్ లో విజేతలుగా నిలిచిన పెద్దగొల్లగూడెం గండుగులపల్లి జీలుగుమిల్లి నారంవారిగూడెం జట్లకు అలాగే వాలీబాల్ టోర్నమెంట్ లో విజేతలుగా నిలిచిన ఆసుపాక కేశప్పగూడెం పెద్దగొల్లగూడెం జమేదార్ బంజర అంకంపాలెం జట్లకు బహుమతులు ప్రధానోత్సవం చేశారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు... క్రీడా స్ఫూర్తిని వెలికితీయడానికి కృషి చేసి విజయవంతంగా టోర్నమెంట్లు నిర్వహించిన దమ్మపేట క్రికెట్ కమిటీకి జమేదార్ బంజర గ్రామపంచాయతీ యువతకు ప్రత్యేక అభినందనలు ఆటల వల్ల శారీరక మానసిక ఉల్లాసంతో పాటు స్నేహాభావం పెంపొందుతుంది ఆటలతో పాటు చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి విద్యతోనే ఏదయినా సాధించగలం డ్రగ్స్ మత్తుపదార్థాలు గంజాయి మద్యపానం లాంటి చెడు వ్యసనాలకు బానిసలు కావద్దు చెడువ్యసనాల వల్ల మన జీవితాలు మన కుటుంబాలు నాశనం అయ్యే ప్రమాదం ఉంది రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించటం కొరకు రాజీవ్ యువ వికాస్ పథకం ప్రవేశపెట్టింది 60 నుంచి 80 శాతం రాయితీతో మూడునుంచి ఐదులక్షల ఋణసహాయం చేస్తుంది అర్హత కలిగిన %ఎషి ర్ ఎష% మైనారిటీ యువత ఈ అవకాశం సద్వినియోగం చేసుకోండి క్రీడలలో రాణించే యువతను ఉన్నత స్థానాలకు తీసుకెళ్లడానికి రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలసి 25 ఎకరాలలో ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటుకు ప్రతిపాదనలు అందించా అశ్వారావుపేట నియోజకవర్గకేంద్రంలో ఇండోర్ స్టేడియం త్వరలో నిర్మిస్తున్నాం క్రీడాకారులు వినియోగించుకొని జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటాలి ముఖ్యంగా చదువుకునే ప్రతిఒక్కరికీ నా సహాయం ఎల్లప్పుడూ ఉంటుంది ఆర్థిక భారం తో చదువులు మధ్యలో ఆపొద్దు ప్రభుత్వంతో మాట్లాడి ముఖ్యమైన కోచింగ్ సెంటర్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నాం

## ఏజెన్సీ ప్రాంత దళితుల ధర్మ పోరాట రిలే నిరాహార దీక్ష

### - ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాల స్థానిక రిజర్వేషన్ అమలు చేయాలని- ఎస్సీ రైతుల సాగు భూములకు, పోడు భూములకు ఆంక్షలు లేకుండా హక్కు పత్రాలు ఇవ్వాలని- ఏజెన్సీ ప్రాంత దళితులు ధర్మ పోరాట దీక్షకు పూనుకున్నారు- షెడ్యూల్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మరి శ్రీనివాస్ మాదిగ.



కొత్తగూడెం ఆర్ సి మార్చి 15 (తెలంగాణ పత్రిక ):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చౌక్ లో సోమవారం ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాల దళితులు ధర్మ పోరాట దీక్షకు కొనసాగించారు. శిబిరాన్ని ట్రేడ్ యూనియన్ జాతీయ నాయకులు గొల్లపల్లి దయానందరావు, డి.ఎస్.పి పార్టీ సీనియర్ నాయకులు తాండ్ర వెంకటేశ్వర్లు దీక్షా శిబిరాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.పాలన సౌలభ్యం కోసం ఏర్పడ్డ పడ్డ తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ కులాల అభివృద్ధి సంక్షోభంలో పడిందని కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కలు హక్కులు కల్పించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంత పేరుతో ఎస్సి కులాల అభివృద్ధికి దూరం చేయవద్దని ఆందోళన వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో అభివృద్ధిలో వెనకబడ్డ ఎస్సీ కులాలను ఆదుకోవాలని ప్రజాపాల ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఆర్గనైజర్ ఎనగంటి కృపాకర్, ఉద్యోగ సంఘం రాష్ట్ర నాయకులు కొమ్ము శ్రీరాములు, రాసమల్ల నరసయ్య, ఉండేటి దేవరాజు, బల్లెం ప్రకాష్, బొమ్మెర సత్యం, రాములు, కర్లపూడి సుందర్ పాల్, మెంతేన ప్రభాకర్ రావు, కళాకారుడు మెంతెన కొండలరావు, వలదాస్ సాలయ్య, బొమ్మెర సత్యం, రాములు,చెక్క నరసింహారావు,చక్క ఈశ్వరయ్య, వల్లపాక నాగేశ్వరరావు,కడారి నాగమణి, మిరియాల ఈశ్వరమ్మ, వెంకటమ్మ, కడారి రాములమ్మ, బొమ్మెర నరసమ్మ, కొమ్మెర రాధ తదితరులు పాల్గొన్నారు

## మిర్చి పంటను తగలబెట్టిన దొంగలను అరెస్టు

### రిమాండుకు పంపించిన ఏడూళ్ళ బయ్యారం ఎస్సై రాజకుమార్



పినపాక మార్చి 17(తెలంగాణ పత్రిక)పినపాక మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన పొనగంటి పురుషోత్తం అనే రైతు మిరపకాయలు కళ్ళ%శీ%ల్లోకి వెళ్లి అతడు ఎండబెట్టిన 50 క్వింటాళ్ల మిర్చిని గుర్తు తెలియని వ్యక్తులు పెట్రోలు పోసి తలగబెట్టినారు. అట్టి విషయాన్ని ఏడూళ్ళ బయ్యారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా ఎస్సై రాజ్ కుమార్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు తనంతరం మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి ఆదేశాల ప్రకారం సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎస్సై రాజకుమార్ కేసు దర్యాప్తును ముమ్మరం చేసి సాక్షాధారాల ఆధారంగా నిందితులుగా అదే గ్రామానికి చెందిన తాండ్ర బాలకృష్ణ సన్నాఫ్ వెంకటేశ్వర్లు, 33 సం “”లు, బెస్త, వ్యవసాయం అతనికి మామ వరుస అయినా మంచర్ల వెంకటేశ్వర్లు సన్నాఫ్ పుల్లయ్య, 49 సం”లు బెస్త,, వ్యవసాయం గా గుర్తించడం జరిగింది. వెంకటేశ్వరపురం గ్రామం వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుంటే ఆ ఇద్దరు వ్యక్తుల్ని వెంకటేశ్వర్లు మోటార్ సైకిల్ పై పారిపోతుంటే పట్టుకొని విచారించగా తాండ్ర బాలకృష్ణ అనే వ్యక్తి భార్య గత సంవత్సరం క్రింద చనిపోగా దానికి కారణం పురుషోత్తంమే మంత్రాలు చేయడం వల్లనే తన భార్య చనిపోయిందని అతడు మనసులో కక్ష పెంచుకొని ఈ విషయాన్ని తన మామ వెంకటేశ్వర్లుకు చెప్పగా అతడు కూడా తనను పెద్దమనిషిగా%అ%ఎదగనీయకుండా పురుషోత్తమే అన్ని పంచాయతీలలో అడ్డుపడుతున్నాడని అతనిని ఎలాగైనా ఆర్థికంగా దెబ్బ తీయాలని ఇద్దరు మనసులో అనుకొని సరైన సమయం కోసం వేచి చూస్తూ 10వ తారీకు అర్ధరాత్రి సమయం లో మిరపకాయలకల్లాల వద్ద ఎవరు కాపలా లేరని గమనించి పురుషోత్తంనికి సంబంధించిన 50 క్వింటాళ్ల మిర్చి కుప్పగా వేసి ఉండగా బాలకృష్ణ తను తెచ్చిన ఐదు లీటర్ల పెట్రోలు ఎండు మిర్చి చుట్టూ చెల్లి నిప్పంటించినాడు. వెంకటేశ్వర్లు రోడ్డుపై ఎవరూ రాకుండా కాపలాగా ఉన్నాడు. మిర్చి అంటుకున్న వెంటనే ఇద్దరు అక్కడి నుండి పారిపోయి ఇళ్లకు పోయి రాత్రి ఇళ్లలోనే నిద్రించినారు. సోమవారం నిందితుల్ని ఇద్దరినీ పట్టుకొని రిమాండ్ కి పంపించడం జరిగింది. కేసును త్వరగా చేదించిన ఏడూళ్ళ బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు ఎస్సై రాజుకుమారును డి.ఎస్.పి రవీందర్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది లక్ష్మీనారాయణ దిలీప్ శ్రీనివాస్ రాము లక్ష్మయ్యలు పాల్గొన్నారు

## ఉద్యోగ నియమకాల్లో ఎస్సీ వర్గీకరణ ను అమలు చేయాలి



సత్తుపల్లి, మార్చి 17 (తెలంగాణ పత్రిక)ఉద్యోగ నియామకాల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని, గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ డి ఉద్యోగాల్లో నియామక పత్రాలను వర్గీకరణ ధమషా ప్రకారమే ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గోళ్లమూడి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ఎం.ఆర్.ఓ కార్యాలయం ముందు జరుగుతున్న ఎం.ఆర్.పి.ఎస్ నిరసన దీక్ష కార్యక్రమానికి ముఖ్య అతిదిగా శ్రీనివాసరావు హజరై మాట్లాడుతూ జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించడమే కాకుండా,మాదిగల మీద ఉన్న గౌరవాన్ని గుర్తుచేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకొని నియామక పత్రాలకు సంబంధించి మాదిగలకు అన్యాయం జరగకుండా చూడాలని కోరారు. ఈ నిరసన దీక్షకు ఎంఈఎఫ్ ఉద్యోగులు సంఘీభావం తెలిపగా వారికి ఎం.ఆర్.పి.ఎస్ నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి గొల్ల మండలం ముత్తారావు, మండల సీనియర్ నాయకులు పరిగదుపు లక్ష్మణ్, తడికమళ్ళ దేవదాసు,మండల ఉపాధ్యక్షులు దువ్వూరి రమేష్, గద్దల దేవన్న, ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, మండల ఎంఈఎఫ్ నాయకులు సింగపోగు పుల్లారావు, జొన్నలగడ్డ జగన్నాథరావు, లంక శ్రీనివాస్ రావు, బాలస్వామి నవ కుమార్, మహిళా నాయకురాలు తగరం మేరీ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మరణించిన రాచన్న పాటిల్ పార్థివదేహానికి నివాళు లర్పించిన టిఎస్ ఎస్ సిసిడిసి (ఎస్సి కార్పొరేషన్) మాజీ చెర్మెన్ వై నరోత్తం

జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (మార్చ్ 17)జహీరాబాద్ నియోజకవర్గం లోనిఝరాసంఘం మండలం కప్పాడ్ గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు రాచన్న పాటిల్ 16-03-2025 రోజు సాయంత్రం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసి టిఎస్ఎస్ సిసిడిసి (ఎస్సి కార్పొరేషన్) మాజీ చెర్మెన్ వై నరోత్తం వెంటనే రాత్రి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి మృతదేహాన్నీ పరిశీలించి ప్రమాదం జరిగిన వివరాలు అడిగి తెలుసుకున్నారు వారి ఆకాలామృతి చాలా బాదాకరమని వారి మృతి పార్టీకి తిరనిలోటని వారి మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు17-03-2025 ఈ రోజు వై నరోత్తం కప్పాడ్ గ్రామనికి వెళ్లి పార్టీవాదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు పార్టీవ దేహానికి నివాళు



లర్పించిన వారిలో మాజీ సర్పంచ్ లు శంకర్ బస్వరాజ్ పాటిల్ గొల్ల నారాయణ నబిసాబ్ దిలీప్ తదితరులు ఉన్నారు

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల అందజేత...

### గజ్వేల్ కస్తూర్బా పాఠశాలలో 35 ప్యాడ్లు,నెంటూర్ ప్రభుత్వ పాఠశాలలో 55 అందజేత..



వర్గల్, మార్చి 17, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ మండలంలోని కస్తూర్బా పాఠశాలలో వర్గల్ మండలం నెంటూర్ ప్రభుత్వ పాఠశాలలో ఎస్సెస్సీ పబ్లిక్ పరీక్షల దృష్ట్యా నెంటూరు గ్రామానికి చెందిన కిచ్చుగారి స్వామి, కిచ్చుగారి పాండు ఆధ్వర్యంలో విద్యార్థుల సౌకర్యార్థం 90 మంది విద్యార్థినీ, విద్యార్థులకు సోమవారం పరీక్ష ప్యాడ్ ల వితరణ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. మంచిగా చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని వారు ఆకాంక్షించారు. రాబోవు రోజుల్లో సేవా దృక్పథంతో తమ వంతుగా పేద విద్యార్థులకు సహాయం చేయడానికి ముందుకొస్తామన్నారు.

## గణపతి దేవాలయంలో ఘనంగా సంకష్టహర చతుర్థి పూజలు

గజ్వేల్ టౌన్,మార్చి, 17(తెలంగాణ పత్రిక):గజ్వేల్- ప్రజ్ఞాపూర్ లోని మహాగణపతి ఆలయంలో సోమవారం సంకష్టహర చతుర్థి సందర్భంగా ఆలయంలో గణపతికి ప్రత్యేక అలంకరణ చేసి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ ఎల్లా వెంకటేష్ పవిత్ర దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా వారి సౌజన్యంతో మహా అన్నప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా ఇందిరా ప్రభాకర్ మాట్లాడుతూ గణపతి అనుగ్రహంతో అందరూ బాగుండాలని ప్రతి నెల సంకష్టహర చతుర్థి రోజున ఆలయంలో విశేష పూజలు నిర్వహించి మహా అన్నప్రసాదం అందజేయడం జరుగుతుందని సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుపారు. పవిత్ర వెంకటేష్ దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా వారిని ఘనంగా సన్మానించి, వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలపడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సాయి రెడ్డి, మహేందర్ రెడ్డి, పొద్దుటూరి నరేందర్,



పూదరి నర్సింలు, గోపిశెట్టి రవి, మామిడి సురేష్, కూరగాయల రాంబాబు, చందా సందీప్, డాక్టర్ సత్యనారాయణ, ఆలయ కమిటీ సభ్యులు, ఎల్ల పవిత్ర వెంకటేష్ అజయ్ అర్చన, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట జిల్లా అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా ఆత్మ రాములు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మార్చి 17 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా కోర్టు అదనపు పబ్లిక్ ప్రాసి క్యూటర్ నియమించబడిన సాదుల ఆత్మరాములును సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరి కృష్ణ అభినందించారు. సిద్దిపేట అదనపు జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా సాదుల ఆత్మరాములు ను నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జివో ఆర్టీ నెం. 120, మార్చి 10 న జారిచేయడం జరిగిందని తెలిపారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ పూజల హరికృష్ణ జివో కాపీని క్యాంపు కార్యాలయంలో సాదుల ఆత్మ రాములుకు అందజేశారు. ఈసందర్భంగా సాదుల ఆత్మారాములు మాట్లాడుతూ తన నియమానికి సహకరించిన జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహ, మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, పిసిసి అధికార ప్రతినిధి జగ్గారెడ్డి, నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టి.నర్సారెడ్డి, చెరుకు శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నమెట్ ప్లేదర్ ఎండీ రఫియిద్దిన్, డీసీసీ లీగల్ సెల్ జీవన్ రెడ్డి, న్యాయవాదులు రేణుక, బైరి ప్రవీణ్, సాదుల సాయి ప్రతాప్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెంకుటింట్లో అగ్నిప్రమాదం -రూ. 25 వేయిల ఆస్తి నష్టం

వెల్దుర్తి మండల ప్రతినిధి మార్చ్ 17 తెలంగాణ పత్రిక:మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం ధర్మారం గ్రామంలో సోమవారం తెల్లవారుజామున ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మర్కంటి రుక్కమ్మ పెంకుటింట్లో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం చోటుచేసుకుని మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో ఇంట్లోని బట్టలు, వంట సామాగ్రి, నిత్యవసర సరుకులు కాలిపోయాయి. బాధితుల ఫిర్యాదుతో ఘటన స్థలంకి చేరుకున్న రెవెన్యూ ఇన్స్పెక్టర్ నర్సింగ్ యాదవ్ రెవిన్యూ సిబ్బంది విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధితులను ప్రభుత్వం తరపున ఆదుకుంటామని వారు తెలిపారు. సోమవారం ఉదయం సుమారుగా 5.30 గంటలకు మర్కంటి రుక్కమ్మ భర్త సాయిలు, గ్రామం ధర్మారంకు చెందిన స్వంత పూరి వంట శాల ప్రమాదావషాత్తు కాలిపోయిందని,



అందులో ఈ క్రింద చూపబడిన ప్రకారం అస్తి నష్టం జరిగిందని పేర్కొన్నారు. బట్టలు, వంట సామాగ్రి, ఇతర సామాగ్రి సుమారుగా 25 వేయిల రూపాయల ఆస్తి నష్టం జరిగినట్లు వారు తెలిపారు.

## మల్లన్న సాగర్ నిర్వాసితులను ఆదుకోవడానికి సీఎం నిధులు విడుదల చేస్తూ అసెంబ్లీలో ప్రకటన చేయాలి

### సిఐటియు సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి డిమాండ్

గజ్వేల్ ప్రతినిధి, మార్చి 17, (తెలంగాణ పత్రిక): మల్లన్న సాగర్ భూ నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో తగినన్ని నిధులు విడుదల చేయడానికి ముఖ్యమంత్రి చొరవ తీసుకొని ప్రకటన చేయాలని జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి డిమాండ్ చేశారు. సోమవారం బండ్ల స్వామి స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మల్లన్న సాగర్ ప్రాజెక్టు కోసం ముంపునకు గురైన గ్రామాల ప్రజలు గజ్వేల్ లోని ఆర్అండ్ఆర్ కాలనీలో సమస్యలతో సతమతం అవుతున్నారని, ఇప్పటికి ప్యాకేజీలు, నష్ట పరిహారాలు, ఇండ్లు, ప్లాట్లు రాక ఎదురు చూస్తున్నారని, వచ్చిన వారికి కొందరికి రిజిస్ట్రేషన్లు కాక ఎదురుచూస్తున్నారని,

అంతేకాకుండా ఆర్అండ్ఆర్ కాలనీలో మౌలిక వసతులైన రోడ్లు, బడి, గుడి నిర్మాణాలు ఇప్పటికీ పూర్తి కాలేదన్నారు. అత్యవసర పరిస్థితులలో ప్రథమ చికిత్స కేంద్రాలు లేక ఇబ్బంది పడుతున్నారని, వీటి పరిష్కారం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో తగినన్ని నిధులు విడుదల చేసి, వారిని ఆదుకునే విధంగా ప్రకటన చేయాలని అన్నారు. గతంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్వాసితులకు అనేక హామీలు ఇచ్చి పరిష్కరించడంలో విఫ లమైందని అన్నారు. నిర్వాసితులు వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తున్న సందర్భంలో గతంలో ప్రస్తుత ముఖ్యమంత్రి నిర్వాసితుల పక్షాన సమస్యల పరిష్కారం కోసం ఏటిగడ్డ కిష్టాపూర్ లో దీక్షలో కూర్చొని నిర్వాసితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం వారే అధికారంలో ఉన్నందున గతంలో మాట్లాడిన మాటలను గుర్తు చేసుకొని తక్షణమే నిర్వాసితుల సమస్యలు పరిష్కరిం చాలని అన్నా రు.



18 ఏళ్లు నిండిన యువతి యువకులకు, 60 సంవత్సరాలు దాటిన ఒంటరి వృద్ధులకు ప్యాకేజీలు రాకపోవడంతో నిర్వాసితులు కోర్టుకు వెళ్లి ప్యాకేజీలు ఇవ్వాలని తీర్పు తెచ్చుకుంటే వాటిని గత ప్రభుత్వం అమలు చేయకుండా నిర్లక్ష్యం చేసిందన్నారు. నిర్వాసితుల పక్షాన అధికారులు నిర్లక్ష్యం చేసినందుకు వారిని కోర్టు మందలించిన సందర్భాలు ఉన్నాయని అన్నారు. ఇటీవల ఏటిగడ్డ కిష్టాపూర్, వేములగట్ తదితర గ్రామాలకు సంబంధించిన ఒంటరి మహిళలు, పురుషులు మరోసారి న్యాయం కోసం కోర్టుకు వెళ్లడంతో వారిని కుటుంబముగా గుర్తించి ప్యాకేజీలు, పునరావాస పథకాలు అమలు చేయాలని కోర్టు వారు తీర్పు ఇచ్చినారని, ఈ తీర్పును అమలు చేయడంలో ముఖ్యమంత్రి చొరవ తీసుకోవాలని నిర్వాసితుల పక్షాన కోరుతున్నామన్నారు. అమలు చేయలేని పక్షంలో ప్రజా కోర్టులో భవిష్యత్తులో ప్రభుత్వానికి శిక్ష తప్పదని హెచ్చరించారు.

## ఆన్‌లైన్ బెంట్టింగ్ లపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేశాం

### - ఆన్‌లైన్ బెట్టింగ్ , గేమింగ్ లకు అలవాటు పడి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు.-సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మార్చి 17 (తెలంగాణ పత్రిక): యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్,గేమ్ యాప్‌లకి అలవాటు పడి అప్పులపాలై ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని, అక్రమ బెట్టింగ్ యాప్స్ లలో బెట్టింగ్ కి పాల్పడిన ,ఆన్‌లైన్ గేమింగ్ యాప్ లలో గేమ్స్ ఆడిన, ప్రోత్సాహించిన కఠిన శిక్షలు తప్పవని పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ హెచ్చరించారు. సోమవారం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నేటి సమాజంలో సాంకేతిక పరిజ్ఞానం, సోషల్ మీడియా ప్రభావం బాగా పెరిగిందని... ప్రతిఒక్కరికీ ఇంటర్నెట్ అందుబాటులో ఉండడం, కొన్ని సందర్భాల్లో అవగాహన లోపం వల్ల చాలామంది ప్రజలు, యువత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అన్నారు. మోసపూరిత ప్రకటనలు, సందేశాలు చూసి మోసపోతున్నారు, ఆన్లైన్ బెట్టింగులు పెట్టడం, ఆన్లైన్ లో పెయింగ్ గేమ్స్ ఆడటం, గుర్తింపు లేని అంతర్జాల సంస్థల్లో డబ్బు పెట్టుబడుల వల్ల చాలామంది ఆర్థిక నష్టాల బారిన పడుతున్నారని తద్వారా జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. అవగాహన లేక అత్యాశకు పోయి ఆన్లైన్ నందు పెట్టుబడులు పెట్టడం వల్ల కూడా ప్రజలు మోసాలబారిన పడుతున్నారని, బెట్టింగ్ యాప్ లు చాలా ప్రమాదకరమైనవి, వీటిల్లో ఒక్కసారి చిక్కుకుంటే బయటకు రావడం ఇబ్బంది అవుతుందని... యాప్ నిర్వాహకుల నుండి బెదిరింపులు వస్తాయి అన్నారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చన్న భ్రమలో యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్స్ కి బానిసలై.. అప్పులపాలై ప్రాణాలకు మీదకు తెచ్చుకొని విలువైన ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని తెలిపారు. ముఖ్యంగా సోషల్ మీడియా ఇన్ఫ్లున్సర్లు సోషల్ మీడియాలో వీటిని ప్రోత్సహించడం వల్ల యువతలో దీని వ్యసనం పెరుగుతోందని వీటికట్టడికి జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక నిఘాఏర్పాటు చేయడం జరుగుతుం దన్నారు. అక్రమ బెట్టింగ్ యాప్స్ లలో బెట్టింగ్ కి పాల్పడిన ,ఆన్‌లైన్ గేమింగ్ యాప్ లలో గేమ్స్ ఆడిన, ప్రోత్సాహించిన కఠిన శిక్షలు తప్పవని



హెచ్చరించారు. ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్ లు ఆయా యాప్ నిర్వహకుల సూచనల మేరకే ఆపరేట్ చేయబడుతాయని, ఆన్లైన్ గేమింగ్ మాటున ప్రమాదకర మాల్ ప్రాక్టీస్ ఉంటుంది ఫెక్ లింక్స్ తో వ్యక్తి గత సమాచారం, అకౌంట్ వివరాలు తెలుసుకొనే అవకాశం ఉన్నందున గేమింగ్ యాప్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈఅక్రమ బెట్టింగ్ యాప్‌లను సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేసే ఎవరిపైనా ఉపేక్షించేది లేదని ప్రజలు, యువత అప్రమత్తంగా ఉండి, ఇటువంటి కార్యకలాపాలపై వెంటనే డయల్ 100 కు, స్థానిక పోలీసులకు సమాచారం అందిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో సోషల్ మీడియా ఇన్ఫ్లుఎన్సర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అక్రమ బెట్టింగ్ యాప్‌లకు సంబంధించి ప్రచారాన్ని చేయవద్దని, ఆన్‌లైన్ బెట్టింగ్ , ఆన్‌లైన్ గేమ్స్ వలన కలిగే పరిణామాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు.

## ఆశా వర్కర్స్ కు ఫిక్స్డ్ వేతనం రూ.18 వేలు ఇవ్వాలి

### - కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలి - సీఐటీయూ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా - తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేత



చిన్నకోడూరు, మార్చి17, (తెలంగాణ పత్రిక): పెరిగిన ధరలకు అనుగుణంగా ఆశావర్కర్స్ కు ఫిక్స్డ్ వేతనం రూ.18 వేలను ఇవ్వాలని, అనేక సంవత్సరాలు నుంచి పనిచేస్తున్న ఆశావర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఆశా వర్కర్ల పై పని భారం తగ్గించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఆశావర్కర్స్ ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా చిన్నకోడూరు తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఆశావర్కర్స్ ధర్నా నిర్వహించి తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు ఆశావర్కర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఆశావర్కర్స్ కు వేతనాలు పెంచుతామని, ప్రభుత్వ ఉద్యోగుల గుర్తిస్తామని హామీ ఇచ్చి సంవత్సరం గడిచిపోయిన వారి గురించి మాట్లాడకపోవడం బాధాకరమన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ఫిక్స్డ్ వేతనం 18 వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో సమ్మె చేసినప్పుడు సమ్మె సందర్భంగా సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన, అవి ఇంతవరకు పరిష్కారం చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పారితోషకం పేరుతో ఆశా వర్కర్లతో వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ అసెంబ్లీ సమావేశాల్లో బడ్జెట్లో ఆశావర్కర్స్ కు ప్రత్యేక నిధులు కేటాయించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని యెడల రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆశా వర్కర్స్, సిఐటియు ప్రతినిధులు పాల్గొన్నారు.

## రంగంపేట్ లో మినీ ఫంక్షన్ హాల్ ను ప్రారంభించిన నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి

కొల్చారం/తెలంగాణ పత్రిక/ రంగంపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన రంగనాయక అంబిక మినీ ఫంక్షన్ హాల్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించిన మన ప్రియతమ నాయకులు నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ శ్రీ ఆవుల రాజిరెడ్డి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్ కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేష్ గౌడ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈరోజు ప్రారంభించిన ఈ ఫంక్షన్ హాల్ ఇక్కడ పరిసర ప్రాంతాలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని ఈ ఫంక్షన్ హాల్ వల్ల నిరుపేదలకు కూడా యజమాన్యం చేయూతనివ్వాలని వ్యాపారం సమృద్ధిగా సాగి మరో మెట్టు ఎదిగేందుకు ఈ ఫంక్షన్ హాల్ వారికి తొలిమెట్టు కావాలని ఫంక్షన్ హాల్ యజమానులైన తాజా మాజీ సర్పంచ్ బండి సుజాత రమేష్ మాజీ విద్యా కమిటీ చైర్మన్ కొమ్ముల రవీందర్ గౌడ్ గార్లకు ఈ సందర్భంగా తెలపడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చి ఫంక్షన్ హాల్ రిబ్బన్ కట్ చేసిన అతిధులకు యజమానులైన రమేష్ మరియు రవీందర్ గౌడ్ ఘనంగా శాలువాతో సన్మానం చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో



మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఉత్తం గారి గోవర్ధన్ జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి మారెళ్ళ అనిల్ రంగంపేట గ్రామ శాఖ అధ్యక్షులు కొండ కృష్ణ సంగయ్యపేట మాజీ సర్పంచ్ శ్రీశైలం నాయకులు పిఎసిఎస్ డైరెక్టర్ దుర్గేష్ గౌడ్. రమేష్ బీసీ సెల్ నాయకులు వెంకట్ గౌడ్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వురడి విజయకుమార్ గాండ్ల కృష్ణ గోవర్ధన్ రెడ్డి జంగిటి నాగరాజు నెల్లిరాజు బోయిని లలిత పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

### ప్రజావాణి ఫిర్యాదుదారుల

## సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### - మెదక్ ఎస్పి ఉదయ్ కుమార్ రెడ్డి - ప్రజావాణిలో భాగంగా పిర్యాదిదారుల నుండి ఫిర్యాదులు స్వీకరణ

వెల్దుర్తి మండల ప్రతినిధి, మార్చి 17, (తెలంగాణ పత్రిక):ప్రజావాణి ఫిర్యాదుదారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశించారు.మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పి ఉదయ్ కుమార్ రెడ్డి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించచారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేశారు. సోమవారం ప్రజావాణి కార్యక్ర మంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యా దుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్‌ల యొక్క ఎస్ఐ, సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని, పరిష్కారానికి సూచనలు చేశారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించు కుంటూ వారి సమస్యలు



చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గర య్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్పి ఉదయ్ కుమార్ రెడ్డి తెలియజేశారు. ప్రజా సమస్యలపై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నామని ఆయన తెలియజేశారు.

## అదనపు జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా ఆత్మ రాములు



నంగునూరు, మార్చి 17 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట అదనపు జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నంగునూరు చెందిన ప్రముఖ న్యాయవాది, కాంగ్రెస్ పార్టీ నాయకుడు సాదుల ఆత్మ రాములు నియమితులయ్యారు. ఈ మేరకు నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీఓ ఆర్ టీ నం. 210 ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 10వ తేదీన జారీ చేసిన ఈ ఉత్తర్వులను సోమవారం కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జీ పూజల హరికృష్ణ ఆత్మతాములుకు అందజేశారు. ఆత్మరాములు మాట్లాడుతూ తన నియమానికి సహకరించిన జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహ, ఇంచార్జీ మంత్రి కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు జగ్గారెడ్డి, నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టి. నర్సారెడ్డి, చెరుకు శ్రీనివాస్ రెడ్డి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

## తండ్రి కూతురు మరియు కొడుకు అదృశ్యం





జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (మార్చ్ 17)జహీరాబాద్ నియోజకవర్గం లోని చిరాగ్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పర్వతాపూర్ గ్రామానికి చెందిన గురడి గోపాల్ రెడ్డి తండ్రి సంగారెడ్డి వయసు: 38 సం లు అను అతను తన కూతురు గురడి తనుష రెడ్డి మరియు కొడుకు గురడి సాత్విక్ రెడ్డి లను సంగారెడ్డి కి తీసుకొని పోయి తిరిగి ఇంటికి రాలేదని గోపాల్ రెడ్డి తల్లి గురడి శోబామ్మ ఫిర్యాదు ఇవ్వగా చిరాగ్ పల్లి పోలిస్ స్టేషన్ లో మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంబించనైనది అని రాజేందర్ రెడ్డి యస్ ఐ చిరాగ్ పల్లి తెలియజేశారు

## గుర్తు తెలియని ట్రాక్టర్ డీ కొని వ్యక్తి మృతి



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి,17)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం నుండి వేములవాడ రోడ్డులో పెట్రోల్ బంక్ వద్ద సోమవారం రోజున ట్రాక్టర్ ఢీకొనడంతో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బోయినిపల్లి గ్రామానికి చెందిన సురకాని మల్లేశం (45) గొర్రెల మంద వద్దకు ఎక్సెల్ బండి పై వెళుతుండగా పెట్రోల్ బంకు వద్ద గుర్తు తెలియని ట్రాక్టర్ ఢీకొనడంతో తల పగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. అతనికి భార్య జల, కొడుకు గౌతమ్, కూతురు గీతిక,ఉన్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

## మల్లన్న ఆలయంలో పూజలు ఎమాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

తెలంగాణ పత్రిక చిన్నశంకరంపేట: ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. చిన్న శంకరంపేట మండలం శాలిపేట గ్రామంలో మల్లన్న ఆలయంలో పూజలు నిర్వహించారు. మల్లన్న జాతర ఉత్సవాలు ఈ ఉత్సవాలు వైభవంగా నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సాన సత్యనారాయణ, మాజీ ఎంపీపీ అరుణప్రభాకర్, మాజీ సర్పంచ్ రాజ్ రెడ్డి గోపాల్ రెడ్డి ఆంజనేయులు గౌడ్, శ్రీనివాస్ రెడ్డి వడ్ల శ్రీనివాస్ మేడి గణేష్ ఖాజాపూర్ తిగుల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా పాలన కాదు ఎమర్జెన్సీ పాలన

# ఇందిరమ్మ రాజ్యం కాదు ఎమర్జెన్సీ రాజ్యం

### - హామిలు అమలులో కాంగ్రెస్ ఫెయిల్- గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి



గజ్వేల్ ప్రతినిధి, మార్చి 17,(తెలంగాణ పత్రిక): ప్రజా పాలన కాదు ఎమర్జెన్సీ పాలన అని బిఆర్ఎస్ గజ్వేల్ ఇంచార్జి వంటేరు ప్రతాప రెడ్డి అన్నారు. ఇందిరమ్మ రాజ్యం కాదు ఎమర్జెన్సీ రాజ్యం తలపించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు ఉన్నాయని వంటేరు ప్రతాప్ రెడ్డి విమర్శలు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారం రాకముందు కాంగ్రెస్ పార్టీ,రేవంత్ రెడ్డి అనేక బూటకపు అబద్ధపు,అసత్యపు ప్రచారాలు చేసి,తెలంగాణ రాష్ట్ర ప్రజలను మాయ మాటలతో మోసం చేసి అధికారంలోకి రావడం జరిగిందన్నారు. ఇప్పటికీ 18 నెలలు పడుతుంది ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారన్నారు. హామీల అమలుపై ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులను, జర్నలిస్టులను కేసులతో బెదిరించి కేసులు బనాయించి,గొంతు నొక్కి ప్రయత్నం చేయడం చాలా దారుణం అన్నారు. కాంగ్రెస్ చెప్పిన చెప్పిన ఇందిరమ్మ రాజ్యమంటే అదేదో సంక్షేమ రాజ్యమని భ్రమపడ్డారు, కెసిఆర్ కంటే అనేక సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని ఆశపడి తెలంగాణ రాష్ట్ర ప్రజలు రేవంత్ రెడ్డి మాటలు విని మోసపోయారని వంటేరు ప్రతాప్ రెడ్డి తెలిపారు. కానీ ఇవాళ రేవంత్ రెడ్డి ప్రభుత్వ వ్యవహార శైలి చూస్తుంటే ఇందిరమ్మ రాజ్యం కాదు ఎమర్జెన్సీ రాజ్యాన్ని తలపించే పాత రోజులు గుర్తుచేసే విధంగా ఉందన్నారు420 అమలు కానీ హామీలిచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంపై, రేవంత్ రెడ్డి పై ప్రజలు ఆక్రోశాన్ని వెల్లగక్కుతున్నారని తెలిపారు. రాహుల్ గాంధీమో శాంతియుతంగా మొహబ్బత్ కి దుకాణం అంటూ దేశవ్యాప్తంగా మాట్లాడుతుంటే ఇక్కడున్న తెలంగాణ ముఖ్యమంత్రి బజారు భాష మాట్లాడుతూ స్ట్రేచర్ లంటూ ఏకవచనంతో ప్రతిపక్ష నాయకులను సంబోధిస్తూ మాట్లాడుతుంటే మొహబ్బత్ కి దుకాణం అంటే ఇదేనా అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతాంగం సాగునీరు కోసం లక్షల కళ్ళతో ఎదురుచూస్తున్నారని తెలిపారు. రైతుల పంటలు ఎండి పోతుంటే రైతులు లబోదిబోమంటున్న, రైతులు సాగునీరు కోసం ఎదురుచూస్తున్న కనీసం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదన్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం తెలంగాణ అసెంబ్లీ నడుస్తుంటే రాష్ట్ర ప్రజలు ముఖ్యమంత్రి హామీలు ఎప్పుడు అమలు చేస్తారు ఏ నిర్ణయం తీసుకుంటారు దాని గురించి ప్రజలు ఎదురు చూస్తారని తెలిపారు. అంతేకాకుండా నియోజకవర్గంలోని కొండపోచమ్మ సాగర్ మల్లన సాగర్ రిజర్వాయర్ ల ద్వారా కూడ వెళ్లి వాగులకి హల్దివాగు లోకి తపస్పల్లి రిజర్వాయర్కు నీటిని విడుదల చేసి చెక్ డ్యాములను చెరువులను కుంటలను కాలువలను నింపి రైతులకు సాగు అందించాలని వంటేరు ప్రతాప్ రెడ్డి డిమాండ్ చేశారు.

## భళా..సింగరం దీక్షిత్.!

# ప్రతిభ,బహుమతుల సాధనలో ఆదర్శం..





(తెలంగాణ పత్రిక)నెల్లికుదురు మార్చి 17: పాఠశాలలో నిర్వహించే సృజనాత్మక తదితర అన్ని పోటీల్లో గెలుపోటములతో సంబంధం లేకుండా పాల్గొంటాడు. గెలుపు ఆయననే వరిస్తుంది. నెల్లికుదురు జర్నలిస్టు సింగరం ప్రసాద్ స్వర్ణలత దంపతుల కుమారుడు'దీక్షిత్'స్థానిక మోడల్ స్కూల్లో 8 వ,తరగతి చదువుతున్నాడు. సోమవారం జరిగిన పాఠశాల వార్షికోత్సవం లో అందరికన్నా ఎక్కువ బహుమతులు సాధించి స్థానిక ఎస్సై చిర్ర రమేష్ బాబు, ఎంఈఓ రాందాస్, ప్రిన్సిపాల్ జి. ఉపేందర్ రావు చేతుల మీదుగా బహుమతులు ప్రశంసా పత్రాలు అందుకొని ఆదర్శంగా నిలిచాడు. క్లాస్ ఫస్ట్ ర్యాంక్ తో పాటు హాజరులో ఫస్ట్, ఆంగ్ల భాషా దినోత్సవం క్విజ్ లో ప్రథమం,వార్డ్ సెర్చ్, స్టోరీ టెల్లింగ్,స్పెల్ బి లలో మొదటి స్థానమే,కేంద్ర ప్రభుత్వ ఎన్ఎంఎంఎస్ విద్యాస్కాలర్షిప్ జనరల్ కేటగిరీలో జిల్లా ప్రథమ స్థానం సాధించాడు. పాఠశాల,స్కూల్ తరపున జిల్లా స్థాయి వరకుఎలోక్యుషన్,ఒలంపియాడ్ పోటీలలోపాల్గొన్నాడు. కాగా దీక్షిత్ ప్రతిభ పట్ల ఉపాధ్యాయుల తో పాటు పలువురు ప్రశంసించారు.

# ప్రజా ఫిర్యాదులను త్వరితగతినపరిష్కరించాలి

### అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు.



ఏటూరునాగారం(ములుగు) మార్చి17 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:ప్రజా ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి సందర్భంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు 19 పిర్యాదులు సమర్పించారని, వాటిలో ధరణి కి సంబంధించిన భూ సమస్యలు, ఇందిరమ్మ ఇండ్లు, ఉద్యోగ ఉపాధి, ఆసరా పెన్షన్లు, ఇతర శాఖలకు సంబంధించిన సమస్యల పై దరఖాస్తులు సమర్పించారని తెలిపారు. ప్రజావాణి ద్వారా వచ్చిన పిర్యాదులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటి కప్పుడు పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించారు. భూసమస్యల కుసంబంధించిన పిర్యాదులను సంబంధిత అధికారులకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై సిద్దిపేట

# టాస్క్ ఫోర్స్, పోలీసుల దాడి

### - ఐదుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు-మొబైల్ ఫోన్లు, నగదు స్వాదీనం



గజ్వేల్ ప్రతినిధి, మార్చి 17,(తెలంగాణ పత్రిక): గజ్వేల్ పట్టణం ఆర్అండ్ఆర్ కాలనీ సమీపంలో కొంతమంది వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, గజ్వేల్ పోలీసులు వెళ్లి రైడ్ చేసి ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఒక వ్యక్తి పరారిలో ఉన్నట్టు తెలిపారు. దాడులలో దొరికిన వారి నుండి 15,850 వేల రూపాయలు, 5 మొబైల్ ఫోన్లు, స్వాధీనం చేసుకున్నారు. పేకాట ఆడిన వారి వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లా జహంగీర్ తండ్రి మల్లయ్య, సామర్లపల్లి ప్రశాంత్ తండ్రి నరసయ్య, పెద్ద కుర్మా రాయుడు తండ్రి మల్లయ్య, కొక్కొండ కృష్ణమూర్తి తండ్రి భూమయ్య, మండల దేవేందర్ రెడ్డి తండ్రి ప్రతాపరెడ్డి, అందరి నివాసం ఆర్ అండ్ ఆర్ కాలనీ గజ్వేల్ పట్టణం. పరారీలో ఉన్న వ్యక్తి పేరు శేఖర్ గ్రామం కిష్టాపూర్ ఆర్అండ్ఆర్ కాలనీగా గుర్తించారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు, పోలీసులు మాట్లాడుతూ గ్రామాలలో, పట్టణాలలో ఫామ్ హౌస్ లలో, ఇళ్ళల్లో పేకాట, బహిరంగ ప్రదేశంలో జూదం మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

### తెలంగాణ పత్రిక కథనానికి స్పందించిన అధికారులు

### - డ్వాక్రా సంఘాలలో అక్రమాలు జరిగినట్లు నిర్ధారణ

### - వివోఏను విధుల నుండి తొలగించిన అధికారులు

కుకునూరుపల్లి, మార్చి 17,(తెలంగాణ పత్రిక):కుకునూరుపల్లి మండలం చిన్న కిష్టాపూర్ గ్రామంలో డ్వాక్రా సంఘాలలో అవినీతి జరుగుతున్నట్టు కిష్టాపూర్ గ్రామస్థులు గతంలో జిల్లా కలెక్టర్ కు, డిఆర్డిఓకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులపై స్పందించి, విచారణ జరిపిన అధికారులు మహిళా సంఘాల రుణాలు, ఇన్సూరెన్స్ ల వ్యవహారంలో "అవకతవకలు" జరిగినట్టు నిర్ధారణ చేశారు. పైఅధికారుల సూచన మేరకు గ్రామ మహిళా సంఘాల సమావేశం ఏర్పాటు చేసిన అధికారులు వివోఏను విధుల నుండి తొలగించినట్లు తెలిపారు.


కుకునూరుపల్లి, ఫిబ్రవరి 11,(తెలంగాణ పత్రిక): గజ్వేల్ నియోజకవర్గం కుకునూరుపల్లి మండలం చిన్న కిష్టాపూర్ గ్రామం వివోఏపై వచ్చిన ఫిర్యాదుపై విచారణ జరిపి చర్యలు తీస్కుంటామని డిఆర్డివో జయదేవ్ ఆర్య తెలిపారు. మంగళవారం తెలంగాణ పత్రిక ప్రతినిధితో ఫోన్లో మాట్లాడిన జయదేవ్ ఆర్య డ్వాక్రా సంఘాలలో కమిషన్లు తీసుకున్నట్టు నిరూపితం అయితే ఉపేక్షించబోమని తెలిపారు. మరోవైపు వివోఏపై చర్యలు తీసుకోవాలని చిన్న కిష్టాపూర్ గ్రామ డ్వాక్రా సంఘాల మహిళల నుండి బలమైన వాదన వినిపించడం గమనార్హం. చూడాలి మరి వివోఏపై అధికారులు ఎలాంటి చర్యలు తీస్కుంటారో.

## రామును పరామర్శించిన శంకర్ నాయక్



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి మార్చి 17: మండల కేంద్రం ఇనుగుర్తి కి చెందిన చీదురు సోమయ్య ఇటీవల అనారోగ్యంతో కన్నుమూశాడు. దీంతో ఆయన కుమారుడైన బి ఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు చీదురు రాము తో పాటు కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ సోమవారం పరామర్శించారు. సహకారమందిస్తామని భరోసా ఇచ్చారు. 50 కేజీల బియ్యం అందజేయనున్నట్లు తెలిపారు. శంకర్ నాయక్ వెంట నీలం దుర్గేష్, రామ్మూర్తి,చంద్రయ్య,శ్రీనివాస్,వెంకన్న,పప్పుల వెంకన్న,రాజాలు, కొమురయ్య,కుమార్,దార్ల భాస్కర్,మహేందర్,లింగన్న, మనోజ్, హరీష్, రాములు ఉన్నారు.

## మొక్కజొన్న రైతులతో సమీక్ష నిర్వహించిన వ్యవసాయ శాఖ అధికారులు.



ఏటూరునాగారం(ములుగు) మార్చి17 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: సోమవారం కలెక్టరేట్ విడియో సమావేశ మందిరం లో జిల్లా కలెక్టర్ ఆదేశానుసారము మొదటి విడత గా మొక్కజొన్న విత్తన ఉత్పత్తికి సంబంధించిన కంపెనీల యొక్క రిప్రజెంటేటివ్స్, ఆర్గనైజర్లు, రైతు ప్రతినిధులతో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్ తొ కలసి ఆర్డిఓ వెంకటేష్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశంలో కంపెనీలు సింజంట, బేయర్ కంపెనీ దిగుబడి వ్యత్యాసం కి మొత్తము నష్టపరిహారం ఇవ్వడానికి సూత్రపాయం గా అంగీకరించారు. అదేవిధంగా రైతు ప్రతినిధులు అదనంగా నష్టపరిహారం ఇవ్వాలని కోరినారు. ఇట్టి నివేదికని ప్రభుత్వానికి సమర్పించిన తర్వాత నాలుగైదు రోజుల్లో ఒక నిర్ణయం తీసుకొని నష్టపరిహారము నేరుగా రైతుల అకౌంట్లో జమ చేయుట కొరకు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

## ఘనంగా పదోవ తరగతి విద్యార్థులవీడ్కోలు సమావేశం..

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మార్చి, 17 (తెలంగాణ పత్రిక):జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళ పల్లి మండలంలోని మొట్లపల్లి పాఠశాలలో సోమవారం పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ అనుభవాలను తోటి విద్యార్థులతో మరియు ఉపాధ్యాయులతో గల అనుబంధాన్ని పంచుకొని పాఠశాల వీడి వెళుతున్నందుకు బాధను వ్యక్తం చేశారు. అలాగే పదవ తరగతి పూర్తయిన తర్వాత తమకు ఏ ఏ లక్ష్యాలు ఉన్నవో తెలుపుతూ ఉపాధ్యాయుల ఆశీర్వాదాలు కోరారు. ఈ కార్యక్రమంలో ఏడవ తరగతి విద్యార్థి తండ్రి మరియు స్థానిక ఆర్ఎంపి డాక్టర్ అయిన ప్రశాంత్ పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడులను మరియు పెన్నులు,స్కేలు,పెన్సిల్ రబ్బర్,షార్ప్నర్ లను ప్రతి విద్యార్థికి వితరణ చేసి విద్యార్థులను పరీక్షలు మంచిగా వ్రాసి ఉన్నత స్థానంలో నిలువాలని ఆకాంక్షించారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులకు పరీక్షలు రాసే విధానం గురించి వివరించి తగు సూచనలు ఇచ్చారు. ప్రధానోపాధ్యాయులు లింగాల కుమారస్వామి మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల్లో మెలకువలను చూపిస్తూ బాగా వ్రాసి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకరావాలని కోరారు. సమావేశ అనంతరం తొమ్మిదవ తరగతి విద్యార్థులు ఏర్పాటు చేసిన విందు భోజనాన్ని పదవ తరగతి విద్యార్థులు కలిసి భుజించి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ సిహెచ్ ,కరుణ డి.రమేష్ మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు



## భూక్య జంపన్న ఆధ్వర్యంలో12 వ విడత కంటి పరీక్ష శిబిరం



ఏటూరునాగారం(ములుగు) మార్చి17 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:బి ఆర్ ఎస్ ములుగు జిల్లా నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న ఆధ్వర్యంలో ఈరోజు అనగా సోమవారం రోజున ఉచిత కంటి వైద్య శిబిరం 12వ విడత భాగంగా ములుగు జిల్లా కేంద్రంలోని భూక్య జంపన్న గ ఆఫీస్ నందు నిర్వహించడం జరిగింది.శ్రీ సత్య కంటి ఆసుపత్రి డా,, అఖిల్ పర్యవేక్షణలో బీపీ, షుగర్ అత్యదునిక పరికరాలతో కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది.. ఈ ఉచిత కంటి శిబిరానికి వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున పేద ప్రజలు హాజరు అయ్యి తమ కంటి లోపాలను దాదాపు 250 పైచిలుకు ప్రజలు పరీక్షించుకోగా, వారిలో 39 మంది ప్రజలు కంటి సమస్యతోబాధపడుతున్నారనిడాక్టర్లునిర్ధారించారు.ఆపరేషన్ నిమిత్తం వారికి మహబూబాబాద్ జిల్లా యందు శ్రీ సత్య కంటి ఆసుపత్రికి పంపించడం జరిగింది.భూక్య జంపన్న మాట్లాడుతూ రాబోయే కాలంలో మెగా హెల్త్ క్యాంపులో మెగా హెల్త్ క్యాంపులు,, అలాగే ఉచిత కంటి వైద్య శిబిరాలు,, మరియు ఆరోగ్యపరమైన వివిధ క్యాంపులను గ్రామ గ్రామాన నిర్వహిస్తానని పేర్కొన్నారు..



# విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ద్వారా సులభతర విద్యా బోధన

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ఏటూరునాగారం(ములుగు) మార్చి17 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: పైలెట్ ప్రాజెక్టు కింద నేటి నుండి జిల్లాలోని 05 ప్రాథమిక పాఠశాలలో ఏఐ ద్వారా విద్య బోధన ప్రారంభం.గోవిందరావు పేట మండలం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల చల్వాయి లో ఏఐ ద్వారా బోధనను ప్రారంభించిన కలెక్టర్. ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ కృత్రిమ మేధను వినియోగిస్తూ సులభతరంగా విద్యార్థులకు విద్యాబోధన అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు.సోమవారం గోవిందరావు పేట మండలం చల్వాయి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో ఏర్పాటుచేసిన ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (కృత్రిమ మేధ) తో విద్య బోధనను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ప్రారంభిం చారు. ఈ సందర్భంగా విద్యార్థులు కంప్యూటర్ లో చేస్తున్న తెలుగు, ఆంగ్లానికి సంబంధించిన ప్రమాణాలను పరిశీలించారు. గణితంలో సంఖ్యా భావనలు కూడికలు, తీసివేతలు, గుణకారాలు, బాగాహారాలు, తెలుగులో విద్యార్థులు చేస్తున్న ప్రమాణాలను కలెక్టర్ పరిశీలించి తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానాన్నిఅందిపుచ్చుకునేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో ప్రభుత్వ పాఠశాలలో విద్య బోధన చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్య లు తీసుకుందన్నారు. అందులో భాగంగా పైలెట్ ప్రాజెక్టు కింద ఈరోజు జిల్లా వ్యాప్తంగా 05 ప్రభుత్వ పాఠశాలలో ఏఐ సహకారంతో వర్చువల్ రియాల్టీ విధానములో పాఠాలు చెప్పేలాప్రారంభించుకున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 3 నుండి 5 తరగతి విద్యార్థులకు కనీస విద్య ప్రమాణాలు, అభ్యాసన సామర్థ్యాలను పెంచే లక్ష్యంగా ఏఐ ద్వారా బోధిస్తున్నట్లు తెలిపారు. దీనిపై ఆయా పాఠశాలలప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులకు శిక్షణ కూడాఇవ్వడంజరిగిందన్నారు. ఇప్పటికే ఆరు జిల్లాల్లో పైలెట్ ప్రాజెక్టుగా కార్యక్రమాన్ని ప్రారంభించగా అక్కడ మంచి ఫలితాలు ఇచ్చినందున రాష్ట్రంలోని మిగతా జిల్లాలతో పాటు ములుగు జిల్లాలో కూడా ఈరోజు నుండి అమలు చేస్తున్నట్లు తెలిపారు. పదవ తరగతి విద్యార్థులతో ఇష్ట గోష్టి.విద్యార్థులు లక్ష్యసాధన కై శ్రమించాలి. భయం వీడి.. పట్టుదలతో చదవాలి.మంచి ఫలితాలతోనే ఉన్నత అవకాశాలు. ఎస్ ఎస్ సి పరీక్షలు జీవితానికి టర్నింగ్ పాయింట్.పదవ తరగతి పరీక్షలకు వచ్చే 4 రోజులు చాలా ముఖ్యమైనవి – బాగా చదవాలి. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలి. 10వ తరగతిలో 100 ఫలితాలు సాధించాలి. విద్యార్థుల స్టడీ అవర్స్ ను పరిశీలించిన కలెక్టర్. పదవ తరగతి విద్యార్థుల స్టడీ అవర్స్ ను పరిశీలించి విద్యార్థులను ప్రోత్సహించి, పదవ తరగతిలో 100% ఫలితాలు సాదించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ పరీక్షలు అంటే భయం వీడి పట్టుదలతో చదవి మెరుగైన ఫలితాలు సాధించాలని తల్లిదండ్రులకు, తమ ఊరికి,ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదవడం వల్ల మంచి ఫలితాలు సాధించవచ్చనీ తద్వారా లక్ష్యం మేరకు ఉద్యోగాలు సాధించే అవకాశం ఉంటుందని అన్నారు. విద్యార్థుల స్టడీ అవర్స్ తీరును గమనించి ఉపాధ్యాయులను అభినందించారు. విద్యార్థులతో మాట్లాడుతూ భయం వీడాలని, పరీక్షల సమయంలో మానసిక ఆందోళన పడవద్దని పరీక్షలు ప్రశాంత వాతావరణం లో రాయాలని లక్ష్యంతో చదివి తల్లిదండ్రుల కలల సహకారాన్ని నిలబెట్టాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, సమస్యలను అడిగి



తెలుసుకున్నారు. విద్యార్థులతో కలెక్టర్ ఇస్తా గోష్టిగా మాట్లాడారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు అడిగి తెలుసుకొని వారి సామర్థ్యాన్ని పరిశీలించారు. ప్రభుత్వ పరంగా వారికి అందించిన పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఇతర వసతులను పరిశీలించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. పాఠశాలలో సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని సూచించారు. అనంతరం జెడ్ పి హెచ్ ఎస్, కె జి వి బి స్కూలు విద్యార్థిని విద్యార్థులకు ఉచిత కంటి అద్దాల పంపిణీ చేసి కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు కంటి లోపం లేకుండా ఉండాలంటే సమీకృత ఆహారమును తీసుకోవాలని ఎక్కువగా ఫ్రూట్స్ క్యారెట్స్ తీసుకొని ఆరోగ్యమును జాగ్రత్తగా ఉన్నట్లయితే ప్రతి కాంపిటీషన్లో సులభంగా విజయం సాధించవచ్చునని తెలిపినారు. ఈ కార్యక్రమంలో డి ఈ ఓ పాణిని, డా. శ్రీనివాస్, డా. జయ ప్రద, ఎం ఈ ఓ దివాకర్, ఎం పి డి ఓ జవహర్ రెడ్డి, తహసిల్దార్ సృజన్, ఏ ఎం ఓ మల్లారెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు హట్కర్ సమ్మయ్య, చల్వాయి ప్రాథమిక పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ముంజల విజయ, ఉన్నత పాఠశాల చైర్మన్ తెల్ల హరిత ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యువతకు స్వయం ఉపాధి కోసం ఒక్కొక్కరికి 3 లక్షలు అందించనున్నా రాష్ట్ర ప్రభుత్వం

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు ఏటూరునాగారం

ఏటూరునాగారం(ములుగు) మార్చి17 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: మార్చి 2025 %-% నిరుద్యోగాన్ని పరిష్కరించడానికి ఒక మైలురాయి చర్యలో భాగంగా, తెలంగాణ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం 2025ను ఆవిష్కరించింది , దీని ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనారిటీ వర్గాలకు చెందిన 5 లక్షల మంది నిరుద్యోగ యువతకు ? 3 లక్షల ఆర్థిక సహాయం అందిస్తోంది . స్వయం ఉపాధి అవకాశాలు మరియు ఆర్థిక సాధికారత లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది అని, యువత సాధికారత కోసం ప్రభుత్వ దార్శనికత ఈ పథకం తెలంగాణ సమ్మిళిత వృద్ధికి నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. వ్యాపారాలు ప్రారంభించడానికి యువతకు వనరులను సమకూర్చడం ద్వారా, రాష్ట్రం వీటిని లక్ష్యంగాపెట్టుకుంది.నిరుద్యోగిత రేటును తగ్గించండి. స్థానిక వ్యవస్థాపకతను ప్రోత్సహించండి. సామాజిక-ఆర్థిక స్థిరత్వాన్ని బలోపేతం చేయండి. చిటమట రఘు మాట్లాడుతూ, “ఈ చౌరవ ఆశను పునరుద్ధరించడం మరియు అణగారిన వర్గాలను ఉద్ధరించడానికి ఆచరణాత్మక పరిష్కారాలను



అందించడం గురించి” అని అన్నారు కావున ఏటూరునాగారం మండలం లోని యువతి యువకులు అందరూ దరఖాస్తులు చేసుకోవాలని దీనికి స్థానిక కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తమ తమ గ్రామాల్లో ఉన్న యువతి యువకులకుతెలియచేయాలని రఘు అన్నారు.

## మన తెలంగాణ రిపోర్టర్ కుండే సురేష్జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన-టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్

నర్సంపేట మార్చి 17 (తెలంగాణ పత్రిక) నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు పెద్దలు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి దొంతి మాధవరెడ్డి అభిమాని చెన్నారావుపేట వాస్తవ్యులు సోమవారం రోజు జన్మదిన వేడుకలను జరుపుకుంటున్న మన తెలంగాణ నర్సంపేట నియోజకవర్గ ఆర్ సి కుండే సురేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్.ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ వార్త ఆర్ సి రడం శ్రీనివాస్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంబీ వంశీకృష్ణ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి చిప్ప నాగ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్



ప్రచార కార్యదర్శులు బిట్ల మనోహర్, జన్ను మురళి, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంత రంజిత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బీరం భరత్ రెడ్డి, మేడం కుమార్, చెన్నబోయిన సాయి శ్రావణ్ దాస్, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో ఆన్యువల్ డే..

(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు మార్చి 17: మానుకోట జిల్లా నెల్లికుదురు ఆదర్శ పాఠశాలలో ఆన్యువల్ డే సోమవారం ప్రిన్సిపాల్ జి.ఉపేందర్ రావు అధ్యక్షతన ఘనంగా జరుపుకున్నారు.చిర్ర రమేష్ బాబు,ఎం ఈ ఓ రాందాస్ హాజరై మాట్లాడుతూ.. క్రమశిక్షణ,ఏకాగ్రత అలవర్చుకుంటే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని విద్యార్థులకు సూచించారు.పోలీస్ శాఖ మీకు కవచంలా వెన్నంటి ఉంటుందన్నారు.ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు చేసిన నృత్యాలు,ఆలపించిన గీతాలు అలరించాయి. సృజనాత్మకత, ప్రతిభా పోటీలు, ఆటపాటలలో ప్రతిభ కనబరిచిన బాల బాలికలకు బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో లెక్చరర్స్ టీచర్స్ పి నవీన్ కుమార్,ఎల్ యుగంధర్,పి యుగంధర్,సతీష్,లక్ష్మణ్ సింగ్,



షహనాజ్,చందు,యాకాంబ్రం,కరుణశ్రీ,కుటుంబరావు,నాగ మోహన్,దేవేందర్,నూరుద్దీన్, సక్రం,రామనరసయ్య,కవిత,కొమురయ్య, సునీత, రాజ్యలక్ష్మి,అటెండర్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది:సిపిఐ (ఎంఎల్)




పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- మార్చి 17. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాద్ జిల్లా, కొత్తగూడ, గంగారం సంయుక్త మండలాల కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం కొత్తగూడలో నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తపల్లి రవి మాట్లాడుతూ.. కొత్తగూడ, గంగారం మండలాలలో ఉన్న అనేక గ్రామాలలో కనీసం తాగడానికి మంచినీళ్లు దొరకగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అదేవిధంగా సరిపడా కరెంటు లేకపోవడంతో, పంటలు ఎండిపోవడం లాంటివి జరుగుతున్నాయని, వీటిని పట్టించుకోవడంలో స్థానిక ఎమ్మెల్యే, సంబంధిత అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. అసలే వేసవికాలం కావడంతో సరిపడా తాగునీరు దొరకకా, కలుషిత నీరు తాగడం వల్ల ప్రజలు రోగాల బారిన పడుతున్నారని తెలిపారు. దీంతో పాటుగా గ్రామాలనున్న పి హెచ్ సి. సెంటర్లలో సరిపడా మందులు లేకపోవడంతో, రోగులు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లడం జరుగుతుందని, దీంతో ప్రైవేట్ హాస్పిటల్స్ యజమాన్యం వేల ఫీజులు తీసుకోవడం వల్ల అనేక రకాలుగా ఇబ్బందులు పడుతూ, అప్పుల పాలు కావడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలలో ఉన్న అంతర్గత రోడ్లను కూడా వేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇలాంటి స్థానిక సమస్యలు పట్టించుకోకపోతే దశల వారి ఉద్యమాలు నిర్వహించడం జరుగుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ ముఖ్య కార్యకర్తల సమావేశంలో కొత్తగూడ, గంగారం సంయుక్త మండలాల కమిటీ సహాయ కార్యదర్శి ల్యాదర్ల రాజు, నాయకులు కంగాల పాపన్న, చిర్రబోయిన పాపన్న, సోమ్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి స్కూల్ ఆఫ్ రైజింగ్ ఇండియా ద్వారా ఎంపికైన మోడల్ స్కూల్ ను సందర్శించిన జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాపరెడ్డి




నర్సంపేట మార్చి 17 (తెలంగాణ పత్రిక) ప్రధానమంత్రి స్కూల్ ఆఫ్ రైజింగ్ ఇండియా ద్వారా ఎంపికైన అమీనాబాద్ మోడల్ స్కూల్ను సందర్శించిన భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టితో విద్య ద్వారా వ్యక్తి నిర్మాణం తద్వారా జాతి నిర్మాణం జరిగి సౌశీల్యవంతమైన భారత్ కోసం జాతి జీవనంలో నీతి నిజాయితీ అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం విద్యార్థులకు ప్రాథమిక స్థాయిలోనే నాణ్యమైన విద్య అందించడానికి భవిష్యత్ తరాలు నైపుణ్య వృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది ఈ పథకంలో ఎంపికైన పాఠశాలకు ఐదు సంవత్సరాల కాలంలో ఒక కోటి రూపాయల మౌలిక వసతుల కోసం విద్యార్థుల మేధోసంపతి పెంపుకు కృషి పెంపొందించడం కోసం ఈ కోటి రూపాయలను ఐదు సంవత్సరాల లో ఖర్చు చేస్తుంది ప్రతి సంవత్సరానికి 20 లక్షలు, వీటిలో ప్రతి విద్యార్థిని విజ్ఞాన విహారయాత్రకు తీసుకెళ్తుంది ఏకరూప దుస్తులను పాఠ్యపుస్తకాలను ఉచితంగా అందిస్తుంది. సైన్స్ మ్యాథ్స్ లాబరేటరీలను ఏర్పాటు చేస్తుంది విద్యార్థుల క్రమశిక్షణ కోసం ఎన్సిసిని ఏర్పాటు చేస్తుంది ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులకు ఉపకార వేతనాలు అందిస్తుంది రుచికరమైన పౌష్టికమైన భోజనం అందిస్తుంది డిజిటల్ క్లాసుల రూమ్ లు లాబరేటరీలు ఏర్పాటు చేస్తుంది విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు భావి భారతంలో ఉత్తమ పౌరులుగా పారిశ్రామికవేత్తలుగా వాణిద్యవేత్తలంగా యువతను ప్రేరేపించే విధంగా నిలవాలని నర్సంపేట భారతీయ జనతా పార్టీ పిలుపునిస్తుంది మీ ప్రాంతంలో పాఠశాలను ఎంపికకు కృషిచేసిన పాఠశాల ప్రిన్సిపాల్ కి ఉపాధ్యాయుల బృందానికి బిజెపి కృతజ్ఞతలు తెలియజేస్తుంది ఈ పథకానికి మంజూరు చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి నర్సంపేట భారతీయ జనతా పార్టీ ధన్యవాదాలు తెలియజేస్తుంది డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ద్వారా అటల్ దిక్కరింగ్ ల్యాబ్ల కోసం పది లక్షల రూపాయల నిధులను కూడా అనేక పాఠశాలకు మంజూరు చేసింది రాష్ట్ర ప్రభుత్వం పీఎం శ్రీ ఎంపికైన పాఠశాలకు కూడా నిర్వహణ నిధులు ప్రతి ఏటా ఇచ్చినట్టుగానే ఈ విద్యా సంవత్సరం కూడా ఇవ్వాలని నర్సంపేట భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది ఈకార్యక్రమంలోమండల అధ్యక్షులు దామరుప్పుల శేఖర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు దుంక దువ్వ రంజిత్, సీనియర్ నాయకులు వనపర్తి మల్లయ్య బీజేవైఎం నాయకులు జూలూరి మనీష్ గౌడ్ జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్ బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు, సీనియర్ నాయకులు మురహరి విజయ్ మండల బీజేవైఎం అధ్యక్షులు కొంకటి నవీన్ రెడ్డి, భానోత్ రాజేందర్, మండల నాయకులు కీసరి సాంబరాజు, లక్ష్మీనారాయణ , కాటి హరీష్ , మామిడాల రమేష్, హరికృష్ణ,గణేష్, శ్రీనాథ్, నరేష్, సంతోష్, నరేష్,భవాని శంకర్ పాల్గొన్నారు జరిగింది

## పేరూరు ఆశ్రమ పాఠశాల పదో తరగతి విద్యార్థులకు జనరల్ నాలెడ్జి బుక్కులు, డిక్షనరీ బుక్కులు పంపిణీ

వాజేడు తెలంగాణ పత్రిక మార్చి 17. వాజేడు మండల కేంద్రంలోని పేరూరు ఆశ్రమ పాఠశాల పదోవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు 43 మందికి డిక్షనరీ, జనరల్ నాలెడ్జి బుక్కులు కాపేడు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ పంపిణీ కార్యక్రమానికి ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కాపేడు స్వచ్ఛంద సంస్థ టీం వాళ్లు మా స్కూల్లో పేద విద్యార్థులను గుర్తించి గతంలో వందమంది విద్యార్థులకు గ్లాసుల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈరోజు జనరల్ నాలెడ్జ్ బుక్కులు డిక్షనర్లు మా విద్యార్థులకు అందజేయడం మాకు సంతోషంగా ఉందని ఇక ఇలాంటి ఎన్నో సేవలు అందించాలని కాపెడు స్వచ్ఛంద సంస్థ బృందానికి తెలియజేయడం జరి గింది. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు మండల కోఆర్డినేటర్



గొంది కామేష్, సిహెచ్ భాస్కర్, పి స్వరూప, ప్రసాదు స్కూలు టీచర్స్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది

## నియామకాల్లో ఎస్సీ వర్గీకరణ అమలులో సీఎం రేవంత్ రెడ్డి మొండి చేయి

### -బీజేపీ మండల అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్

నల్లబెల్లి మార్చి 17 (తెలంగాణ పత్రిక): రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేయనున్న గ్రూప్ -1, గ్రూప్-2, గ్రూప్-3, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఉద్యోగాలను ఎస్సీ వర్గీకరణ అమలు జరిగే వరకు నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ నల్లబెల్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు బోట్ల ప్రతాప్ మాదిగ మండల అధ్యక్షులు బొమ్మకంటి అనిల్ మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిరసన దీక్షకు బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా వినయ్ గౌడ్ మాట్లాడుతూ..తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామనని హామీ ఇచ్చిన రేవంత్‌రెడ్డి ఆ హామీ అమలు చేయకుండా ఉద్యోగ నియామకాలు చేపడుతూ మాదిగలకు అన్యాయం చేస్తున్నారని



ఆవేదన వ్యక్తం చేశారు.అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించిన తర్వాతే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు అనంతరం ఎమ్మార్పీఎస్ నాయకులకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు వల్లే పార్వతలు , సుధాగాని ప్రమోద్ , మురికి మనోహర్ పాల్గొన్నారు.

# నామాపూర్‌లో ఉచిత పశు వైద్య శిబిరం



ముస్తాబాద్ మార్చ్ 17 (తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల: ముస్తాబాద్ మండలం నామాపూర్ గ్రామంలో నేడు వ్యవసాయ మార్కెట్ కమిటీ పోత్గల్ ఆధ్వర్యంలో నామాపురం గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని చైర్మన్ తలారి రాణి నర్సింలు,వెటర్నరీ డాక్టర్ శ్రీమతి నిఖిల ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశువులకు వాతావరణ పరిస్థితులు వచ్చే రోగులు వాటికి నయం కా వడానికి పశు వైద్య ఆసుపత్రికి సంప్రదించాలని కోరారు .పశు పెంపొందకు ప్రోత్సహించాలని తెలిపారు. రైతులకు మందులు టీకాలు గర్భణదారణ పలు సమస్యలు వంటి పలు సూచనలు చేసి వాటిని వాడే విధానం చెప్పుతూ మందులు పంపిణీ చేశారు. ప్రతి గ్రామంలో పశు వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని రైతులకు మేలు చేసే విధంగా ఉండాలని ప్రజా ప్రతినిధులు పశు వైద్యాధికారి నిఖిల కోరారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సెస్ డైరెక్టర్ సదుపాట్ల అంజిరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బాల్రెడ్డి డిసిసి కార్యదర్శి కొండం రాజిరెడ్డి ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ వేముల రాంరెడ్డి డైరెక్టర్లు మారూపాక శంకర్, కదిరే సత్య గౌడ్ , రాగం కొమురయ్య, నల్ల బుచ్చయ్య, బద్దిపడిగే ప్రతాప్ రెడ్డి కుంబల యాదగిరి రెడ్డి కార్యదర్శి హరినాథ్ గోపాల మిత్ర సిబ్బంది భాస్కర్ , శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

**- క్షతగాత్రులను తన సొంత వాహనంలో హుజరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు**
**- మొలంగూర్ క్రాస్ వద్ద ప్రమాదం**
**- ఎదురెదురుగా ఢీకొన్న రెండు మోటర్ బైక్ లు**





కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 17: మొలంగూర్ క్రాస్ రోడ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను చూసి కాంగ్రెస్ నాయకుడు అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి చలించిపోయాడు.. కరీంనగర్ నుండి వర్ధన్నపేట వెళ్తున్న నరేందర్ రెడ్డి ప్రమాదంలో గాయపడ్డ మొలంగూర్ గ్రామానికి చెందిన దండు కొమురయ్య ను, డానియల్ ను తన సొంత వాహనంలో హుటాహుటిన హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటుకున్నాడు..కొమురయ్య నడుపుతున్న మోటార్ సైకిల్ ను పెద్దపల్లి నుండి వరంగల్ వైపు వెళ్తున్న డానియాల్ అనే వ్యక్తి రాయల్ ఇన్ ఫీల్డ్ వాహనంతో బలంగా ఢీకొట్టాడు. వివరాల్లోకి వెళితే శంకరపట్నం మండలం మొలంగూరు గ్రామానికి చెందిన దండు కొమురయ్య 55. మొలంగూరు నుండి హుజురాబాద్ కు వెళుతుండగా మార్గమధ్యలో మొలంగూర్ పెట్రోల్ బంకు ఎదురుగా రాజీవ్ రహదారి పైన పెద్దపల్లి నుండి వరంగల్ వెళుతున్నటువంటి రాయల్ ఎన్ఫీల్డ్ డేనియల్ దండు కొమురయ్య బైకును వెనుక నుండి ఢీకొనడంతో దండు కొమురయ్య తలకు మరియు కుడి కాలుకు దెబ్బ తగలడంతో ఒక్కసారిగా కింద పడడంతో కరీంనగర్ నుండి వర్ధన్నపేటకు వెళ్తున్న నరేందర్ రెడ్డి , క్షతగాత్రులను హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు..

# గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం

**- గ్రామాల అభివృద్దే ధ్యేయంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్**

హుజురాబాద్ మార్చి 17 (తెలంగాణ పత్రిక)జమ్మికుంట మండలం జగ్గయ్యపల్లి ,రంగమ్మపల్లి గ్రామ పరిధిలోని ఎర్రగట్టు భక్త ఆంజనేయ స్వామి దేవస్థానం, శివాలయం వద్ద కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సీసీ రోడ్డు నిర్మాణానికి నాలుగు లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది.ఈ సీసీ రోడ్డు పనులను సోమవారం రోజు ప్రారంభించడం జరిగింది.దీనిని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, జమ్మికుంట మాజీ జెడ్పిటిసి సభ్యులు డాక్టర్.శ్రీరామ్ శ్యామ్ సందర్శించి సీసీ రోడ్డు పనులను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు,మాజీ జడ్పీటీసీ శ్రీరామ్ శ్యామ్ మాట్లాడుతూ జమ్మికుంట మండలంలోని వివిధ గ్రామాలలో సీసీ రోడ్ నిర్మాణాలకు 78 లక్షల రూపాయలను కేంద్ర మంత్రి బండి సంజయ్ కేటాయించడం జరిగిందని వారు గుర్తు చేశారు. గ్రామాల అభివృద్దే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని బీజేపీ నాయకులు కొనియాడారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో వుందని తెలిపారు.గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం తప్ప రాష్ట్ర ప్రభుత్వం ఒక్క పైసా కూడా ఇవ్వడం లేదని మండిపడ్డారు. గతంలో కూడా గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి కోట్ల రూపాయల నిధులు కేటాయించిందని,కాని కాంగ్రెస్ నాయకులు తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి కోసం నిధులు ఇవ్వడం లేదని అబద్ధపు ప్రచారం చేస్తోందని బీజేపీ నాయకులు మండిపడ్డారు. గ్రామాలలో స్మశాన వాటిక నుండి మొదలుకొని పల్లె ప్రకృతి వనం వరకు అనేక నిధులు కేంద్ర ప్రభుత్వం కేటాయించిందని వారు గుర్తు చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో హుజురాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పర్చుకుంటామని తెలిపారు.నియోజక వర్గ అభివృద్ధికోసం కోట్ల రూపాయల నిధులు ఇచ్చిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడి చైర్మన్



పడిదెల సంపత్ రావు, ఉప సర్పంచ్ హేమ శంకర్ సామాజిక కొమురయ్య, నాయకులు నరిగె రాజేందర్, నీలం మహేందర్, నీల,పోచయ్య గట్టు వీరన్న, వెంగళరావు, దుగ్గినాల రవీందర్, నీల సమ్మయ్య, గొర్రె కుమార్,రాజేశ్వరరావు, జిట్ట ప్రభాకర్, ఇతర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వీడ్కోలు హంగామా




ముస్తాబాద్ మార్చ్ 17 (తెలంగాణ పత్రిక) ముస్తాబాద్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకను స్వస్తి పేరిట సోమవారం ఘనంగా నిర్వహించారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి రవీందర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.భవిష్యత్తులో సవాళ్లను ఎదుర్కొంటూ సమాజంలో ప్రత్యేక స్థానం సంపాదించుకోవాలని సూచించారు.పదవ తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచి విద్యాసంస్థలకు,తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.అలాగే పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులతో వారికున్న అనుభవాలను,వారితో గడిపిన జ్ఞాపకాలన ప్రొజెక్టర్ పై చూపించారు.ప్రధానోపాధ్యాయులు అంబటి రవీందర్,ఉపాధ్యాయులు రాజ్ మహమ్మద్,లక్ష్మణ్, శ్రీమతి,జ్యోతి రాణి, జోత్స్న, ప్రజల,ప్రసాద్, శ్రీనివాస్, గోవర్ధన్,వీరస్వామి,రాజశేఖర్ లు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# బిజిగిరి షరీఫ్ దర్గాను సందర్శించిన సబ్బని వెంకట్..





హుజురాబాద్ మార్చి 17 (తెలంగాణ పత్రిక)హుజురాబాద్ నియోజకవర్గం పర్యటనలో భాగంగాఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అత్యంత ప్రసిద్ధిగాంచిన జమ్మికుంట మండలంలోని బిజిగిరి షరీఫ్ లోని హజ్రత్ సయ్యద్ ఇంకెషావలి అలీ దర్గా ను సామాజికవేత్త జన్వాక్ట్ కంపెనీ వైస్ చైర్మన్ సబ్బని వెంకట్ సందర్శించారు. ఈ సందర్భంగా దర్గా కమిటీ వారు ఘన స్వాగతం పలికి మత గురువు మహమ్మద్ యాసిన్ తో ప్రత్యేకమైన ఫాతిహా ఖానీ(ప్రత్యేక పూజ) జరిపించారు. అనంతరం దర్గా కమిటీ వారు అభివృద్ధి కొరకు పలు పనులను సబ్బని వెంకట్ దృష్టికి తీసుకురాగా తక్షణమే స్పందించి 50 బస్తాల సిమెంటును అందజేశారు. అంతేకాకుండా భవిష్యత్తులో బిజిగిరి షరీఫ్ దర్గా అభివృద్ధి కొరకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం అధ్యక్షులు మహ్మద్ ఇక్బాల్ ఆధ్వర్యంలో సబ్బని వెంకట్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన వెంట బిజిగిరి షరీఫ్ గ్రామ ప్రజలు, ముస్లిం సోదరులు తదితరులు ఉన్నారు.

# డిజిటల్ లైబ్రరీ ఆధునికరణకు నిధులు మంజూరు



**- ఎంపీ నిధులను నుండి 15 లక్షల రూపాయలు మంజూరు.**

హుజరాబాద్ మార్చి 17 (తెలంగాణ పత్రిక)కరీంనగర్ బార్ అసోసియేషన్ డిజిటల్ లైబ్రరీ ఆధునికరణకు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ 15 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసినట్టు కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, పి వి రాజ్ కుమార్, బేతి మహేందర్ రెడ్డి తెలిపారు. సోమవారం జిల్లా కోర్టులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ న్యాయవాదుల డిజిటల్ లైబ్రరీ ఆధునికరంలో భాగంగా కంప్యూటర్లు తదితర కొనుగోలు నిమిత్తం ఎంపీ నిధులను నుండి బండి సంజయ్ 15 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ కి బార్ అసోసియేషన్ కార్యవర్గం కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు టి.రఘువీర్, జాయింట్ సెక్రెటరీ భీమా సాహెబ్, కోశాధికారి రామగిరి శ్రీనివాస్, లైబ్రరీ సెక్రటరీ కటకం రాజేందర్, మడిపెల్లి రవి, డి.రేణుక, సుంకే దేవకిషన్, మాతంగి రవీందర్, బెజ్జంకి శ్రీకాంత్, కొండ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్గత సిసి రోడ్డుకు శంకుస్థాపన



గంగాధర మండలం (తెలంగాణ పత్రిక మార్చి 17)గంగాధర మండలంహిమ్మత్ నగర్ గ్రామంలో కేంద్ర ప్రభుత్వం ఎంజిఎన్ఆర్ ఈజిఎస్ ద్వారా విడుదల అయినా నిధులతో బొందాలు ఇంటి నుండి జాతరగొండ వీరేశం ఇంటి వరకు సీసీ రోడ్డుకు సోమవారం శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎడవల్లి మమత బిజెపి జిల్లా కోశాధికారి వైద రామానుజన్ బిజెపి మండల అధికార ప్రతినిధి సర్వు శ్రీనివాస్ బిజెపి నాయకులు స్వాతి కళ్యాణ్ రామ్ సర్వు వినోద్ రేగుల భార్గవ్ మరియు మాజీ సర్పంచ్ ఉప సర్పంచ్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ప్రణవ్ ను కలిసిన రెండో విడత దళితబంధు లబ్ధిదారులు

**- నిధులు మంజూరు కొరకు కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేసిన లబ్ధిదారులు**
**- దళారులను నమ్మి మోసపోకండి.**
**- కాంగ్రెస్ ప్రభుత్వం మీకు అండగా వుంటుంది.**
**- హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితల ప్రణవ్.**



హుజరాబాద్ మార్చి 17 (తెలంగాణ పత్రిక)దళిత బంధు రెండవ విడత నిధులు రావడానికి కృషి చేసిన హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ కు కృతజ్ఞతలు తెలిపారు దళితబంధు లబ్ధిదారులు.సోమవారం నాడు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన్ను కలిశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి ఆంక్షలు లేకుండా సిఎం రేవంత్ రెడ్డి,మంత్రులతో మాట్లాడి నిధుల విడుదలకు కృషి చేశామని గతంలో జరిగిన అవకతవకలకు ఎలాంటి అవకాశం లేకుండా పకడ్బందీగా అమలు చేస్తున్నామని, దళారి వ్యవస్థకు అవకాశం లేకుండా, నేరుగా అమలు చేస్తున్నామని,దీనిపై ఇప్పటికే సంబధిత అధికారులకు సూచనలు చేశామని తెలిపారు.దీంట్లో భాగంగా డైరీఫార్మ్ యూనిట్ లబ్దిదారులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.

# కేసీఆర్, కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డిల చిత్రపటాలకు క్షీరాభిషేకం

గంగాధర, మార్చి 17 (తెలంగాణ పత్రిక) ఈనెల 16న కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డిల దిష్టిబొమ్మలను దహన%శీ% చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్యక్రమానికి నిరసన తెలుపుతూ గంగాధర మండల కేంద్రం మధురానగర్ చౌరస్తాలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు కేటీఆర్ జగదీశ్వర్ రెడ్డిల చిత్రపటాలకు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నవీన్ రావు ఆధ్వర్యంలో మండల పార్టీ శ్రేణులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు నవీన్ రావు, బిఆర్ఎస్ నాయకులు విజయేందర్ రెడ్డిలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలంటూ అసెంబ్లీలో జగదీశ్వర్ రెడ్డి ప్రశ్నించినందుకు ఆయన సస్పెండ్ చేశారు. ఇది ఎంతవరకు సమంజసం అంటూ మీడియా ముఖ%శీ%గా ప్రశ్నించారు తిరిగి అసెంబ్లీకి జగదీశ్వర్ రెడ్డిని ఆహ్వానించాలని డిమాండ్ చేశారు అధికారంలో ఉండి కూడా కాంగ్రెస్ నాయకులు ప్రతిపక్ష నాయకుల దిష్టిబొమ్మలు తగలబెట్టడం ఏంటని అధికార%శీ%లో ఉన్నారా ప్రతిపక్షంలో ఉన్నారా అంటూ ప్రశ్నించారు అధికారంలో ఉండి ప్రజలకు ఏం చేయలేక ప్రజల యొక్క దృష్టి మరల్చడానికి మాత్రమే ఇలాంటి కార్యక్రమాలకు పూనుకుంటున్నారని విమర్శించారు..



# వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్...

**- వైద్యం అందించడంలో అలసత్వం తగదు**
**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

వేములవాడ,మార్చి,17, తెలంగాణ పత్రిక. వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్,పేషెంట్లకు వైద్యం అందించడంలో అలసత్వం ప్రదర్శించవద్దని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వైద్యులు, సిబ్బందిని ఆదేశించారు.సోమవారం వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, ఆసుపత్రి లోని అన్ని విభాగాలను, రోగులకు సేవలు అందిస్తున్న తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ప్రతీ విభాగాన్ని కలియ తిరిగి వైద్యులు, సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్న తీరుని కలెక్టర్ పర్యవేక్షించారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని ఆదేశించారు. రిజిస్టర్లు, ఔట్ పేషెంట్, ఐపి వార్డు, పిడియాట్రిక్ వార్డు, ల్యాబ్, ఫార్మసీ, ఐసీయూ, డయాలసిస్ విభాగాలను పరిశీలించి, మీ సమస్య ఏమిటి? ఎక్కడి నుండి



వచ్చారు? ఏ విధంగా వైద్య సేవలు అందిస్తున్నారు అనే వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి భవన నమూనాలో పేర్కొన్న విధంగా వార్డులు, గదులను సక్రమంగా వినియోగించాలని



సూచించారు. పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. తనిఖీలో పర్యవేక్షకులు డా.పెంచలయ్య, వైద్య సిబ్బంది ,అధికారులు తదితరులు ఉన్నారు.

# కథలాపూర్ మండల కేంద్రంలో ఏనుగు మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు



కథలాపూర్ తెలంగాణ పత్రిక మార్చి 17 వేములవాడ నియోజకవర్గ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఈరోజు కథలాపూర్ మండల కేంద్రంలో కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది.. తాజా మాజీ జడ్పిటిసి నాగం భూమయ్య తాజా మాజీ ఎంపీటీసీలు మల్యాల రమేష్ గౌడ్, దొప్పాల హైమావతి జలంధర్ , తాజా మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి రఫిక్ మాజీ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కల్లెడ శంకర్ తాజా మాజీ ఏఎంసీ చైర్మన్ గుండారం సౌజన్య గంగాధర్ , సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, కృష్ణారెడ్డి, లింగారెడ్డి ,రిక్కల సంజీవ్ రెడ్డి, అల్లే సంతోష్, నల్ల గంగాధర్, పెడిమెల్లి రమేష్ స్వామి, శ్రీనివాస్ చారి, చెక్కపే ల్లి రాజ్ కుమార్, కల్లెడ ప్రసాద్ ,తోట లక్ష్మి పతి ,బాసరపు శేఖర్, పడాల వెంకటేష్, పడాల భూమేష్ తదితరులు పాల్గొన్నారు

# ముత్యంపేట దగ్గర జరిగిన ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి



మల్లాపూర్ మార్చి 17 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. జగిత్యాల జిల్లా మెట్పల్లి పట్టణానికి చెందినటు వంటి గోనెల రాజ్ కుమార్ అను వ్యక్తి సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తూ జీవిస్తున్నాడు. రాఘవపేట గ్రామం లో గల తమ బంధువుల పెళ్లి కి వెళ్లి తిరిగి మెట్పల్లి కి వస్తుండగా రాత్రి 09:20 గంటల సమయంలో, మార్గ మధ్యలో ముత్యంపేట గ్రామ శివారు చెరువు వద్ద గల స్మశాన వాటిక దగ్గరలో, తన పల్సర్ వాహనాన్ని అతివేగంగా, అజాగ్రతగా నడిపి అదుపుతప్పి తనకు తానుగా చెట్టుకు ఢీకొనగా తీవ్రగా రక్త గాయాలై స్పృహ కోల్పోయి బండితో సహా కింద పడిపోయినాడు. అట్టి గాయపడిన వ్యక్తి ని నిజామాబాదు లోని ప్రైవేటు ఆసుపత్రి కి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ రోజు రాత్రి 11:18 .నిమిషాలకు చనిపోయినాడని, మృతుని తండ్రి గోనెల రమేష్ యొక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, శవ పంచానామా, జరిపి మృతదేహాన్ని అంత్యక్రియల నిమిత్తం అతని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు మెట్ పల్లి %జ×% నిరంజన్ రెడ్డి తెలిపినారు.

# తైబజార్ రద్దు చేయాలని కాంగ్రెస్ నాయకులు ప్రజావాణిలో కలెక్టర్ కు వినతి...

రాయికల్ మార్చి 17(తెలంగాణ ప్రతిక):జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో ప్రతి సంవత్సరము నిర్వహిస్తున్న తైజజారు టెండర్ను ఆపివేయాలని జగిత్యాల ప్రజావాణిలో కలెక్టర్ సత్యప్రసాద్ కు కాంగ్రెస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, రైతులు పండించిన పంటను మరియు కూరగయాలను సూదుర ప్రాంతం నుండి రైతు బజార్ కు తెచ్చి,రోడ్డు పై అమ్మకానికి వస్తే మున్సిపల్ తరుపున ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండా వారి పై పన్ను భారం వేస్తున్నారని, ప్రభుత్వం రైతుల పక్షాన ఇబ్బందులు లేకుండా రైతుకు గిట్టుబాటు ధర వచ్చే విధంగా దళారులు లేకుండా రైతు బజారు లో అమ్ముకొవాలని వారికి సౌకర్యాలు ఏర్పాటు చేయాల్సింది పోయి,తిరిగి వారిపైన ఆర్థిక భారం మోపోతున్నారని,జగిత్యాల పట్టణంలో గత రెండు దశాబ్దలనుండి తైబజారు నిర్వహణ లేదని,అప్పుడు రైతు జజారులో అమ్మె రైతుల పక్షాన అప్పటి యం.ఎల్.ఏ ఇప్పటి ప్రస్తుత యం.ఎల్.సి జీవన్ రెడ్డి మున్సిపల్ లో తీర్మాణం చేసి, జగిత్యాల్ పట్టణంలో తైబజారు నిర్వహణ లేకుండా చేశారని, అదేవిధంగా రాయికల్ మున్సిపల్ లో కూడా నిలిపివేయాలని,మా ప్రాంతంలోని రైతులను ఇబ్బందులకు గురి చేసి వారి దగ్గర వసూలు చేస్తున్న తైబజారును టెండరు ను నిలిపివేయాలని,ప్రొద్దున నుండి సాయంత్రం వరకు ఎండనక వాననక వచ్చి కూరగయాలు మరియు వివిధ రకాల సరుకులు అమ్ముకుంటున్నారని, వారికి మున్సిపల్ తరుపున సౌకర్యాలు కల్పించి టెండరు రద్దు చేయాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,నాయకులు కొయ్యేడి మహిపాల్ రెడ్డి,బత్తిని భూమయ్య,ఎద్దండి దివాకర్ రెడ్డి,బత్తిని నాగరాజ్, భూక్య రాకేష్



నాయక్,కాసవేణి రాజేష్,బాపురపు రాజీవ్,గుమ్మడి సంతోష్, కటకం సాయికుమార్,కుశనపెల్లి అశోక్,తదితరులు పాల్గొన్నారు.

# నేతన్న చౌక్ వద్ద కేటీఆర్ జగదీశ్వర్ రెడ్డి కి కంచర్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో పాలాభిషేకం

సిరిసిల్ల, మార్చి 17,(తెలంగాణ పత్రిక) రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల జిల్లా కేంద్రం చేనేత చౌక్ దగ్గర టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు మరియు జగదీశ్వర్ రెడ్డి కి పాలాభిషేకం చేయడం జరిగింది. అనంతరం కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ నిన్నటి రోజున కాంగ్రెస్ పార్టీ నాయకులు కేటీఆర్ జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మలు దగ్ధం చేయడానికి నిరసిస్తూ ఈరోజు వాళ్ళ చిత్రపటానికి పాలాభిషేకం జరిగింది కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ జగదీశ్వర్ రెడ్డిని అసెంబ్లీ నుండి సస్పెండ్ చేయడం చాలా దుర్మార్గమైన చర్య అని అన్నారు అసెంబ్లీలో మీరు ఇచ్చిన హామీలను అడుగుతే సస్పెండ్ చేస్తారా ఇదేనా ఇంద్రమ్మ రాజ్యం అని అన్నారు ఎలక్షన్ల హామీలు ఆరు గ్యారంటీలు 420 హామీలు అమలాయ్యే వరకు బిఆర్ఎస్ పార్టీ కేటీఆర్ నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తి లేదని అన్నారు జగదీశ్వర్ రెడ్డిని సస్పెండ్ చేయడం చాలా సిగ్గు మాలిన చర్య అని అన్నారు నిజంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని తీవ్రస్థాయిలో మండిపడ్డారు ప్రధాన ప్రతిపక్షమైన బిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తుంటే చూసి భయపడి మా ఎమ్మెల్యేలు సస్పెండ్ చేయడం జరిగిందన్నారు బిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి కొట్లాడుతుందని అన్నారు కేటీఆర్ గారి నాయకత్వంలో మీరు ఇచ్చిన హామీలను నెరవేరేవరకు టిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని అన్నారు సీనియర్ శాసనసభ్యుడు మాజీ మంత్రి అయిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అడుగుతే సస్పెండ్ చేస్తారా ఇదేనా ఇంద్రమ్మ రాజ్యం ప్రజా పాల అంటే ఇదేనా అని అన్నారు కెసిఆర్ 10 ఏళ్ల పాలనలో తెలంగాణను దేశానికే అగ్రమిగా నిలిచిందని అన్నారు అప్పుడు రైతులను రారాజు చేసిన మహా గొప్ప వ్యక్తి అని కెసిఆర్ అని అన్నారు ఇప్పటికైనా మీరు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం లేకపోతే రానున్న రోజుల్లో ప్రజలే



తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అనిల్ గౌడ్, గాజుల మహేష్,మట్టి తిరుపతి, ఆడిచర్ల సాయి, శ్రీరామ్,వంశీకృష్ణ,వంశీకృష్ణ,అజయ్, గంగారాం,సాయి,ఆదిత్య,తేజ, తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో శివ పార్వతుల కళ్యాణం...

**- శ్రీ లలితామాత ఆలయంలో ముగిసిన వేడుకలు**

తెలంగాణ పత్రిక మార్చ్ 17జగిత్యాల ప్రతినిధి జగిత్యాల రూరల్ మండలం పొలాసలోని 108 శ్రీచక్ర సహిత శ్రీ లలితామాత ఆలయంలో సోమవారం శివ పార్వతుల కల్యాణన్ని బ్రహ్మర్షి తీగుళ్ల విషు శర్మ ఘనంగా నిర్వహించారు. ఆలయ ద్వితీయ వార్షికోత్సవ వేడుకల్లో శివ పార్వతుల కళ్యాణం భక్తి శ్రద్ధలతో వేద బ్రాహ్మనోత్తములు జరిపించగా మహిళలు, భక్తులు ఆధ్యాత్మిక వాతావరణంలో శివనామా స్మరణ చేస్తూ తిలకించారు.రెండు రోజుల పాటు జరిగిన వేడుకలు వాస్తు శాస్త్ర పండితులు శ్రీమాన్ నంబీ వేణుగోపాలా చార్య కౌశిక పర్యవేక్షణలో బ్రహ్మశ్రీ తీగుళ్ల విషు శర్మ నేతృత్వంలో, ఆలయ ఫౌండరిట్రాస్టీ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య, ఆలయ కమిటీ, ట్రస్టీ సభ్యుల సమక్షంలో వార్షికోత్సవ వేడుకలు ముగిశాయి అమ్మవారిని భక్తులు, సుహాషిణిలు దర్శించుకుని భక్తి, శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు.పొలాసలోని 108 శ్రీ చక్ర సహిత లలితామాత ఆలయంలో ఆలయ ఫౌండరి ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య ఆధ్వర్యంలో శ్రీ చక్రాలకు మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు. సోమవారం దేవాలయంలో ఉదయం



గణపతి పూజ, పుణ్యహవచనం,రక్షాబంధనంవంటి కార్యక్రమాలు నిర్వహించిన పండితులు శివ పార్వతుల కల్యాణన్ని అత్యంత వైభవోపేతంగా జరిపించారు.అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో ఆలయ అర్చకులు పాలెపు అజయ్ శర్మ,దేవాలయ కమిటీ సభ్యులు, ట్రస్టీ సభ్యులు వుటూరి శ్రీనాథ్, పాంపట్టి రవీందర్, జిల్లా ప్రభాకర్, మార రాజేశం, వుటూరి కళ్యాణి, పాంపట్టి సులోచన, పెద్ది అశ్విని, అర్చన, వనజ, మహేందర్, భక్తులు,మాతలు పాల్గొన్నారు.

# పాత్రికేయునీ కుటుంబాన్ని పరామర్శించిన సబ్బని వెంకట్

హుజురాబాద్ మార్చి 17 (తెలంగాణ పత్రిక) జమ్మికుంట మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామానికి చెందిన పాత్రికేయుడు దొడ్డే రాజేంద్రప్రసాద్ తండ్రి దొడ్డ నర్సయ్య ఇటీవల మృతి చెందారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి సామాజికవేత్త, జెన్పాక్ట్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ సబ్బని వెంకట్ పరామర్శించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



# అర్జీలకు సకాలంలో పరిష్కారం చూపాలి





**- ప్రజావాణి లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**- మొత్తం 113 దరఖాస్తుల రాక**

సిరిసిల్ల, మార్చి 17,(తెలంగాణ పత్రిక)ప్రజావాణిలో వచ్చే అర్జీలకు సకాలంలో పరిష్కారం చూపాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియం లో సోమవారం ప్రజావాణి నిర్వహించి, ప్రజల నుంచి దరఖాస్తులను కలెక్టర్, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అర్జీలు తీసుకుని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రెవెన్యూ శాఖకు 49, సిరిసిల్ల మున్సిపల్ కు 11, ఉపాధి కల్పన శాఖకు 6, జిల్లా సంక్షేమ అధికారికి 5, విద్యాశాఖ కు 4, సర్వే శాఖ, చందుర్తి ఎంపీడీఓ కార్యాలయం, ఎస్డిసీకి మూడు చొప్పున,నీటి పారుదల శాఖ, వేములవాడ మున్సిపల్, సెస్ కార్యాలయానికి రెండు చొప్పున, కార్మిక శాఖ, ఇంటర్మీడియట్ శాఖ, రిజిస్ట్రేషన్ శాఖ, అటవీ శాఖ, ఎస్పీ ఆఫీస్, ఎస్సీ కార్పొరేషన్, ఎంపీడీవో ముస్తాబాద్, కోనరావుపేట, గిరిజన అభివృద్ధిశాఖ, జిల్లా వైద్యాధికారి, డీపీఆర్ఈ, డీఎం ఆర్టీసీ సిరిసిల్ల, ఈడీఎం, హాండ్లూమ్ అండ్ టెక్స్టైల్స్, జిల్లా పంచాయతీ అధికారి, దేవాదాయ శాఖ, ఎక్సైజ్ శాఖకు ఒకటి చొప్పున దరఖాస్తులు వచ్చాయి. మొత్తం 113 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు.ప్రజావాణిలో డీఆర్డీఓ శేషాద్రి, ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో బిఆర్ఎస్ సమన్వయ కమిటీ ఏర్పాటు



సారంగాపూర్ మార్చి 17(తెలంగాణ ప్రతిక):సారంగాపూర్ మండలంలోని రెచపెల్లి, లచ్చానాయక్ తాండ, మ్యాడారం, బీమారెడ్డి గూడెం గ్రామలలో బి ఆర్ ఎస్ సమన్వయ కమిటీలను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు తేలు రాజు , సీనియర్ నాయకులు సాగి సత్యం రావు, ఎడబాట్ల ప్రసాద్, సాంబారి గంగాధర్, వోడ్నాల జగన్, కమిటీ సభ్యులు శాతల్ల రమేష్. రాయమల్లు, ప్రభాకర్ రెడ్డి, పురేళ్ళ రాజు,భైరవేణి మహేష్,బందెలా రమేష్ ,రాజు, రాజన్న, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఉరివేసుకొని మహిళా మృతి

కథలాపూర్ తెలంగాణ పత్రిక మార్చి 17తండ్రియాల గ్రామానికి చెందిన కాసారపు రాజా గంగు భర్త పేరు, రాజయ్య ,(50) సంవత్సరాలు,అను ఆమె భర్త మరియు కొడుకు ప్రస్తుతం ఏమి పని చేయకపోవడంతో ఇల్లు గడవడం ఇబ్బందికరంగా మారి కుటుంబ పోషణ భారం అవడం వలన అదే విషయంలో మన స్థాపం చెందిన మృతురాలు తన ఇంటిలోని దూలానికి చీరతో ఉరి పెట్టుకొని చనిపోయినది అని మృతురాలి తల్లి మామిడిపల్లి మల్లవ్వ భర్త పేరు బుచ్చయ్య అను నామే ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనైనది అని కథలాపూర్ ఎస్సై జి నవీన్ కుమార్ తెలిపినారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 17:బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ ప్రవేశపెట్టిన బిల్లుకు శాసనసభ ఆమోదం తెలపడంపై హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం క్యాంపు కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర బీసీ సంక్షేమం,రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ బీసీలకు 42శాతం రిజర్వేషన్లు పెంచడం సహేతుకమని, ఈ బిల్లుకు చట్టబద్ధతతో బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. బీసీల రిజర్వేషన్ల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన చిత్తశుద్ధిని నిరూపించుకున్నారని వారు కొనియాడారు.అలాగే ఇందుకు సహకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు సుధగోని లక్ష్మినారాయణ, గోపు మల్లారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు,మామిడి అనిల్ కుమార్, పోతుగంటి శ్రీనివాస్, అలువాల కోటి, ఊట్కూరి వెంకట రమణారెడ్డి, పులి కృష్ణ ,అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, ఆకుల సత్యం తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతీ కటాక్షం పెన్నుల పంపిణీ





కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 17తెలంగాణ శ్రీనివాస్ సేవా సంస్థ ఆధ్వర్యంలో చిలుకూరి బాలాజీ సుందరేశ్వర శివాలయం ప్రధాన అర్చకులు సురేష్ ఆత్మారాం మహరాజ్ సమకూర్చిన పెన్నులను నేడు ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా 180 కి పైగా ప్రభుత్వ పాఠశాలలో ఒకే రోజు 6200ం పెన్నులు పదవ తరగతి బోర్డు ఎగ్జామ్ రాయ బోతున్న విద్యార్థిని విద్యార్థులకు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్న మంచి మనసుతో సహకారం అందించిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, శ్రీనివాస మిత్రులు, ఈ బృహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.ఈ కార్యక్రమంలో రాంపూర్ టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జి.రామన్న గారికి, వారి సహ ఉపాధ్యాయులకు ప్రత్యేక కృతజ్ఞతలు. తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థ వ్యవస్థాపక చైర్మన్ వూట్కూరి శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు ఇజ్జగిరి శ్రీనివాస్, అవధూత శ్రీనివాస్, దూస శ్రీనివాస్, పెద్ది శ్రీనివాస్, చొక్కారపు శ్రీనివాస్, నార్ల శ్రీనివాస్, పైడ శ్రీనివాస్, పడకంటి శ్రీనివాస్, గట్టు శ్రీనివాస్ మొదలగు వారు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్‌లో 6కోట్ల అవినీతి పచ్చి అబద్ధం..

- నిజాలు నిగ్గు తేలుద్దాం
- బహిరంగం చర్చకు సిద్ధం
- రేపటిలోగా బదులివ్వాలని రసమయికి సవాలు
- ఎమ్మెల్యేపై రసమయి వాఖ్యలు ఆక్షేపణీయం
- విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నేతల ధ్వజం



కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 17:మానకొండూర్ శాసనసభ్యునిపై మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ చేసిన వ్యాఖ్యలు ఆక్షేపనీయమని కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలోని మీటింగ్ హాల్ లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రసమయి వ్యాఖ్యలు, ఆరోపణలను వారు తీవ్రంగా ఖండించారు.బహిరంగ చర్చకు రావాలి : అల్లూరి శ్రీనాథ్ రెడ్డిమానకొండూర్ నియోజకవర్గానికి సంబంధించి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో రూ. 6.70 కోట్ల మేరకు అవినీతి జరిగిందని రసమయి చేసిన ఆరోపణల్లో ఏమాత్రం వాస్తవం లేదని యువజన పార్టీ రాష్ట్ర నాయకుడు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి ఖండించారు. ఈ విషయంలో బహిరంగ చర్చకు తాము సిద్ధమని, ఆధారాలతో వచ్చి ఆరోపణలను నిరూపించమని ఆయన సవాల్ విసిరారు. రేపటిలోగా బహిరంగ చర్చకు ఎక్కడికి వస్తావో చెప్పాలని ఆయన రసమయిని డిమాండ్ చేశారు. ఇల్లంతకుంటలో ఒకరి పేరుతో వచ్చిన చెక్కును అదే పేరుగల వ్యక్తి ఖాతాలో జమ అయిన విషయం వాస్తవమేనని, ఈ ఒక్క సంఘటనను దృష్టిలో పెట్టుకొని చెక్కుల పంపిణీలో భారీగా అక్రమాలు జరిగినట్టు ఆరోపించడం సరికాదన్నారు. విషయం తెలియగానే ఎమ్మెల్యే ఆదేశాల మేరకు బాధ్యులపై చర్య తీసుకొని లబ్ధిదారునికి న్యాయం చేయాలని కోరుతూ ఈనెల 15వ తేదీన ఇల్లంతకుంట పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని, ఈ మేరకు పోలీసులు కేసు కూడా నమోదు చేసినట్టు చెప్పారు. సీఎంఆర్ఎఫ్ కింద భూపాలపల్లిలోని సురక్ష హాస్పిటల్, జమ్మికుంటలోని సురక్షా హాస్పిటల్, హైదరాబాద్ లోని అంకిత్ హాస్పిటల్ నుంచి ఎక్కువ అర్జీలు పెట్టి సొమ్ము చేసుకున్నారని రసమయి చేసిన ఆరోపణలు కూడా పూర్తిగా అవాస్తవమని ఆయన పేర్కొన్నారు. అంకిత్ హాస్పిటలకు సంబంధించి 12 మంది లబ్ధిదారులు మాత్రమే క్యాంపు కార్యాలయంలో ఫైళ్లు సమర్పించగా, భూపాలపల్లి, జమ్మికుంట ఆస్పత్రులకు సంబంధించి ఎవరు కూడా క్యాంపు కార్యాలయంలో ఫైల్ సమర్పించలేదన్నారు. అవాస్తవాలను వ్యాప్తి చేయడం తగదని ఆయన పేర్కొన్నారు. ఎల్వోసీలపై రసమయి అవగాహనరాహిత్యం : మోరపల్లి రమణారెడ్డిఎల్.ఓ.సీల విషయంలోనూ రసమయి బాలకిషన్ కనీస అవగాహన లేకుండా బాధ్యతారాహిత్యంగా తప్పుడు ఆరోపణలు చేశారని తిమ్మాపూర్ మండల పార్టీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి విమర్శించారు. కేవలం నిమ్స్ లో చికిత్స పొందిన వారికి మాత్రమే ఎల్వోసీలు జారీ చేస్తారని, ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స పొందిన వారికి ఎల్వోసీలు ఇవ్వరని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయం తెలిసి కూడా ఎల్వోసీల విషయంలో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు రసమయి అసత్యపు ఆరోపణలు చేశారని ఆయన విమర్శించారు. ఎల్వోసీల మంజూరులో అవినీతికి తావు లేదని, పేషెంట్ వైద్య ఖర్చులు ముందుగా ఇచ్చిన ఎస్టిమేట్ ప్రకారం నిమ్స్ ఆస్పత్రికి ప్రభుత్వమే నేరుగా చెల్లింపులు చేస్తుందని, ఇందులో చేతులు మారే అవకాశం లేదన్నారు. అలాంటప్పుడు అవినీతి ఆస్కారం లేదని, ఈ విషయంలో రసమయి ఆరోపణలు పూర్తిగా అవాస్తమని రమణారెడ్డి పేర్కొన్నారు.రసమయి వెంట ఉన్నోళ్లు కుక్కలేనా ? : అలువాల కోటిఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రెస్ మీట్లు పెట్టే పార్టీ నాయకులను రసమయి బాలకిషన్ కుక్కలతో పోల్చడాన్ని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు డైరెక్టర్ అలువాల కోటి ఆగ్రహం వ్యక్తం చేశారు.తన వెంట ఉంటున్న బీఆర్ఎస్ నాయకులు కూడా కుక్కలేనా అని ఆయన రసమయిని సూటిగా ప్రశ్నించారు. ఎంతో మంది జీవితాలతో చెలగాటమాడిన రసమయి దళిత ప్రజాప్రతినిధినంటూ చెప్పుకోవడం సిగ్గు చేటని, ఎమ్మెల్యేగా ఉన్న పదేళ్ల కాలంలో నియోజకవర్గం ఒక్క దళితుడినైనా ఉద్ధరించావా అని ప్రశ్నించారు. సొసైటీ చైర్మన్ కొనసాగుతున్నప్పుడు దళితుడైన తనను చైర్మన్ పదవి నుంచి తొలగించిందని నిజం కాదా అని ఆయన రసమయిని నిలదీశారు.రాజకీయ అవసరాల కోసం అంబేద్కర్ సంఘాలను రసమయి చీల్చారని కోటి ఆరోపించారు. బీఆర్ఎస్ పాలనలో కమీషన్లకు తెరలేపిందని రసమయి బాలకిషనేనని, దళిత బంధు పథకంలో లక్ష నుంచి 2 లక్షల వరకు కమీషన్లు పుచ్చుకున్నారని ఆయన ఆరోపించారు.కాలువలపై కనీస అవగాహన లేదు ? : ఊట్కూరి వెంకటరమణారెడ్డిరసమయి బాలకిషన్ కు కాలవలపై కనీస అవగాహన లేదని, పెద్ద లింగాపూర్ కాలువ వ్యవహారంతో ఈ విషయం తేటతెల్లమైందని ఇల్లంతకుంట మాజీ ఎంపీపీ ఊట్కూరి వెంకటరమణారెడ్డి అన్నారు. ఎమ్మెల్యేగా ఉన్న పదేళ్ల కాలంలో ఎందుకు కాలువ విషయం పట్టించుకోలేదని,సేకరించిన భూములకు పరిహారం ఎందుకు ఇప్పించలేదని ఆయన సూటిగా ప్రశ్నించారు. పెద్ద లింగాపూర్ కాలువకు సంబంధించి టోకెన్ ఉందని చెబుతున్న రసమయి ఆ టోకెన్ నెంబరు, ఎప్పుడిచ్చారో చెబితే ఆ నిధులు మంజూరుకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కృషి చేస్తారని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారానికి కరీంనగర్ విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మానకొండూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి రావడంపై వ్యంగ్య విమర్శలు చేయడం రసమయికి తగదన్నారు. ఈ సందర్భంగా సీఎంతో చర్చించిన అంశాలు గురించి ఎన్నికల కోడ్ దృష్ట్యా వెల్లడించరనే కనీస పరిజ్ఞానం లేకపోవడం శోచనీయమన్నారు. కవ్వంపల్లి అభ్యర్థన మేరకే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కు సీఎం 200 కోట్ల రూపాయలు మంజూరు చేశారని ఆయన చెప్పారు. ఇప్పటికైనా చెప్పదల్చుకున్న అంశాలపై అవగాహన పెంచుకోవాలని ఆయన సూచించారు.ఈ విలేకరుల సమావేశంలో పార్టీ నాయకులు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, గోపు మల్లారెడ్డి, బి.రాఘవ రెడ్డి,మర్రి ఓదెలు యాదవ్, పులి కృష్ణ, ఐరెడ్డి మహేందర్ రెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, పోలు రాము, చింతల లక్ష్మారెడ్డి, చిరంజీవి, దుర్గాప్రసాద్, తిరుమల్ రెడ్డి, అలువాల కుమార్, భాస్కర్ రెడ్డి, ఆకుల సత్యం, పోతుగంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరు..

- బిఆర్ఎస్ మల్లాపూర్ మండల అధ్యక్షులు తోట శ్రీనివాస్






మల్లాపూర్ మార్చి 17 2025 (తెలంగాణ పత్రిక)అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్ అన్నారు. మల్లాపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మొగిలిపేట మాజీ సర్పంచ్ వనతడుపుల నాగరాజు రుణమాఫీ కానీ రైతులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి జగిత్యాల జిల్లా కేంద్రంలో సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమానికి రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ కు దరఖాస్తులు ఇవ్వడానికి పిలుపునివ్వడంతో ఉదయం రైతులతో బయలుదేరడానికి సిద్ధమవడంతో స్థానిక కాంగ్రెస్ నాయకుల ఒత్తిడితో మాజీ సర్పంచ్ నాగరాజును అక్రమ అరెస్టు చేశారు అన్నారు. కాంగ్రెస్ నాయకులు చేతనైతే రుణమాఫీ కానీ రైతులను గుర్తించి వారికి రుణమాఫీ వర్తింపజేసేలా కృషి చేయాల్సింది పోయి రైతుల పక్షాన పోరాటం చేస్తున్న మాజీ సర్పంచ్ నాగరాజును అరెస్టు చేయించడం దురదృష్టకరమన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతాంగ ఉద్యమాలను అడ్డుకోవాలని చూస్తే రైతు ద్రోహులుగా మిగిలిపోవడం ఖాయమన్నారు. అనంతరం మొగిలిపేట మాజీ సర్పంచ్ వనతడుపుల నాగరాజు మాట్లాడుతూ రుణమాఫీ చేశామంటూ అసెంబ్లీ సాక్షిగా అబద్ధాలు మాట్లాడిన కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరిపించడం కోసం గత రెండు రోజులుగా రుణమాఫీ కానీ రైతులను గుర్తించి దరఖాస్తులను స్వీకరించామన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి రైతులతో కలిసి బయలుదేరుదామనే క్రమంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లొద్దు అంటూ అక్రమ అరెస్టు చేసి రైతులతో కలిసి ప్రజావాణి కార్యక్రమానికి వెళ్లకుండా అడ్డుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని మరింత బలంగా మా గొంతు వినిపిస్తామని రైతుల సమస్య పరిష్కారం కోసం రాజులేని పోరాటం చేస్తానన్నారు. రుణమాఫీ కానీ రైతుల అందరితో కలిసి మరో రోజు కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి దరఖాస్తులు అందజేస్తామన్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచులు గోవిందు నాయక్ సయ్యద్ హైదర్ హుస్సేన్ నాయకులు ముద్దం శరత్ బండి లింగస్వామి జీవన్ రెడ్డి తదితరులున్నారు.

# శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయ స్థలం విషయంలో న్యాయం చేయండి...

- కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ , మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ , విద్యుత్ ఉన్నతాధికారులతో పాటు ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన దేవాలయ కమిటీ బాధ్యులు చిందం నరసయ్య, బొంతల కళ్యాణ్ చంద్ర....



కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 17:తిమ్మాపూర్ మండలం అలుగునూర్ (ప్రస్తుతం కరీంనగర్ నగరపాలక సంస్థ 8వ డివిజన్ అలుగునూర్) పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయానికి సంబంధించిన స్థలం విషయంలో తగిన న్యాయం చేయాలని కోరుతూ సోమవారం రోజున శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయ ధర్మకర్తల సేవా సమితి అధ్యక్షులు చిందం నరసయ్య, ప్రధాన కార్యదర్శి బొంతల కళ్యాణ్ చంద్ర లు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. శ్రీ వెంకటేశ్వర కాలనీలో 14 సంవత్సరాల క్రితం శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయాన్ని నిర్మించడం జరిగిందని, దేవాలయానికి అనుబంధంగా శ్రీ రామ సాయి దేవాలయం, శ్రీ ఆదిత్యాది నవగ్రహాధిపతుల మండపం, శ్రీ శివాలయం, శ్రీ విఘ్నేశ్వర స్వామి నవరాత్రి ఉత్సవ మండప నిర్మాణాలన్నీ దేవాలయ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా చేపట్టడం జరిగిందని వివరించారు. దేవాలయ భవిష్యత్తు అవసరాల కోసం అవసరమైన భూమిని కేటాయించాలని గతంలో జిల్లామంత్రులకు , మానకొండూరు శాసన సభ్యులు , గ్రామపంచాయతీ పాలకవర్గానికి, సంబంధిత అధికారులకు విన్నవించి, వినతి పత్రాలు అందించిన క్రమంలో ప్రజా ప్రతినిధుల, అధికారుల ఆదేశానుసారం 2015 సంవత్సరంలో శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయానికి అలుగునూరు గ్రామ పంచాయతీ నుండి అధికారిక నిర్మాణ అనుమతి పత్రాలు కలిగి, దేవాలయానికి ఇంటి నంబరు ను పొంది,దేవాలయసముదాయంలోని అన్ని నిర్మాణాలకు సంబంధించి వర్కింగ్ ప్లాన్ ను చట్టబద్ధంగా కలిగి ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం అలుగునూరు విద్యుత్ ఉపకేంద్రం ప్రహరీ గోడ నిర్మాణం కోసం దేవాలయ కి సంబంధించిన కొంత భూమిలో పునాది వేసి , కాంపౌండ్ నిర్మాణం చేయడానికి మార్కింగ్ చేశారని, దేవాలయ గుడినిఅనుకునిచేపట్టాలనుకుంటున్న ప్రహరీ గోడ నిర్మాణం వల్ల దేవాలయానికి అనేక ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందన్నారు. ప్రధానంగా దేవాలయ డెవలప్మెంట్ ప్లాన్ ప్రకారం గుడి చుట్టూ వాహనాలు తిరగడానికి , భక్తులు ప్రదక్షిణ చేయడానికి , ప్రతి ఏటా నాలుగు సార్లు జరిగే అన్నప్రసాద వితరణ కార్యక్రమాలకు, పూజారి అవసర నిమిత్తం అవసరమైన స్థలం మొత్తం గుడి వెనుక భాగం లో ఉందని, దేవాలయానికి అవసరమైన మేరకు ప్లాను ప్రకారమే స్థలాన్ని దేవాలయం కలిగి ఉందని తెలిపారు. దేవాలయానికి ఉన్న ప్లాన్ ప్రకారం స్థలాన్ని విడిచిపెట్టి , విద్యుత్ సబ్ స్టేషన్ ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు ప్రజావాణిలో అధికారులను కోరారు . అనంతరం దేవాలయ స్థల సమస్య పరిష్కరించాలని కోరుతూ కరీంనగర్ పార్లమెంటు సభ్యులు , కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ , మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ , టీఎస్ ఎన్పీడీసీఎల్, ఎస్ . ఈ, ఆలుగునూర్ సబ్ స్టేషన్ ఏ .ఈ కార్యాలయంలో వినతి పత్రాలు సమర్పించినట్లు వారు ఈ సందర్భంగా తెలిపారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం



### - దిష్టిబొమ్మల దహనాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం
### - బిఆర్ఎస్ మండల యువజన అధ్యక్షులు ఎడబోయిన రత్నాకర్


గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 17 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో మండల యువజన నాయకులు ఏడబోయిన రత్నాకర్ ఆధ్వర్యంలో పత్రికా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ నిన్నటి రోజున రాష్ట్రవ్యాప్తంగా జిల్లా మరియు మండల కేంద్రాలలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డిల దిష్టిబొమ్మలు దహనం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి పరిపాలన చేతగాక శాసనసభలో ప్రతిపక్ష సభ్యులు అడిగే ప్రశ్నలకు జవాబు చెప్పలేక ప్రజల దృష్టిని మరలించేందుకు సభ్యులు జగదీశ్ రెడ్డిని సస్పెన్షన్ చేయడం ఒక నీచమైన చర్యగా పరిగణిస్తున్నాం కాంగ్రెస్ నాయకులు వ్యవహరిస్తున్నా తీరు అది వారి అవివేకానికి నిదర్శనం అన్నారు రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలే తగిన బుద్ధి చెబుతారు ముందుగా ప్రతిపక్షాలపై అక్కసు విమర్శలు మానుకొని ప్రజలకు ప్రజలకు మంచి పరిపాలన అందించాలని హితువు పలుకుతూ లేనిచో మీ పార్టీని భూస్థాపితం చేయడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల యువజన ప్రధాన కార్యదర్శి చిట్టెంపల్లి బిక్షపతి పటేల్ బిఆర్ఎస్ వై మండల ఉపాధ్యక్షులు నిమ్మ శ్రీకాంత్ రెడ్డి తోపాటు యువజన నాయకులు ఎగదండి అర్జున్, దోసెల శంకర్, ఆరేటి బాబు, పంగ బాలకృష్ణ, చిలువేరి రాకేష్, తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ యూత్ నాయకులపై ఫిర్యాదు



గంగాధర, మార్చి 17 (తెలంగాణ పత్రిక) బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మేచినేని నవీన్ రావు మండల నాయకులు ఈ నెల 16 న యూత్ కాంగ్రెస్ నాయకులు మాజీ మంత్రులు కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డిల దిష్టిబొమ్మలు దహనంపై సోమవారం గంగాధర పోలీస్ స్టేషన్లో వారిపై ఫిర్యాదు చేశారు. మాజీ మంత్రులు కేటీఆర్ జగదీశ్వర్ రెడ్డిలను అవహేళన చేస్తూ బూతులు మాట్లాడుతూ వారి చిత్రపటాలను చెప్పులతో కొట్టారని, ఈ దృశ్యాలు మమ్ములను మానసిక వేదనకు గురిచేశాయని, మమ్ములను ఆత్మహత్య చేసుకునే విధంగా ప్రేరేపించిన కాంగ్రెస్ నాయకులపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని లేఖలో పేర్కొన్నారు. దీనికి సంబంధించిన ఫోటోలు వీడియోలు జత పరచామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# తై బజార్ రద్దు చేయాలని కలెక్టర్ కు ఎమ్మెల్సీ లేఖ




రాయికల్ మార్చి 17(తెలంగాణ ప్రతిక ):రాయికల్ పట్టణం మున్సిపల్ పరిధిలోని రైతులు, రైతు కూలీలు ,తోపుదు బండ్ల చిరు వ్యాపారులపై ఆర్థిక భారం తగ్గించేందుకు తై బజార్ రద్దు చేయాలని కలెక్టర్ సత్యప్రసాద్ కు కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సోమవారం లేఖ రాశారు.రైతులు, కూరగాయల విక్రయదారులు, రైతు కూలీలు,తోపుదు బండ్ల చిరు వ్యాపారులపై తై బజార్ చిట్టి వసువులతో ఆర్థిక భారం పడకూడదనే సంకల్పంతో మూడు దశాబ్దాల క్రితమే జగిత్యాల మున్సిపల్ పరిధిలో తై బజార్ చీటీ పన్ను భారం లేకుండా వసూళ్లు నిలిపివేసారని లేఖలో తెలిపారు. తై బజార్ రద్దు కోరుతూ రాయికల్ మున్సిపల్ కమిషనర్ లేఖ పంపినట్లు వివరించారు.

# వేములవాడలో ఘనంగా శివపార్వతుల కళ్యాణం







వేములవాడ,మార్చి,17, తెలంగాణ పత్రిక. రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ ప్రసిద్ద గాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి వార్ల దివ్య కళ్యాణం అంగరంగా వైభవంగా కన్నుల పండువగా జరిగింది. వరుడు శ్రీ రాజరాజేశ్వర స్వామి, వధువు పార్వతి దేవి అమ్మవారిని మేళా తాళలలో చైర్మన్ చాంబర్ ముందు ఏర్పాటుచేసిన ప్రత్యేక కళ్యాణ వేదిక వద్ద వరకు ఎదుర్కొన్నారు. వరుని తరుపున ఆలయ ఈఓ వధువు తరుపున అర్చకులు పెళ్లి పెద్దలుగా వ్యవహరించగా, వరకట్నంగా 551 కోట్లు చెల్లిస్తామన్నారు. కన్యాదాతలుగా ఈశ్వర గారి సురేష్ నాగలక్ష్మి దంపతులు వ్యవహరించారు. అంతకుముందు ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు నమిలకొండ ఉమేష్ శర్మ అధ్వర్యంలో అభిజిత్ లగ్న మూహుర్తమున ఉదయం 10 .55 నిమిషాల నుండి 12.05 నిమిషాల వరకు వేద మంత్రోచ్చారలతో శ్రీ స్వామి వారి కళ్యాణం ఘనంగా జరిపించారు. మరో వైపు శ్రీ స్వామి వారి కళ్యాణం జరుగుతుండగా శివ పార్వతులు ఒకరిపై ఒకరు తలంబ్రాలు పోసుకోని శివుడిని పెళ్లాడినట్లు స్మరించుకున్నారు.శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి వారల దివ్య కళ్యాణ మహొత్సవం కు శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం తరుపున ఆలయ ఈవో వినోద్ , మున్సిపల్ కమిషనర్ అన్వేష్, అధికారులు మున్సిపల్ ఆఫీస్ నుండి మేళా తాళల మధ్య ఆలయంకు చేరుకుని స్వామి వారల కళ్యాణంకు పట్టు వస్త్రాలు సమర్పించారు. శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి వారల దివ్య కళ్యాణం తిలకించడానికి రాష్ట్రం నలుమూలల నుండి వేలాది గా భక్తులు శివపార్వుతులు తరలివచ్చారు. దీంతో రాజన్న ఆలయంతో పాటు ఆలయ పరిసరాలు భక్తులతో నిండిపోయింది. దాదాపు 2 గంటల పాటు జరిగిన కళ్యాణాన్ని భక్తులు అసక్తిగా తిలకించారు. ప్రధానంగా కళ్యాణం జరిగేటప్పుడు శివ పార్వతులు చేతి లో త్రిశూలాను కదలిస్తూ, ఒకరిపై ఒకరు తలంబ్రాలు పోసుకుని తమ భక్తి పారవశ్యాన్ని చాటుకున్నారు.

# పెరిగిన కరువు భత్యం ఏప్రిల్ ఒకటి నుండి అమలు చేయాలి

### - తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేందర్ డిమాండ్

సిరిసిల్ల టౌన్ మార్చి 17 (తెలంగాణ పత్రిక)రాష్ట్రంలో బీడీ కార్మికులకు పెరిగిన కరువు భత్యం వెంటనే చెల్లించాలని తెలంగాణ ప్రగతి శీల బీడీ వర్కర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం నరేందర్ డిమాండ్ చేశారు. సిరిసిల్లలో సోమవారం విలేకరులతో జిల్లా ప్రధాన కార్యదర్శి జిందం రాంప్రసాద్, జిల్లా నాయకులు కస్తూరి రాధా, జి రాజవ్వ, ఓ లక్ష్మి, గంగా జాల, లక్ష్మి ఈ. మల్లయ్య , ఎస్ కమలాకర్, ఎస్ కనకయ్య లతో కలిసి మాట్లాడారు. 1994లో బీడీ కార్మిక సంఘం, బీడీ యజమానుల సంఘం మధ్యన వేయి బీడీలకు వినిమయ ధరల సూచి ప్రకారం ప్రతి పాయింట్ కు పది పైసల చొప్పున కరువు భత్యం చెల్లించాలని ఒప్పందం కుదిరినట్లు వెల్లడించారు. దీని ప్రకారం 2024 జనవరి నుండి 2024 డిసెంబర్ వరకు, వినిమయ ధరల సూచి 1809. నుంచి 19 13 పాయింట్లకు పెరిగిందన్నారు. దీని ప్రకారం కరోబత్యం రూ. 10:40 పైసలకు పెరుగుతుందన్నారు. అదనంగా కరువు భత్యం ఉన్న కూలీ రేట్ పై రూ.10:40 పైసలు 1- 4- 2025 నుండి అమలులోకి వస్తుందన్నారు. పెరిగిన కరువు భత్యం, బోనస్ 8. 33%, సంవత్సరాది సెలవులతో కూడిన వేతనం ఐదు శాతం, జాతీయ, పండగల సెలవులతో కూడిన రెండు శాతం వేతనం, ప్రస్తుతం వేయి బీడీలకు పొందుతున్న కనీస వేతనం రేటును కలుపుకొని, వేయి బీడీలకు మొత్తం కూలీ రేటు రూ. 261. 97 పైసలు చెల్లించాలని అన్నారు. ఒప్పందం ప్రకారం నెలసరి జీతాల ఉద్యోగులకు ప్రస్తుతం పెరిగిన డిఏ రూ. 10:40 పైసలు, ప్రస్తుతం పొందుతున్న నెల జీతం పై రూ. 312, పెరిగినట్లు తెలిపారు. బీడీ ప్యాకర్లకు ప్రతిరోజు చేస్తున్న ప్యాకింగ్ పై రూ. 10:40 పైసలు పెరిగినట్లు తెలిపారు. పెరిగిన కరువు భత్యం వివిధ రకాల బీడీ ప్యాకింగ్ కలిగిన లక్ష బీడీ ప్యాకింగ్ కు, కరువు భత్యం పెరుగుదల ఎంత అనేది నిర్ణయించి ఇస్తారని తెలిపారు. పెరిగిన కరువు భత్యం రాష్ట్రంలోని సిరిసిల్ల,




కరీంనగర్, జగిత్యాల, సిద్దిపేట్, మెదక్, ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, వరంగల్ జిల్లాలో ఉన్న 7 లక్షల మంది బీడీ కార్మికులకు ప్రయోజనం చేకూరుతుందని వెల్లడించారు. పెరిగిన కరువు భత్యం రాష్ట్రంలోని బీడీ కార్మికులు, ప్యాకర్లు, నెలసరి జీతాల ఉద్యోగులు, ఐక్యంగా ఉండి అమలు చేసుకోవాలని కోరారు.

# దళితుల జనాభాకు అనుకూలంగా రాష్ట్రబడ్జెట్లో కేటాయింపులు చేయాలి

కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 17: సోమవారం రోజున కరీంనగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవన్ లో( %ఐనూూ%) దళిత హక్కుల పోరాట సమితి జిల్లాఅధ్యక్షులుబోయిని తిరుపతి అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా డిహెచ్ పిఎస్ జాతీయ కౌన్సిల్ మెంబర్ బోయిని అశోక్రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి లక్ష్మణ్ హాజరై వారు మాట్లాడుతూ దళితుల అభ్యున్నతికి ఆర్థికంగా వారు నిలదొక్కుకునేందుకు అవసరమైన కార్యచరణ రూపొందించింది అమలు చేయాలని పెరిగిన జనాభాకు అనుకూలంగా బడ్జెట్ పెంచాలని రౌండ్ టేబుల్ సమావేశం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ సంక్షేమం పేరిట గడిచిన ఏడు దశాబ్దాలుగా అనేక పథకాలు ప్రవేశపెట్టి ఎంతో గొప్పగా అమలు చేస్తున్నట్లు చెప్పినప్పటికీ ఈ వర్గాల్లో వెనులుబాటుతనం పేదరికం పోలేదు ఇప్పటికీ సమాజంలో అత్యంత పేదరికం అనుభవించేవారు దళితులే అనే విషయం నిర్విధాంశం రిజర్వేషన్లు ప్రత్యేక చట్టాలు ప్రత్యేక నిధులు సబ్ ప్లాన్ తదితర సదుపాయాలు సౌకర్యాలు కల్పించమని చెబుతున్నప్పటికీ వారి బతుకులు మౌలికమైన మార్పు రావడం లేదు ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని తెలంగాణ ప్రభుత్వం దళితుల విద్యాసామాజిక వికాసం తో పాటు ఆర్థికంగా వారు నిలదొక్కుకునేందుకు అవసరమైన కార్యచరణ రూపొందించిందని తెలిపారు.సమాజంలో అత్యంత వెనుకబడిన వర్గాలైన దళితులకు జనాభా నిష్పత్తి ప్రకారం నిధులు కేటాయించాలి కాంగ్రెస్ ప్రభుత్వం దళితుల అభివృద్ధి కోసం ఎన్నికల వాగ్దానమైన ఈ బడ్జెట్లో తగిన నిధులను కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. సామాజికంగా ఇంకా వెనుకబడి ఉన్న దళితుల సామాజిక వర్గం 75 సంవత్సరాల స్వాతంత్ర భారత దేశంలో విద్యా ఉపాధి అవకాశాలలో వెనుకబాటుతనాన్ని ఎదుర్కొంటున్నారు. ప్రైవేటు రంగాల్లో రిజర్వేషన్లను అమలు చేయడం మూలంగా దళితులు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఉపయోగపడుతుంది. ఎస్సీ అభ్యున్నతి కోసం స్పెషల్ సెంట్రల్ అసిస్టెన్సీ సబ్ ప్లాన్లు అమలు చేయాలి ప్రజాస్వామ్యం ఒకానొక ప్రభుత్వ రూపం కారాదు అది కచ్చితంగా సమాజ రూపం కావాలి అన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాటలు పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయి ఈ నేపథ్యంలోనే బొపాల్ డిక్లరేషన్ లో పాలు పంచుకున్న దళిత మేధావులు ప్రజాస్వామ్యం ఉండాలంటే ప్రజాస్వామిక సమాజం ఉండాలన్న డాక్టర్ అంబేద్కర్ మాటలపై విశ్వాసాన్ని ప్రకటించారు భోపాల్ డిక్లరేషన్ అమలు కోసం దళిత ఆదివాసి జనుల విముక్తి కోసం నిజాయితీగా ఉద్యమం నిర్మిద్దాం మరింత త్యాగం మరింత ఉద్యమం మరింత పోరాటం మరింత ఐక్యతను మనందరం కలిసికట్టుగా ప్రదర్శించాలని బోయిని అశోక్, తాళ్లపల్లి లక్ష్మణ్ లు అన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశం లో డిఎల్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్వాడి సుదర్శన్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కొంపల్లి సాగర్,డిహెచ్ పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు



నక్క మల్లేశం, కొలిపాక వినోద్, రఘు మరియు పెద్దెల్లి శేఖర్,కనకం దేవిడ్, యుగంధర్, నరేష్ తదితర ప్రజాసంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది

# గవర్నర్ ను కలిసిన ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ మల్క కొమరయ్య

### - టీచర్ల సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి

కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 17:కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ టీచర్స్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య సోమవారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్ ) రాష్ట్ర అధ్యక్షుడు హన్మంత రావు, ప్రధాన కార్యదర్శి నవాత్ సురేశ్ తో కలిసి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కలిశారు. ఎమ్మెల్సీగా విజయం సాధించిన తర్వాత తొలిసారిగా బొకే ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మల్క కొమరయ్య గవర్నర్ కు విద్యారంగ, టీచర్ల సమస్యలు విన్నవించారు. రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి కేటాయింపులు పెంచేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని, టీచర్ల పెండింగ్ సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలని కోరారు. రెండు రోజుల్లో సభలో బడ్జెట్ ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో కోఠారి కమిషన్ నివేదిక ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. డీఎస్సీ %-%2003 ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెమో



57 ప్రకారం ఓపీఎస్ విధానాన్ని అమలు చేయాలని, మెరుగైన ఫిట్ మెంట్ తో పీఆర్సీ, కేజీబీవీ, యూఆర్ఎస్, సమగ్ర శిక్ష ఉద్యోగులకు మినిమం టైమ్ స్కేల్, పెండింగ్ లో ఉన్న ఐదు డీఏలు, బిల్లులను ప్రభుత్వం వెంటనే క్లియర్ చేసేలా ఆదేశించాలని కోరారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు కింద వేతనాలు, హెల్త్ కార్డులు, పదోన్నతులు అందేలా చూడాలని విన్నవించారు. వర్సిటీల్లో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ పోస్టుల భర్తీ జరిగేలా చూడాలని, జీవో 317 బాధితులకు న్యాయం చేయాలని కోరారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్ లు, ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేసేలా సర్కారును ఆదేశించాలని ఎమ్మెల్సీ మల్క కొమరయ్య గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కోరారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు తపస్ రాష్ట్ర బాధ్యులు గవర్నర్ ను కలిశారు.

# అల్లీ పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హాల్ టికెట్లు పంపిణీ





రాయికల్ మార్చి 17(తెలంగాణ ప్రతిక): జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని అల్లీపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అల్లీపూర్ నందు పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు ఎం.శ్రీనివాస్ హాల్ టికెట్లు పంపిణీ చేశారు. అనంతరం.మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ అనే సూక్తిని నిజం చేస్తూ తల్లి తండ్రి ఆశీర్వచనంతో ఉపాధ్యాయుల సూచన మేరకు పదవ తరగతి విద్యార్థులు ఉన్నతంగా విద్యాభ్యాసం పూర్తి చేసుకుని పదవ తరగతి పరీక్షలకు హాజరవుతూ వారు పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి గ్రామానికి, వారి తల్లిదండ్రులకి, పాఠశాలకి మంచి పేరును తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాల మధ్యాహ్న భోజన కార్మికులకు, అటెండర్ కు పదవ తరగతి విద్యార్థులు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో 71 మంది విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్ గౌడ్, రవికుమార్, రాజేందర్, రతిలాల్, వసంతరావు, లక్ష్మి, రాజశేఖర్, ఆనంద్ రజిత రాజన్న బాలమురళి, మహేష్, జీవన్ రెడ్డి, శంకరయ్య, కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం..


### - గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 18 ఫిర్యాదులు స్వీకరణ:జిల్లా ఎస్పీ మహేష్. బి.గితే ఐపీఎస్..



సిరిసిల్ల, మార్చి 17,(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్. బి.గితే ఐపీఎస్.,తెలిపారు. సోమవారం రోజున నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 18 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# అయ్యప్ప దేవాలయ నూతన కమిటీ ఎన్నిక

మెట్టుపల్లి , మార్చి, 17 ( తెలంగాణ పత్రిక )మెట్టుపల్లి అయ్యప్ప దేవాలయం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది.అయ్యప్ప ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఆశీస్సులతో నూతన కార్యానిర్వాహక అధ్యక్షులుగా గంగుల వివేక్, నూతన అధ్యక్షులుగా దోమ్మటి ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షులుగా అంకం భరత్ కుమార్ .కార్యదర్శిగా ఉ జాగిరి శ్రీనివాస్ ,సహాయ కార్యదర్శిగా చిలమంతుల శివ ,కోశాధికారిగా బండారి మారుతి,,కార్యవర్గ సభ్యులు బుర్ర ప్రసాద్ గౌడ్, డాక్టర్ లక్ష్మణ్ ,వాల్కోట్ నరేష్, శివ శ్రీనివాస్, నత్తి నరసయ్య, చేపూరి రాము, దేవనపల్లి గణేష్ ,నారోజు కిరణ్, చెట్ల పెల్లి దేవేందర్ గౌడ్ ,మణిదీప్, పుల్ల చిన్నయ్య గౌడ్ ,బి శరత్ రావు ప్రత్యేకహెూనీతులు మంత్రి అంజయ్య గురుస్వామి, కోట బుచ్చి గంగాధర్ ,కూన గోవర్ధన్, కొమిరెడ్డి తిరుపతిరెడ్డి, మహాజన్ నర్సింలు ఏకగ్రీవంగా ఎన్నికైనారు .వీరిని మాజీ ఎమ్మెల్యే


మెటుపల్లి అయ్యప్ప దేవాలయం. మెట్టుపల్లి.

విద్యాసాగర్ రావు అభినందించారు. తమను ఎన్నికకు సహకరించిన వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు కు కృతజ్ఞతలు తెలిపారు.

# వీణవంకలో ఇఫ్తార్ విందుకు హాజరైన ప్రణవ్ బాబు..





తెలంగాణ పత్రిక ప్రతినిధి,వీణవంక,మార్చి 17.వీణవంక మండల కేంద్రంలో ఆదివారం సాయంత్రం మాజీ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి సాహెబ్ హుస్సేన్ ఏర్పాటుచేసిన, ఇఫ్తార్ విందుకు, హుజురాబాద్ కాంగ్రెస్ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో, కాంగ్రెస్ నాయకులు తో కలిసి సంతోషంగా పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తెలంగాణలో జరుపుకోవాలని రంజాన్ అతిపెద్ద పండుగ అని, ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో నెల రోజులు కఠిన నియమాలతో ఉపవాస దీక్షలో ఉంటూ, అల్లాను భక్తిశ్రద్ధలతో నిత్యం ప్రార్థిస్తూ ఉంటారని, కులమతలకుఅతీతంగా హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు కలిసికట్టుగా పండుగలను ఆనందంగా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం కుల పెద్దలు, మత గురువులు, ప్రవక్తలు,మండల అధ్యక్షులు రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎండి సాహెబ్ హుస్సేన్, నల్లకొండల్ రెడ్డి, మాజీ సర్పంచులు చిన్నాల ఐలయ్య యాదవ్, గంగాడి తిరుపతిరెడ్డి,కాంగ్రెస్ యువ నాయకులు కొమ్మిడి రాకేష్ రెడ్డి, కాంగ్రెస్ డైరెక్టర్లు సతీష్ గౌడ్, శ్రీపతి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పత్తి సమ్మిరెడ్డి, రాంగోపాల్ రెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

# విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టిన కారు తప్పిన పెను ప్రమాదం

మల్లాపూర్ మార్చి 17 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలంలోని వి.వి.రాపేట గ్రామ శివారులో రాత్రి గొర్రెపల్లి నుండి వేంపల్లి వైపు వస్తున్న కారు అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టింది దానితో కారు ముందు భాగం మరియు వెనుక భాగం నుజ్జు నుజ్జు అయింది. కారులో ఐదుగురు క్షతగాత్రులు ఉన్నారు.. అందరు కూడా స్వల్ప గాయాలతో బయటపడ్డారు. కారు విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టడం వల్ల దాదాపు రెండు గంటలు విద్యుత్ అంతరాయం ఏర్పడింది. కారులో ప్రయాణిస్తున్న వారు గొర్రెపల్లి గ్రామానికి చెందిన యువకులుగా గుర్తించారు. త్రుటిలో పెను ప్రమాదం తప్పడం వల్ల గ్రామ ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. సంఘటన స్థలాన్ని ఎస్ఐ రాజు మరియు సిబ్బంది పరిశీలించారు



# రాజన్న ఆలయ పార్కింగ్ స్థలంలో భక్తులకు అన్నదానం ఈవో

వేములవాడ,మార్చి,17, తెలంగాణ పత్రిక వేములవాడ రాజన్న ఆలయంలో శివ కళ్యాణం కి అధిక సంఖ్యలో భక్తులు వస్తారని ఆలయ ఈవో వినోద్ కుమార్ భక్తులకు అన్నప్రసాదాన్ని ఏర్పాటు చేశారు. దీంతో కళ్యాణం పూర్తయిన తర్వాత ఆలయ పార్కింగ్ స్థలంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించి. ఆకలి దప్పికలు తీర్చుకున్నారు. కన్నుల పండుగగా శివ కళ్యాణం జరిగిందని భక్తులు సంతోషం వ్యక్తం చేస్తూ తెలిపారు. ఆలయం భక్తులతో సందడిగా మారింది. సుమారు 50వేల మంది భక్తజనం కోసం అన్నదానం ఏర్పాటు చేసిన్నట్లు ఈఓ వినోద్ మీడియాకు తెలిపారు.



# యువత క్రీడల పట్ల ఆసక్తి చూపాలి..

### - క్రీడల వల్లనే శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం
### - జిల్లా యూత్ ఆఫీసర్ ఎం వెంకట రాంబాబు


సిరిసిల్ల, మార్చి 17,(తెలంగాణ పత్రిక)అగ్రహారం డిగ్రీ కళాశాల మైదానంలో నెహ్రూ యువ కేంద్ర మరియు బీసీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడ పోటీలను నెహ్రూ యువ కేంద్ర ఉమ్మడి కరీంనగర్ జిల్లా యూత్ ఆఫీసర్ ఎం వెంకట రాంబాబు చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం తను క్రీడాకారుల ఉద్దేశించి వారు మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా క్రీడల పట్ల ఆసక్తి చూపి శరీరద్రుడత్వాన్ని మానసిక స్థితిని మెరుగుపరచుకోవడానికి చాలా ఉపయోగపడుతుందని ప్రభుత్వాలు కూడా దానికి అనుకూలంగా యువతను ప్రోత్సహించడానికి అనేక క్రీడ కార్యక్రమాలు నిర్వహిస్తూ యువతను ప్రోత్సహిస్తుంది. కానీ నేటి యువతరం దానివైపు ఎక్కువగా ఆసక్తి చూపినట్టు కనిపించడం లేదు ఇది కొంత సమాజానికి మంచిది కాదని మనం బాగుంటే



సమాజానికి మన వంతు ఉపయోగపడే మంచి కార్యక్రమాలు చేయాలని అందులో యువత భాగస్వాములు కావాలని కోరుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో బీసీ యూత్ అధ్యక్షుడు పూసాల సంతోష్ తెలంగాణ పత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గూడ రమేష్ రెడ్డి, ముద్దంగుల అంజయ్య , నెహ్రూ యువ కేంద్ర వాలంటరీ స్వామి కుమార్ ,పూసాల వినయ్, పోతర్ల వంశి, పూసాల వినయ్, బూర వేణు, చేర్ల మహేష్, సత్తన్న తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం






### - లింగన్నపేట ప్రభుత్వ పాఠశాలలో

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 17రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేట లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 9వ తరగతి విద్యార్థులచే 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో 10వ తరగతి విద్యార్థులు తాము పాఠశాలలో గడిపిన జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ, తమకు విద్య నేర్పిన గురువుల యొక్క సూచనల పాటిస్తూ ఎక్కువ మార్కులు తెచ్చుకొని పాఠశాల పేరు నిలబెడుతామన్నారు . పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగారాం మాట్లాడుతూ విద్యార్థుల బాగా చదువుకొని పదవ తరగతి పరీక్షలలో మంచి మార్కులు సాధించాలని తెలిపారు.ఉపాధ్యాయులందరూ విద్యార్థులకు మంచి మాటలు చెప్పి, క్రమశిక్షణతో పై చదువులు చదివి, జీవితంలో ఉన్నత స్థాయిలో ఉండాలి అన్నారు పాఠశాలలో పిల్లలు ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు

# ప్రభుత్వపాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు రైటింగ్ పాడ్స్ పెన్నుల పంపిణీ

### - చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్

కోడిమ్యాల మార్చి 17.తెలంగాణ పత్రికకొడిమ్యాల్ మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ లో చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పరీక్షలు మొదలవుతున్న సందర్భంగా వారికి ఉచితంగా రైటింగ్ పరీక్ష ప్యాడ్లు,పెన్నులను బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొడిమ్యాల మండలంలో వివిధ గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు 272 రైటింగ్ ప్యాడ్స్ అందివ్వడం జరుగుతుందని తెలిపారు. పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఎటువంటి భయాందోళనలకు గురి కాకుండా ప్రశాంతగా వ్రాయడంతో పాటు మంచి మార్కులు సాధించాలని




ఆకాంక్షించారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళన లేకుండా పదవ తరగతిలో మంచి మార్కులు సాధించి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు విద్యార్థులందరూ అంకితభావంతో చదవాలని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని గ్రామానికి మండలానికి మరియు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు.

# సమయపాలన పాటించని ఇసుక రవాణా దారులు

### - అధికారులు నిఘా పెట్టాలి
### - మాల మహానాడు జిల్లా అధికార ప్రతినిధి పిట్ల రఘు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 17రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రనికి చెందిన మాల మహానాడు జిల్లా అధికార ప్రతినిధి పిట్ల రఘు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తూ సాయంత్రం సమయం ఆరు గంటలు కావస్తున్న ఇసుక తరలింపు ఇంకా కొనసాగుతున్నదాని అట్టి వాహనాలను పట్టించుకొనే నాథుడు లేదని అన్నారు అధికారులు ఇచ్చిన సమయం సాయంత్రం నాలుగు గంటల వరకే రవాణా చేయాల్సి ఉ ండగా అధికారులు పర్యవేక్షణ లోపం వల్ల ఇసుక తరలింపు చేస్తున్న వాహనదారులు సమయపాలన పాటించడం



లేదన్నారు అధికారులు వాహనదారులను పట్టించు కోకపోవడంతోనే ఇసుక రవాణా దారులు రెచ్చిపోతున్నారని తక్షణమే ఇసుక రవాణా చేస్తున్న వాహానా దారులు సమయపాలన పాటించేలాగా అధికారులు నిఘా పెట్టాలని రఘు కోరారు

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# సీతారామ దేవాలయ నూతన ఉత్సాహ కమిటీ



కోరుట్ల తెలంగాణ పత్రిక మార్చి 17. సీతారామ దేవాలయ కమిటీ కోరుట్ల వారు శ్రీ రామనవమి ఉత్సవాల్ని జరుపుటై కొత్తగా ఉత్సవ కమిటీలను ఈరోజు ఏర్పాటు చేయడం జరిగింది శ్రీరామనవమి నవరాత్రులు ప్రతిరోజు ఒక కళ్యాణం తో మరియు హెూమాలతో నిర్ణయించడానికి కమిటీ సభ్యులు నిర్ణయం తీసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సీతారామ దేవాలయ చైర్మన్ మురళి, మరియు రవి కటకం సునీల్ రాములు శివ సాయి కృష్ణ లక్ష్మీనారాయణ మరియు శ్రీరామసేన పాల్గొని కొత్త కమిటీ సభ్యులు జక్కుల ప్రసాద్ పీసరి అనిల్ వోడ్నాల రామారావు కృష్ణ రవి ఇంకా పారాయణ కమిటీ సభ్యులు గా మాటలను మరియు శ్రీరామ యువసేన ఎంచుకోవడం జరిగింది.

# బీసీలకు అండదండ కాంగ్రెస్ ప్రభుత్వం..

**- బీసీలకు 42% రిజర్వేషన్ల ఆమోదం సువర్ణ అక్షరాలతో లికించ దగ్గ రోజు..**
**- కామారెడ్డి డిక్లరేషన్ కు కట్టుబడే బీసీ బిల్లు**
**- సీఎం రేవంత్ రెడ్డి సాహసోపేతంగా వ్యవహరించడం అభినందనీయం ..**
**- ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు..**
**- బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టడం చారిత్రాత్మకం..**
**- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు హర్షం**

కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 17:బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ అంశాల్లో 42% రిజర్వేషన్లు కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బిల్లును శాసన సభ ఏకగ్రీవంగా ఆమోదించడం సువర్ణ అక్షరాలతో లిఖించ దగ్గ రోజు అని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయ అంశాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం లభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల పక్షపాతిగా వ్యవహరిస్తున్నదని ఇందుకు నిదర్శనం ఈ బిల్లు ఆమోదం లభించడమేనని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించి బీసీల లెక్క తేల్చింది కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలిపారు. అనేక ఏళ్ల నుంచి బీసీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు కోసం సాహసోపేతంగా వ్యవహరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. దేశ చరిత్రలో మొదటిసారిగా స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు , విద్యా ఉద్యోగ అవకాశాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రెండు బిల్లులు ప్రవేశపెట్టి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చారిత్రాత్మకంగా నిలిచారని చెప్పారు.. ఇందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ కు వెలిచాల రాజేందర్ రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బడుగుల కోసం పార్టీలకు అతీతంగా ఒక్కటవడం అభినందనీయమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి అన్ని పార్టీల నేతలు సహకరించారని తెలిపారు. దేశంలో 50% రిజర్వేషన్లు మించొద్దనే నిబంధన ఉందని, దానిపై పార్లమెంటులో రాజ్యాంగ సవరణ అవస రమని ముఖ్యమంత్రి తెలిపారని పేర్కొన్నారు. కులగనన సర్వే వల్ల తెలంగాణలో బీసీల లెక్క తేలిందని, రాష్ట్రం లో 56.36% మంది బీసీలు ఉన్నారని చెప్పారు. వారికి 42% రిజర్వేషన్లు ఇచ్చేందుకే ఈరోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిల్లును ప్రవేశపెట్టారని తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీ బిల్లును కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో పెట్టిందని, ఈ ప్రక్రియను గత ఏడాది ఫిబ్రవరి 4 నుంచి ఈ ఏడాది ఫిబ్రవరి 4వ తేదీ వరకు పూర్తి చేసిందని రాజేందర్ రావు చెప్పారు. ఇందుకోసం ప్రతి ఏటా ఫిబ్రవరి 4న రాష్ట్రంలో సోషల్ జస్టిస్ దే నిర్వహించేలా ముఖ్యమంత్రి ఆదేశాలు ఇవ్వడం అభినందనీయమని వెలిచాల రాజేందర్ రావ్ పేర్కొన్నారు.



# శ్రీ సత్యనారాయణ స్వామి హుండీ లెక్కింపు

తెలంగాణ పత్రిక మార్చి 17 దండేపల్లి మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలంలోని గూడెం శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థాన 88 రోజుల హుండీ లెక్కించగా రూపాయలు 7.15.865=00 లు రాబడి వచ్చినవి ఈ కార్యక్రమంలో కార్య నిర్వహణ అధికారి సంకటాల శ్రీనివాస్ దేవస్థాన పర్యవేక్షకులు సహాయ కమిషనర్ ఎన్ నవీన్ పోలీస్ సిబ్బంది భరత్ శర్మ అర్చకులు దేవస్థానం సిబ్బంది సత్యనారాయణ స్వామి దేవస్థానం సేవ సమితి సిబ్బంది పాల్గొన్నారు,,



# "రాజీవ్ యువవికాసం" కోసం దరఖాస్తుల స్వీకరణ

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-మార్చి 17:- గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయం ద్వారా ఒక ప్రకటనలో నిర్మల్ జిల్లా లోని షెడ్యూల్డ్ గిరిజన తెగలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాల ద్వారా ఆర్థిక పురోగతి పెంపోదించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన "రాజీవ్ యువ వికాసం పథకం" ప్రకటించింది. ఈ పథకం క్రింద గిరిజన నిరుద్యోగులకు స్వయం ఉపాధి పథకాలు అందించడానికి ప్రణాళికను ఆమోదించింది. కాబట్టి నిర్మల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న అర్హత మరియు ఆసక్తి కల గిరిజన నిరుద్యోగులు ఓ.బి.ఎం.ఎం.ఎస్ కి వెబ్సైట్ ద్వారా దరఖాస్తులు నమోదు చేసుకోవచ్చును. అర్హతా ప్రమాణాలు, పథకాలు మరియు ఇతర వివరాలు ప్రభుత్వ వెబ్సైట్ లో పొందుపరచ బడినవి. ఈ నమోదు ప్రక్రియ తేది. 17.03.2025 నుండి 05.04.2025 వరకు అందుబాటులో ఉంటుందన్నారు. మరిన్ని వివరాల కొరకు జిల్లాలోని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి (టీటీడీఓ) కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

# ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలి

**-డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు**

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-మార్చి 17:- ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలని డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు అన్నారు. మామడ మండలం కమల్ కోట్ గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విజయ్ కుమార్ రెడ్డి, నరేష్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు సోమవారం స్కూల్ బ్యాగులు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయికి ఎదిగిన తర్వాత మరొకరికి సహాయం అందించాలని కోరారు. విజయ్ కుమార్ ఎటువంటి లాభాపేక్ష లేకుండా పెద్ద మనసుతో ముందుకు వచ్చి విద్యార్థులకు సహాయం అందచేయడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచి లక్ష్యాలను పెట్టుకొని కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయికి చేరాలన్నారు. పాఠశాలలో అదనపు గదులు వంటగది నిర్మాణానికి నిధులు కేటాయించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు , డీసీసీ అధ్యక్షులకు వినతి పత్రం అందజేశారు. సంబంధిత మంత్రితో మాట్లాడి మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు భుజంగా శ్రీనివాస్ రెడ్డి , మాజీ ఎంపీపీ జైసింగ్ , ఏఎంసీ వైస్ చైర్మన్ ఈటల శ్రీనివాస్ , కర్ణాకర్ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ ఏనుగు లింగారెడ్డి ,మాజీ ఎంపీపీ వకీల్, పాడాల శ్రీనివాస్ కాళగిరి గంగారెడ్డి , కాళగిరి నరేష్ రెడ్డి , నల్ల లింగ రెడ్డి ,భోజన్న, అన్వర్, సల్కం శేఖర్, మంగు లింగన్న , రఫీ, ఉమేష్ రెడ్డి , సిరాజ్, తదితరులు పాల్గొన్నారు.





# పశు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి





**- ఏఎంసీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్**
**- భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో కారేగాంలో పశువైద్య శిబిరం ఏర్పాటు**

నిర్మల్ జిల్లా ముధోల్ (లోకేశ్వరం) మార్చి 17 తెలంగాణ పత్రిక: భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ముధోల్ మండలంలోని కారేగాం గ్రామంలో పశు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ సిందే ఆనందరావు పటేల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత పశువైద్య శిబిరాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పాడి రైతులకు ప్రభుత్వం సబ్సిడీ ద్వారా పశువులను సరఫరా చేయాలని జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్కను కోరడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా వేసవికాలం దృష్ట్యా పాడి రైతులకు పశుదాన సరఫరా చేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పశువుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని పశువులు ఆరోగ్యంగా ఉంటేనే పాడి రైతులు లాభాలు పొందుతారని అన్నారు. అనంతరం పశు వైద్యాధికారి రవీందర్ పశువులకు నట్టల నివారణ, వ్యాధి నిరోధక టీకాలు, గర్భకోశ వ్యాధులకు సంబంధించి పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామనాథ్ నాయక్, ఎన్ఎస్యూఐ ముధోల్ మండల అధ్యక్షులు శశి కుమార్, చంద్రమోహన్ రెడ్డి, గంగారెడ్డి, నర్సారెడ్డి, సుధాకర్ మరియు పాడి రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ బెట్టింగ్ యాప్స్ లలో బెట్టింగ్ లకు పాల్పడినా, ఆన్‌లైన్ గేమింగ్ యాప్ లలో గేమ్స్ ఆడినా, ప్రోత్సాహించిన చట్టరిత్య చర్యలు తప్పవు

**- ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ కి అలవాటు పడి యువత ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు-జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల**

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-మర్చి 17:- యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్‌లకు అలవాటు పడి, సైబర్ మోసగాళ్ళు పన్నిన ఉచ్చులో పడి, డబ్బులు కోల్పోయి అప్పులపాలై, ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని, అక్రమ బెట్టింగ్ యాప్స్ లలో బెట్టింగ్ లకు పాల్పడిన, ఆన్‌లైన్ గేమింగ్ యాప్ లలో గేమ్స్ ఆడిన, ప్రోత్సాహించిన అట్టి వ్యక్తులపై చట్టరిత్య చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ పత్రిక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పి పత్రిక ప్రకటన జారి చేసారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చన్న భ్రమలో యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్స్ లకు బానిసలుగా మరి, అప్పులపాలపై ప్రాణాలకు మీదకు తెచ్చుకుంటున్నారని, అన్నారు. ఆన్లైన్ బెట్టింగ్, గేమ్స్ కట్టడికి జిల్లా పోలీస్ శాఖ ఆధునిక సాంకేతికతను వినియోగించుకొని ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, అక్రమ బెట్టింగ్ యాప్స్ లలో బెట్టింగ్ లకు పాల్పడినా, ఆన్‌లైన్ గేమింగ్ యాప్ లలో గేమ్స్ ఆడినా, ప్రోత్సాహించిన చట్ట పరమైన చర్యలు తప్పవని ఎస్పీ తెలియజేసారు. ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్ ల నిర్వహకులు సూచనల మేరకే ఆపరేట్ చేయబడతాయని, బెట్టింగ్ యాప్ లలో డబ్బులు పెట్టుబడిగా పెట్టి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దన్నారు. ఆన్‌లైన్ గేమింగ్ మాటున ప్రమాదకర మాల్ వేర్ ఉందని, ఫెక్ లింక్స్ తో వ్యక్తి గత సమాచారం, అకౌంట్ వివరాలు సైబర్ నేరగాళ్ల చేతిలోకి వెళ్ళే అవకాశం ఉన్నందని, గేమింగ్ యాప్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లా ప్రజలు, యువత అప్రమత్తంగా ఉండి, మీ చుట్టూ ప్రక్కల ఇటువంటి కార్యకలాపాలు జరుగుతున్నట్లు గుర్తిస్తే వెంటనే 100 డైల్ లేదా మీ సమీప పోలీసు స్టేషన్ నందు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.




# ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి...

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**
**- గ్రామాలలో త్రాగు నీటి సమస్య లేకుండా చూడాలి**

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-మార్చి 17:- సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. రైతు రుణమాఫీ, విద్య, వైద్యం, వ్యవసాయం, పింఛన్లు, ధరణి, భూ సమస్యలు, డబుల్ బెడ్ రూమ్, రైతు రుణమాఫీ వంటి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు తమ అర్జీలను సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులను నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు, సీఎం ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈరోజు ప్రజావాణిలో వివిధ శాఖలకు సంబంధించి 86 అర్జీలు వచ్చాయని తెలిపారు. శాఖల వారీగా వచ్చిన దరఖాస్తులను పరిష్కరించినప్పుడు వాటికి సంబంధించిన వివరాలను క్లుప్తంగా రిమార్కుల విభాగంలో పొందుపరుచాలని ఆదేశించారు. దరఖాస్తుదారులకు పరిష్కారానికి సంబంధించిన వివరాలను అందజేయాలన్నారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఎండలు తీవ్రస్థాయిలో ఉన్నందున, జిల్లాలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు. వడదెబ్బతో అనారోగ్యానికి గురై ఆసుపత్రులకు వచ్చే రోగులకు అన్ని రకాల మందులు, సెలైన్ బాటిళ్లు, ఓఆర్ఎస్ పొట్లాలు తగినన్ని అందుబాటులో ఉంచాలన్నారు. మొక్కలు ఎండిపోకుండా ఉండేందుకు ఎప్పటికప్పుడు నీటిని అందించాలన్నారు. జిల్లాలో కొయ్య బొమ్మల తయారీకి ఉపయోగించే పోనికి కర్రను సమకూర్చుకోవడానికి పొనికి వనాన్ని సమర్ధవంతంగా నిర్వహిస్తున్నందుకు డిఆర్డిఓ విజయలక్ష్మి ని కలెక్టర్ అభినందించారు. జిల్లా అధికారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సమకూర్చిన స్టీల్ నీళ్ల సీసాలను కలెక్టర్ అధికారులకు అందించారు. ప్లాస్టిక్ వాడకం తగ్గించడంలో భాగంగా స్టీల్ నీళ్ళ సీసాల వైపు మళ్లిన అధికారులను కలెక్టర్ అభినందించారు. అన్ని కార్యాలయాల్లో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిర్మూలించాలని ఈ కలెక్టర్ సందర్భంగా తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డిఓ రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# రేవంత్ రెడ్డి ప్రభుత్వం హామీల ఎగవేతల, సమాధానాల దాటవేతల ప్రభుత్వం

**- బీజేపీ శాసనసభా కార్యాలయం నుండి బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి**



నిర్మల్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక మార్చి 16:- రేవంత్ రెడ్డి ప్రభుత్వం హామీల ఎగవేతల, సమాధానాల దాటవేతల ప్రభుత్వం. రేవంత్ ది ఏకపాత్రాభినయం నిన్న అసెంబ్లీలో చూశాం. రేవంత్ కాలేజీ రోజుల్లో ఇలాంటి ఏకపాత్రాభినయం చేసినట్టున్నాడు. నేను గవర్నర్ ప్రసంగంపై ప్రశ్నిస్తే ఎక్కడా సమాధానం చెప్పకుండా దాటవేశారు. జవాబులు చెప్పకుండా కేవలం ఎదురుదాడి చేయడమే కనిపించింది. పస లేని, మ్యాటర్ లేని ఏకాపాత్రాభినయం మాత్రమె రేవంత్ చేశారు. శాసనసభలో 6 గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పిస్తానని రేవంత్ హామీ ఇచ్చారు. ఏ హామీలు గెలిపించాయో.. ఆ గ్యారెంటిలకే చట్టబద్ధత లేకుండా పోయింది. సభ ఇంకా కొనసాగుతోంది. 6 గ్యారెంటీలు, ఇచ్చిన హామీలు, అభివృద్ధి అంశాలపై చర్చకు సిద్ధమా..? తెలంగాణ ప్రజలకు ముఖం చూపించలేని దుస్థితిలో రేవంత్ సర్కార్ ఉంది. అభివృద్ధిని ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయా? ఇంకా ఎవరైనా అడ్డుకుంటున్నారా అనేది చెప్పాలి. రుణమాఫీ పూర్తిచేశామని గవర్నర్ తో అబద్ధాలు చెప్పించారు. నిర్మల్ లో ఏ గ్రామానికి వెళ్లినా సరే.. రుణమాఫీ పూర్తి అయిందని నిరూపిస్తే ఎంతటి శిక్షకైనా నేను సిద్ధమే.. మేనిఫెస్టోలో పెట్టని ఫ్యూచర్ సిటీ, కొడంగల్ డెవలప్ మెంట్, మూసీ ప్రక్షాళన, హైడ్రా అంశాలను ఎందుకు ఎత్తుకున్నారు. లంకె బిందెల కోసమా..? మీ ఆస్థాన గుత్తేదారుల ప్రాజెక్టులకు రీ ఎస్టిమేషన్ వేసి ఇస్తున్న మీకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని తెలియదా..? వారి జేబులు నింపే శ్రద్ధ పేదలకు మంచి చేసేందుకు పట్టింపు లేదా..! కాంగ్రెస్, బీఆర్ఎస్ డూప్ ఫైట్ చేస్తున్నాయి. బీఆర్ఎస్ నేతను సభ నుంచి బహిష్కరించి దానిపై చర్చ డైవర్ట్ చేస్తున్నారు. మీ మధ్య మ్యాచ్ ఫిక్సింగ్ జరగలేదంటే ఎలా..? కేటీఆర్ దుబాయ్ లో ఏం చేశాడో రికార్డులు ఉన్నాయన్నారు.. వాటిని బయట పెట్టి చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు..!? కాళేశ్వరం అవినీతి, ధరణి, ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా రేస్ అంశాలపై చర్యలేవి..? కేసీఆర్ అవినీతి చేసిన లక్షల కోట్లను ఎందుకు వెనక్కి తేలేకపోతున్నారు. కేసీఆర్ అవినీతి సొమ్మును తెస్తారని ప్రజలంతా ఎదురు చూస్తున్నారు. కేసీఆర్ కుటుంబ సభ్యులను అరెస్ట్ చేస్తా.. బొక్కలో వేస్తానన్నారు ఏమైంది..? మీ మంత్రి పొంగులేటి బాంబులు పేలుతాయన్నారు.. అవన్నీ తుస్సు బాంబులయ్యాయి. ఎన్నికల ముందు కేసీఆర్ కుటుంబంపై రేవంత్ చేసిన అవినీతి ఆరోపణలను ఎప్పటి వరకు బయట పెడతారో డేట్ చెప్పాలి. మళ్ళీ నేనే ముఖ్యమంత్రి అవుతానని రేవంత్ చిట్ చాట్ లో చెప్పారట..! అంటే ఆయనకు నమ్మకం లేక అలా చెప్పారేమో. మంత్రులు ఆయన్ను ప్రశాంతంగా ఉండనివ్వడంలేదని ఇక్కడే అర్థమవుతోంది. మరో ఐదేండ్లు కాదు.. ఈ ఐదేండ్లు ఉంటారో సరిగ్గా చూసుకోండి. రేవంత్ కు ఈ బట్టలు ఊడదీసే ఫాంటసీ ఏంటో?.. ఏం చూద్దామని ఇలా అంటున్నాడో..!? చట్ట సభల్లో ఒక ముఖ్యమంత్రి మాట్లాడే భాషేనా ఇది. రేవంత్ కేసీఆర్ లాగా మారారు. గతంలో జానారెడ్డిని పెద్దలు అంటూ చివరకు ఇంటికి పంపించారు. నాకు మహేశ్వర్ రెడ్డి మంచి మిత్రుడు అని సీఎం చేసిన వ్యాఖ్యలు కూడా అలాంటివే ముందు రేవంత్ ఆయన పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులను సరిగ్గా కాపాడుకోమ్మను రేవంత్ రెడ్డి..! హామీల ఎగవేతల, సమాధానాల దాటవేతల ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి స్కూల్, కాలేజ్ రోజుల్లో ఛాంపియన్ అనుకుంటా ఏకపాత్రాభినయంలో%ా% అందుకే నిన్న అసెంబ్లీలో ఏకబిగిన రెండు గంటల పాటు వివిధ అంశాలపై ఏకపాత్రాభినయాన్ని రక్తి కట్టించారు. గవర్నర్ ప్రసంగంపై జరిగిన చర్చలో నేను లేవనెత్తిన అంశాలకు మాత్రం సమాధానం చెప్పకుండా దాటవేశారు. అందుకు ఆయన ప్రసంగాన్ని ఏకపాత్రాభినయం అని విమర్శించాల్సి వస్తోంది. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఎగవేతల ముఖ్యమంత్రిగా రికార్డు సాధిస్తున్న రేవంత్ రెడ్డి.. నిన్న గవర్నర్ ప్రసంగంపై జరిగిన చర్చలో మేము లేవనెత్తిన అంశాలకు సమాధానాలు చెప్పకుండా దాటవేసారు. అందుకే రేవంత్ రెడ్డి.. హామీల ఎగవేతల, సమాధానాల దాటవేతల ముఖ్యమంత్రి. గవర్నర్ ప్రసంగంలో ప్రభుత్వానికి నిబద్ధత ఉందని చెప్పుకున్నారు. మరి ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించడంలో నిబద్ధత ఏదీ..! కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో అభయ హస్తము పేరుతో ఆరు గ్యారంటీల కార్డును ప్రధాన హామీగా ఇచ్చింది. కాంగ్రెస్ ముఖ్య నేతలు అంతా ఈ ఆరు గ్యారంటీలను బాండ్ పేపర్ల రూపంలో ప్రజలకు ఇచ్చి ఎన్నికల్లో విస్తృత ప్రచారం కల్పించారు. ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించే ఫైల్ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన రోజే సంతకమైతే చేశారు. చట్టం చేస్తామని 2023 డిసెంబరులో జరిగిన తొలి అసెంబ్లీ సెషన్సులోనే ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. కానీ ఇప్పటికీ చట్టబద్ధత కల్పించలేదు. ఆరు గ్యారంటీలకు ఎందుకు చట్టబద్ధత కల్పించలేకపోయారు. ఎప్పుడు కల్పిస్తారనే అంశాన్నే నేను ప్రశ్నించాను. కానీ, సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పకుండా దాటవేశారు. కాంగ్రెసును గెలిపించిన ఆరు గ్యారంటీలనే విస్మరించడం మోసం కాదా..!? ఈ ఆరు గ్యారంటీలకు సంబంధించి ఉన్న13 హామీలకు గత బడ్జెట్లో అరకొరగా నిధులు కేటాయించారు. అదే అభయహస్తానికి చట్టబద్ధత కల్పించి ఉన్నట్లయితే వాటికి తప్పనిసరిగా నిధులు కేటాయించాల్సి ఉండేది. లేకపోతే కోర్టులో సవాలు చేయడానికి వెసులుబాటు ఉండేది. ప్రభుత్వం ఆ హామీలను అమలు చేయకపోతే, కోర్టు ద్వారా ఆ హామీలను అమలు చేయడానికి వీలుండేది. అందుకే అభయ హస్తానికి చట్టబద్ధత అన్నందుకే జనం కాంగ్రెసుకు ఓట్లు వేసారు. చట్టబద్ధత అంటున్నారు కదా, అమలు చేయకపోతారా అని జనం కాంగ్రెసు నమ్మి ఓటు వేశారు. నమ్మి నానబోస్తే పుచ్చి బుర్రలైనట్టు అన్న సామెత చందంగా ఉంది కాంగ్రెస్ అభయ హస్తం ఆరు గ్యారంటీల కార్డు హామీ ముచ్చట. ఇచ్చిన హామీలు, వాటి అమలుపై ప్రజల మధ్య బహిరంగ చర్చకు సీఎం రేవంత్ రెడ్డి సిద్ధమా..! కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన 420 హామీల్లో రేవంత్ సర్కారు గత 15 నెలల కాలంలో ఎన్ని హామీలను అమలు చేసిందో, మిగిలినవి ఎందుకు అమలు చేయలేకపోయిందనే అనే అంశాన్ని ప్రశ్నించాను. కానీ, సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పకుండా దాటవేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెసును గెలిపించింది%ా% రైతులు, యువత, మహిళలు, పెన్షనుదారులు.. మరి ఈ నాలుగు వర్గాలకు ఇచ్చిన హామీల్లో ఎన్ని అమలు చేసింది, ఎంత మేరకు అమలు చేసిందనే అంశంపై సంబంధిత వర్గాల మధ్య బహిరంగ చర్చకు ముఖ్యమంత్రి, మంత్రులు సిద్ధమా? కాంగ్రెసుకు ఓట్లు వేసి గెలిపించిన నాలుగు వర్గాలను రేవంత్ సర్కారు ఈ 15 నెలల కాలంలో మోసం చేసింది. కాంగ్రెసును గెలిపించిన కీలక వర్గాలకు ఇచ్చిన హామీల అమలుపై అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి సమాధానాలు దాటవేశారు. అసలు వీటిపై చర్చకే కాంగ్రెస్ సర్కార్ సిద్దంగా లేదు. కాంగ్రెస్ హామీల అమలుపై చర్చించేందుకు 15రోజులపాటు అసెంబ్లీని నడపాలని నేను బీఏసీలో డిమాండ్ చేస్తే, సభను నడిపే దమ్ము లేక ప్రభుత్వం వెనకడుగు వేసింది. బడ్జెటును పాసు చేసుకునేందుకు టెక్నికల్ గా సభను నడుపుతున్నారే తప్ప కాంగ్రెస్ సర్కారుకు అసలు ఇచ్చిన హామీలు, ప్రజా సమస్యలపై చర్చించే చిత్తశుద్ధి లేదు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా సీఎం రేవంత్ రెడ్డిని అడ్డుకుంటున్నది ఎవరుకాంగ్రెస్ సర్కారు ప్రజలకు మేలు చేయాలని ప్రయత్నిస్తుంటే ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయనే ధోరణిలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడడం సిగ్గుచేటు. కాంగ్రెస్ హామీలను అమలు చేస్తామంటే ఎవరు అడ్డుపడ్డారో, ఎక్కడ అడ్డుపడ్డారో సీఎం రేవంత్ రెడ్డి చెప్పాలి. రుణమాఫీ సంపూర్ణంగా అమలు చేసామంటున్న ప్రభుత్వ పెద్దలు.. గ్రామాల వారీగా రుణమాఫీ ఎందరికి, ఎంత మేరకు అయిందో వివరాలు బయటపెట్టాలి. కానీ వారికి ఎందుకు రుణమాఫీ కాలేదో కూడా సంజాయిషీ ఇవ్వాలి. రైతుభరోసా గత ఖరీఫ్ సీజనుకు ఎగ్గొట్టింది వాస్తవం కాదా, రైతు భరోసా, రైతు కూలీలకు ఆత్మీయ భరోసా ఎందుకు అమలు చేయడం లేదు. మహిళలకు నెలకు రెండున్నరవేలు ఇస్తామన్న మహాలక్ష్మీ స్కీము అమలుపై, అలాగే నిరుద్యోగులకు నెలకు నాలుగు వేలు ఇస్తామన్న స్కీము అమలుపై రేవంత్ సర్కార్ ఇప్పటి వరకు కనీస కసరత్తు చేయని విషయం వాస్తవం కాదా. విద్యార్థినులకు స్కూటీలు, ఆడబిడ్డల పెళ్లికి తులం బంగారం వంటి హామీలు ఎందుకు అమలవతలేవు. కాంగ్రెస్ సర్కార్ తెస్తామన్న జాబ్ కాలెండర్ ఏమైంది. మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాల భర్తీ ఏమైంది. పెన్షనుదారులకు పెంచుతామన్న పెన్షను మొత్తాన్ని పెంచని విషయం వాస్తవం కాదా. మరి రైతులు, యువత, మహిళలు, పెన్షనుదారులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రతిపక్షాలేవీ అడ్డుపడలేదే... ఇది ఆడలేక మద్దెల ఓడు అన్న చందంగా ఉంది. రేవంత్ రెడ్డికి పాలన చేతకాక విపక్షాలను ఆడిపోసుకునే ఎత్తుగడను అమలు చేస్తున్నారు. రేవంత్ రెడ్డి ప్రజలేమీ అమాయకులు కాదు, ముఖ్యమంత్రి అసమర్ధుడు అని వారికి ఇప్పటికే అర్థమైంది. అందుకే గ్రాడ్యుయేట్ కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెసును ఓడించారు. ప్రతిపక్షాలు ఏ అభివృద్ధిని అడ్డుకున్నాయి ముఖ్యమంత్రి గారూ... మాట్లాడడానికైనా ఓ పద్ధతి ఉండాలి కదా..!! సీఎంగా రేవంత్ రెడ్డి తెలంగాణను బాగు చేస్తానంటే విపక్షాలు అడ్డుకుంటున్నాయని మట్లాడారు. మరి చేసిన అభివృద్ధి ఏంటి, అడ్డుకున్నది ఎవరు. కొడంగల్ లో భూసేకరణ విషయంలో హై కోర్టు స్టే ఇచ్చింది. అంటే ప్రభుత్వం నిబంధనలను పాటించలేదనేగా హై కోర్టు స్టే ఇచ్చింది. హైడ్రా ద్వారా చెరువులను పరిరక్షిస్తానంటూ రేవంత్ బయలు దేరారు. పాతబస్తీలో ఉన్న ఓవైసీ కాలేజీని కూల్చండని మేమే డిమాండ్ చేసాం. కానీ రేవంత్ సర్కార్ భయపడింది. దుర్గం చెరువు బఫర్ జోనులో సీఎం రేవంత్ సోదరుడి ఇళ్లు ఉందన్నారు. మరి దాన్ని ఎందుకు కూల్చలేదు. హైడ్రా ఎందుకు ఆరంభ శూరత్వమైంది. దాన్ని అడ్డుకున్నది ఎవరు. హైడ్రా వల్ల తమ ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చిందని, దానిని సరిచేసుకోవాల్సి ఉన్నదని ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తాజాగా మాట్లాడలేదు.. ఫిరాయింపు ఎమ్మెల్యే దానం నాగేందర్ కూడా హైడ్రా వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తోందని, హైడ్రాను ఆపాలంటూ మాట్లాడలేదా ... అడ్డుకున్నది ఎవరు, మీ నేతలే కదా, అపుడు అనుమతులు ఇచ్చి ఇపుడు కూల్చివేయడం సరికాదన్న హైకోర్టు ... అక్రమ నిర్మాణాలకు అనుమతులిచ్చిన అధికారులపై కేసులు పెట్టాలన్న హైకోర్టు ... మరి ఎందుకు హైకోర్టు సూచనలను పాటించలేదు. మూసీ ప్రక్షాళన ప్రాజెక్టును ఎవరు అడ్డుకున్నరు... తమకు పునరావాసం కల్పించి తమ నివాసాలను కూల్చమనే కదా మూసీ పేదలు కోరింది. మూసీ నదీ ప్రక్షాళన ప్రాజెక్టు అంచనా వ్యయం కేవలం మూడు నెలల్లోనే రూ.50వేల కోట్ల నుంచి రూ. లక్షన్నర కోట్లకు ఎలా పెరిగింది, ఎందుకు పెరిగిందో, దీని వెనకున్న మతలబేంటో ... అసలింతకీ ఈ మూసీ ప్రాజెక్టుకు సంబంధించిన డిపిఆర్ ఉందో లేదో ముఖ్యమంత్రే స్పష్టత ఇవ్వాలి. అంటే బీఆర్ఎస్ హయాంలో కేసిఆర్ కుటుంబానికి కాళేశ్వరం, మిషన్ భగీరథ ప్రాజెక్టులు ఎలా అయితే కామధేనువుగా ఉన్నాయో .... ఇపుడు సిఎం రేవంత్ రెడ్డి మూసీ ప్రక్షాళన ప్రాజెక్టును ఏటిఎంగా మలుచుకునేందుకు ప్లాన్ గీసారు. కేసిఆర్ హాయంలో వేల కోట్లు అవినీతి జరిగినట్టే ఇపుడు రేవంత్ సర్కార్ కూడా వేల కోట్ల అవినీతి కోసం మూసీ ప్రాజక్టు, ఫోర్త్ సిటీ ప్రాజెక్టులను చేపట్టినట్టుగా ఉంది. బీఆర్ఎస్ నేతలతో సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్నదంతా డూప్ ఫైటింగే%ా% దుబాయ్ లోగుట్టు ఎందుకు బయటపెట్టడం లేదు మేం మొదట్నుంచి ఆరోపిస్తున్నట్టుగా కాంగ్రెస్ – బీఆర్ఎస్ ఒక్కటే అని తేలిపోయింది. గులాబీ దొంగలకు రేవంత్ కొమ్ము కాస్తున్నారు. దుబాయ్ నుంచి రికార్డులు తెప్పించామని, ఎవరెవరికి ఎక్కడెక్కడ ఏమున్నాయనే గుట్టంతా రికార్డుల్లో ఉందన్న సీఎం రేవంత్ రెడ్డి.. మరి ఆ గుట్టును ఎప్పుడు రట్టు చేస్తారు . మరిపుడు ఆ వాస్తవాలను బయటపెట్టకుండా ఆపుతున్నది ఎవరు.. దుబాయ్ లో చనిపోయిన టాలివుడ్ ప్రొడ్యూసర్ కేదార్ బీఆర్ఎస్ లీడర్ కేటిఆర్ కు మిత్రుడే, మరి తన మిత్రుడి మరణంపై కేటిఆర్ ఎందుకు స్పందించలేదని గతంలో కూడా (ఫిబ్రవరి 26న) సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ఇదే అంశంపై మళ్లీ నిన్న అసెంబ్లీలో మాట్లాడారు. ఏకంగా సీఎం రేవంత్ రెడ్డినే తన వద్ద అన్ని రికార్డులు ఉన్నాయన్నపుడు బయటపెట్టకుండా ఇలా మాట్లాడితే, దాన్ని బ్లాక్ మెయిల్ అంటారు సీఎం గారు.. మీరు పూర్వాశ్రమంలో చేసిన దందాను ముఖ్యమంత్రి అయ్యాక కూడా కొనసాగిస్తున్నారా.. మీకు దమ్ముంటే దుబాయ్ రికార్డులను బయటపెట్టాలి. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలపై కేసులేవీ..!? కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 15 నెలలవుతున్నా ఇప్పటి వరకు బీఆర్ఎస్ అవినీతి, అక్రమాలపై చర్యలు తీసుకోలేదు. బీఆర్ఎస్ నేతలెవరినీ అరెస్టు చేయలేదు. ఒక్క ఫోన్ ట్యాపింగులో తప్ప మరో దానిపై కేసు కూడా నమోదు కాలేదు. బీఆర్ఎస్ నేతల అవినీతిని కక్కిస్తామన్న రేవంత్ రెడ్డి ఇపుడెందుకు కాలయాపన చేస్తున్నారు. తెరవెనక ఏదో మంత్రాంగం నడుస్తోందనేది సర్వత్రా వ్యక్తమవుతున్న అనుమానం. బీఆర్ఎస్ పాలనలో బీహారీ ఐఏఎస్ లు దోచుకుంటున్నారని ప్రతిపక్షంలో ఉన్నపుడు ఆరోపించిన రేవంత్ రెడ్డి, ఇపుడు సిఎం అయ్యాక గతంలో తాను ప్రస్తావించిన అవినీతి అధికారుల భరతం ఎందుకు పట్టడం లేదు. బీఆర్ఎస్ పాలనలో కీలక శాఖలను పర్యవేక్షించిన ఐదారుగురు సీనియర్ ఐఏఎస్ అధికారులు అక్రమ ఆస్తులు సంపాదించుకున్నారని, వారిపై కేసులు పెట్టకుండా ఉండేందుకు సిఎం రేవంత్ రెడ్డి వారిని బ్లాక్ మెయిలింగ్ చేసి, సెటిల్మెంట్ చేసుకున్నాడనే ఆరోపణలున్నాయి. అంటే రేవంత్ రెడ్డి డాన్ లకే డాన్ గా మారినట్టు అనిపిస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టు, ధరణి పోర్టల్, మిషన్ భగీరథ, విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు, ఫోన్ ట్యాపింగ్ వంటి భారీ అవినీతి, అక్రమాలకు సంబంధించిన కేసులను సిబిఐ విచారణకు ఇవ్వకుండా రేవంత్ సర్కారు వాటిని నీరుగార్చేందుకు ఎందుకు ప్రయత్నిస్తోంది. ఈ స్కాముల్లో దోషులెవరనేది కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికీ తేలుస్తుంది. పరిస్థితి చూస్తుంటే బీఆర్ఎస్ నేతల నుంచి కమిషన్లు తీసుకుని ఈ కేసులన్నింటిని నీరు గార్చాలని చూస్తోందా ... రేవంత్ సర్కారు బ్లాక్ మెయిలింగ్ టాక్టిక్స్ ను వాడుతోందా అనే అనుమానాలు వస్తున్నాయి. వీటిపై సిఎం రేవంత్ రెడ్డి స్పందించాలి. ఎన్నికలకు ముందు హామీ ఇచ్చినట్టుగా రేవంత్ సర్కారు బీఆర్ఎస్ నేతలు చేసిన అవినీతి, అక్రమాల వివరాలను బయటపెట్టాలి. లేదా తాము గతంలో వారిపై అబద్దాలు, అవాస్తవాలతో కూడిన ఛార్జ్ షీట్లు ఇచ్చినట్లు తప్పు ఒప్పుకోవాలి. ఈ రెండూ చేయలేదంటే రేవంత్ రెడ్డి సెటిల్మెంట్ మాస్టర్ అని, కమిషన్ల కింగ్ అని, వసూళ్ల రాజా అని మేం చేస్తున్న ఆరోపణలు కరెక్టే అని రుజువైనట్టే. తెలంగాణ పరిస్థితి పేనం నుంచి జారి పొయిలో పడినట్లుగా ఉంది. గొర్రెలను తినోటోడు పోయి బర్రెలను తినోటోడు వచ్చిండు. దొంగల పాలన పోయి గజదొంగల పాలన వచ్చింది.రేవంత్ రెడ్డీ మళ్లీ రెండో దఫానా... అసలు ఆయన ఫుల్ టర్మ్ కాదు కదా హాఫ్ టర్మ్ కూడా కొనసాగరు. రెండో టర్మ్ కూడా తానే సీఎం అని రేవంత్ రెడ్డి మీడియాతో చిట్ చాట్ చేసాడు. ఈ విషయాన్ని ఆయన కెమరాల ముందు చెప్పడానికి భయపడి చిట్ చాట్ చేసారంటేనే, ఆయనలో ఎక్కడో తన సీఎం కుర్చీ కిందకు నీళ్లు వస్తున్నాయని కలవరపడుతన్నట్టుగా ఉంది. రేవంత్ రెడ్డి రెండో టర్మ్ కాదు, అసలు ఫుల్ టర్మ్ ఐదేళ్లు పాటు రేవంత్ రెడ్డికి సీఎం పదవి ఉండదు. అసలాయన హాఫ్ టర్మ్ సిఎంగా కూడా కొనసాగడం డౌటే. ఇప్పటికే కలహాల క్యాబినెట్, కరప్షన్ క్యాబినెట్ అని ముద్రపడిన సర్కారు ఇమేజ్ ను ఎలా కాపాడాలా అని పార్టీ వ్యవహారాల ఇంఛార్జీ మీనాక్షి నటరాజన్ కసరత్తు చేస్తున్నారు. ఆమె ఇచ్చే రిపోర్టు ప్రకారం మరి కొద్ది నెలల్లో సీఎం మార్పు ఖాయం. అసలామే తెలంగాణకు వచ్చిందే మిషన్ సిఎం ఛేంజ్ అనే టాస్క్ పై అని నేను గతంలోనే చెప్పాను. భవిష్యత్తులో జరిగేది కూడా అదే అని అన్నారు.

## చెన్నూర్ కొత్త సీఐ గా బాధ్యతలు స్వీకరించిన దేవేందర్ రావు





చెన్నూర్ /మార్చి 17(తెలంగాణ పత్రిక):ఇటీవలే మల్టీ జోన్ 1 పరిధి బదిలీల్లో భాగంగా హైదరాబాద్ ఇంటిలిజెన్స్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న పోలినేని దేవేందర్ రావు బదిలీలో వచ్చి సోమవారం రోజున చెన్నూరు సీఐగా భాద్యతలు స్వీకరించారు. ఆయనకు వివిధ రాజకీయ పార్టీ నాయకులు, స్థానికులు శుభా కాంక్షలు తెలియజేశారు. ఇటీవలే సీఐగా విధులు నిర్వహించిన రవీందర్ బదిలీ వెనుక రాజకీయ ఒత్తిళ్లు, గత కొద్దిరోజులుగా పట్టణంలో జరిగిన కొన్ని కీలక సంఘటనలు, కొన్ని కేసులల్లో ఆయన వ్యవహరించిన తీరు, కొన్ని వర్గాలకు మాత్రమే అనుకూలంగా ఉంటున్న కారణంగానే ఈ బదిలీ జరిగిందని స్థానికులు గుసగుసలు ఆడుకుంటున్నారు. నేడు బాధ్యతలు చేపట్టిన దేవేందర్ రావు ఇంటెలిజెన్స్ విభాగంలో పనిచేసిన అనుభవంతో పాటు చెన్నూర్‌లో శాంతి, భద్రతల పరిరక్షణతో పాటు నేరాల నియంత్రణ, అక్రమ దందాలు, గంజాయి వంటి మత్తు పదార్థాలపై ఉక్కుపాదం మోపుతామని సీఐ దేవేందర్ పేర్కొనగా, ఆయన రాక చెన్నూర్ ప్రజానీకంలో ఎలాంటి ప్రభావం చూపిస్తుందో చూడాలంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చు 17 ( తెలంగాణ పత్రిక ) టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేకర్ నాచారం డివిజన్లోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలలో పదవ తరగతి చదువుతూ ఈ నెల 21వ తారీఖున జరగబోయే పరీక్షలకు పరీక్ష సామాగ్రిని ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా విద్యార్థులందరికీ ఎగ్జామ్ పాడ్ పెన్ను పెన్సిల్ షార్ప్నర్ రబ్బర్ స్కేల్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇందిరా స్కూల్ ప్రిన్సిపల్ అప్సర్ బారాసా నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది


## చిలకేశ్వర ఆలయ పునర్నిర్మాణానికి స్లాబు కు ఆర్థిక సహాయం, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చ్ 17 ( తెలంగాణ పత్రిక )హరిహర క్షేత్రం శ్రీ చిలుకశ్వేర అంజనేయు స్వామి శ్రీ గాయత్రి దేవాలయం చిల్కానగర్ శివాలయం పున్నరునిర్మాణం పనుల్లో భాగంగా ముఖ్యమైన కార్యం మొదటి అంతస్తు స్లాబ్ తర్వలో వేయడం జరుగుతుంది. స్లాబ్ నిర్మాణంకోసం అవసరమైన రెడీమిక్స్ కాంక్రీట్ ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఇస్తామని హామీ ఇచ్చారు. అలాగే స్లాబ్ కోరకు అవసరమైన స్టీల్ ను చిల్కానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ఇస్తామని చెప్పారు. అందులో భాగంగా నిన్న ఎమ్మెల్యే మనిషి వంశీ బన్నాల ప్రవీణ్ వచ్చి సెంట్రగ్ స్లాబ్ పనులు పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఆలయకమిటీ అధ్యక్షులు దాసరి కృష్ణ, కమిటీ సభ్యులు గోనె అంజయ్య, ఆడెపు అంజయ్య, కావాలి నర్సింహ్మా, బొమ్మ రమేష్, సిక్కరి కృష్ణ, గుర్రాల మల్లేష్ ఉన్నారు.

## హరి హర క్షేత్రం, చిలుకానగర్ శ్రీ చిలుకశ్వేర అంజనేయ గాయత్రి మాత దేవాలయం ఆర్థిక సహాయం





**- అందించిన నలంద పాఠశాల యాజమాన్యం,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చి 17 ( తెలంగాణ పత్రిక)చిల్కానగర్ శివాలయం పునః నిర్మాణానికి చిల్కానగర్ వాస్తవ్యులు ,శ్రీ నలంద పాఠశాల యజమానులు పూస విజయలక్ష్మి అశోక్ రూ||లు 5,01,116/- (రూ||లు ఐదు లక్షల ఒక వేయి నూట పదహార్లు) విరాళం ప్రకటించారు, అందులో భాగంగా ఈరోజు రూ//లు 1,00,000 (రూ||లు ఒక లక్ష) ఆలయకమిటీ సభ్యులకు అందజేశారు,ఈ సందర్భంగా వారికి కమిటీ ఆధ్వర్యంలో భగవంతుని మంగళ శాసనాలతో పాటు, దంపతులను శాలువతో సన్మానించడం జరిగింది.,ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారి కుటుంబ సభ్యుల దాతృత్వానికి ధన్యవాదాలు తెలియచేస్తూ, ఆ పరమేశ్వరుడు వారికి, వారి కుటుంబ సభ్యులకు ఆయురారోగ్యాలను మరియు అష్టైశ్వర్యాలను ప్రసాదించాలని కోరుకుంటున్నాము,ఆలయకమిటీ అధ్యక్షులు దాసరి కృష్ణ శంబు ప్రసాద్,కోశాధికారి పంతంగి అమృత్ రావు, దేవసాని బాలచందర్ జల్లి మోహన్,దేవాలయ అర్చకులు ఉదయ్ కుమార్ శర్మ,గోనె అంజయ్య పాల్వంచ విఠ్ఠల్, సంగి స్వామి యాదవ్, బోడ విద్యాసాగర్ , షామీర్పేట చంద్రయ్య, ఆర్ బాలరామ్ కావాలి నర్సింహ్మా,సకినాల ప్రసాద్ పెండం నాగార్జున,బాలమని , సుల్తాన్ జగన్నాథం,తదితరులు ఉన్నారు.

## బిజెపి సీనియర్ నాయకులు రేవెల్లి రాజు జన్మదిన వేడుకలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి /ఉప్పల్ మార్చ్ 17 (తెలంగాణ పత్రిక ) ఉప్పల్ నియోజకవర్గం బిజెపి సీనియర్ నాయకులు బిజెపి యూత్ మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ రేవల్లి రాజు జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి, రెవిల్లి రాజు నివాసంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు,ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు మారినేని ఫణిందర్, బిజెపి సీనియర్ నాయకులు తీగ విట్టల్ రావు ముదిరాజ్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, దువ్వల రమేష్, రాయల్ బాబు, ఆడపు రమేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా రేవెల్లి రాజు మాట్లాడుతూ, పనిచేసే కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని, మరినేని ఫణిందర్ కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు

## పట్లోళ్ల కార్తిక్ రెడ్డిని కలిసిన రాచమల్ల జయసింహ.




రాజేంద్రనగర్ ప్రతినిధి,మార్చి 17,తెలంగాణ పత్రిక..రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ అసెంబ్లీ బిఆర్ ఎస్ పార్టీ ఇంచార్జి పట్లోళ్ల కార్తిక్ రెడ్డి ని గత ఎన్నికల్లో బిఎస్పీ పార్టీ నుండి ఎమ్మెల్యే గా పోటీ చేసి ఆ తర్వాత బిఆరెస్ పార్టీ లో చేరిన రాచమల్ల జయసింహ, మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్బంగా కార్తిక్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం పార్టీ బలోపేతం కోసం అందరూ కలిసి పని చేయ్యాలని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గెలుపుకోసం పనిచేసి విజయం సాధించాలని పార్టీ అన్నివిధాలుగా నాయకులకు కార్యకర్తలకు తోడుగా ఉంటుందని తెలిపారు. జయసింహ రాచమల్ల మాట్లాడుతూ కార్తిక్ రెడ్డి నాయకత్వంలో పని చెయ్యటానికి అన్ని విధాలుగా సిద్ధంగా ఉంటామని రాజేంద్రనగర్ నియోజకవర్గానికి ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాబోయే ఎమ్మెల్యే కార్తిక్ రెడ్డి నని అందుకు బిఆరెస్ పార్టీలోని అందరి నాయకులతో కలిసి పని చేస్తామని అన్నారు. కార్తీక్ రెడ్డి ని కలిసిన వారిలో పెద్దగండు పవిత్ర సాగర్,చిన్న గుండు భాస్కర్, రాచమల్ల రాజ్ కుమార్, అక్కినగళ్ల సందీప్, గంగాని శ్రావణ్, చిగురు శ్రీకాంత్ ఉన్నారు.

## ఉప్పల్ డివిజన్ అధ్యక్షుడిగా మారినేని ఫణిందర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మార్చి 17 ( తెలంగాణ పత్రిక )తెలంగాణ పత్రికకు భారీ స్పందన, గతంలో ఉప్పల్ డివిజన్ అధ్యక్షుడిగా మార్మిని ఫణిందర్ కు జిల్లా ప్రతినిధి వ్రాసిన శీర్షికకు స్పందనగా సోమవారం భారతీయ జనతా పార్టీ ఉప్పల్ డివిజన్ అధ్యక్షుడిగా మార్నేని ఫణిందర్ నియమించినట్లుగా తెలుస్తుంది, గత కొద్ది కాలంగా బిజెపి ఉప్పల్ డివిజన్ అధ్యక్షుల విషయంలో తర్జన మర్జన జరుగుతూ ఎలక్షన్లో జరిగిన కూడా అత్యధిక ఓట్లు వచ్చిన అభ్యర్థిని ప్రకటించకపోవడం శోచనీయం, ఎట్టకేలకు రాష్ట్ర కార్యాలయం ఉప్పల్ డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షునిగా మారినేని నాగేందర్ ను ప్రకటించడం అర్షదాయకం అని బిజెపి కార్యకర్తలు అంటున్నారు, ఈ సందర్భంగా మార్నింగ్ ఫణిందర్ మాట్లాడుతూ సహకరించిన బిజెపి సీనియర్ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు ధన్యవాదాలు తెలియజేశారు,



Bharatiya Janata Party -Telangana

Opp Exhibition Grounds,Nampally,Hyderabad - 01

Mandal Presidents

District : Medchal Malkajgiri Urban

Division presidents of the Medchal Malkajgiri Urban District have been appointed as per the recommendation of the State Election Officer Shri Endala Lakshminarayana, they are mentioned below

| # | Assembly No. & Assembly Name | | # | Mandal/Division | President Name |
|---|---|---|---|---|---|
| 1 | 45 | Qutbullapur | 1 | Quthbullapur Division | Katta Srinivas Kumar |
| 2 | 47 | Uppal | 1 | Chilukanagar Division | Datha Sai |
| | | | 2 | Uppal Division | Phanindra |

Date: 15-3-2025

T.Achary
(District Election Officer)

# గోనే స్వామి ఇంటిని కూల్చివేసిన ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకోవాలి ఆ కుటుంబానికి న్యాయం చేయాలి

### - జే.రాజు సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి

నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–మార్చి 17:– ఖానాపూర్ మండలంలోని రంగాపేట్ కొత్తగూడెంలో గోనె స్వామి, గోనె స్వామి కూతురు గోనె మల్లీశ్వరి కుటుంబ గుడిసెను కూల్చిన ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకోవాలని, కుటుంబానికి న్యాయం చేయాలని సిపిఐ (ఎంఎల్ )న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా కలెక్టరేట్ ఎదుట సమస్య పరిష్కరించేంతవరకు నిరవధిక ధర్నా కొనసాగుతుంది. ఈ సందర్భంగా, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి జె. రాజు, మాట్లాడుతూ ఖానాపూర్ మండలంలో రంగాపేట్ కొత్తగూడెంలో దాదాపు 40 కుటుంబాలు తరతరాలుగా భూ పోరాటం ద్వారా సాధించుకున్న స్థలంలో గోనె స్వామి,కూతురు గోనె మల్లేశ్వరి ఇంటికి, గ్రామ పంచాయతీలో 2005 నుండి 2009 వరకు ఇంటి ట్యాక్స్ చెల్లించడం జరిగింది. మరియు గత కాంగ్రెస్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం హయంలో 2008లో ఇందిరమ్మ ఇల్లు కూడా మంజూరు అయి,12 వేల రూ మంజూరు అయింది. పునాది, కొంత గోడ లేపి అప్పటినుండి నివాసముంటున్నారు. వీరితోపాటు 14 మందికి ఇందిరమ్మ ఇండ్లు కూడా మంజూరైనవి. ప్రభుత్వం కరెంటు, మంచినీళ్లు, రోడ్డు సౌకర్యాలు కూడా ఏర్పాటు చేసింది. ఈ గుడిసెను తేదీ 5.3.2025 నాడు ఎఫ్ఆర్ఓ పేరు మీద రెండు నోటీసులు అనగా 16.1.2025, 12.02.2025 తేదీలతో రెండు నోటీసులు ఇచ్చి ఏడవ తేదీ నాడు, ఇంటిని (గుడిసె)ను అక్రమంగా, దౌర్జన్యంగా కూల్చి వేసినారు. వీరికి ఈ ఇల్లు తప్ప ఎటువంటి భూమి కానీ, ఇల్లుకానీ లేకపోవడంతో ఏడో తేదీ నుండి నేటి వరకు ఎర్రటి ఎండలో రోడ్డుమీద గోనే స్వామి కుటుంబం ముసలవ్వ, చిన్నపిల్లలతో నివాసం ఉంటున్నారు. స్థానిక ఫారెస్ట్ అధికారులు కొంతమంది చోట లీడర్ల మాయ మాటలు విని ఒక నిరుపేద కుటుంబాన్ని లక్ష్యం చేసుకుని దుర్మార్గంగ వ్యవహరించడం సిగ్గుచేటు. రాజ్యాంగం కల్పించిన జీవించే హక్కును కాలరాయడం ఎంత వరకుసమంజసం అని ప్రశ్నించారు. ఎఫ్.ఆర్.ఓ చర్య వల్ల రోడ్డుమీద పాములు, తేళ్ళ మధ్య భయభ్రాంతులతో జీవిస్తున్న గోన స్వామి కుటుంబానికి ఏమైనా హాని జరిగితే ఖానాపూర్ ఎఫ్ఆర్ఓ బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. అనంతరం కలెక్టర్ కి వినతిపత్రం సమర్పించారు. డీ.ఎఫ్.ఓ తో చర్చించి పరిష్కారం చేస్తామని కల్లెక్టర్ హామీ ఇచ్చారు. రోడ్డు మీద జీవిస్తున్న



కుటుంబం కి హామీ ఇవ్వడం కాదని, తక్షణమే పరిష్కరించాలని,అప్పటివరకు ధర్నా కొనసాగుతుందని పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఖానాపూర్ డివిజన్ కార్యదర్శి సునారికారి రాజేష్, జిల్లా నాయకులు సింగరి వెంకటేష్, ఖానాపూర్ డివిజన్ నాయకులు దుర్గం లింగన్న, గూట్ల ప్రసాద్, గోనె స్వామి, గోగు శేఖర్, రేగుల గంగన్న, మచ్చ కైలాస్, మాన్క శ్రీనివాస్, గోగు భూమక్క, గూట్ల రజిత, నైతం లింగు బాయి, తదితరులు పాల్గొన్నారు.

# ఐపిఎల్-2025 క్రికెట్ పోటీలకు సర్వం సిద్ధం...

### - అభిమానులకు అసౌకర్యం కలగకుండా క్రికెట్ మ్యాచ్ ల నిర్వహణకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు, సీపీ సుధీర్ బాబు ఐపిఎస్
### - 21 వరకు ఉప్పల్ రాజీవ్ గాంధీ స్టేడియంలో 9 ఐపీఎల్ మ్యాచ్లను నిర్వహణ,


మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చి 17 ( తెలంగాణ పత్రిక )ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో త్వరలో జరగనున్న 18వ ఎడిషన్ టాటా ఐపీఎల్ 2025 క్రికెట్ పోటీల నిర్వహణకు సంబంధించిన భద్రతా ఏర్పాట్ల గురించి రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఐపిఎస్ నేరేడ్ మెట్ లోని రాచకొండ కార్యాలయంలో డీసీపీలు, ఏసిపిలు, హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధులు, ఉప్పల్ స్టేడియం అధికారులు మరియు సన్ రైజర్స్ టీమ్ ప్రతినిధులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ సుధీర్ బాబు ఐపీఎస్ మాట్లాడుతూ, రాచకొండ కమిషనరేట్ పరిధిలో జరగనున్న మ్యాచ్ ల నిర్వహణకు అవసరమైన అన్ని రకాల సెక్యూరిటీ పరమైన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. భద్రతాపరమైన ఉల్లంఘనలకు మరియు అవాంఛనీయ సంఘటనలకు అవకాశం ఇచ్చే ల్యాప్ టాప్ లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, అగ్గిపెట్టెలు, పదునైన వస్తువులు, బయట నుంచి తెచ్చే తినుబండారాలు, వాటర్ బాటిల్స్ వంటి వాటిని స్టేడియంలోనికి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించ కూడదని అధికారులను ఆదేశించారు. భారీ సంఖ్యలో క్రికెట్ అభిమానులు హాజరయ్యే అవకాశం ఉండటం వల్ల ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని, కార్లు మరియు ద్విచక్ర వాహనాలకు విశాలమైన పార్కింగ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. సాధారణ వాహనదారుల రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా, ఉప్పల్ ప్రధాన రహదారి మీద ట్రాఫిక్ జామ్ ఏర్పడకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. స్టేడియం చుట్టూ దాదాపు 450 సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయనున్నట్లు, వాటి ద్వారా స్టేడియం పరిసరాలను ఎలక్ట్రానిక్ నిఘా నీడలో ఉంచనున్నట్లు, ప్రతీ ఒక్కరి కదలికలూ సీసీటీవీ కెమెరాల్లో నిక్షిప్తం అవుతాయని పేర్కొన్నారు. సివిల్, ట్రాఫిక్, రిజర్వ్ పోలీసులు, ఎస్ఓటి వంటి పలు విభాగాల అధికారులు మరియు సిబ్బంది బందోబస్తు విధుల్లో ఉంటారని తెలిపారు. టికెట్ల పంపిణీలో ఎటువంటి గందరగోళం లేకుండా చూడాలని ఐపీఎల్ నిర్వహణ




బృందానికి సూచించారు. స్టేడియం ప్రవేశ మార్గాల్లో అనుమతి లేని వీధి వ్యాపారులను అనుమతించ కూడదని, స్టేడియం లోపల ఆహార పదార్థాలను, శీతల పానీయాలను విక్రయించేవారు ఒకే రకమైన దుస్తులను ధరించాలని సూచించారు. ఈ సమావేశంలో డిసిపి మల్కాజ్ గిరి పద్మజ ఐపిఎస్, డిసిపి క్రైమ్ అరవింద్ బాబు, డిసిపి అడ్మిన్ ఇందిర, డీసీపీ స్పెషల్ బ్రాంచ్ జి.నరసింహారెడ్డి, ట్రాఫిక్ డిసిపి మల్లారెడ్డి, డిసిపి ఎస్ఓటి రమణారెడ్డి, డిసిపి హెడ్ క్వార్టర్ శ్యాంసుందర్, అడిషనల్ డీసీపీలు, ఏసీపీలు, ఐపిఎల్ ప్రతినిధులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ వ్యాధినీ ముందుగానే కనుగొనేందుకు,సాంకేతిక పరిజ్ఞానంతో మరో అడుగు ముందుకు కాంటినెంటల్ హాస్పిటల్..

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, మార్చ్ 17, (తెలంగాణ పత్రిక)వ్యాధి నిర్ధారణ మరియు క్యాన్సర్ దయాగ్నస్టిక్స్లోభారతదేశంలోనేహామొదటి, ఆర్టిఫిషియల్హాఇంటలిజెన్స్ ,ఇంటిగ్రేషన్ ఇంకాడయాగ్నోసిస్ చేయడానికి మరియు క్యాన్సర్ను అంచనా వేయడంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, బాగా ఉపయోగపడుతుంది,అధునాతన సాంకేతిక నైపుణ్యంలో పేరుగాంచిన అంతర్జాతీయ సమస్తహాం ఐ టి, మాయో క్లినిక్, దా నెదర్లాండ్స్, తో కలిసిహాఆర్టిఫిషియల్హాఇంటెలిజెన్స్,అనే సాంకేతిక డయాగ్నోసిస్ పరికరాన్నిహా భారతదేశంలోనేహా మొదటిసారిగా కాంటినెంటల్ హాస్పిటల్, అందుబాటులోకి తెచ్చింది,కాంటినెంటల్ హాస్పిటల్స్ క్లినికల్ క్వాలిటీ, ఫలితాలు మరియు ఉన్నతమైన ప్రమాణాలు మరియు అనేక జాతీయ మరియు అంతర్జాతీయ గుర్తింపులను ఈ సంస్థలు గుర్తించాయి మరియు అందువల్ల ఆసుపత్రిలో వారి ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, సాంకేతిక పరిజ్ఞానాలతో సహకరించాలని నిర్ణయించుకున్నారు. డాక్టర్ గురు ఎన్ రెడ్డి, వ్యవస్థాపకుడు మరియు ఛైర్మన్ గత సంవత్సరం మేము భారతదేశంలోహా కాంటినెంటల్ సెంటర్ ఫర్ ఎర్లీ డిటెక్షన్ ఆఫ్ క్యాన్సర్ అండ్ ట్రీట్మెంట్, మొదటిసారిగా స్థాపించాము మరియు ఈ సంవత్సరం రొమ్ము క్యాన్సర్లు, లాంగ్, ఊపిరితిత్తుల క్యాన్సర్ల యొక్క ప్రారంభ క్యాన్సర్ నిర్ధారణ కోసం ఇమేజింగ్లో, కృత్రిమ మేధస్సు ను స్థాపించాము ప్యాంక్రియాటిక్హాక్యాన్సర్లు.రోగులను క్యాన్సర్లకు అధిక ప్రమాదం అని మేము గుర్తించగలమని లేదా వర్గీకరించగలమని ఆయన అన్నారు. ఇదిహామొదటిసారి మెడిసిన్ చరిత్రలోహాగేమ్ ఛేంజర్,అని ఎబిఎమ్ ప్రారంభ గుర్తింపు నుండి క్యాన్సర్ నుండి వేలాది మందిని కాపాడటానికి సహాయపడుతుంది,సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాలు ఉన్న కాంటినెంటల్హాఆసుపత్రులను కలిగి ఉన్న మా రేడియాలజిస్టులు మా ఐటి సిబ్బందితో పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇంటిగ్రేషన్ను అమలు చేయడంలో శిక్షణ పొందారు మరియు ఇప్పటికే 1500 మందికి పైగా రోగులు క్యాన్సర్ల కోసం ఈ



ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, ఆధారిత ఇమేజింగ్ పరీక్షలను చేయించుకున్నారు, ప్రొఫెసర్ మదన్ పిలుతులా, డీన్, ఐ ఎస్ బి, హైదరాబాద్, అల్ టెక్నాలజీస్ వివిధ రంగాలలో వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని మరియు వైద్యంలో గణనీయమైన ప్రభావాన్ని చూపుతాయనిహాచెప్పారు.నేను డాక్టర్లను అభినందిస్తున్నాను కాంటినెంటల్ హాస్పిటల్స్ ఛైర్మన్ గురు ఎన్ రెడ్డి, కొత్త సాంకేతిక పరిజ్ఞానాలలో ఎల్లప్పుడూ ముందంజలో ఉండటానికి మరియు మా కమ్యూనిటీలకు ఖర్చుతో కూడుకున్న రీతిలో ఎలా సహాయపడుతుందనే దానిపై దృష్టి సారించినందుకు. కాంటినెంటల్ తీసుకున్న కార్యక్రమాలు ప్రపంచంలోని మెడిసిన్ విభాగంలో గేమ్ చేంజర్ గా నిలిచిందని అన్నారు, ఫనింద్ర కే ఎలవర్తి,హామరియు డేటా శాస్త్రాల విభాగం, భారతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (%××రాజ%)బెంగళూరు. ఈ సందర్భంగాహాఆయన కాంటినెంటల్ ఆసుపత్రులకు చెందిన డాక్టర్ గురు ఎన్ రెడ్డిని అభినందించారు, ఇటువంటి ఆధునిక అల్ ఇమేజింగ్ టెక్నాలజీలను అవలంబించి, అలాంటి వాటికి దోహదం చేశారు ప్రసిద్ధ సంస్థలు. అల్ ఇమేజింగ్లో శాస్త్రవేత్తగా మరియు ఈ పనికి దోహదం చేసిన




తరువాత, ఖచ్చితత్వం, లోపం లేని మరియు వ్యక్తి గతీకరించిన .షధాలకు దారితీసే సరైన అల్గారిథమ్లను అభివృద్ధి చేయడం ఎంత కష్టమో వివరించారు. అనేక ప్రపంచ సంస్థలతో కలిసి పనిచేసిన అతను అమలులో ఇబ్బందులను అర్థం చేసుకున్నాడు, కాని డాక్టర్ రెడ్డి, యొక్క చొరవను అభినందించాడు. ఈ సందర్భంగా కాంటినెంటల్ ఆసుపత్రులలో ప్రారంభ క్యాన్సర్ డిటెక్షన్ అండ్ ట్రీట్మెంట్ విభాగం డైరెక్టర్ డాక్టర్ రవీంద్రనాథన్ మాట్లాడుతూ,క్యాన్సర్ను ముందుగానే గుర్తించడానికి మేము సంవత్సరంలో వందలాది మంది రోగులలో ద్రవ బయాప్సీలు చేసాము మరియు ఇప్పుడు ఇమేజింగ్లో మా ఏ ఎల్, సాంకేతికతలు అన్ని సాంప్రదాయిక పద్ధతులకు మించి చాలా ప్రారంభ క్యాన్సర్ గుర్తింపును నిర్ధారణలో రోగులలో భర్తీ చేస్తాయి మరియు అభినందిస్తాయి. ఈ పద్ధతులను డాక్టర్ రెడ్డి మరియు అతని రేడియాలజీ సహచరులు డాక్టర్ సుహాసిని, డాక్టర్ సుధీర్ మరియు డాక్టర్ రుజు దోషి,హాఅద్భుతంగా వివరించారు,హాఐబిడ్హాఇప్పటికే మేము గత రెండు మూడు నెలలుగాహా 1500 మందికి పైగా రోగులను పరీక్షించినట్లు తెలియజేశారు..

# ఎస్సి వర్గీకరణ అయ్యేవరకు గ్రూప్ 1,2,3 ఫలితాలు విడుదల చేయకూడదు..

సంగారెడ్డి జిల్లా,శేరిలింగంపల్లి నియోజకవర్గం, మార్చ్ 17, (తెలంగాణ పత్రిక)ఈ నెల ఆగస్టు ఒకటో తేదీనాడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినట్లు ఎస్సి వర్గీకరణ బిల్లు ఆమోదం పొందే వరకు గ్రూప్ 1, 2,3 ఫలితాలు విడుదల చేయకుండా నిలుపుదల చేయాలనీ మాదిగ నాయకులు డిమాండ్ చేశారు. వర్గీకరణ చేయకుండానే ఫలితాలను విడుదల చేయడాన్ని నిరసిస్తూ సోమవారం రోజు శేరిలింగంపల్లి మండల కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్ ఆర్ పీ ఎస్ రాష్ట్ర నాయకులు గణేష్ మాదిగ మాట్లాడుతూ 35 శాతం ఉన్న మాదిగలకు 9 శాతం రిజర్వేషన్ కల్పించి, కేవలం 15 శాతం ఉన్న మాలలకు 5 శాతం రిజర్వేషన్ ఎలా కల్పిస్తారని, ఇది సబబు కాదని తెలిపారు. 35 శాతం ఉన్న మాదిగలకు 11 శాతం రిజర్వేషన్ అవకాశం కల్పించాలని కోరుతూ, అప్పటివరకు ఈ నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి మండల అధ్యక్షులు నరేష్ మాదిగ, సుధాకర్ రాజేష్, రాజు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి

### -మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గుర్నాథ్ రెడ్డి
### -ఐఎన్టియుసి,ఎస్ డబ్లుయు పట్నం ఆర్టీసీ డిపో కమిటీ ఎన్నిక



ఇబ్రహీంపట్నం,మార్చి 17 (తెలంగాణ పత్రిక):–కార్మికుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గుర్నాథ్ రెడ్డి అన్నారు.కాంగ్రెస్ పార్టీ ట్రేడ్ యూనియన్ కార్పొరేషన్ ఎస్ డబ్లుయు ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపో కమిటీ ఎన్నిక నిర్వహించారు.ఎస్ డబ్లుయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రాజిరెడ్డి,ఐఎన్టియుసి రాష్ట్ర నాయకులు జి అబ్రహం,ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుర్నాథ్ రెడ్డి ల సమక్షంలో సోమవారం ఈ కమిటీ ఎన్నిక నిర్వహించారు.అనంతరం ఆర్టీసీ డిపో ఆవరణలో ఐఎన్టియుసి జండావిష్కరణ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ డిపో కార్మికులకు ఐఎన్టీయూసీ అన్ని విధాలా అండగా ఉంటుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.కార్మికుల సమస్యల పరిష్కారంతోపాటు కార్మిక చట్టాల అమలు కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు పోరాడుతోందని చెప్పారు.ఎస్ డబ్లుయు ఇబ్రహీంపట్నం డిపో గౌరవ అధ్యక్షులుగా ఐఎన్టీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు పాలకుర్ల ఐలేష్ గౌడ్,డిపో అధ్యక్షులుగా ఎండీ సిరాజ్,కార్యదర్శిగా పరమేష్,కోశాధికారిగా బాలకిషన్,మహిళా ఉపాధ్యక్షురాలు ఎస్ కల్పన,సహా కార్యదర్శులుగా పి సునీత,జోనల్ కమిటీ సభ్యులుగా యాదగిరి నియమితులయ్యారు.ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాఘవేందర్,శ్యామ్ లాల్,సొప్పరి రవికుమార్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి...

### - భగత్ సింగ్ కాలనీ కమిటీ అధ్యక్షులు ఎముక జంగయ్య



ఆమనగల్లు మార్చ్ 17 (తెలంగాణ పత్రిక) నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలోని విద్యానగర్ భగత్ సింగ్ కాలనీ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని నూతన కమిటీ అధ్యక్షులు ఎముక జంగయ్య అన్నారు. సోమవారం భగత్ సింగ్ కాలనీ సమస్యల పరిష్కారానికి కాలనీవాసులు అందరు కలిసి సమావేశం నిర్వహించి, నూతన అధ్యక్షుడిని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కాలనీ అధ్యక్షుడు ఎముక జంగయ్య మాట్లాడుతూ కాలనీలో సీసీ కెమెరాల ఏర్పాటు, మిషన్ భగీరథ వాటర్, అండర్ డ్రైనేజ్, రోడ్డు, పార్కుల సుందరీకరణ తదితర సమస్యలు ఉన్నాయని తెలిపారు. ఐక్యమత్యం , అందరి సహకారంతో కాలనీ సమస్యల పరిష్కారం కోసం ప్రజాప్రతినిధుల సహకారంతో ముందుకు సాగడంతో పాటు కాలనీ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతామని ఆయన తెలిపారు. ప్రధాన కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి సమన్వయంతో సమిష్టిగా కృషి చేస్తే అభివృద్ధి పథంలో ముందంజలో ఉండవచ్చని, కల్వకుర్తి పట్టణానికి భగత్ సింగ్ కాలనీ నీ ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దుకునేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా తోడ్పాటు అందించాలని ఆయన కోరారు. కమిటీ ఎన్నిక అనంతరం నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ అధ్యక్ష కార్యదర్శులతో పాటు కార్యవర్గ సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించారు.భగత్ సింగ్ కాలనీ నూతన కమిటీ ఎన్నికభగత్ సింగ్ కాలనీ గౌరవాధ్యక్షులుగా జయప్రసాద్, అధ్యక్షులుగా ఎముక జంగయ్య, ప్రధాన కార్యదర్శిగా గోపాల్, కోశాధికారిగా నాగభూషణ్, ఉపాధ్యక్షులుగా లింగారెడ్డి, జగదీష్, గౌరవ సలహాదారునిగా శంకర్ నాయక్, కార్యదర్శులుగా రాజు,మహేష్, చంద్రశేఖర్, అమర్నాథ్ రెడ్డి, సాయిబాబు, పరిపూర్ణాచారి, లక్ష్మారెడ్డి, సలహాదారులుగా గోపాల్ రెడ్డి, ఏపిఎం శ్రీనివాసులు, సుల్తాన్, ప్రచార కార్యదర్శిగా బాలయ్య, సోషల్ మీడియా ఇంచార్జ్ గా విఐపి శివ, లా ఏ ఆర్డర్ కార్యదర్శిగా గౌతమ్,కార్యవర్గ సభ్యులుగా జోగిరెడ్డి, వెంకట రామకృష్ణ, రాజు, బాలరాజు, చిరంజీవి,తిరుపతయ్య తధితరులు పాల్గొన్నారు

# చిలుక నగర్ డివిజన్ బిజెపి అధ్యక్షునిగా దత్త సాయి

### - రాష్ట్ర బిజెపి కార్యాలయం అధికారికంగా ప్రకటన,
### - పార్టీలో పని చేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు
### - సహకరించిన సీనియర్ నాయకులకు ధన్యవాదాలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చి 17( తెలంగాణ పత్రిక )చిలుక నగర్ డివిజన్ బిజెపి అధ్యక్షులుగా దత్త సాయి ని నియమిస్తూ బిజెపి మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి టి. ఆచారి అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన దత్త సాయి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అధిష్టాన వర్గం డివిజన్ అధ్యక్షునిగా నియమించినందుకు పార్టీ సీనియర్ నాయకులకు, జిల్లా నాయకులకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. డివిజన్లో పార్టీ ప్రతిష్ట కోసం పనిచేస్తానని, అధిష్టాన వర్గం నిర్ణయించే ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అవసరమైన కార్యక్రమాలు చేపడతానన్నారు. గ్రేటర్ ఎన్నికల సమయానికి డివిజన్లో పార్టీని మరింత బలోపేతం చేయడానికి అవసరమైన కార్యక్రమాలు చేపడతానని వెల్లడించారు. పార్టీ కోసం పనిచేసే ప్రతి నాయకుడిని పార్టీ గుర్తిస్తుందని అనడానికి తన నియామకమే ఒక ఉదాహరణ అని పేర్కొన్నారు. డివిజన్లోని అందరి సీనియర్ నాయకులను కలుపుకొని ముందుకు వెళ్తానన్నారు.

# టూరిజం అభివృద్ధి చేయాలి: ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:– టూరిజం అభివృద్ధి చెందాలంటే ఎయిర్పోర్ట్, రీసాట్లు అభివృద్ధి చేయవలసిన అవసరం ఉందని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడారు. శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు వెనుక వైపు ఉమ్మెడ వంటి ప్రముఖ దేవాలయాలు ఉన్నాయన్నారు. ఇక్కడ టెంపుల్ టూరిజం, ఎకో టూరిజం పెడితే అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. ప్రఖ్యాతిగాంచిన సిద్ధుల గుట్టకు నిధులు కేటాయించాలని గతంలోనే కోరామన్నారు.

# సెల్ టవర్ నిర్మాణాన్ని నిలిపేయాలి..



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:– 17 నగరంలోని పెద్ద బజార్ చౌరస్తాలో అనుమతి లేని కట్టడంపై సెల్ టవర్ నిర్మిస్తున్నారని పెద్ద బజార్ వ్యాపార సంఘం ప్రతినిధులు ఆందోళన చేపట్టారు. కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణిలో వారు అదనపు కలెక్టర్ అంకిత్కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా 50వ డివిజన్ కాంగ్రెస్ ఇన్ ఛార్జి అవిన్, తాజా మాజీ కార్పొరేటర్ బట్టు రాఘవేందర్ మాట్లాడారు.జనావాసాల మధ్య సెల్టవర్ నిర్మించడం తగదని.. భవనానికి కూడా ఎటువంటి అనుమతులు లేవని వివరించారు. తక్షణమే ఈ నిర్మాణాన్ని నిలిపివేయించాలని కోరార వినతిపత్రం అందజేసిన వారిలో పెద్ద బజారు వ్యాపారుల సంఘం అధ్యక్షుడు ఆనంద్, ప్రధాన కార్యదర్శి భాస్కర్, విజయ్ సంఘ్వాయి, అజయ్ సంగ్వాయి, మోరేశ్వర్ చంద్రకాంత్, మేక సత్యం, నరేష్, నాగరాజు చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# బోధన్ రూరల్ సీఐ విజయ్ బాబుకు చార్జ్ మెమో



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:– 17క్రమశిక్షణ చర్యలో భాగంగా బోధన్ రూరల్ సీఐ విజయ్ బాబుకు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఛార్జ్ మెమో జారీ చేశారు. ఎడపల్లి పోలీస్ స్టేషన్ పరిధి లోనీ జానకంపేట లక్ష్మీ నరసింహా స్వామి జాతరలో బోయి భాగ్య అనే మహిళపై బోధన్ రూరల్ సీ.ఐ కొట్టినట్లు ఫిర్యాదు మేరకు సోమవారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, స్పందించి బోధన్ రూరల్ సీ.ఐ విజయ్ బాబు పై పూర్తిస్థాయి విచారణ అనంతరం క్రమశిక్షణ చర్యలో భాగంగా ఛార్జ్ మెమో జారీ చేశారు.

# నూతన ఎమ్మెల్సీని కలిసిన డీసీసీ అధ్యక్షుడు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:–17 ఇటీవల ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ గా ఏకగ్రీవంగా ఎన్నికయిన నల్గొండ డీసీసీ అధ్యక్షుడు శంకర్ నాయక్ ను నిజామాబాదు డీసీసీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. సోమవారం హైదరాబాద్ లో మోహన్ రెడ్డి నూతన ఎమ్మెల్సీకి నాయక్ కు శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ వారిని నాయకత్వం గుర్తిస్తుందన్నారు. ఆయనతో పాటు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్య దర్శి జగడం సుమన్ పాల్గొన్నారు.

# కొత్తగా వచ్చిన నిజామాబాద్ పోలీస్ కమిషనర్ న్ మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సోడి కృపాల్ సింగ్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:– 17 ఇటీవలే బదిలీపై నిజామాబాదు కు కొత్తగా వచ్చిన పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ను పి ఆర్.టి.యు తెలంగాణ జిల్లా అధ్యక్షులు సోడి కృపాల్ సింగ్ సోమవారం రోజు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి వారికి స్వాగతం పలికారు. అలాగే ముందస్తు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేయడమైనది.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



ఎల్లారెడ్డి, మార్చ్17(తెలంగాణ పత్రిక):సదాశివనగర్ మండల పరిధిలోని బీసీ కాలనిలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ. ఇరువై ఐదు లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను సోమవారం కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే నిధులు కేటాయించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఇరువై ఐదు లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి గ్రామాల అభివృద్ధికి సహకరిస్తున్నందుకు ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు గ్రామస్తుల తరఫున ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మద్దెల భాగయ్య,మాజీ ఏఎంసి చైర్మెన్రాజేందర్,మాజీఎంపీటీసీబిరయ్య,ఏఎంసిడైరెక్టర్సురేష్,సీనియర్నాయకులుపెసరిసాయిలు,బాలరాజు,రాజయ్య,మహేందర్రెడ్డి,సుధాకర్,దేవదాస్,స్వామి,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 64 ఫిర్యాదులు...



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:– 17ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 64 ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ తో పాటు, ట్రైనీ కలెక్టర్ సంకేత్, జెడ్పీ సీఈవో సాయాగౌడ్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సుంకిని జడ్పీహెచ్ఎస్ విద్యార్థుల విజ్ఞాన విహార యాత్ర





పోతంగల్ తెలంగాణ పత్రిక మార్చ్ 17 పోతంగల్ మండలంలోని సుంకిని జిల్లా పరిషత్ సెకండరీ ఉన్నత పాఠశాల నుండి 6వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులతో కలసి ఉపాధ్యాయులు విజ్ఞాన విహార యాత్రలో పాల్గొని బాసర దేవాలయం, బాసర ఐటీ (ఆర్.యూకేటి) అంకాపూర్ గ్రామాన్ని సందర్శించారు.ఉపాధ్యాయులు అందరూ కలిసి విద్యార్థులకు మార్గదర్శకత్వం అందించారు. విద్యార్థులు బాసర జ్ఞానసరస్వతి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, విద్యాప్రముఖ్యతను వివ రించారు. అనంతరం బాసర ట్రిపుల్ ఐటీ ( ఆర్. జి.యు. కే. టి),క్యాంపస్ను సందర్శించి, విద్యా విధానం, సాంకేతిక అభివృద్ధి గురించి అవగాహన కల్పించారు.అంకాపూర్ గ్రామాన్ని సందర్శించడం ద్వారా గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ సాంకేతికత, ఆధునిక పద్ధతుల గురించి ప్రాముఖ్యమైన సమాచారం తెలుసుకున్నారు. విద్యార్థులు ఈ యాత్ర ద్వారా తమ అభ్యాసంలో కొత్త విషయాలను తెలుసుకోవడంతో పాటు ప్రాక్టికల్ అవగాహన పొందారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ విజ్ఞాన విహార యాత్ర విద్యార్థులకు శాస్త్రీయ, సాంస్కృతిక, సామాజిక విషయాలపై అవగాహన పెంచేలా ఉంటుందని, వారి భవిష్యత్తుకు మేలు కలిగిస్తుందని పేర్కొన్నారు. ఈ యాత్రలో పాల్గొన్న వారు ఉపాధ్యాయులు రవి గంగాధర్ సుధాకర్ సాయి రెడ్డి లావణ్య పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

## ఇంటర్ పరీక్షలు.. 831 మంది గైర్హాజరు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-17 నిజామాబాద్ జిల్లాలో సోమవారం నిర్వహించిన ఇంటర్ మొదటి సంవత్సరం ఫిజిక్స్, ఎకనామిక్స్ పరీక్షకు మొత్తం 831 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని నిజామాబాద్ డి. ఐ. ఈ. ఓ రవికుమార్ తెలిపారు. జిల్లాలో మొత్తం 20,110 మంది విద్యార్థులకు గాను 19,279 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారన్నారు. కాగా, నేటి పరీక్షలు జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా జరిగాయని రవి కుమార్ వివరించారు.

# నిజామాబాద్ మార్కెట్‌లో పసుపుకు ధర తక్కువ..








**సాంగ్లీ వ్యాపారులతో వన్నెల్ (బీ) లో ధర ఎక్కువ ఈ నామ్ తో నష్టపోతున్నమంటున్న పసుపు రైతులు ధర వన్నెల్ (బీ) లో ఎక్కువ ఉంటే మార్కెట్ లో ఉన్న పసుపు అమ్ముదాం మార్కెట్ కమిటీ చైర్మన్, విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-17పసుపు బోర్డు ఏర్పాటుచేసిన ఫలితం లేకుండా పోయిందని రైతులు వాపోతున్నారు. నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ లో పసుపు అమ్మేందుకు నాన తండాలు పడాల్సి వస్తుందని, ఈ నామ్ తో నష్టపోతున్నామని, వ్యాపారస్తులు ఒక్కటై రైతులను మోసం చేస్తున్నారని గత పది రోజుల క్రితం రైతులు రోడ్డెక్కారు. ఎట్టకేలకు మార్కెట్ కమిటీ చైర్మన్, జిల్లా అదనపు కలెక్టర్, మార్కెట్ కమిటీకి సంబంధించిన రాష్ట్ర అధికారి, రైతు సంఘాల నాయకుల, రైతుల ఆధ్వర్యంలో కట్ ఆఫ్ రేట్ కొమ్ముకు రూ.9500 లకు పైన, మండ కు రూ.8000 లకు పైన ధర నిర్ణయించడం జరిగింది. మంచి గ్రేడ్ పసుపు కు 12,239 పైగా నిర్ణయించడం జరిగింది. కానీ పసుపు కు కట్ ఆఫ్ రేట్ ఇంక పెంచాలని రైతులు కోరుతున్నారు.నిజామాబాద్ మార్కెట్ లో అమ్మితే ధర రావటం లేదని, బాల్కొండ మండలం వన్నెల్ (బీ) లో మాత్రం పసుపుకు క్వింటాల్ కు 12 వేల నుంచి 14 వెలు వస్తుందని ఇప్పటికీ 70 నుంచి 80 మంది రైతులు అమ్మరని ఎల్లన్న గారి చిన్న దేవేందర్, సాగర్ రెడ్డి, మైపాల్ రెడ్డి, రాజ్ కుమార్తెలిపారు. ఒకటి రెండు రోజుల్లో డబ్బులు రైతుకు ఇస్తున్నారని, నిజామాబాద్ అమ్మడం ద్వారా రైతులం నష్టపోతున్నామని మార్కెట్ కమిటీ చైర్మన్ కు సోమవారం రైతుల పేర్లు, ధరలు అందజేయడం జరిగింది, ఈ విషయంపై మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, విత్తన అభివృద్ధి శాఖ చైర్మన్ అన్వేష్ రెడ్డి స్పందిస్తూ.. అక్కడ ధర ఎక్కువ రావడానికి గల కారణాలు ఏమిటి?అనే విషయాలను అక్కడికి వచ్చి పరిశీలిస్తామని రైతులకు చెప్పడం జరిగింది. ఏది ఏమైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు మద్దతు ధర ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

11 లకు పైగా కొమ్ముకు కట్ ఆఫ్ రేట్, మండ కు 9500 లకు పైగా ఉండాలని రైతులు కోరుతున్నారు.

## వర్గీకరణ చట్టానికి అసెంబ్లీలో చట్టబద్ధత కల్పించాలి

**- తొమ్మిదవ రోజుకు చేరిన నిరసన దీక్ష.**

పోతంగల్ తెలంగాణ పత్రిక మార్చ్ 17. మండలంలోని ఎమ్మార్పీఎస్ దీక్ష శిబిరాన్ని సందర్శించిన ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కనక ప్రమోద్ ముఖ్య అతిథులుగా పాల్గొని దీక్ష శిబిరాన్ని సందర్శించారు.ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అమలు చెయ్యకుండా ఉద్యోగ నియామకాలు చేపడుతున్న రాష్ట్ర ప్రభుత్వం తీరును నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి సోంపూర్ పోచిరాం మాదిగ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరసన దీక్షలు తొమ్మిదవ రోజుకు చేరాయి. దీక్ష శిబిరాన్ని ఎమ్మార్పీఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు కనక ప్రమోద్ మాదిగ సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ....తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగలను మోసం చేస్తున్నట్లుగా ఉందన్నారు. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును ఒకవైపు స్వాగతిస్తునే ఇంకో వైపు డీఎస్సీ ఫలితాలు విడుదల చెయ్యడం జరిగిందన్నారు.అసెంబ్లీ సమావేశాలలో మార్చ్ 12 న వర్గీకరణ చట్టం తీసుకొస్తామన్నారని గుర్తు చేశారు..మాదిగ సమాజాన్ని మోసం చేస్తే మాదిగలు ప్రభుత్వానికి దూరం అవుతారని హెచ్చరించారు. కొంత మంది మాదిగ జాతి ద్రోహులు చేరి మాదిగ జాతిని అయోమయానికి గురి చేస్తున్నారని ఎద్దేవ చేశారు.. ఈ కార్యక్రమంలో పోతంగల్ ఎమ్మార్పీఎస్ మండల కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

**- జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి**

కామారెడ్డి , మార్చి 17,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)విద్యార్థులు పదో తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని సోమవారం కామారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి అన్నారు. కామారెడ్డి జిల్లాభిక్కనూరు మండలం జంగంపల్లి గ్రామంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయికి రావాలని సూచించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు అండగా ఉంటామని తెలిపారు.



## అరకోరా వేతనాలతో జీవితాలను వెల్లదీస్తున్నాం..

కామారెడ్డి , మార్చి 17,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)కామారెడ్డి జిల్లా రాజంపేట మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయంలోని డిప్యూటీ తహసిల్దార్ కు సోమవారం ఆశా కార్యకర్తలు తమ డిమాండ్లను ప్రభుత్వానికి తెలియజేయాలని వినతి పత్రం సమర్పించారు. ఆశా కార్యకర్తలు మాట్లాడుతూ చాలా సంవత్సరాల నుండి అరకోర వేతనాలతో జీవితాలను వెల్లదీస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించేలా, రూ.18 వేలు నెలసరి వేతనం అందించేలా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. పెద్ద ఎత్తున ఆశలు పాల్గొన్నారు.



## సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాహన

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-17నిజామాబాద్ జిల్లా కేంద్రం లోని ఆరవ టౌన్ పోలిస్ స్టేషన్ ఎస్ఐ ఆదేశాల మేరకు అర్స పల్లి 15 వ డివిజన్ ప్రజలకు సోమవారం అర్స పల్లి గ్రామ అభివృద్ధి కమిటి హల్ ముందు సైబర్ నేరాల గురించి అవగాహన కలిపించమని ఆరవ టౌన్ సిబ్బంది తెలిపారు ఈ సందర్భంగా పోలిస్ సిబ్బంది మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజలను మభ్యపెట్టి మాయమాటలు చెప్పి మీకు లాటరీలో కోటిరూపాయలు తగిలాయి, మీకు లక్కీ డ్రాలో డబ్బులు తగిలాయి, మీ బాబుకు రోడ్డు ప్రమాదాలలో గాయాలు అయ్యాయి. మీ అబ్బాయి గల్ఫ్ లో ఏదో కేసులో ఇరుక్కున్నాడు వాన్ని వదిలేయాలి అంటే ఇంత ఎమోంట్ పంపమని.,మేము సీబీఐ పోలీసులమని వాట్సాప్ పోన్ ద్వార పోన్ చేసినా మెసేజ్ వచ్చినా మీరు భయపడకండి మీరూ డబ్బులు పంపకండి వెంటనే మి సంబంధిత పోలిస్ స్టేషన్ లో పిర్యాదు చేయండి మి పోన్ కు ఓటిపి వచ్చింది చెప్పండి అంటారు మీరు ఓటిపి చెప్పిన వెంటనే మి బ్యాంక్ ఖాతాలో జమ చేసిన సొమ్మంతా కాలి అవుతుంది మీరు ఎవరికి ఎలాంటి ఓటిపిలు చెప్పవద్దు అని తెలిపారు ఎవరైనా ఆశకు పోయి ఓటిపి చెపితే వారి డబ్బు పోయినా వెంటనే సైబర్ క్రైమ్ అన్ లైన్ నంబర్ 1930 కీ పోన్ చెసి వెంటనే కేసు నమోదు చేసు కోవాలనీ తెలిపారు దయచేసి ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా వుండాలని ప్రజలకు సైబర్ నేరాల గురించి అవగాహన కలిపించామని తెలిపారు.




## పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారి

కామారెడ్డి, మార్చి 17,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి):కామారెడ్డి జిల్లా బిబిపేట మండలం కేంద్రంలో రైతులు సాగుచేసిన పంటలను సోమవారం మండల వ్యవసాయ అధికారి నరేంద్ర పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలం అనే దృష్టిలో పెట్టుకొని బోరుబావుల వద్ద ఆరుతడి పంటలు సాగు చేయాలని సూచించారు. రోజురోజుకు బోరు బావుల్లో నీటిమట్టం తగ్గుతుందని పేర్కొన్నారు. రైతులు సాగుచేసిన వరి పంటను పరిశీలించి వారికి పలు సలహాలు సూచనలు అందజేశారు.




## ఎల్లారెడ్డి డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ రావు

ఎల్లారెడ్డి, మార్చి 17,(తెలంగాణ పత్రిక )కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి డీఎస్పీగా సుంకర శ్రీనివాస్ రావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన సూర్యపేట సైబర్ క్రైం బ్రాంచ్ డీఎస్పీగా విధులు నిర్వహిస్తూ బదిలీపై ఎల్లారెడ్డికి వచ్చారు. గతంలో డీఎస్పీగా ఉన్న శ్రీనివాసులును హైదరాబాద్ డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం డీఎస్పీగా బాధ్యతలు తీసుకున్న శ్రీనివాస్ రావు గతంలో కామారెడ్డి, బాన్సువాడ, బోధన్, నిజామాబాద్ ప్రాంతాల్లో సీఐగా పనిచేశారు.ఎల్లారెడ్డి సబ్ డివిజన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ, రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు డీఎస్పీ తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ రాజేష్ చంద్రను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇక్కడి నుంచి రిలీవ్ అయిన డీఎస్పీ శ్రీనివాసులుకు పోలీసులు ఘనంగా వీడ్కోలు పలికారు.



## నిజాంసాగర్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

కామారెడ్డి, మార్చి 17,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ పోలీస్ స్టేషన్ సోమవారం జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన రికార్డ్లను పరిశీలించారు అనంతరం నిజాంసాగర్ ప్రాజెక్టు ప్రాంత వివరాలు క్రైమ్ డేట్ తీరాలను అడిగి తెలుసుకున్నారు పోలీస్ స్టేషన్లో ఎంతమంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు నూతనంగా వీధిలోకి చేరిన పోలీస్ సిబ్బందికి ఏ సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడుతూ నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లు ఏ విధంగా విధులు నిర్వహించాలి వారికి సూచించారు ఆయన వెంట డిఎస్పి సత్యనారాయణ సిఐ రాజేష్ ఎస్ఐ శివకుమార్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి చర్యలు తీసుకోవాలి

**- కామారెడ్డి జిల్లా కలెక్టర్**

కామారెడ్డి , మార్చి 17,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. భూముల సమస్యలు, రెండుపడక గదుల ఇళ్లు మంజూరు, రైతు భరోసా, సదరం సర్టిఫికెట్స్, ఫించన్లు మంజూరు తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈ రోజు ప్రజావాణి లో (145) ఫిర్యాదులు పలు శాఖలకు చెందినవి అందాయని తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చిన అర్జీలను పరిశీలించి సాధ్యా సాధ్యాల మేరకు సత్వర చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పెండింగులో ఉన్న అర్జీలపై చర్యలు చేపట్టి దరఖాస్తు దారునికి సమాచారం అందించాలని తెలిపారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, కామారెడ్డి ఆర్డీఓ వీణ, జడ్పీ సీఈవో చందర్, పలు శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



## ఉస్మానియా వర్సిటీకి సురవరం పేరు పెట్టాలి

**- అర్బన్ ఎమ్మెల్యే**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-17ఉస్మానియా యూనివర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. అసెంబ్లీలో బడ్జెట్ సమావేశాల్లో భాగంగా ఆయన ప్రసంగించారు. అలాంటి మహనీయుడి పేరు చిరస్థాయిలో నిలవాలంటే యూనివర్సిటీకి ఆయన పేరు పెట్టాలని సూచించారు.పొట్టిశ్రీరాములు పేరు తొలగించడాన్ని వ్యతిరేకిస్తున్నాం..తెలుగు యూనివర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరు తొలగించడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ధన్పాల్ పేర్కొన్నారు. ఇది తెలుగు ప్రజల మనోభావాలను దెబ్బతీసే ఒక అవివేకపు చర్య అని అభివర్ణించారు. పేరుమార్పుపై ప్రభుత్వం పురాలోచించాలని సూచించారు.ఆయన త్యాగంమరువలేనిది..పొట్టి శ్రీరాములు కేవలం ఒక ప్రాంతానికే పరిమితం కాదని, దేశం గర్వించే మహనీయుల్లో ఒకరని ఎమ్మెల్యే ధన్పాల్ సూచించారు. స్వాతంత్ర్య పోరాటంలో గాంధీతో కలిసి పనిచేసి, ఖాదీ ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించారన్నారు.



## కుళ్లిన స్థితిలో మృతదేహం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-17 ఎడపల్లి మండలం వడ్డేపల్లి గ్రామ పరిసర ప్రాంతంలో కుళ్లిన స్థితిలో మృతదేహం లభ్యమైంది. గ్రామ సమీపంలోని డి-46 కెనాల్ వద్ద గుర్తు తెలియని మృతదేహాన్ని పంచాయతీ కార్యదర్శి గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణారెడ్డి ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు. పరీవాహక ప్రాంతాల్లో ఎవరైనా కనిపించకపోతే తమకు సమాచారం ఇవ్వాలని ఎస్సై తెలిపారు.

## నందిపేట్, భీమ్ గల్ వెళ్లే ఆర్టీసీ బస్సుల పరిస్థితి ఇది..!



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-17 ఆర్మూర్ ఆర్టీసీ డిపో నుంచి నందిపేట్, భీమ్ గల్ బస్సులకు ప్రయాణికుల నుంచి డిమాండ్ ఏర్పడింది. ఈ రూట్లో వెళ్లే ఆర్టీసీ బస్సులు ప్రయాణికులతో నిండుగా కిక్కిరిసి వెళ్తున్నాయి. బస్సు ఎక్కేందుకు ప్రయాణికులు పోటీ పడుతున్నారు. ఎక్కువగా మహిళ ప్రయాణికులు ఉండడంతో ఆర్టీసీ పోలీస్ సిబ్బంది దగ్గరుండి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పర్య వేక్షిస్తున్నారు. దీంతో ఆర్మూర్ ఆర్టీసీ డిపో బస్టాండ్ మహిళలతో కిక్కిరిసిపోయింది.

## పోచారం రిజర్వాయర్, నాగన్న మెట్ల బావిని అభివృద్ధి చేస్తాం



**- శాసన సభలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**

కామారెడ్డి, మార్చి 17,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గ పరిధిలోనినాగిరెడ్డి పేట మండలంలోని పోచారం రిజర్వాయర్ ను ఎకో టూరిజం, వాటర్ బేస్డ్ రిక్రియేషన్ గమ్యస్థానంగా అభివృద్ధి చేసి, ప్రోత్సహించడానికి ప్రభుత్వం వద్ద ఏమైనా ప్రతిపాదనలు ఉన్నాయా? లింగంపేట గ్రామంలోని ప్రాచీన దిగుడు మెట్ల నాగన్న బావిని పునరుద్ధరించి పరిరక్షించడానికి ఏమైనా ప్రతిపాదనలు ఉన్నాయా? అని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అసెంబ్లీ లో అడిగిన ప్రశ్నకు పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు బదులిచ్చారు. పోచారం రిజర్వాయర్ ను ఎకో టూరిజం, వాటర్ బేస్డ్ రిక్రియేషన్ గమ్యస్థానంగా అభివృద్ధి చేసే అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉందని తెలిపారు. ప్రాచీన దిగుడు మెట్ల నాగన్న బావి అభివృద్ధి ప్రతిపాదిన ప్రభుత్వ పరిశీలనలో ఉందని చెప్పారు. పోచారం రిజర్వాయర్, నాగన్న బావి అభివృద్ధిలో భాగంగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని, పోచారంలో రవాణ , బోటింగ్, పార్కింగ్, ట్రెక్కింగ్, చిన్న పిల్లల కోసం ఆటలు, నాగన్న బావి వద్ద ఫుడ్ కోర్టు, లైటింగ్, సీలింగ్ ఏర్పాటు, తదితర అంశాలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని వివరించారు.

## బాధితులకు గృహాలు మంజూరు చేయాలి



కామారెడ్డి, మార్చి 17,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి )కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండల కేంద్రానికి చెందిన పిడుగు సాయవ్వ శాంతవ్వ గంగవ్వలకు చెందిన నివాసకు ఇల్లు సోమవారం విద్యుత్ ఘాతానికి గురై కాలిపోవడంతో నిరాశ్రయాయిన వారు వారికి నివాసకు మునిగించాలని కోరుతూ సోమవారం తాసిల్దార్ శ్రీలతకు బిజెపి నాయకులు వినపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సాయికిరణ్ యోగేష్ హనుమాన్ తదితరులు పాల్గొన్నారు.

# డిఎలు, పీఆర్సీ ఇవ్వలేమనడం సమంజసం కాదు

**- కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి- యుయస్పిసి డిమాండ్**

కామారెడ్డి, మార్చి 17, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి):రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు బకాయి పడిన నాలుగు వాయిదాల డిఎను, జులై 2023 నుండి అమలు చేయాల్సిన పీఆర్సీని అడగొద్దని, అవి కావాలంటే నెలనెలా జీతాలే ఇవ్వలేమని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించటాన్ని సోమవారం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యుయస్పిసి) తీవ్రంగా ఖండించారు. ఉద్యోగులు గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదని వారికి న్యాయంగా రావాల్సిన బకాయిలను లేదా వారు దాచుకున్న సొమ్మును వారికి తిరిగి చెల్లించాలని మాత్రమే అడుగుతున్నారని యుయస్పిసి స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో విడుదల చేసిన మేనిఫెస్టోలో నిర్దిష్ట గడువుతో పలు సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సగం మంది ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు మాత్రమే నెల మొదటి తేదీన వేతనాలు ఇవ్వడం మినహా మరే సమస్య పరిష్కారం కాలేదు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 15 నెలలు సమయమిచ్చామని, ఈ కాలంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు, నూతన పథకాలకు వేల కోట్ల రూపాయలు కేటాయించి అమలు చేస్తున్న ప్రభుత్వం ఉద్యోగులకు ఇవ్వాల్సిన వేతనాలు, బకాయిలకు డబ్బులు లేవని చెప్పడం విడ్డూరంగా ఉందనీ,ఉద్యోగులు కూడా ప్రభుత్వంలో, ప్రజల్లోనూ భాగంగా ఉన్నారు. వారి సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వంపై ఉంది. ఐదు నెలల క్రితం ఉద్యోగ సంఘాల జెఎసి ప్రతినిధులతో జరిపిన సమావేశంలో వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఆర్థిక పరమైన సమస్యలు పరిష్కారం చేస్తామని, ఈ లోగా ఆర్థిక భారం లేని సమస్యలను శాఖలవారీగా పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి స్వయంగా హామీ ఇచ్చారు. మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేశారు. కానీ ఇప్పటివరకు ఏ శాఖ ప్రతినిధులతోనూ మంత్రివర్గ ఉపసంఘం సమావేశం జరగలేదు.ఆర్థిక, ఆర్థికేతర అనే తేడా లేకుండా ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యల పట్ల ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తోందని




యుయస్పిసి ఆరోపించింది. ఈ ధోరణి ప్రభుత్వానికి మంచిది కాదని, సాధారణ ఉద్యోగుల్లో నెలకొన్న అసంతృప్తి తీవ్రమై పోరాటానికి దారితీసే అవకాశం ఉందని. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి మేనిఫెస్టోలో పేర్కొన్న అంశాలను వెంటనే పరిష్కరించాలని యుయస్పిసి డిమాండ్ చేసింది.

# కలెక్టర్కు ఫిర్యాదు చేసిన తెలంగాణ విద్యార్థి పరిషత్

కామారెడ్డి , మార్చి 17,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)కామారెడ్డి జిల్లా తెలంగాణ విద్యార్థి పరిషత్ఆధ్వర్యంలో సోమవారంప్రజావాణిలో కామారెడ్డిజిల్లా కలెక్టర్ కి నాగిరెడ్డిపేట ఒక ప్రైవేట్ కళాశాల మాస్ కాపై ఫిర్యాదు అంద చేశారు. ఈ సందర్భంగా టీజీవిపి కామారెడ్డి జిల్లా అధ్యక్షులు గంధం సంజయ్ మాట్లాడుతూనాగిరెడ్డిపేట్ ఊర్లో ఉన్నటువంటి సిద్ధార్థ అనే కళాశాలలో మాస్ కాపీ జరుగుతుందని కలెక్టర్ కి తెలియజేశారు అలాగే ఆయన మాట్లాడుతూ నాగిరెడ్డిపేట్ ఊర్లో ఉన్నటువంటి సిద్ధార్థ కళాశాలలో దాదాపు 99 మంది విద్యార్థులు చదువుతున్నారు వారి దగ్గర నుండి కళాశాల యాజమాన్యం చిట్టీలు అందిస్తామని చెప్పి ఒక్క విద్యార్థి చొప్పున 10 వేల రూపాయలు వసూలు చేశారు ఇందులో జిల్లా లో ఉన్నటువంటి ముఖ్య అధికారులు హస్తం కూడా ఈ మాస్ కాపీయింగ్ వెనక ఉంది ముఖ్యంగా ఇంటర్మీడియట్ అధికారి సలాం గారి హస్తం ఎక్కువగా ఉందిఉజ్వల భవిష్యత్తు అయినటువంటి ఇంటర్ విద్యార్థుల జీవితలు రేపటి తెల్లారి మార్కుల్లో చిన్నవిన్నం అవ్వడానికి దారితీస్తుంది దయచేసి వెంటనే కలెక్టర్ స్పందించి కళాశాల గుర్తింపును రద్దు చేయాలి అలాగే మాస్ కాపీ వెనకాల నడుపుతున్నటువంటి జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ముఖ్య అధికారుల పదవుల నుండి వెంటనే తొలగించాలని కలెక్టర్ గారిని కోరడం జరుగుతుంది లేనియెడల పెద్ద ఎత్తున ధర్నాలు రాస్తారోకులు చేస్తామని డిమాండ్ చేయడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో టీజీవిపి కామారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ ఎండి



సమీర్ పాల్గొన్నారు

# కామారెడ్డిలో ఘనంగా ఓంకారేశ్వర స్వామి కళ్యాణం

కామారెడ్డి, మార్చి 17,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఓంకారేశ్వర ఆలయం తృతీయ వార్షికోత్సవం సందర్భంగా ఆలయం ఆవరణలో లోక కళ్యాణార్థం గౌరీ సమేత ఓంకారేశ్వర్ స్వామి కళ్యాణం నిర్వహించారు. ఉదయం నుండి ఆలయంలో అర్చకులు అవినాష్ పంతులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు.. ఆలయ ఆవరణలో శివపార్వతుల కళ్యాణం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కన్నుల పండుగగా నిర్వహించారు.. శివపార్వతుల కళ్యాణం ఎలా జరిగిందో వివరిస్తూ కళ్యాణాన్ని పండితులు నిర్వహించారు.. వీరశైవుల చరిత్ర వివరిస్తూ ఎలా ఉండాలనేది కళ్యాణం లో తెలియజేశారు.. ప్రతి ఒక్క లింగాయత్ లు తమ ఇంట్లో లింగ పూజ చేసుకోవాలని సూచించారు. శివపార్వతుల కళ్యాణానికి సుమారు 2000 భక్తులు హాజరయ్యారు. డప్పు వాయిద్యాల మధ్య స్వామి వారి కళ్యాణం ఘనంగా జరిగింది.. శివపార్వతులకు మహిళలు ఓడి బియ్యం పోసి



తమ మొక్కులను తీర్చుకున్నారు... భక్తులు సమర్పించిన డబ్బులతో దండను కుచ్చి స్వామివారికి వేశారు.. అనంతరం ఆలయం ఆవరణలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారు.. ఈ కార్యక్రమంలో వీరశైవ



లింగాయత్ సమాజ్ అధ్యక్షులు కదుల ప్రభాకర్, కంది శివరాములు, పట్టంశెట్టి శ్రీనివాస్, మాదంశెట్టి ఆంజనేయులు, జీవన్ దేశాయ్, పటేల్ రాజు, గంజి సంగమేశ్వర్, ఆంజనేయులుస్వామి, మారుతి, ఇంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# అర్హత కలిగిన నిరుపేదలు ఇందిరమ్మ ఇల్లు నిర్మించడానికి సిద్ధంగా ఉంటే మార్కౌట్ ఇవ్వాలి...

**- కామారెడ్డి జిల్లా కలెక్టర్**

కామారెడ్డి , మార్చి 17,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)అర్హత కలిగిన నిరుపేద లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకోవడానికి సిద్ధంగా ఉంటే వెంటనే మార్కవుట్ ఇవ్వాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ నుండి పలు శాఖల అధికారులతో కలిసి ఆర్డీఓ లు, సబ్ కలెక్టర్ లతో, ఎంపీడీఓ లు, ఎంపీఓ లు, ఎపిఓ లు, పంచాయతీ కార్యదర్శులతో ఇందిరమ్మ ఇండ్లు, ఎల్.ఆర్.ఎస్., పన్నుల వసూళ్లు, త్రాగునీరు, ఉపాధి హామీ పథకం, నర్సరీ అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి నిరుపేద లబ్ధిదారులు సిద్ధంగా ఉంటే మార్క్ అవుట్ వెంటనే ఇవ్వాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో మాడల్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ఇప్పటికే ప్రారంభం చేయడం జరిగిందని, వాటి నిర్మాణాలు వెంటనే పూర్తిచేయాలన్నారు. లే అవుట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణకు ఈ నెల 31 నాటికి 25 శాతం రెబెటు ఉన్నందున దరఖాస్తుదారులు నెలాఖరు లోగా చెల్లించుటకు దరఖాస్తుదారులు అవగాహన కల్పించి ప్రోత్సహించాలని తెలిపారు. ఆర్డీఓ లు, సబ్ కలెక్టర్ లు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసి పోతున్నందున ప్రాపర్టీ టాక్స్ వంద శాతం వసూలు చేయాలనీ తెలిపారు. జిల్లాలో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అవసరం మేరకు అద్దె బోర్లు నుండి ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలని తెలిపారు. ప్రతీ రోజూ త్రాగునీటి సమస్యలపై వ్యతిరేక వార్తలు రావడం జరుగుతున్నదని, అట్టి వార్తలు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఉపాధి హామీ పథకం క్రింద మంజూరు అయి ప్రారంభించని పనులను రద్దు చేసి, వాటు స్థానంలో సి.సి. రోడ్డు పనుల చేపట్టాలని ఆదేశించడం జరిగిందని, అట్టి సీసీ రోడ్డు పనులు ఈ నెలాఖరు లోగా పూర్తిచేయాలని అన్నారు. కూలీల సంఖ్య పెంచాలని, పనులు జరిగే ప్రాంతంలో నీడ, త్రాగునీరు, ఫస్ట్ ఎయిడ్ కిట్ సిద్ధంగా ఉంచాలని తెలిపారు. నర్సరీల్లో పెంచే మొక్కల జర్మినేషన్ వంద శాతం పూర్తిచేయాలని



తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ ( రెవిన్యూ) వి.విక్టర్, జడ్పీ సీఈవో చందర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, హౌసింగ్ పి.డి. విజయాపాల్ రెడ్డి, పలు శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనుల ఇష్టారాజ్యంపై అధికారులకు లీగల్ నోటీసులు జారీ

కోటగిరి తెలంగాణ పత్రిక మార్చి 17.నిజామాబాద్ జిల్లాబాన్సువాడ నియోజకవర్గం లో ఉపాధి హామీ పనులను గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులు ఇష్టారాజ్యంగా చేయించడంపై లీగల్ నోటీసులను అధికారులకు పంపించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు ఎంపీటీసీల ఫోరం మాజీ రాష్ట్ర అధ్యక్షులు ఎలమంచిలి శ్రీనివాసరావు ఈ మేరకు హైకోర్టు న్యాయవాది ద్వారా నోటీసులను పంపారు. బాన్సువాడనియోజకవర్గంలోని కోటగిరి పోతంగల్ వర్ని చందూర్ మోస్రా మండలాల పంచాయతీ ప్రత్యేక అధికారులకు గ్రామ కార్యదర్శులకు పంచాయతీ రాజ్ ఏ ఈ లకు నోటీసులను పంపారు ఉపాధి హామీ పథకం నిబంధనలను పాటించకుండా పనులను ఎలా కేటాయించారని నోటీసులో ప్రశ్నించారు ఉపాధి హామీ నిబంధన ప్రకారం గ్రామపంచాయతీలలో గ్రామసభలు నిర్వహించి ఆమోదం తెలిపి తీర్మానాలను అందించిన తర్వాత పనులను ప్రారంభించాల్సి ఉండగా నిబంధనలు పాటించకుండా పనులను చేస్తున్నారని జవాబు చెప్పాలని లీగల్ నోటీసులలో ప్రశ్నించారు గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు ఏ నిబంధనల మేరకు ఈ పనులకు అనుమతులు ఇచ్చారని ప్రశ్నించారు ఇందుకు బాధ్యులైన కోటగిరి ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి పంచాయతీ కార్యదర్శి మీర్జా ముజఫర్ బేగ్ పోతంగల్ పంచాయతీ ప్రత్యేక అధికారి తాసిల్దార్ గంగాధర్ వర్ని ఎంపీడీవో వెంకటేశ్వర్ పంచాయతీరాజ్ ఏఈ సాయిలు చందూర్ ఎంపీడీవో నీలావతి తాసిల్దార్ శాంత పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ మొత్తం 13 మంది అధికారులకు నోటీసులను పంపారు నిబంధనలను అతిక్రమించి పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించకుండా తీర్మానాలు చేయకుండా ఉపాధి హామీ పనుల కింద సిసి రోడ్లు డ్రైనేజీలను ఎలా నిర్మిస్తున్నారని ఈ నోటీసులలో ప్రశ్నించారు ఈ



నోటీసులను ఆయా మండలాలలో అధికారులకు సోమవారం కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సలీం కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఆనంద్ జిల్లా పార్టీ కార్యదర్శి వహీద్ సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఈఓ గా అనురాధ బాధ్యతల స్వీకరణ



నల్లబెల్లి, మార్చి 17 (తెలంగాణ పత్రిక) వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల్ విద్యాశాఖ అధికారిగా మేరుగుల అనురాధ సోమవారం బాధ్యతలు స్వీకరించారు.. నందిగామ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎం. అనురాధ ను పూర్తిస్థాయి అదనపు బాధ్యతలు తో మండల విద్యాశాఖాధికారి గా నియమిస్తూ రాష్ట్ర పాఠశాల విద్యా డైరక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.పాఠశాల విద్యా డైరెక్టర్, ఆర్. జె. డి, వరంగల్ విద్యాశాఖాధికారి ఆదేశాల మేరకు సోమవారం మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో అనురాధ భాధ్యతలు చేపట్టారు. ఎం.ఈ. ఓ కార్యాలయ సిబ్బంది, పలువురు ఉపాధ్యాయులు ఎంఈఓ కు అభినందనలు తెలిపారు.. ఉపధ్యాయు లు, తల్లితండ్రులు,ప్రజాప్రతి నిధులు, అధికారుల సహకారంలతో నల్లబెల్లి మండలం లో ప్రభుత్వ పాఠశాల ప్రమాణాలు పెంపొందించేందుకు కృషిచేస్తా నని ఎంఈఓ అనురాధ చెప్పారు.

## బియ్యం అందజేత



నంగునూరు, మార్చి 17 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం గణపురం గ్రామంలో తాటికొండ శ్రీనివాస్ అనే వ్యక్తి రెండు సంవత్సరాల కిందట విద్యుత్ పనులు చేస్తుండగా విద్యుత్ స్తంభం మీది నుండి కింద పడడంతో నడుము విరిగి, గాయాలు అయ్యాయి. దీంతో శ్రీనివాస్ కుటుంబం అప్పటి నుండి ఆర్థికంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నది. విషయం తెలిసిన యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బాగు శ్రీకాంత్ యాదవ్ సోమవారం శ్రీనివాస కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో గణపురం భాను, ఎం.డి.మహబూబ్, సుంకరి రాజశేఖర్, లింగంపల్లి సాయి చరణ్, తదితరులు పాల్గొన్నారు.

## కస్తుర్బా విద్యార్థినిలకు కళ్ళద్దాల పంపిణీ



నల్లబెల్లి మార్చి 17 (తెలంగాణ పత్రిక) నల్లబెల్లి కస్తుర్బా విద్యార్థినలకు కళ్లద్యాలను పంపిణీ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో ఆరఎస్.కె మొబైల్ ఆర్ బి ఎస్ కె షెల్త్ టీమ్ నల్లబెల్లి వారు విద్యార్థినిలు పి. ప్రియబిందు, జి. నవ్య, ఎస్. ప్రీజ, ఎస్. నిత్య, టి. అక్షయ, కె. కీర్తిక, బి. జానకి, జి.ర్యాగిని, లకు కళ్ళద్దాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్స్ స్వర్ణలత, భవిత, ఫార్మసిస్ట్ స్మిత, ఏన్ ఎం జులేఖ, కస్తూరా స్పెషల్ ఆఫీసర్ ఆవుల. సునిత, ఏఎన్ ఎం కె.జ్యోతి, ఉపాధ్యాయినీలు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించినబిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



నల్లబెల్లి మార్చి 17 (తెలంగాణ పత్రిక) నల్లబెల్లి మండలం ముచింపుల తండ గ్రామానికి చెందిన బీజేవైఎం మండల అధ్యక్షులు గుగులోతు తిరుపతి సోదరుడు గుగులోతు రేణుక–ప్రకాష్ రిసెప్షన్ లో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ , జిల్లా కౌన్సిల్ మెంబర్ బొద్దిరెడ్డి ప్రతాపరెడ్డి ,మండల నాయకులు బచ్చు వెంకటేశ్వర్ రావు ,వల్లే పార్వతలు ,బత్తిని కుమారస్వామి , గుర్రం నరేష్ గారు, ఊటుకూరు చిరంజీవి ,మురికి మనోహర్ , భూక్యా మైభూ ,దికొండ సునీల్ , శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న- టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్

నర్సంపేట మార్చి 17 (తెలంగాణ పత్రిక) నర్సంపేట పట్టణానికి చెందిన చిలువేరు సత్యనారాయణ ఇటీవల మరణించగా ఈరోజు వారి దశదిన కర్మ కార్యక్రమాన్ని పద్మశాలి ఫంక్షన్ హాల్లో నిర్వహించగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిలువేరు రజినిభారతి–రమేష్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పంబీ వంశీకృష్ణ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి చిప్ప నాగ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శులు బిట్ల మనోహర్, జన్ను మురళీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు బీరం భరత్ రెడ్డి, మేడం కుమార్, చేన్నబోయిన సాయి శ్రావణ్ దాస్, దేశి సాయి పటేల్, తదితరులు పాల్గొన్నారు.

# స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి క్షమాపణ చెప్పాలి

వెంకటాపురం (తెలంగాణ పత్రిక) మార్చి 17అసెంబ్లీ సమావేశంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ గారిపై బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ.టిపిసిసి మరియు డిసిసి ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్. పొదెం వీరయ్య గారి ఆదేశాల మేరకు సోమవారం ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ చైర్మన్. కిరణ్ కుమార్ వర్మ, మాట్లాడుతూ. బి ఆర్ ఎస్ పార్టీ దళితుడుని ముఖ్యమంత్రి పదవి ఇస్తానని చెప్పి మరియు ప్రతి దళితుడికి మూడెకరాల భూమి ఇస్తానని చెప్పి. అధికారంలోకి వచ్చి దళితులను మోసం చేయటం జరిగింది. అంతేకాకుండా అధికారంలో ఉన్న పది సంవత్సరాలు దళితులపై అనేక దాడులు బి ఆర్ ఎస్ నాయకులు చేశారు. వాళ్ళకి ప్రజలు అధికారానికి దూరం చేసినప్పటికీ దళిత వ్యతిరేక విధానాన్ని ఇంకా వాళ్ళు అవలంబిస్తున్నారు. బి ఆర్ ఎస్ పార్టీ దళితుల వ్యతిరేక విధానంలో భాగంగా మొన్న జరిగిన అసెంబ్లీ సమావేశంలో దళిత స్పీకర్ ని అవమా



నించినందుకు ఇట్టి విషయాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం.బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు.స్పీకర్ గడ్డం ప్రసాద్ గారికి బె శరత్ గా క్షమాపణలు చెప్పాలని. డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో భద్రాచలం డివిజన్ ఎస్సీ సెల్ చైర్మన్. రావుల నాని, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్టి మల్ల దేవ సహాయం, కాంగ్రెస్ పార్టీ నాయకులు యాసం రమేష్ బొల్లె పురుషోత్తం,షేక్ షంషుద్దీన్, కోకిల మల్లికార్జున్,గూటం రాంబాబు, పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలను చేర్పించాలి : ఎంఈఓ చందా రమేష్

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 17 అన్ని రకాల సదుపాయాలు, అవసరమైనవి ఉచితంగా అందజేస్తూ ప్రతిభగల ఉపాధ్యాయులచే విద్యా బోధన చేస్తున్న ప్రభుత్వ పాఠశాలలోనే తమ పిల్లలను చేర్పించాలని ఎంఈఓ చందా రమేష్ తెలిపారు. సోమవారం మడిపాట కార్యక్రమంలో భాగంగా పలువురి పేరెంట్స్ ను ఆయన నేరుగా ఇంటికి వెళ్లి కలిశారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను వివరించారు.పిల్లల బంగారు భవిష్యత్తు కోసం ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ పిల్లల్ని చేర్పించాలని ఈ సందర్భంగా కోరారు.మండల విద్యాధికారి చందా రమేష్ ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయులు,ఎమ్ఐఎస్ నాగార్జున, సిఆర్పి వెంకట్ రెడ్డి రాజపేట హరిజనవాడ పాఠశాల పరిధిలోగల బడి ఈడు పిల్లలు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల గురించి బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ తల్లిదండ్రులతో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత వసతులు అయినటువంటి పాఠ్యపుస్తకాలు, వర్కు బుక్స్, యూనిఫామ్స్,చక్కటి



మధ్యాహ్న భోజనం రాగి జావా గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు.ప్రభుత్వ పాఠశాలలో బోధన జరుగుతున్న తీరును వివరించి ఒక్క పైసా ఖర్చు లేకుండా విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలకు పంపడం ద్వారా నాణ్యమైన విద్యను పొందవచ్చని తల్లిదండ్రులకు తెలిపారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు.

# ప్రజా సమస్యల తక్షణ పరిష్కారమే పోలీస్ లక్ష్యం

### గ్రామాలలో అల్లర్లకు తావివ్వకుండా- ప్రతి గ్రామానికి ఒక పోలీసు అధికారి

### -జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్

తెలంగాణ పత్రిక,నల్లగొండ మార్చి 17:జిల్లా ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి,ప్రజా సమస్యల తక్షణ పరిష్కారానికి జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో నేటి నుంచి ప్రతి గ్రామానికి ఒక విలేజ్ పోలీస్ అధికారిని నియమిస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.జిల్లా పోలీస్ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ జిల్లాలో ప్రతి గ్రామానికి వీపీఓ క్రమం తప్పకుండా కేటాయించిన గ్రామాలను సందర్శించి ఆయా గ్రామంలో ఉన్న సమస్యల పట్ల పై అధికారులకు తెలుపుతూ పరిష్కరించే దిశగా కృషి చేయాలని అన్నారు. అలాగే నేరాల అదుపునకు గ్రామంలో ప్రజలతో మమేకమై వారి సమస్యల గురించి తెలుసుకుంటూ ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండటం వలన గ్రామంలో ఉన్న నేరస్తులు వారి యొక్క కదలికలను,గ్రామానికి కొత్తగా వచ్చే అనుమానితుల యొక్క సమాచారం తెలుసుకోవడం వల్ల గ్రామాల్లో జరిగే నేరాలు నిరోధించడానికి ఉ



పయోగపడతాయని తెలిపారు. గ్రామాల్లో మధ్యవర్తులు, పెద్దమనుషుల యొక్క ప్రభావం అమాయక ప్రజల సమస్యల విషయంలో ఇబ్బందులు పడకుండా నేరుగా ఫిర్యాదారుడు ఎటువంటి భయాందోళన లేకుండా నేరుగా పై అధికారిని కలిసే విధమైన వాతావరణాన్ని విపిఓ కల్పించే విధంగా చేయడానికి ఉపయోగపడుతుందని అన్నారు.దీని ద్వారా ప్రజా సమస్యల పైన సామాన్య బాధితులు పోలీసు స్టేషన్ కి వస్తే న్యాయం జరుగుతుందని నమ్మకం ప్రజల్లో కలుగుతుందని అన్నారు.

# పోలీసు గ్రీవెన్స్ డే లో పలు ఫిర్యాదులను పరిశీలన

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్



తెలంగాణ పత్రిక,నల్లగొండ మార్చి 17:ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా ఎస్పీ పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 35 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కటినంగా వ్యవహరించాలని అన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా డిపి ఆర్ఓకు సన్మానం

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 17 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా పౌరసంబంధాల శాఖ అధికారిణి అరుందతి ని సోమవారం జిల్లా కలెక్టర్ హనుమంతురావు సమక్షంలో టి యూ డబ్ల్యు జే ఆధ్వర్యంలో శాలువా కప్పి పుష్పగుచ్ఛం , మెమొంటో అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హనుమంతు రావు మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి వారధి గా ఉన్న మీడియా నిష్పక్షపాతంగా ప్రజా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని కోరారు. మహిళా జిల్లా అధికారిణి సేవలను గుర్తించి, తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐ జే యు ) ల ఆధ్వర్యంలో సన్మానించడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా రెవెన్యూ జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జెడ్పి సీఈవో శోభారాణి,డి ఆర్ డి ఓ నాగిరెడ్డి,డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ,టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు యంబ నర్సింహులు, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతం శెట్టి కరుణాకర్ , స్టేట్ కౌన్సిల్ మెంబర్,అక్రిడేషన్ కమిటీ మెంబర్ వెలిమినేటి జహంగీర్, ఎలక్ట్రానిక్



మీడియా విభాగం అధ్యక్షులు రాయగిరి మల్లేశం, యూనియన్ నాయకులు కందుకూరు సోమయ్య,మెరుగు చెన్నయ్య, కురెళ్ళ మల్లేశం, ఎండి జమాలొద్దీన్,మెరుగు అనిల్, సురేష్ గౌడ్,మహేష్ ,కిషన్,శ్రీనివాస్ చారి, మత్స్యగిరి తదితర జర్నలిస్టులు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ల మండల అధ్యక్షుడిగా చాంద్ పాషా



తుర్కపల్లి మార్చ్ 17 (తెలంగాణ పత్రిక )తుర్కపల్లి మండలం ఫీల్డ్ అసిస్టెంట్ అసోసియేషన్ మండల అధ్యక్షుడిగా చాంద్ పాషాను మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా కోశాధికారి ఉపేందర్ సమక్షంలో మండల కమిటీని ఎన్నిక నిర్వహించారు.మండల అధ్యక్షుడిగా చాంద్ పాషా, ఉపాధ్యక్షుడిగా మహేష్,ప్రధాన కార్యదర్శిగా ఇంద్రయ్య,కోశాధికారిగా మాధవి,సహాయ కార్యదర్శులుగా కల్యాణి,స్వాతి,లనుఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు మల్లేష్,పెంటయ్య,కర్ణాకర్,ఉపేందర్,కవిత,జయలక్ష్మి, లలిత,భవాని,రవి లు పాల్గొన్నారు.

## మఠంపల్లి లో అమ్మవారికి గ్రామోత్సవం





మఠంపల్లి, మార్చి 17(తెలంగాణ పత్రిక ) సూర్యాపేట జిల్లా మండల కేంద్రమైన మఠంపల్లి లో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మి తి రుపతమ్మ గోపయ్య స్వామి వార్ల కు గ్రామోత్సవం ఘనంగా సోమవారం నిర్వహించడం జరిగింది.అమ్మవారి చిన్న తిర్నాల సందర్భంగా మఠంపల్లిలో వేంచేసి ఉన్న గోపయ్య సమేత శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం అమ్మవారి పసుపు కుంకుమ పాలు పొంగల్లు రథోత్సవాలతోగ్రామ పురవీధుల్లో అంగ రంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో యావన్మందిరి భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాతులైనారు. ఇట్టి కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారి దేవాలయ చైర్మన్ జిల్లా బోయిన దశరథ రామయ్య, తుపాకుల సైదులు, కంటు వీరయ్య గురు స్వామి గుడి పూజారి గ్రామ పెద్దలు భక్తులు పాల్గొన్నారు.

## జాల లో చెట్టుకు ఢీకొని వ్యక్తి మృతి



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 17 రాజాపేట మండలం జాల గ్రామానికి చెందిన చెవిటి ప్రభాకర్ (35) ఆదివారం రాత్రి బైక్ పై వెళ్తూ చెట్టుకు ఢీకొని మృతి చెందాడు. గ్రామం నుండి సమీప దేవాలయానికి బైక్ పై వెళుతున్న క్రమంలో ఆదివారం రాత్రి ఈ సంఘటన జరిగింది.తలకు బలమైన గాయం తగలడంతో ఆపస్మారక స్థితిలో ఉన్న ఆయనను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. హెూలీ పనిచేసుకొని జీవిస్తున్నట్లు గ్రామస్తులు చెప్పారు.

## పదవ తరగతి విద్యార్థులకు అవగాహన



మునగాల – ప్రతినిధి, మార్చి 17, (తెలంగాణ పత్రిక)మునగాల మోడల్ స్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు సోమవారం ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ఏంఈఓ పిడతల వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు పరీక్షలు రాసేముందు ఆన్సర్ బుక్ లెట్ ఉపయోగించే విధానం, పరీక్షలకు అవసరమైన కిట్టు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. పరీక్షలు సమయంలో బయపడవద్దని, ఆలోచించి జవాబు ఇవ్వాలని పలుసూచానలు చేశారు. అనంతరం విద్యార్థులకు హల్ టిక్కెట్లు అందించారు. విద్యార్థులు నృత్య ప్రదర్శన, ఆట పాట లలో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బూర సైదయ్య, రిటైర్డు ఉపాధ్యాయులు ఓరుగంటి రవి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాన్ పహాడ్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన

పాలకవీడు మండలం తెలంగాణ పత్రిక మార్చి :– జానపహాడ్ గ్రామంలో భీమవరపు నాగమణి,షేక్ బాలసైదా, కొమర్రాజు పెద్ద సైదులు నూతన ఇందిరమ్మ ఇండ్లకు శంఖు స్థాపన చేసిన మాజీ ఎంపీపీ భూక్యా గోపాల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు %చీఎ% సుబ్బారావు జిల్లా కాంగ్రెస్ నాయకులు మాలోత్ మోతిలాల్.ఈ కార్యక్రమం లో పాల్గొన్న యూత్ కాంగ్రెస్ వెచ్చాల శ్రీ కాంత్ అంబటి శేషు అల్లా ఉద్దీన్

## మట్టపల్లి దేవాలయానికి రెండు కూల్ వాటర్ మిని ఫ్రిడ్జ్ ల బహూకరణ



మఠంపల్లి, మార్చి 17(తెలంగాణ పత్రిక )సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి మహాక్షేత్రమునకు ధన్వాయి ఎంటర్ ప్రైజెస్ వారు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని భక్తులకొరకు రెండు మిని వాటర్ ఫ్రిడ్జ్ను సోమవారం దేవాలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరి విజయ్ కుమార్, మట్టపల్లిరావులకు అందజేశారు. ఈకార్యక్రమంలో అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం ఇవ్వాలి



తుర్కపల్లి ,మార్చ్ 17( తెలంగాణ పత్రిక)ఎండిపోయిన పంటలకు ప్రభుత్వం ఎకరాకు 40,000 నష్టపరిహారం ఇవ్వాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు బానోత్ శత్రు నాయక్ అన్నారు .సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలో బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ దేశ్య నాయక్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతులకు పాల ధరను పెంచి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లు నరసింహా యాదవ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు ఆకుల భాస్కర్, జిల్లా నాయకులు కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్, ఆకుల రమేష్, షేక్ చాంద్ పాషా, కానుగంటి భాను ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలోఘనంగా స్వపరిపాలన దినోత్సవం



తుర్కపల్లి మార్చి 17 (తెలంగాణ పత్రిక) తుర్కపల్లి మండలం కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో సోమవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు . ఇందులో భాగంగా కలెక్టర్ గా తలారి దయనా, డిఈఓ గా సహస్ర,ఏంఈఓ గా అర్పియా, ప్రధానోపధ్యాయురాలుగా దృతి తమ ఒక్కరోజు బాధ్యతలను సక్రమంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారి యొక్క అనుభవాలను,తల్లి తండ్రులతో,సహా విద్యార్థులతో పంచుకున్నారు.విద్యార్థులను ఉపాధ్యాయులు బృందం అభినందించారుపాఠశాల ప్రదానో ఉపాధ్యాయురాలు జే అరుణ,రాజశేఖర్, రాధిక, మీనా,రజియా,రమేష్,సరళ విద్యార్థిని, విద్యార్దులు పాల్గొన్నారు.

## అమరవరపు భిక్షం మరణం కుటుంబానికి తీరని లోటు : చామకూరి మధు

హుజూర్ నగర్, నియోజక వర్గ ఇన్చార్జి మార్చి 17 తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ మండలంలక్కవరం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన అమరవరపు బిక్షం అనారోగ్యంతో మరణించడం జరిగింది.చమకూరి మధు,గురుపాదం భిక్షం పార్థివ దేహానికి సంతాపం తెలిపి కుటుంబ సభ్యులను ఓదార్చి దహన ఖర్చుల నిమిత్తం 5,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో వారు మాట్లాడుతూ బిక్షం మరణం కుటుంబానికి తీరని లోటని వారి కుటుంబానికి అండగా ఉంటూ అన్ని విధాల ఆదుకుంటామని అన్నారు వారితోపాటుగా చవగాని సైదులు, మేరిగ రామయ్య కొత్తపల్లి జార్జి, రణపంగు సంసోన్, కస్తాల శాంతయ్య, కస్తాల సుందర్ రావు, జగన్నాథం,అరవింద్, మహేష్, ప్రసాద్, కనకయ్య, సైదులు తదితరులు నివాళులర్పించారు.



### మహిళల ఆత్మ రక్షణకు కరాటే రెండు అంచుల ఖడ్గం లాంటిది

## ముగిసిన బాలికల కరాటే శిక్షణ తరగతులు

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ మార్చి 17:మిర్యాలగూడ గాంధీ పార్క్ పాఠశాలలో మూడు నెలల కరాటే మార్షల్ ఆర్ట్స్ కార్యక్రమం ముగిసినది. పిల్లలు ఎంతో చక్కగా మూడు నెలల పాటు కరాటే తరగతులను అభ్యసించారు. ఈ రోజులలో మహిళలపై జరుగుతున్న వేధింపులను సమర్ధవంతంగా ఎదుర్కోవడానికి ఇలాంటి కరాటే తరగతులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి.ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూసుజాత నేను గాంధీ పార్క్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాను. స్థానిక కరాటే తరగతులకు మూడు నెలలపాటు హాజరు కావడం జరిగింది. కరాటే మాస్టర్ రామకృష్ణ మాకు ఎంతో చక్కగా కరాటేలో మెలకువలు నేర్పారు. ఈ కరాటే వల్ల మాలో ఆత్మస్థైర్యం పెరిగింది. బాలికలకు కరాటే ఎంతో ఉపయోగపడుతుంది.ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్



రామకృష్ణ ప్రధానోపాధ్యాయులు కురువ,రామ్ రెడ్డి ,చారి, పిఈటి కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో నేరేడుచర్ల మండలం లో దాసారం ప్రాథమిక పాఠశాలలో నూతన వస్త్రాల పంపిణీ కార్యక్రమం




నేరేడుచర్ల ( తెలంగాణ పత్రిక) మార్చి :17 లయన్స్ క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి మాట్లాడుతూ నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు దాసారం ప్రాథమిక పాఠశాలలో సుప్రియ డ్రెస్సెస్ మిర్యాలగూడ ఆర్థిక సాయం వారి సౌజన్యంతో సుమారు 10000 వేల రూపాయల విలువ గల నూతన వస్త్రాల పంపిణీ చేయడం జరిగింది వారికి మా లయన్స్ క్లబ్ తరఫున ప్రత్యేక ధన్యవాదములు లయన్స్ క్లబ్ అనేది సేవా మార్గంతో పనిచేస్తుంది లయన్స్ క్లబ్ విద్యారంగానికి వైద్య రంగానికి నిరుపేదలకు ప్రాధాన్యత నిస్తుంది విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పిన పాఠ్యాంశాలు శ్రద్ధగా విని ఇంగ్లీషు భాషను చక్కగా నేర్చుకోవాలని కోరనైనది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వీణ రాణి ఉపాధ్యాయులు బుర్రి పుల్లయ్య ఎడవెల్లి సత్యనారాయణ రెడ్డి లయన్స్ క్లబ్ సభ్యులు చిత్రం విశ్వనాథ్ ఉప్పాల లక్ష్మారెడ్డి సరికొప్పుల నాగేశ్వరరావు చిలక రాజ్ శ్రీనివాస్ గ్రామస్తులు రమ్య తదితరులు పాల్గొన్నారు.

### మాదిగల న్యాయమైన

## డిమాండ్లను ప్రభుత్వం అమలు చేయాలి

### - గిరిజన జర్నలిస్ట్ మాలోతు రవీందర్ నాయక్ - దీక్షలకు మద్దతు తెలిపిన సిపిఎం నాయకులు, గిరిజన జర్నలిస్టులు

హుజూర్ నగర్ నియోజక వర్గ ఇన్చార్జి మార్చి 17తెలంగాణ పత్రిక :ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత అయ్యే వరకు ఉద్యోగ ఫలితాలను, నియామకాలు నిలిపివేయాలని కోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మఠంపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు ఎనిమిదవ రోజు కొనసాగాయి.ఈ నిరసన దీక్షలకు సిపిఎం మండల కార్యదర్శి మాలోతు బాలు నాయక్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు భూక్య పాండు నాయక్, గిరిజన జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోతు రవీందర్ నాయక్ మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తి చేస్తామని చెబుతూనే మరోవైపు ఎస్సీ వర్గీకరణ జరగకుండా గ్రూప్ ఉద్యోగ ఫలితాలను,నియామకాలు విడుదల చేస్తూ మాదిగ, మాదిగ ఉప కులాలకు తీరని అన్యాయం చేస్తున్నారని, స్వార్థ పర వర్గీకరణ వ్యతిరేక శక్తులకు రాష్ట్ర ప్రభుత్వం తలవొగ్గి వర్గీకరణ



వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటున్నారని తెలిపారు. దానికి ప్రభుత్వం మాదిగల చేతుల్లో తగిన రాజకీయ మూల్యం చెల్లించాల్సి వస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఇరుగు ప్రభు, పిఏసిఎస్ మాజీ చైర్మన్ దైద రాయులు, ఎంఎస్పి మండల అధ్యక్షుడు కస్తాల వెంకటేశ్వర్లు, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు బచ్చలకూరి నాగబాబు, గుండెపంగు సురేష్,సైదులు,చెడపంగు జోజి, తదితరులు పాల్గొన్నారు.

### మాదిగల న్యాయమైన

## డిమాండ్లను ప్రభుత్వ అమలు చేయాలి



నేరేడుచర్ల తెలంగాణ పత్రిక మార్చి:- 17ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నేరేడుచర్ల మండల కేంద్రంలో నిరవధిక నిర్వహణ దీక్షలు ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షులు ఇంజమూరి పున్నాగ మాదిగ అధ్యక్షతన జరగగా ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ సీనియర్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఇంజమూరి మల్లయ్య మాదిగ ఎమ్మెస్పీ జిల్లా నాయకులు ఎడవెల్లి చంద్రయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షుడు వడ్లమూడి ఉపేందర్ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కుర్రి నర్సయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ టౌన్ నాయకులు బరిగల సైదులు మాదిగ మాదిగ మహిళా సమాఖ్య నాయకురాలు యంజమూరి సరితా మాదిగలు దీక్షలు కూర్చోవడం జరిగింది ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మార్పీఎస్ సీనియర్ రాష్ట్ర కాంగ్రెస్ సభ్యులు ఇంజపూరు మల్లయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కల్పించేంతవరకు ఎటువంటి నియమకాలు చేపట్టకూడదని విజ్ఞప్తి చేస్తూ రేపు జరగబోయే బడ్జెట్లో ఎస్సీ కార్పొరేషన్ కేటాయించబడి నిధులనుండి మాదిగలు మాదిగ ఉపకులాల వాటాన్ని ప్రత్యేక డివిజన్ గా ఏర్పాటుచేసి పంచాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉన్నదని గుర్తు చేయడం జరిగినది.

### రైతులను కాపాడలన్న చిత్తశుద్ధి,

## ధ్యాస,స్పృహ ప్రభుత్వానికి లేదు

### - 448 రైతుల ఆత్మహత్యలు ప్రభుత్వం చేసిన హత్యలే.

వనపర్తి జిల్లా ప్రతినిధి/ఎం.గోపాలకృష్ణ తెలంగాణ పత్రిక మర్చి 17: ఎండిన పంటలను పరిశీలించి బాధితులను ఓదార్చిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పెద్దగూడెం తండాలో గిరిజన రైతు జూలనాయక్ వేసిన 3ఎకరాల వరిపంట కరెంట్ కోతలతో సరియైన నీళ్ళు లేక ఎండిపోయిన పంటను పరిశీలించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి నిత్యం కెసిఆర్ ని నిందించడం తప్పా రైతులను, ప్రజలను ఆదుకోవాలన్న ధ్యాస, స్పృహ, చిత్తశుద్ధి లేదని అన్నారు. రైతులు సాగునీళ్ళు లేక,కరెంట్ కోతలతో,రైతు బంధు రాక హరిగోసా పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం 3ఎకరాలకు రైతు బంధు ఇచ్చామని చెప్పడం బూటకమని ఇందుకు నిదర్శనం జులనాయక్ అని ఈ రాష్ట్రములో 3ఎకరాల లోపల భూమి ఉన్న రైతులకు కెసిఆర్ రైతు బంధు ఇస్తే 67లక్షల 30వేల ఎకరాల రైతులు లబ్ధి పొందారని అన్నారు. ఈ ప్రభుత్వము లెక్కల ప్రకారం 3ఎకరాలకు రైతు బంధు ఇచ్చామని అంటున్నారు వాళ్ళ లెక్కల ప్రకారమే 58లక్షల ఎకరాలకు రైతు భరోసా ఇస్తే మిగతా 9లక్షల 30వేల ఎకరాలకు వివిధ కారణాలతో రైతు బంధు ఎగ్గొట్టినారని అని అన్నారు. జూలా నాయక్ కుమారుడు కుమారుడు హైదరబాద్ నందు ఆటో నడుపుతూ జీవనం సాగించారని ప్రభుత్వం ఫ్రీ బస్సు పథకంతో అతని బ్రతుకు



రోడ్డుమీద పడిందని భార్యతో కలసి వరి సాగు చేస్తే కరెంట్ కోతలతో ఎండిపోయిందని రాష్ట్రవ్యాప్తంగా రైతుల దీనస్థితి ఈ విధంగానే ఉందని ప్రభుత్వం ఎండిన పంటలకు నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆర్థికమంత్రి, కరెంట్ మంత్రి, వ్యవసాయ మంత్రి సమన్వయంతో పనిచేసిఉంటే 448 మంది రైతుల ఆత్మహత్యలు జరిగేవా.లక్షలాది ఎకరాల్లో పంటలు ఎండిపోఎవా రైతు బంధు రాక రైతులు గోసపడేవారా అని ఎద్దేవా చేశారు. నిరంజన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మాణిక్యం, ధర్మా నాయక్,కృష్ణా నాయక్, చిట్యాల.రాము, చంద్రశేఖర్, నారాయణ్ నాయక్, టీక్య నాయక్, రూప్లా నాయక్, తదితరులు ఉన్నారు.

## దేవాలయ అభివృద్ధికి లక్ష రూపాయలు విరాళం



మునగాల - ప్రతినిధి, మార్చి 17, (తెలంగాణ పత్రిక)మునగాల మండల పరిధిలోని ఆకుపాముల గ్రామంలో నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి దేవాలయానికి ఆకుపాముల గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాజుల లక్ష్మీనారాయణ ఆలయ అభివృద్ధి కొరకు లక్ష రూపాయలను నగదు ఆలయ అభివృద్ధికి విరాళంగా సోమవారం ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ సభ్యులు కేశగాని వెంకటేశ్వర్లు, వలపు రెడ్డి రామిరెడ్డి, కాసాని వెంకటనారాయణ, విలాస కవి రమేష్ రాజు, పోలంపల్లి వీరబాబు, చింతల శ్రీనివాస్, రాజుల లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ముకుందాపురం గ్రామంలో మెగా హెల్త్ క్యాంప్



నేరేడుచర్ల తెలంగాణ పత్రిక మార్చి 17నేరేడుచర్ల మండలం ముకుందాపురం గ్రామంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహణ ఇట్టి కార్యక్రమంలో డాక్టర్లు ఆశా వర్కర్లు గ్రామంలోని ప్రజలందరినీ పెద్ద ఎత్తున హెల్త్ క్యాంపు తీసుకొచ్చి డాక్టర్లచే పరీక్షలు నిర్వహించి బిపి షుగర్ ఆస్తమా టీబి ఇలా రకరకాల వ్యాధులకు సంబంధించి అక్కడే పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు వ్యాధి తీవ్రతను బట్టి వారికి చికిత్సను చేశారు ఈ యొక్క కార్యక్రమంలో ముకుందాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పగిడి నవీన్ పంచాయతీరాజ్ సెక్రెటరీ వెంకట్ మరియు గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు పేరెంట్స్ కు గుర్తింపు తేవాలి



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 17 రాజాపేట మండలం నెమిల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. శ్రీనివాస్ రెడ్డి పదవ తరగతి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. అనంతరం సబ్జెక్టు ఉపాధ్యాయులు వారి విషయాల గురించి పరీక్షల్లో ప్రశ్నలకు ఎలా జవాబులు రాయాలనే విషయాలను వివరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా పాఠశాల 9వ తరగతి పదవ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయ బృందాన్ని శాలువాలు మెమొంటోలతో ఘనంగా సత్కరించారు. పాఠశాల ఉపాధ్యాయులు ఎం శ్రీనివాస్, ఎం శ్రీనివాసరెడ్డి, ఆర్.రాధా రాణి, మహిపాల్ రెడ్డి,ఆర్.మధుసూదన్, ఎస్. వీరస్వామి, పి. సరోజ లు పాల్గొన్నారు.

## జడ్.పి.హెచ్.ఎస్ దిర్శించర్లలో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం

నేరేడుచర్ల తెలంగాణ పత్రిక మార్చి 17 జడ్.పి.హెచ్.ఎస్ దిర్శించర్ల పాఠశాలలో గెజిటెడ్ హెడ్మాస్టర్ పి సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన వీడ్కోలు సమావేశం జరిగినది ఈ కార్యక్రమంలో పదవ తరగతి విద్యార్థులు తమ తమ అనుభవాలను ఉపాధ్యాయుల ద్వారా నేర్చుకున్న విషయాలను ఉపాధ్యాయుల పట్ల మేము ఎంతో క్రమశిక్షణతో మంచి విద్యాభ్యాసాన్ని పొందినామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ పి సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ రేపు జరగబోవు 10వ తరగతి పరీక్షల్లో 100% ఫలితాలు తో పాటు మండల స్థాయిలో అగ్రస్థానంలో ఉండే విధంగా మీరంతా కష్టపడి మంచి ఫలితాలను తీసుకురావాల్సిందిగా కోరుతూ పిల్లలకు ఆశీస్సులు అందించారు తదనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల తో విద్యార్థులను ఉపాధ్యాయులను ఆనందపరిచారు ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ మామిళ్ల శ్రీనివాస్ రెడ్డి పాఠశాల ఉపాధ్యాయ బృందం జి శ్రీదేవి వి శ్రీనివాసరావు జె శ్రీనివాస్ సిహెచ్ ప్రభాకర్ రెడ్డి ఏ అశోక్ ఎన్ విజయకుమార్ సైదా బి నూర్జహాన్ పిడి శ్రీనివాస్ నెల్సన్ రాములు ఇందిరా పాల్గొన్నారు.



## ప్రకృతితో పరాశికం

ప్రళయం రానున్నదేమో?
పతనం కోరుతున్నమేమో?
ప్రకృతితో పరాశికం
మరణాలకు మార్గమేమో?

విజ్ఞాన యుగంలో ఉండి,
కాసులు నింపే యోచన
చావుడప్పు దరువుల్లో
మూలాలు పేలవమాయె!

మత్తుకొరకు పేరాశా!
మందుబాబులు కులాసా!
కుటుంబంలో కొట్లాటలు
ఊగి ఊగి తెగతెంపులు!

ఆదాయపు ఆర్జనకై
పేద పేగు పందెమైంది!
ఇల్లాల్లు ఊరేగె కాలమొచ్చె
పురుషుల హుషారు నిషాలో మునిగి సచ్చె!

దీనుల ఎంగిళ్ళ పైనే
దివానుల బ్రహ్మాస్త్రం!
సంస్థాగత వృద్ధి మాత్రం
అంగట్లో అందని ద్రాక్షఫలం

యాదగిరి నరసన్న శిల్పకళకు
ఉరికురికి అలసటొచ్చె
ఉచితాల ఉన్మాదపు
తాయిలాల తపన పెరిగె...

జవసత్వాలు చచ్చుబడే
యువతకేమో యుక్తి తప్పే
ఆర్థికమే అథోగతాయే
బతుకులు పాతాళానికి జారె!



పెన్షన్లకు ప్రేమ హెచ్చె
రైతుబంధు రాజ్యమొచ్చె
ఉచితాల ఊబిలో
ఉసురుతీపులెన్నాళ్ళో!

ఉచిత జాడ్యం ముప్పుకాదు
ఉచితాసనాలకు ఉపాయం కాబోలు
అది జెబితె పెద్ద తప్పే కదా
భవితంత కంగారుమయాల కాంతే కదా!

డా.పాండాల మహేశ్వర్
గోసుకొండ పోచంపల్లి యాదాద్రిభువనగిరి

## సామాజికవేత్త దేవులపల్లి మదనాచారి కి సి ఎస్ ఆర్ సమీట్ అవార్డు



సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 17 (తెలంగాణ పత్రిక): సూర్యాపేట పట్టణానికి చెందిన సామాజిక వేత్త దేవులపల్లి మదనాచారికి హైదరాబాద్ శిల్పకళా వేదిక మాదాపూర్ లో మార్చి 16 న జరిగిన దక్షిణ భారత సిఎస్ ఆర్ సమీట్లో రిటైర్ ఐ ఏ ఎస్ అధికారి తేజోవత్ రామచంద్రు చేతుల మీదుగా సి ఎస్ ఆర్ సమీట్ అవార్డును అందుకున్నారు . గత 24 సంవత్సరాలుగా సామాజిక కార్యక్రమాలు, దివ్యాంగులు, అనాథలు మరియు నిరాశ్రయులైన వారి పునరావాసం కోసం తన జీవితాన్ని అంకితం చేశారు. ఆయన నిరుపేద పిల్లలకు అంకితమై సూర్యాపేట జిల్లాలోని కాసర బాధ క్రాస్ రోడ్ లో గల బధిరుల మానసిక దివ్యాంగుల పాఠశాల ను నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ఆయన ఆశ్రమంలో సుమారు 100 మంది అనాథలు మరియు మానసిక వికలాంగులు నివసిస్తున్నారు. ఈ అవార్డు రావడం నాకు బాధ్యతను పెంచిందని అన్నారు. బంధుమిత్రులు స్నేహితులు మదన చారి కి అభినందనలు తెలిపారు.

## ప్రతి పల్లెకు బస్సు సౌకర్యాన్ని కల్పించాలి: సీపీఐ(ఎం)

అచ్చంపేట:కాంగ్రెస్ ప్రభుత్వం సరిపోను ఆర్టీసీ బస్సులను కల్పించాలని సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి మల్లేష్ డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో అచ్చంపేట ఆర్టీసీ బస్టాండులో జెండాలు పట్టుకొని నిరసన చేశారు. సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం సోనియా గాంధీ పుట్టినరోజు నవంబర్ 9న రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించినారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు అన్ని డిపోలలో సరిపోయినన్ని బస్సులు లేక మహిళలు, పురుషులు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు. బస్సులలో అందరూ నిలబడి పోవాల్సినటువంటి పరిస్థితి దాపురించింద న్నారు. డిపోలో ఉన్న 70,80 బస్సులు సరిపోవడం లేదు.




# మేళ్లచెరువు లో ఘోర రోడ్డు ప్రమాదం





హుజూర్ నగర్ నియోజక వర్గం,(మేళ్లచెరువు) మార్చి 17 తెలంగాణ పత్రిక : మేళ్లచెరువు గ్రామం ప్రధాన రహదారిలో యువకుడు మహా సిమెంట్ లారీ ఢీకొని అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. వివరాల్లోకి వెళ్తే వేపల సింగారం గ్రామ వాస్తవ్యుడు పెద్దారపు ఆంజనేయులు (అంజి) తండ్రి రామకోటి ఆంజనేయులు ఒక ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థలో పనిచేస్తూ. మేళ్లచెరువు వచ్చాడు. పని ముగించుకొని తిరుగు ప్రయాణంలో తన స్వగ్రామం హుజూర్ నగర్ మండలం వేపల సింగారం బయలుదేరుతుండగా మహా సిమెంట్ ఫ్యాక్టరీ కి సంబంధించిన లారీ అతి వేగంతో వచ్చి అతనిని ఢీ కొట్టగా అక్కడకక్కడే ఆంజనేయులు మృతి చెందాడు. అతనికి భార్య ఇద్దరు చెల్లెళ్లు ఉన్నారు. తండ్రి వికలాంగుడు కుటుంబ బాధ్యతలు మొత్తం అతనే చూసుకుంటాడు. భార్య ఐదవ నెల గర్భిణి. ఈ మధ్యకాలంలో పెళ్లి కావడంతో కుటుంబ భారం మొత్తం అతనే మొస్తున్నాడు.కుటుంబ పెద్ద దిక్కు సంపాదించే వాడు మరణించడంతో భార్య ఇద్దరు చెల్లెలు.తండ్రి కన్నీరు పరవంతమైనారు. ఆ గ్రామంలో ఒక్కసారిగా వారినీ చూసుకునే దిక్కు లేకుండా పోయే అని గ్రామస్తులు బాధను వ్యక్తం చేశారు. ఈ విషయమై వేపల సింగారం గ్రామ ప్రజలు మహా సిమెంట్ గేటు ముందు ధర్నాకి దిగారు. ఆంజనేయులు కుటుంబానికి న్యాయం జరిగే వరకూ ఇక్కడ నుండి కదలబోమని మహా సిమెంట్. యాజమాన్యంతో వాగ్వి దానికి. దిగినారు. మహా సిమెంట్ వారు ఇంత జరుగుతున్న. కనీసం వారిని పట్టించుకునే వారు లేకుండా తమ ఇష్టారాజ్యంగా. వ్యవహరిస్తున్నారు. ఇంతవరకు మాతో మాట్లాడడానికి మహా సిమెంట్ ఫ్యాక్టరీకి సంబంధించిన యాజమాన్యం వారు. ఒక్కరు కూడా రాకపోవడం. చాలా బాధాకరమైన విషయమని సింగారం గ్రామ పెద్దలు ఆంజనేయులు కుటుంబ సభ్యులు చెప్పుకొస్తున్నారు. ఇట్టి విషయమై ఆంజనేయుల కుటుంబానికి న్యాయం జరిగే వరకూ న్యాయం జరిగే వరకూ ఇక్కడ నుండి వెళ్లేది లేదంటూ గ్రామ ప్రజలు బీస్మించి కూర్చున్నారు.

# జనగామ జిల్లాకు పాపన్న పేరు పెట్టాలి

### - ఈనెల 21న ఒక్కరోజు దీక్ష పోస్టర్ ను ఆవిష్కరించిన సోమన్న గౌడ్



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 17యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో సర్వాయి పాపన్న మోపు దెబ్బ యాదాద్రి జిల్లా కార్యదర్శి బైరి విశ్వనాథం గౌడ్ ఆధ్వర్యంలో జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న పేరు పెట్టాలని ఈనెల 21న ఒక్కరోజు దీక్ష పోస్టర్ ను సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాష్ట్ర కార్యదర్శి పల్చం సోమన్న గౌడ్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సోమన్న గౌడ్ మాట్లాడుతూ..గౌడ సంఘాల సమన్వయంతో వేదిక ఏర్పాటు చేసి ఒకరోజు దీక్ష జనగాంలో ఈ నెల 21న ఏర్పాటు చేస్తున్నామని, ఒక్కరోజు దీక్ష విజయవంతం చేయాలని ఆయన కోరారు. అదే విధంగా గౌడుల సంక్షేమానికి బడ్జెట్లో 1000 కోట్లు కేటాయించాలి. పెండింగ్లో ఉన్న ఎక్స్గ్రేషయా నిధులను వెంటనే విడుదల చేయాలని,ఎక్సిగేషయా 10 లక్షలకు పెంచాలని,ట్యాంక్ బండ్ పై పాపన్న విగ్రహం ఏర్పాటు చేయాలని ప్రతి గీత అన్నకు సేఫ్టీ మోకులు అందించాలి. కల్లుగీతా వృత్తిపై దాడులను అరికట్టాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వంగా సదానందం గౌడ్,మోర్ల ఏడుకొండల గౌడ్, ఆలేరు మండల అధ్యక్షులు పోతుగంటి సంపత్ గౌడ్,ఎర్ర జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ నిరసన దీక్షలకు మద్దతు తెలిపిన సిపిఎం నాయకులు, గిరిజన జర్నలిస్టులు



మఠంపల్లి, మార్చి 17(తెలంగాణ పత్రిక)ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కల్పించే వరకు ఉద్యోగ ఫలితాలను,నియామకాలు నిలిపివేయాలని కోరుతూ సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు ఎనిమిదవ రోజుకు చేరుకున్నాయి . ఈ నిరసన దీక్షలకు సిపిఎం మండల కార్యదర్శి మాలోతు బాలు నాయక్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు భూక్య పాండు నాయక్, గిరిజన జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోతు రవీందర్ నాయక్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఇరుగు ప్రభు మాదిగ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తి చేస్తామని చెబుతూనే మరోవైపు ఎస్సీ వర్గీకరణ జరగకుండా గ్రూప్ ఉద్యోగ ఫలితాలను,నియామకాలు విడుదల చేస్తూ మాదిగ, మాదిగ ఉప కులాలకు తీరని అన్యాయం చేస్తున్నారని, స్వార్ధ పర వర్గీకరణ వ్యతిరేక శక్తులకు రాష్ట్ర ప్రభుత్వం తలవొగ్గి వర్గీకరణ వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటున్నారని తెలిపారు. దానికి ప్రభుత్వం మాదిగల చేతుల్లో తగిన రాజకీయ మూల్యం చెల్లించాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ చైర్మన్ దైద రాయులు, ఎంఎస్పి మండల అధ్యక్షుడు కస్తాల వెంకటేశ్వర్లు, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు బచ్చలకూరి నాగబాబు, గుండెపంగు సురేష్,సైదులు,చెడపంగు జోజి, పాల్గొన్నారు.

## కష్టపడి కాదు ఇష్టపడి చదవాలి




గుండాల, తెలంగాణ పత్రిక: ప్రతి విద్యార్థిని, విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రముఖ న్యాయవాది ఎం ఏ రహీం అన్నారు. సోమవారం గుండాల మండల కేంద్రం లోని తెలంగాణ ఆదర్శ పాఠశాల / కళాశాల ఆవరణలో నిర్వహించిన పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి గౌరవ అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రతి ఒక్కరికి మనీ ప్రైజ్ అందజేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి రాము, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో తెలుగు వికీపీడియా వర్క్ షాప్



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 17ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు తెలుగు వికీపీడియా గురించి వర్క్ షాప్ ఏర్పాటు చేయబడింది. వికీ మీడియన్ ఔలిచేతో ఫౌండేషన్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎం. అభిలాష్ రిసోర్స్ పర్సన్ గా ఉండి వికీపీడియా లో వ్యాసరచన చేయటం,సమాచారాన్ని, చిత్రాలను ఎలా చేర్చాలో విద్యార్థులకు వివరించారు. ఆ సూచనలు గ్రహించిన కొందరు విద్యార్థులు , తాము చదువుతున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల గురించిన పేజీని వికీపీడియా లో సృష్టించారు. కార్యక్రమంలో కళాశాల ప్రధానాచార్యులు ప్రొఫెసర్ రాజారామ్,తెలుగు శాఖ అధ్యక్షులు డా. జె. భారతి, తిథి అధ్యాపకుడు నర్సయ్య ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసింహా దేవాలయానికి మినీ కూలర్స్ బహుకరణ



హుజూర్ నగర్ నియోజక వర్గ ఇన్చార్జి మార్చి 17 తెలంగాణ పత్రిక శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం, మట్టపల్లి మహాక్షేత్రమునాకు ధాన్యాయి ఎంటర్ప్రైసెస్ ప్రైవైట్ లిమిటెడ్, మనోజ్ కుమార్ వారు వేసవికాలము దృష్ట్యా శ్రీ స్వామి వారి దర్శనమునకు విచ్చేయు భక్తుల సౌకర్యార్థం చల్లటి త్రాగునీరు కొరకు రెండు కూలర్ మిని ఫ్రిడ్జను దేవస్థానమునకు అందజేసారు. ఇట్టి కార్యక్రమములో దేవస్థాన అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్ కుమార్, అర్చకులు సిబ్బంది పాల్గోన్నారు.

# తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే పేదలకు నిజమైన స్వాతంత్ర్యం

### తెలుగుదేశం పార్టీ పోలీస్ బ్యూరో సభ్యులు బక్కని





హుజూర్ నగర్, నియోజక వర్గ ఇన్చార్జి మార్చి 17 తెలంగాణ పత్రిక తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే పేదవాళ్లకు నిజమైన స్వాతంత్రం లభించిందని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బక్కని నరసింహులు అన్నారు. సోమవారం హుజూర్నగర్ పట్టణంలోని తెలుగు మహిళా నాయకురాలు తమ్మిశెట్టి ఈశ్వరమ్మ విగ్రహావిష్కరణ అనంతరం ఆయన మాట్లాడారు. తెలంగాణలో పటేల్ పట్వారి వ్యవస్థను రద్దు చేయడంతో పాటుగా పేదవానికి రెండు రూపాయల కిలో బియ్యం అందించి ఆదుకున్న పార్టీ తెలుగుదేశం అన్నారు. తెలుగుదేశం పార్టీ ద్వారానే సామాజిక న్యాయం లభించిందన్నారు. త్వరలో తెలంగాణ రాష్ట్రంలో గ్రామ, మండల ,పార్లమెంటు, రాష్ట్ర కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. రెండు లక్షల సభ్యత్వాల నమోదు తో తెలంగాణ రాజకీయాలలో తెలుగుదేశం కదిలిక తీసుకువచ్చింది అన్నారు. తెలుగుదేశం పార్టీ పట్ల అవాకులు , చవాకులు మాట్లాడే వారికి తగిన గుణపాఠం చెప్తామన్నారు . తెలంగాణ లో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తామన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ క్రమశిక్షణ కమిటీ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి మాట్లాడారు. అవసరాల కోసం అవకాశాల కోసం పార్టీలు మారే ఈరోజుల్లో ఇక్కడి ప్రజలంతా పార్టీ కోసం పనిచేయడం అభినందనీయం అన్నారు. తెలంగాణలో రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీకి మంచి రోజులు ఉన్నాయని ఎవరు అధైర్య పడవద్దు అన్నారు. తెలంగాణలోని బీఆర్ఎస్ నేతలు ఇటీవల కాలంలో తెలుగుదేశం ఎదుగుదలను చూసి ఓర్వలేక పోతున్నారని విమర్శించారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ కోసం బడుగు బలహీన వర్గాలు ఏకం కావాలని పిలుపునిచ్చారు. నల్లగొండ పార్లమెంట్ కన్వీనర్ కసిరెడ్డి శేఖర్ రెడ్డి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాతనే తెలంగాణ అభివృద్ధి చెందిందన్నారు. ఎస్సీ ,ఎస్టీ , బీసీ మైనారిటీ వర్గాలకు రాజకీయాల్లో అవకాశాలు కల్పించిన పార్టీ కూడా తెలుగుదేశమే అన్నారు. తెలుగుదేశం పార్టీని విమర్శిస్తే చూస్తూ ఊరుకోమని బిఆర్ఎస్ నాయకులను హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ పతాకాన్ని కోదాడ నియోజకవర్గం ఇన్చార్జి ఓరుగంటి ప్రభాకర్ ఆవిష్కరించి మాట్లాడారు. పార్టీ కోసం కష్టపడిన వారికి భవిష్యత్తులో మంచి స్థానం లభిస్తుందన్నారు. తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం గరిడేపల్లి మండలం గారకుంట తండా గ్రామానికి చెందిన రవి నాయక్ ఆధ్వర్యంలో పాతికమంది తెలుగుదేశం పార్టీలో చేరారు . హుజూర్నగర్ పర్యటనకు వచ్చిన బక్కని నరసింహులు కు అడ్డరోడ్డు సెంటర్లో తెలుగు తమ్ముళ్లు ఘనంగా స్వాగతం పలికారు. పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ మధ్యలో బక్కనే నర్సింలు సైకిల్ తొక్కి పట్టణ ప్రజలను ఆకట్టుకున్నారు. సుమారు కిలోమీటర్ దూరం సైకిల్ తొక్కుతూ ప్రజలకు అభివాదం చేస్తూ కార్యకర్తలకు జోష్ నింపారు. తెలుగుదేశం పార్టీ హుజూర్నగర్ నియోజకవర్గ ఇంచార్జ మండవవెంకటేశ్వర్లు గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తమ్మిశెట్టి రాములు నియోజకవర్గంలోని వివిధ మండల పార్టీ అధ్యక్షులు కీసరి నాగయ్య ముదిరాజ్, బానోతు నాగేశ్వరరావు నాయక్ , పోనుకోటి జంగయ్య , ఇంజమూరి వెంకటయ్య , రౌతు కొండలు గౌడ్, కష్టాల కనకరత్నం, మేకల రామారావు యాదవ్ ,పొదిళ్ల అమరయ్య ,టిడిపి పార్లమెంటు నాయకులు పంట చిన్న కోటిరెడ్డి, టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోష పతి వాణిజ్య సెల్ రాష్ట్ర నాయకులు కోడే వాసు ,రాష్ట్ర నాయకులు భానోత్ వెంకట్రావు నాయక్, బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి చల్లా వంశీ ,మాజీ ఎంపీపీ ఆళ్ల భాగ్యమ్మ చౌదరి ,మైనారిటీ స్టీల్ రాష్ట్ర నాయకులు ఎస్కే మస్తాన్ , తురక గోపి ,గుండు వెంకటేశ్వర్లు గౌడ్ , భూక్య బాలాజీ నాయక్ , సైదమ్మ గౌడ్ , దేరంగుల సైదులు , దారాగాని కాషాయ గౌడ్, రామకృష్ణ గౌడ్ , రవి నాయక్ , బాబు నాయక్, నరసింహ నాయక్ , వల్లపుదాసు కోటయ్య గౌడ్ , ఆళ్ల కోటయ్య చౌదరి , మధు చౌదరి తదితరులు పాల్గొన్నారు

# "సాగే ఒడి"

ఆసియాలోకెల్లా అధిక ఉపాధినిస్తు
భారత ప్రభుత్వ'రంగమునందున్న
'ధీర్ఘవాహనాలు' సమస్యల గుట్టలు
అన్నిస్థాయిల అవినీతికి గట్టిపట్టాలు
ఉద్యోగుల అతి అశ్రద్ధావాసాలు
అన్నిరకాల మనుషుల ఆవాసాలు!

మిడిల్ క్లాస్ నేల విమానంగా
పిలువబడే మన 'పొగబండ్లకు
నూట డెబ్బయేళ్ళు నిండినా
పరిపక్వత రాలేదు కాబోలు!
పాలకులకు ప్రజాక్షేమం పట్టక
జనాభా పెరుగుదలావేగాన్ని
అందుకోలేక వెనుకబడుతున్నవి
పాకెడు 'ధూమశకట ప్రజావాహనాలు'
శతవేగపు రైళ్ళు పరుగెత్తేదీ భువిపైనైనా
టిక్కెట్ల ధరలు ఆకాశమార్గాల' పైనే!

అతి చవుకగా గమ్యాన్ని చేరుస్తు
జనరల్ భోగీలు మాత్రం అదనంగా
భూలోకంలో నరకాన్ని సైతం
అనుభవంలోకి తెస్తాయి తరచుగా!
అన్నిరకాల సర్దుబాట్లను నేర్పేను ఓర్పుగా
'సాగే అమ్మ' ఊగే' తన 'ఒడి ఊయల్లో
ప్రయాణికులను పసిపాపల చేసి!
రిజర్వేషన్ సీట్లలో ఇష్టమైనవారితో

దీర్ఘప్రయాణాలు నయమే గానీ
లేకున్న ఏం మాయమగునో చెప్పలేం
పర్వదినాలు ప్రత్యేక సందర్భాలలో
కర్మకాలి అందులోకి దూరితిమో..
భరించలేం బలమున్నోళ్ళ జులుం
ఎక్కడికి చేరెదమో తెలియ'జాలం!
దిగజారుతున్న మానవతావిలువలకు
యువత బాధ్యతారాహిత్యానికి
ప్రతిబింబం ఆ 'ప్రయాణ సమయం!

ఇండియన్ టైమింగ్స్'పదం ముసుగేస్తూ
ఆలస్యసమయాలను అభివర్ణిస్తు
నిర్లక్ష్యాలను సమర్ధించుకునేలా గాడీ'లు
ఆలస్యాలు అకస్మికరద్దులతో గాడి తప్పుతూ
మన గుండెల్లో పరిగెత్తిస్తాయి రైళ్ళను
ఐనా మన జీవితాల్లోకి చొచ్చుకొచ్చిన
'ఇనుపసర్ప' శబ్దాలే కొందరికి శ్రావ్యాలు
అపరిశుభ్రత ఆనవాళ్ళ డబ్బాకుందేల్లు
అధిక జనాభాదెబ్బకు బాగా కుదేల్లు!

ప్రత్యేకబడ్జెట్ల సొంత ఇంధనంతో
నడిచిన వ్యవస్థ ఇచ్చే ఆర్థబలం లేనిచో
భారత ఆర్థికరంగమే అతలాకుతలం
దేశదారిద్ర్య నిదర్శనంలా అనిపించినా
'రైలు ఎక్కుటకే పలువురి ప్రథమ ప్రాధాన్యం

**- వల్లాల విజయలక్ష్మి ఆలేరు**



## పీజేపీ క్యాంప్ నుంచి నందిమళ్ళ మీడిగా చంద్రగట్టు స్టేజి వరకు బిటి రోడ్ నిర్మించాలి

వనపర్తి జిల్లా ప్రతినిధి/ఎ.గోపాలకృష్ణ తెలంగాణ పత్రిక మర్చి 17: వనపర్తి జిల్లా అమరచింత మండల్ నందిమాళ్ళ గ్రామపంచాయతీ పరిధిలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామ ప్రజా సమస్యల పైన ఈ రోజు గ్రామపంచాయతీ కార్యాలయం ముందు బయటాయింపు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నాయకులు ఆర్ఎన్.రమేష్, పిసి.కురుమూర్తి, ఎస్.అజయ్, ఈ.రవి మాట్లాడుతూ నందిమాళ్ళ గ్రామపం చాయతీలోహొహొనెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నందిమల్ల గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు 750 మంజూరు చేసినప్పటికీ నేటికీ ఏ ఒక్కరికి కూడా ప్రొసీడింగ్ ఇచ్చి నిర్మాణం చేసుకోమని చెప్పినటువంటి పరిస్థితి లేదని, అదే విధంగా పక్కనే జూరాల ప్రాజెక్టు ఉన్న తాగడానికి మంచి నీళ్లు రావడంలేదని ఊరంతా దుర్భర పరిస్థితి కనబడుతుందని అన్నారు. వెంటనే తాగునీరు ఇవ్వాలని ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సెక్రటరీని గ్రామ ప్రజలు నిలదీయడం జరిగింది. నందిమల్లకు మంజూరైనటువంటి మూడు బోర్లను గ్రామ అధికార పార్టీ నాయకులు వెనక్కి పంపడం అనేటువంటిది నందిమల్ల గ్రామ ప్రజల పట్ల ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం అయితుందని ఎదవ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలను నేటికీ అమలు పరచలేదని అన్నార అర్హులైన లబ్ధిదారులకి ఇందిరమ్మ ఇండ్లు వెంటనే మంజూరు చేయాలని రేషన్ కార్డులు ఇవ్వాలని పెన్షన్స్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జి.కుర్మన్న, ఎ.ఆంజనేయులు, నారాయణ, ముకుందా, మైబు, ముని అప్ప, తదితరులు పాల్గొన్నారు.



# డ్రగ్స్,సైబర్ నేరాలపై అవగాహన

నేరేడుచర్ల తెలంగాణ పత్రిక మార్చి 17ఎస్పీ కె నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు నేరేడుచర్ల ఎస్సై రవీందర్ నాయక్ , మండల కేంద్రంలోని చిల్లేపల్లి మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల మరియు కళాశాల లో సైబర్ నేరాలు, మహిళల భద్రత, షీ టీమ్స్, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, రోడ్డు ప్రమాదాలపై పోలీసు కళాభృందంతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది.ఎస్సై రవీందర్ మాట్లాడుతు జిల్లా ఎస్పి కె నరసింహ ఐపిఎస్ అధ్వర్యంలో సైబర్ నేరాలపై, మహి ళల భద్రత,గంజాయి డ్రగ్స్ మత్తు మందులు,గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు.సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, ఏటీఎం కార్డ్ వివరాలు, ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. బెట్టింగ్ యాప్ లకు దూరంగా ఉండాలి,మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు.సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకోవాలని అతివేగం



ప్రయాణించవద్దు అని వేధింపులపై 100కుసమాచారం ఇవ్వాలని తెలిపినారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డిపిలుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు గంజాయి మత్తుమందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు.

# సాగునీరు అందించడంలో ప్రజా ప్రభుత్వం విఫలం





గుండాల, తెలంగాణ పత్రిక: నవాబుపేట రిజర్వాయర్ నుండి దేవాదుల కాల్వ ద్వారా గుండాల మండలానికి సాగునీరు వెంటనే విడుదల చేయాలని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గుండాల మండలంలోని గుర్జు బావి నుండి వెల్మజాల వరకు దేవాదుల కాల్వ వెంట సోమవారం పాదయాత్ర చేశారు. ప్రజా ప్రభుత్వం అనిచెప్పుకోవడం తప్ప ప్రజా సమస్యలను, రైతుల సమస్యలను పట్టించుకున్న పాపన పోలేదని పంటలకు నీరు అందించడంలో స్థానిక ఎమ్మెల్యే సైతం విఫలమయ్యారని అన్నారు. ఎండిపోయిన పంటలకు ఎకరానికి 25,000 రూ. ల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. తదుపరి వెల్మజాల గ్రామంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అనంతరం బిఆర్ఎస్ కార్యకర్తలు మాజీ మంత్రి , సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ని అసెంబ్లీ నుండి సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, మండల అధ్యక్షులు ఎండి. ఖలీల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మూగల శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ మహేశ్వరం మహేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సంగి బాలకృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షులు సంఘీ బాల కొమురయ్య, కో ల్కొండ రాములు, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు అండెం మమత, బొమ్మిరెడ్డి మల్లారెడ్డి, ఎలిమినేటి నాగరాజు, జటంగి రాజు, పొన్నగని మహేష్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వకర్మ యోజన ఉచిత శిక్షణ, సర్టిఫికేట్, టూల్ కిట్, బ్యాంకు రుణ సదుపాయం కల్పించాలి

## - ప్రజా వాణిలో జిల్లా కలెక్టర్ పిర్యాదు

వనపర్తి మర్చి 17 జిల్లా ప్రతినిధి/గోపాలకృష్ణ తెలంగాణ పత్రిక: వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ దేవరకద్ర నియోజకవర్గం అసెంబ్లీ ఇన్చార్జ్ జన్నంపల్లి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో పలు ప్రజాసమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుకి కొత్తకోట పరిసర గ్రామాల ప్రజాసమస్యలపై మూడు ప్రధాన వినతిపత్రాలను సమర్పించారు. ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన అమలులో సాంప్రదాయ వృతులకు ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన క్రింద ఉచిత శిక్షణ, సర్టిఫికేట్, టూల్ కిట్, బ్యాంకు రుణ సదుపాయాలు అందించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందాల్సిన వారికి పూర్తి సమాచారం అందించడంతో పాటు, సదుపాయాలను అవరోధాలు లేకుండా అందించేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. కొత్తకోట మదనాపురం రైతులకు పదేండ్లకు పైగా సవాలుగా మారిన ఏనుకుంట ఆయకట్టులో సాగునీటి సమస్య తీవ్రంగా ఉండడంతో తక్షణ చర్యలు తీసుకుని సాగునీటిని అందించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ గారిని కోరారు. కాలువల శుభ్రపరిచే పనులు



చేపట్టడంతో పాటు, సాగునీటి పథకాల అమలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలోని గురుకుల విద్యాసంస్థలకు తగిన సౌకర్యాలు, బోధన సిబ్బంది, హాస్టల్ వసతులు, భోజన నాణ్యత మెరుగుపరిచే విదంగా చర్యలు తీసుకోవాలని ఆయన ఫిర్యాదు చేశారు. విద్యార్థుల సౌకర్యాలను మెరుగుపరిచేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో ప్రభుత్వ విధానాలను సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదే విదంగా నిర్వహణ సేవల కొరకై ఒప్పంద పద్ధతిన ఏర్పాటు చేసే సిబ్బంది వేతనాలను లేబర్ చట్టలను అనుసరిస్తూ వచ్చే విద్య సంత్సరనికి వేతనాలు ఇచ్చే విదంగా టెండర్ ధర ను నిర్ణయించి అర్హులైన వారిని ఎంపిక చేయాలనీ కోరారు. బహుజన్ సమాజ్ పార్టీ ప్రజల సమస్యలను అధికారులకు తెలియజేసి, తగిన న్యాయం జరిగే వరకు పోరాడుతుందని జన్నంపల్లి వినోద్ కుమార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో సామాజిక కార్యకర్త కొత్త గంగాధర్ పాల్గొన్నారు.

# మంద కృష్ణ మాదిగ త్యాగానికి నిలువెత్తు నిదర్శనం ముప్పై ఏళ్ల ఎమ్మార్పీఎస్ ఉద్యమం

## - ఎస్సీ వర్గీకరణ జరిగితేనే మాదిగల బతుకుల్లో వెలుగులు

## ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ

వనపర్తి జిల్లా మర్చి 17 ప్రతినిధి/గోపాలకృష్ణ తెలంగాణ పత్రిక: దీక్షా శిబిరానికి భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు డి.నారాయణ వారి మిత్రబృందంతో సంపూర్ణ మద్దతుతో సంఘీభావం తెలపడం జరిగింది. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ తన జీవితాన్ని త్యాగం చేసి రాజకీయ పార్టీలు ఆఫర్ చేసిన పదవులు ,టికెట్లు తీసుకోకుండా స్వతంత్రంగా ఉండి ఎన్నో కష్టాలు , నష్టాలు ఎదుర్కొని మాదిగల కోసం రాజీపడకుండా పోరాటం చేయడం వల్లనే ముప్పై ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ ఉద్యమం నిలబడిందని దాని వల్లనే ఎస్సీ వర్గీకరణ స్వప్నం సాకారం అవుతుందని ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్న కేశవులు మాదిగ అన్నారు. వనపర్తి కేంద్రంలో మర్రికుంట ధర్నా చౌక్ దగ్గర కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ కోసం గత కొన్ని రోజులుగా నిరాహార దీక్షలు ఎమ్మార్పీఎస్ వనపర్తి మండల అధ్యక్షులు మచ్చ తిరుపతి అధ్యక్షతనలో జరిగింది. ఈ దీక్ష శిబిరాన్ని సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ మాదిగల 70 ఏళ్ల ఆకాంక్ష అని అన్నారు. వర్గీకరణ లేకపోవడం వల్లనే మాదిగ జాతి విద్యా, ఉద్యోగాల్లో తీవ్రంగా నష్టపోయిందని అన్నారు. కావున ఎస్సీ వర్గీకరణ సాధించడమే లక్ష్యంగా మంద కృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని ప్రారంభించారు. ఈ ఉద్యమాన్ని దెబ్బతీయాలని పాలకులు ఎన్నో కుట్రలు చేసిన వాటన్నిటినీ ఛేదించి ముప్పై ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని మంద కృష్ణ మాదిగ, కాపాడుకున్నారని అన్నారు. కొంతమంది జాతి ద్రోహులు ఇప్పటికీ పాలకులు విదుల్చితున్న ఎంగిలి మెతుకులకు ఆశపడి మంద కృష్ణ మాదిగ, మీద విమర్శలు చేస్తున్నారని అన్నారు. జాతి ద్రోహులకు మాదిగ జాతే సమాధానం చెప్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఇచ్చిన మాటకు కట్టుబడి అన్ని ఉద్యోగ నోటిఫికేషన్ లకు ఎస్సీ వర్గీకరణను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అసెంబ్లీలో బిల్లు ఆమోదించి తక్షణమే



అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు ఉద్యమం ఆగదని స్పష్టం చేశారు. తదనంతరం ఈరోజు దీక్షా శిబిరాన్ని ఎంఎస్ఎఫ్ నగర్ కర్నూల్ జిల్లా ఇన్చార్జ్ అరకల రమేష్ మాదిగ, నిమ్మరసంతో విరమింప చేశాడు ఎస్సీ వర్గీకరణ చట్టం అసెంబ్లీ బిల్లు ఆమోదించి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమాన్ని ఎస్సీ లో ఎబిసిడి లు వర్గీకరణ వచ్చేంతవరకు పోరాటం ఆగదని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గంధం గట్టయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమన్వయకర్త తగుల వెంకటస్వామి మాదిగ, ఎంఈఎఫ్ రాష్ట్ర నాయకులు, అడ్డాకుల పవన్ కళ్యాణ్ మాదిగ ఎమ్మార్పీఎస్ గోపాల్ పేట్ మండల కన్వీనర్ రాజేందర్ మాదిగ, తాడుపర్తి గ్రామ అధ్యక్షులు చంద్రయ్య మాదిగ, శివయ్య మాదిగ, గంధం నాగరాజు మాదిగ, ఎస్సీ ఎస్టీ జిల్లా మానిటర్, కరుణాకర్ మాదిగ, సీనియర్ నాయకులు, కురుమయ్య మాదిగ, గోవింద్ మాదిగ, నత్తి మన్యం మాదిగ, సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణి ఫిర్యాదులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి:జిల్లా కలెక్టర్



వనపర్తి జిల్లా ప్రతినిధి/ఎం.గోపాలకృష్ణ తెలంగాణ పత్రిక మర్చి 17: ప్రజావాణి వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.( నేడే సోమవారం) వనపర్తి జిల్లా కలెక్టరేట్ సముదాయంలో నిర్వహించిన ప్రజావాణి లో ప్రసంగిస్తున్న మగవాని సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందాల్సినబాధ్యత అధికారులపై ఉందని అన్నరు. హైదరాబాద్ భాగ్యనగరం ప్రజా భవన్ లో ఫిర్యాదులను స్వీకరించిన ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. వనపర్తి జిల్లా ప్రజావాణి మొత్తం ఫిర్యాదులు 43 వచ్చినట్లు తెలిపారు చిత్రంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి. వనపర్తి జిల్లా అదునపు రెవెన్యూ కలెక్టర్ జి.వెంకటేశ్వర్లు. వనపర్తి జిల్లా మీడియా పౌర సమాచార అధికారి సీతారాం నాయక్ వనపర్తి ఆర్డిఓ సుబ్రహ్మణ్యం. వనపర్తి సీసీ కలెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి జిల్లా వివిధ శాఖ అధికారులు తదీతరులు ఉన్నారు

## టీయూడబ్ల్యూజే(ఐజేయు) ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



వనపర్తి ప్రతినిధి/ఎం.గోపాలకృష్ణ మార్చి 17 తెలంగాణ పత్రిక: టీయుడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో ఈనెల 18న మంగళవారం రోజు ఏర్పాటుచేసిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లాలోని జర్నలిస్టులందరు కుటుంబ సమేతంగా సద్వినియోగం చేసుకోవాలని టీయూడబ్ల్యూజే (ఐజేయు) జర్నలిస్ట్ యూనియన్ నాయకులు, మెడికల్ క్యాంపు నిర్వాహకులు బొడ్డుపల్లి లక్ష్మణ్, ద్యారపోగు మన్యం,కుమార్, గంధం దినేష్, తైలం అరుణ్ రాజ్ లు సోమవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. మెడికవర్ హాస్పిటల్ హైదరాబాద్ వారి సౌజన్యంతో నిర్వహించ తలపెట్టిన ఉచితమేగా వైద్య శిబిరం చిట్యాల క్రాస్ రోడ్ లో గల దేశినేని శ్యామలమ్మ ఫంక్షన్ హాల్ నందు ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నామని పేర్కొన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో గుండెకు సంబంధించిన వైద్య పరీక్షలు, 2డి ఎకో, ఈసీజీ, షుగర్, బీపీ, ఎత్తు, బరువు వంటి అనేక వైద్య పరీక్షలు



చేయడమే కాకుండా ఉచితంగా మందులు కూడా అందించడం జరుగుతుంది. ఈ మెగా వైద్య శిబిరానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ టీయూడబ్ల్యూజే (ఐజేయు) జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్ హాజరుకానున్నారని తెలిపారు. మెడికల్ క్యాంపు అనంతరం మధ్యాహ్నం భోజన వసతి ఉంటుందని బొడ్డుపల్లి లక్ష్మణ్, ద్యారపోగు మన్యం,కుమార్, గంధం దినేష్, తైలం అరుణ్ రాజ్ లు ఒక సంయుక్త ప్రకటనలో తెలియజేశారు. ఇంత పెద్ద మొత్తంలో ఉచితంగా వైద్య శిబిరం నిర్వహించడం వనపర్తి జిల్లాలోనే మొట్టమొదటిసారిగా రాష్ట్రంలో అతిపెద్ద జర్నలిస్టు యూనియన్ గా పేరుపొందిన టీయూడబ్ల్యూజే (ఐజేయు) గొప్ప మహోత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం ఇదే ప్రథమం ఈ అవకాశాన్ని వనపర్తి జిల్లా ప్రజలు సభ్యులు చేసుకోవాలని జర్నలిస్టు సంఘాల నాయకులు విజ్ఞప్తి చేశారు, ఈ వైద్య శిబిరానికి అతిథులుగా వస్తున్న జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి గుండ్రాకి మధు గౌడ్ హాజరవుతున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమం సందర్భంగా ఉచిత భోజన వసతి సౌకర్యం కూడా కల్పించారు,

# 47 ప్రాజెక్టులు.. రూ.934.35 కోట్లు

కరీంనగర్:దేశవ్యాప్తంగా వంద నగరాలను అత్యాధునికంగా అభివృద్ధి చేసే లక్ష్యంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన కరీంనగర్ స్మార్ట్‌సిటీ మిషన్ పనులు తుది దశలో నత్తనడకన సాగుతున్నాయి. ఈ ఏడాది జూన్ 30తో గడువు ముగియగా.. కేంద్ర పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వచ్చే ఏడాది మార్చి నెలాఖరు వరకు మరోసారి గడువు పెంచింది. ప్రారంభించిన పనులు, మిగిలిన పెండింగ్ పనులు పూర్తి చేసుకునే వీలు కలిగింది. రోడ్లు, డ్రైనేజీలు, ఫుట్‌పాత్‌లు, పార్కులు, అంబేద్కర్ స్టేడియంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్, వీధి దీపాలు, కూడళ్లు, సీసీ కెమెరాలు, ట్రాఫిక్ సిగ్నల్స్, స్మార్ట్ క్లాసులు, కమాండ్ కంట్రోల్, డిజిటల్ తెరలు, ఉచిత వైఫై తదితర పనులు అందుబాటులోకి వచ్చాయి. మిగతా ప్రాజెక్టులు కొనసాగుతుండగా.. ఎప్పటిలోగా ఇవి పూర్తవుతాయనే విషయాన్ని మాత్రం అధికారులు సైతం చెప్పలేకపోతున్నారు. కరీంనగర్ స్మార్ట్‌సిటీ పరిధిలో అయిదేళ్లలో నిర్దేశించిన పనులన్నీ పూర్తి కావాల్సి ఉంటుంది. మొత్తం 47 ప్రాజెక్టులను ఎంపిక చేసుకోగా రూ.934.35 కోట్లు కేటాయించారు. ఇందులో 25 ప్రాజెక్టులను రూ.647.66 కోట్లతో పూర్తి చేశారు.⁻ పిలవాల్సి ఉంది. బాలసదనం భవన నిర్మాణానికి రీ టెండర్ నిర్వహించాల్సి ఉంది. పనులు వేగంగా జరిగేలా పర్యవేక్షణ చేస్తామని ఇంజినీరింగ్ అధికారులు తెలిపారు. వరద కాలువ నిర్మాణ సమయంలో పనులు కొన్ని చోట్ల వదిలేశారు. శ్రీనగర్‌కాలనీ నుంచి గోదాంగడ్డ ఎస్‌బీహెచ్ ఫంక్షన్‌హాల్ వరకు వరదకాలువ నిర్మించాల్సి ఉండగా 400 మీటర్లు ఆపేశారు. పది మీటర్ల వెడల్పు, ఎనిమిది మీటర్ల లోతులో ఉండటంతో నిలిపి వేసిన చోట నుంచి వరదనీరు వెనక్కి మళ్లీ ఇళ్లలోకి వస్తోంది.